మదమున రాముసన్నిధిని [illegible] యుక్
మదమున నాచరించి యిటు పూర్ణసుఖంబును పొందఁగం [illegible]
య్యది యొనరించినన్ బ్రతికె నే నసుఖంబది నీకు రావణా! 29

చ. ఒనరిచి యుద్ధమున్ గెలువ నూహ యొనర్పకు సైన్యమాత్రచే
కనకుము సంశయంబు మది గిట్టిగఁ జెప్పిన నాదుమాటలన్
గనకయె సైన్యనష్టమును గాంచక యేమియు శంక చేయకే
అని ప్రియమున్ యశంబు గనునట్టియుపాయము నీకుఁ జెప్పితిన్ 30

౬౫

అనుమహోదరు మాటల నాదరింప, కతని నిందించి కుంభకర్ణాసురుండు
  రాక్షసాధిపుడును భ్రాత రావణుఁ గని, పలికె నిట్లని కని యహంభావముఁ గడు 1

"అనఘరాఘవుని రాముని నే వధించి, నీకుఁ గలఘోరభీతిని నిర్మూలముందె
  పాఱఁద్రోచెద రాముంగా ఖండనమునఁ, జచ్చు నివు సుఖంబుండు చల్లనింట 2

నిర్జలాంబుదములభంగి నిపుణశూరు, లెవరు నెప్పుడు గర్జింప రెల్ల వృథగఁ
  జేసి చూపెద పలము గర్జించి కాదు, పరులపలుకుల కెవ్వుఁడుఁ గోపంబు గనరు 3

తిమ్ముఁ దాము సుతించుకోఁ దలఁప రెవ్వరు, సహజవిక్రము లధికదుష్కరకృతులను
  జేసి మాపెద రంతియే శీఘ్రభంగి బుద్ధిహీనులు మతి విక్లబులు ధరిత్రి 4

దగుఁ గుపండితు లగువారి మాటలను విని, యితవలుకును వచ్చు రా జిట్టివారి
  యం దొకండు మహోదరుఁ డని యనంగ, భీతిచే నిచ్చకము లాడి నిరుదప్పి 5

చేసి రిదెల్ల రావణ శేషలంక, క్షీణముగఁ గోశమెల్ల సంక్షీణమగును
  సైన్యమెల్ల మిత్రులగతి సంచరించి శత్రులై లోన పాసి విశ్వాస మెల్ల 6

నా రొనర్చినచెట్ట సమీకరించి, పరిహరింపఁ శత్రులఁ జక్కఁగూల్ప
  నరుగుచున్నాఁడ రణమున" కనినఁ గుంభకర్ణవాక్యములన్ వినఁగానె నవ్వి 7

పలికె నిట్లని రాక్షసప్రభువు "నిజము, రాముఁ డన నీసహోదరప్రీతికిఁ గను
  భయము సంశయమే లేదు నానితోడ, పోరకుము పోరు వల దని పోరుచుండ్రు 8

బలమునంగాని బంధుభావమునఁగాని, నీకు సమమైనవాఁ డెందు నాకు లేఁడు
  శత్రువధకయి సంగ్రామజయమునకయి, త్వరగ నేఁగుము నాదగుభయముఁ బాప 9

నీ వొకఁడవె కలవని నిన్ను లేపఁ బంపినాఁడను సమయంబు వచ్చె సర్వ
  రాక్షసులకును సుహృదవిరాజితులకు, నాకు సాయమొనర్పంగ నేకరణిని 10

శూలముం గొని పాశహస్తుం డగు యముని, భంగి నాదిత్యతేజంబు పరగ వాన
  రులను బెమ్మట రాజపుత్త్రులను దినుము, నిన్నుఁ జూచినయంతనే నిఖిలకపులు 11

పాఱిపోదురు నీరూపబలములఁ గని, రామలక్ష్మణు లంతటిభీరుబలులు
  నెఱవఁగందురు నీ" కని ప్రీతిఁ బలికి, కుంభకర్ణుని బ్రేరేచి కదుటఁబడఁగ 12

మనసు తలఁచెఁ బునర్జన్మమును గనినటు, రావణుండును దమ్ము పరాక్రమంబు
  బలము నెఱిఁగినవాఁ డౌట పరిగణించి, నిర్మలుండయ్యె విజయంబు నెగడు ననుచు 13

కుంభకర్ణుండు రావణుకూర్మిపలుకు, లాలకించి యుద్ధంబున కాక్షణంబె
  పొంగుల సన్నద్ధుఁడయ్యెను నెగడఁ దీక్ష, శూలము కరంబునన్ రిపుసూదకంబు 14

సర్వకాలాయసంబు జాజ్వల్యమాన, తప్తకాంచనపట్టావృతతీయగంబు
భువి నింద్రాశనిసమాన భీకరంబు, తీక్ష్ణవజ్రాయుధసమానదీప్తియుతము 15

దేవదానవగంధర్వదివ్యయక్ష,కిన్నరసమాజసూదనక్రియఁ బటిమ
నస్రమాల్యమహాధామ మగ్నిహోత్రి విస్ఫులింగయుతంబునై వెలయునదియు 16

శత్రుశోణితరంజితశూలముఁ గొని, కుంభకర్ణుఁడు మిగుల నుగ్రుండగుచును
బలికె రావణుతో "గాంటి బవరమునకు, నేఁగుచున్నాను యిచటనే యొసఁగనిమ్ము 17

నన్నుఁ జూచినమాత్రనే యన్నులెల్ల, ప్లవగుల నెల్ల భక్షించెదను" నన్న
రావణుఁడు పల్కె వానితో 'నిక్కడ పోవవలదు మద్గృహశూర భూరిబలులు 18

సైనికులు తోడువత్తురు గాన వారిఁ, గొనిచనుము వానరుల్ మహాఘోరబలులు
వేగవంతులు ఘనులును వివిధయుక్తి, పరులును మహాత్ములని గంటఁబడినయెడల 19

ఒంటిగాఁడయి రాక్షసుఁ డున్నవాని, వానిఁ బట్టి కోఱ వైచి వడిగఁ జంప
నోపుదురు గానఁ జనుము సైన్యయుతుండ వగుచు, ఎదురుదురు లందఱు వానరులని 20

పరివృతరాక్షసులంగూడి వానరబలములను వధియించి రిపుల శత్రులను జంపు"
మనుచు లేచి నమస్కరించి యనుజు మహిత, మణిని రత్నాలఁ గైసేసి బంగారుదగ 21

రత్నభూషాతులంబు నగ్రజుండు కైసేసె సంగదసోదరముల
నంగుళీవేష్టనంబున నమితమాల్య, బహువిధాభరణంబులఁ బమళముల 22

కాంచనసంకాశహారములు దివ్య,మాలికల, శ్రోత్రయుగమున మహితకుండ
లద్వయములఁ జేర్చి, మణికాంచనాంగదముల నవ్యకేయూరనిష్కసంవిహితుఁ జేసి 23

రావణుఁడు కుంభకర్ణు విరాజితునిఁ, దనులకర్ణుని బహుహాటకమహాగ్ని
గిరి నీలకంఠాలతోడి దివ్యమైన,శోభిత గాత్రుఁడు కుంభకర్ణునకు నొప్పె 24

అమృతసంభవవేళ దేవాసురచయ, మబ్ధి జిలుకుటకై మందరాద్రిచుట్టు
వాసుకిం జుట్టినవిధాన వఱలె వాని, శ్రోణిసూత్రము వాఁడు దద్రిసొంపు గనియె 25

భానుహారంబునై మిగుల స్వర్ణవిరాజితమై నిర్మలవి
స్తారితక్రాప్రభాసితయసంభృతదీప్తి వెసంగుచుండ నా
నీరనిర్దైనమైన యుప్పు వెల్గె శతంగును సాంధ్యమేఘ వి
స్ఫురమహోద్రరా జనఁగఁ జక్కనియాకవచంబుఁ దాల్చుటన 26

సర్వభూషణసర్వాంగసహితుఁడు శిత, శూలపాణి యారాక్షసశూరుఁ డపుడు
తోఁచెను త్రివిక్రమోత్సాహధూర్వహుఁ డగు, నాదినారాయణుఁ డనంగ నద్భుతముగ 27

భ్రాత రావణునకుఁ బరిష్వంగసుఖము, నిచ్చి సప్రదక్షిణముగ నొఱఁగి భక్తిఁ
బ్రణమమ్యెను మిక్కిలి బలయుతుండు, కుంభకర్ణుండు యుద్ధంబుకొఱకు వేగ 28

టు మహోత్సాహమునఁ బైపై మహాబలుండు, మఱి మహానాగుఁడైన సోదరుని రావ
ణుండు దీవించి పంపెను దిక్కు లార్వ శంఖదుందుభినిర్ఘోషచయము నిండ 29

ఐరావతాయుధసంయుతబలయుతుండు గాఁగ, నతని వెనువెంట, గజతురంగాదికమున
వందదస్వనయుక్త రథంబు లలరఁ, గదిసి వచ్చిరి లేఁగి రామహారకులు వెనుక 30

రవ్వుల యుద్ధ మహాయుధ్ధ ఘనచయమున, నశ్వఖరసింహాములమీఁద నుపమగ్ర
ములను ద్విపముల మఱి ద్విజమ్ములను గాంచి కర్ణపరివార మరిగె వెన్కన్ గహుళము 31

పౌరజనులు పుష్పవృష్టి యుదారముగాఁ గురిపింప మీఁదఁ దా
విపులమహాతపత్రమును విశ్రుతిఁ బట్టి శితప్రశూలమున్
గొని కరమందు శోణితముఁ గ్రోలుటకై లలమవంబునందిఁ దోఁ
చెను రణమాచరించు హరక్రీడగి దానవ దేవశత్రువై 32

బహుపదాతులు యుక్కలిబలసమేతు, లమితనాదులు భయదైత్యప్రవరుని
శస్త్రపాణులు భీమాక్షసహాతు లగుచు, ననుసరించిరి సంగ్రామమునఁ జరింప 33

రక్తనేత్రులు పృథుదేహరాక్షసులును, వఱియు నీలాంజనచయోపమానులు గొ
శూలముల నెత్తి ఖడ్గముల్ పీలఁ ద్రిప్ప శితపరశ్వథములతోడ ప్రాసములను 34

పంఘులం బూని ముసలముల్ పట్టి మొద రథములం దాల్చి కదలన్ విరాజితులయి
క్షేపణీయదురాసదరూపములను విస్సుల తాళవృక్షస్కంధవిసరముఁ గొని 35

వేఁగి రాతనివెనుక, నంతేని దారుణంబు రోమహర్షణకారకంబు నైన
వేఱురూపము దరయించి యిరకుంభ, కర్ణుఁ డేఁగె మహాబలకాంతియుతుఁడు 36

ఆఱువందలవిండ్లంత యగుచు నెత్తు, నందవిండ్లంత వెడలుపై వఱలఁ దనువు
రౌద్రములు పెద్దబండిచక్రముల కొలె నక్షు లలరఁగ వెన్కి యనఁగ నొప్పి 37

సన్నిధిని యున్నరాక్షసచయము నతఁడు దగ్ధమొనరించువొకపర్వతంబు వలెన
తోఁచి యాకుంభకర్ణుండు దోర్బలుండు, నోరు తెఱచి నవ్వెను మహాదారుణముగ 38

"ఇపుడె వానరముఖ్యుల నెల్లయోధ, ములను గ్రింద వడఁ గ్రోధి యజ్వలనుభంగి
కపిశలభముల దహియింతు క్షణములోన, కాని కీడు చేసిరి వానరు లిల 39

చెడఁగ వారు పురోద్యానబహువిభూష, ణలను,పురి ముట్టడించినబలయుతు లగు
రామలక్ష్మణు లగుటఁ గారకులు సర్వ, మునకు వారలఁ జంపెద నని యొనర్చి 40

వారిఁ జంపిన హతము సర్వంబు నగును, వారిఁ జంపెద"ననినఁ గుంభశ్రవుం
ఘోరనాదం బొనర్చెను క్రూరదనుజ, వార మప్పుడు వార్ధికంపముఁ గని నన 41

అపుడు దుర్నిమిత్తము లయ్యె నధికముగను, ఘోరముగను నుల్కాశనివారయుతము
లయ్యె మేఘంబు లతిగర్ధభారుణతను, వసుధ కంపించె వారాశివనసహితము 42

మంటలన్ గ్రక్కుచున్ కోట మీఁది మీఁది మెత్త, అటవఁ దొడఁగె పక్షులు కడు నశుభముగను
పక్షు లపసవ్యగతిని దివంబునందుఁ, దిరుగ మాలికలై గ్రద్ద లరుగుదెంచి 43
వానిపై వ్రాలఁ దొడఁగె గుంభకర్ణుకు, కపముకన్నును నట్టులే యెడమబాహు
వదరె, మండుచు భీమస్వనావృత యయి పచ్చిపగా నుల్క మున్ముందు వాని కిపుడు 44
కాంతి దఱిఁగెను సూర్యుండు, కంపె నవనియు, గాఁగ వీచెను వాయువు, కనియు నిన్ని
యపశకునములు లవము లక్ష్యంబు లేక, చెలఁగె నా కుంభకర్ణుండు విధికృతమున 45
పర్వతసమానుఁడై నయాప్రబలరాక్షసుండు లంఘించెఁ బదములఁ జోద్యముగను
భీకరం బగుప్రాకారవిసర మపలఁ, గనియె నగ్నుతపిపేన ఘనచయమున 46
వానరులు పర్వతసమాను వానిఁ జూచి, చండవాయుహతిన్ మేఘసంచయమటు
దెసలకుం బాఱఁదొడఁగిరి దీను లగుచు, నతిశయం బగు భీతితో నార్తిఁ గాంచి 47
ఘననాదం బటు కుంభకర్ణుఁ డుఱమెన్ గంభీరబంధ్వానిన్
దది గన్పంతిన దిక్కులం బఱచుచున్ ధైర్యంబు గోల్పోవున
వ్వనగంచారుల ఛిన్నమేఘములగతిన్ వర్తించువారిం గనన్
మనసం దాతఁడు పొంగిపోయె మరలన్ గావించె నిర్ఘోషమున్ 48
దానవఘోరనాద మతిదారుణమేఘరవంబు మించఁగా
వానరు లందఱుం గొంద అతివైరి భయంబునఁ జాపకట్టఁగా
మానము దూలి నేలఁబడి మ్రగ్గిరి కూకటివేళ్ళతోడ స్వా
ధీనత తప్పి నేఁ బడఁ దెగ్లెడి సాలచయంబుపోలికన్ 49
కరమునఁ జాలఁ బెద్దపరిఘన్ గొని శత్రునిబర్హణార్థమై
త్వరితగతిం జనం దొడఁగు దైత్యుని భీకరుఁ గుంభకర్ణునిన్
హరులు కనంగనే భయము నందిరి చాల యుగాంతవేళ వి
కర మగు దండమున్ గొనిన కాలుని జూచినజీవులట్లుగన్ 50

౬౬

ఒక మహాద్రిమహాకూటమో యనంగ, నొక్కదూఁకునఁ బ్రాకార మొనర దాఁటి
కుంభకర్ణుండు పోవుచు ఘోరముగను, జేసిన మహానినాదంబు శీఘ్రముగను 1
వార్ధిగంభీరనాదంబువలెఁ బ్రభీతి, కరమహాశనిపోలె భీకరమహీధ్ర
భేదకధ్వనిపోలె వినిపింప నతఁడు, యమవరుణసురపతులకు నన్యులకును 2
మిక్కిలి యజేయుఁడై కను పెక్కు సెలువు, వచ్చుటం గని పాఱెడు వానరులను
వాలిపుత్త్రుఁడు వారించి వారి కనియె, నీలగజగవాక్షాదుల నిలిపి యిట్లు 3

"మిమ్ము మీవీర్యమును మఱి మీకులంబు, మీ పరాక్రమమును గటా! మీరు మఱచి
ప్రాకృతుల రీతి భయపడి పాఱనేల ? పోదు రెచటికి సిగ్గఱి భీరులార ? 4

చాలుఁజాలును మరలుఁడు చచ్చెద మని, భీతి యా పౌరుషం బిదియా ? తగునె ?
ఇంతకు నిదేమి ? రాక్షసు లిటు నిలిచిన, దిష్టిబొమ్మ దీని కిటు భీతిలఁగనేల ? 5

మనల బెదరింప నీమూడ్క మనసపయికని, బంపినారు విభీషిక భయపడకుఁడు
విక్రమంబును దీనిని వివిధగతుల, నాశన మొనర్త మాఁగుఁ" డనంగ వారు 6

చలకష్టమున మీఁద నచ్చట నిలుచుచు, గుంపుగాఁ జేరి వృక్షాద్రికూటములను
జేతులంగొని యుద్ధంబుఁ జేయ నెళ, నతనినయి నన్ని వైచి రత్యంతశక్తి 7

మదపుటేనుఁగులపధాన మహితఘోష,లగుచు నెన్నెన్ని వైచిన నతఁ డలుకఁడు
పైఁగ నాతనిఁ గొట్టిన పర్వతములు, వృక్షముగ్రమహావృక్షములును తాఁ ?

అతనివజ్రశరీరమ్ము నాఁటి, శతవిధమ్ముల ముక్కలై క్షితిఁబడియె నహో 8
వాఁడు కార్చిచ్చువలెఁ గపిసేనను నెల్ల, భస్మమొనరింపఁ దొడఁగెను భండనమున 9

వానరశ్రేష్ఠు లెందఱో వానిబారిఁ, బడుచు లోహితార్ద్రశరీరమంతు లగుచు
నేలఁబడఁ దామ్రపుష్పవికసితవృక్ష,తతులవలె నుండె రింకకొందఱు కపులను 10

భయమునన్ గంతువేయుచుఁ బయిఁ బడుచును, నొకనిపై నొకఁడెక్కి కొంద ఱొక్కకొంద
అబ్ధి దూఁకుచు నీఁదఁ గొంద ఱంబరమున, నెగురుచున్ బాఱఁ జొచ్చిరి హెచ్చు భీతి 11

వానరచయంబు నెల్ల కుంభకర్ణుండు, నలిపివేయుచునుండ వనచరులు కొంద
ఱకలి పాఱఁ సేతువు దాఁకియుండ, వెనుకకుం బోయి యుబ్బెండ నునుకొను చును 12

భయమున విమ్మనసులై వానరులు లోకం, కొంత నిమ్నస్థలంబులఁ గూర్చి పోయి
దాఁగినన్ బుత్తముల్ పర్వతంబు లను, వృక్షనిచయంబు పై కిని నెక్కి దాఁగె 13

కొన్నిబుత్తముల్ భయమున కువాల పాఱఁ, గొన్ని యయఁగంగి వార్థిలోఁ గొన్ని యుగుల
సన్నరంగని వానరులెన్నొకుల, నేలఁబడి మృతినొనట్లు చాలఁ దోఁప 14

భగ్నధైర్యయుతులై నన్న వానరులను, గాంచి యంగదుఁ డిట్లనెఁ "గపులు! యేమి
భయము మరలుఁడు చేయుఁడు భండనంబు, వెనుదిరిగి పఱవయ్యె నాకు పులు ? 15

పౌరుషంబును విడిచి యాంధ్రంగిఁ బఱనయి నిరాయుధు లింటిలో నలువ
లట ! నవ్వరే ధారుణి నంతయుఁ గొని మెలఁగు ఉత్తమంబగు బుక్కటులు 16

తలఁప మీమీకులంబులు ధన్యములను విస్తృతంబులు మీరిటు భీతిని గని
పామరులవలె సిగ్గఱి పఱుకుదరేలొకో ?, పౌరుషము వీడి పాఱుట దారుణంబు 17

మఱి యుదార్యము రిపులను మార్కొని జయ,మందుగు మటంచు మున్నాడి రాపలుకులు
మంటఁగలిసెనే ? పౌరుష మాతా కఱకుటి ?, భీరువు లటన్న జననింద నోరుతు రెటు ? 18

కీతికిపందవై యెట్లు జీవితముల భరియింపఁగఁ జూచి యన నెల్లవారు
  భయము విడిచి సత్పురుషులభంగి బ్రతికి, కీర్తి గనుటయె శ్రేష్ఠ మా నార్తి విడిచి 19
జీవితము లధ్రువంబులు చావు తప్ప, దెప్పటికిఁ బాఱిపోయిన నెందు దాఁగి
  కొన్న నని చేసి చచ్చిన నన్నఁటికిని, దివ్యులేనిమహాలోక మరుగఁగలము 20
కను నలభ్యము బ్రహ్మలోకంబు దాని, నాహవమృతుండు పడయంగ నర్హుఁ డగును
  గెలువఁగన్న మహాకీర్తి క్షితిపయి నగు, గడ్డిప్రాణమ్ము లని నిందు నొకటి గ్లు 21
కుంభకర్ణుండు పడఁ గాకుత్స్థదృష్టిఁ, బ్రాణములతోడఁ గోల్తేఁడు ఖండనమున
  దీప్యమానాగ్నిహోత్రసందీటను జిక్కు, శలభ మేగతి భస్మమై చావకుండు 22
ప్రాణరక్షణకొఱకై పాఱిపోవఁ, బెక్కువిధముల మున్ను పెంపెక్కఁగన్న
  కీర్తి సర్వము దీనితో క్షీణమగును, నొక్కటన్ బెక్కునాళన ముర్వి నగును” 23
అంగదుఁడు కనకాంగదుఁ డనఁగ నిట్లు పాటిపోవుచు భీతితో వానరు లిటు
  లనిరి శూరవిగర్హిత మైనమాట, “కుంభకర్ణుఁ డత్యంతము ఘోరముగను 24
కదన మొనరించుచున్నాఁడు కాదు మాకు, నిల్వ శక్యము సమయము నీతి కాదు
  ప్రాణములు తీపి కావె యెవ్వారికైన”, యనుచు బాఱిరి భీతితో నన్నిదిశల 25
భీమబలుఁడు భీమాకృతిఁ భీకరుఁ డగు, కుంభకర్ణుండు మీదికిఁ గొసరికొసరి
  వచ్చుచుండుటఁ జూచియే పాఱువారు, వెనుదిరిగి రంగదునివాక్యవిసరమువను 26
అంగదునివాక్యము లొసంగ హర్ష మమల, మెల్లకున్ జేరి యావానరేంద్రునాజ్ఞ
  కెదురుచూచుచు నుండిరి పగలయందు, భయము శంకయు రెండును బాఱిపోవ 27
శరభుఁడు నీలుఁడున్ ఋషభశౌర్యనిధానుఁడు నాంజనేయుఁడున్
  మణియును రంభ తారులును మైందుఁడు ధూమ్రుఁగవాక్షముఖ్యులున్
  పరగ సుషేణుఁడున్ బ్రథితవానరుఁడౌ ద్వివిదుండు నల్లరున్
  ద్వరఁ బనసుండు నేఁగిరి ముదంబున మార్కొనఁ గుంభకర్ణునిన్ 28

౬౭

పృథుశరీరులు కపివరుల్ విని తమయువరాజుమాటలు మిగుల సంగ్రామకాంక్షు
  లయి మహోన్నిద్రపటిలంగ నండ యాఁకి, వెనుదిరిగి వచ్చి రెల్లరు విక్రమింప 1
విజయమో వీరమరణమో వేఱొకంగ, వలదు మనకని జీవితభ్రాంతి విడిచి
  పెద్దగిరిశృంగములతోడ వృక్షచయముతోడ రణమొనరింపఁగాఁ దొడఁగి రంత 2
కుంభకర్ణునితో వాఁడు క్రుద్ధుఁ డగుచు, వీర్యవంతుఁడు గదఁ గొని విక్రమించి
  చంపఁగడఁగె వానరులను శౌర్యయుతుల, నేడ్గురెనమండ్రు నూర్గురి నేకముగను. 3

చేయుమందిని ధరఁ గూల్చి పిండిపిండి, గాఁగ వారలు మఱియు నుగ్రముగ నరేఁగు
శాఖామృగాధిపులు సంగ్రామవిన్యాసులు చెలరేగి తనచేతులను గొని త్వర 4
పిండిగాఁ జేసి తిరు చతిరేకముగను, ముందునకు నేఁగుచుండెను భూరిగిరుడుఁ
డహోగణంబుఁ దినునట్లు లచ్చో వుగ, నైనఁ గపులెల్లగుం గూడి యని మొనప్ప 5
ద్వివిదుఁ డంతటఁ గొని చేతఁ బెద్దపర్వతంబు గిరిశృంగి మనఁదగుదైత్యుపైని
వైచె నేఘంబు వ్రాలినపర్వతమటు, వ్రాలి విరిచెను దాని బీభత్సముగను 6
అతనిపైఁబడ కాగిరి యతనిసైన్య, భటులపైఁ బడ వారువసంక్తి గజర
దంబు లెన్నియో పిండియై ధరణిఁ గూలె, నంతఁ గపివీరుఁ డొకగిరి నన్యముఁ గొని 7
మరల విడువఁగ నదియును మరలఁ బడియె సైన్యమున గుఱ్ఱములు కొన్ని సారధిచయ
మిలను బడఁ బిండిపిండిగా నంతయు ధర, కర్దమాంసములయ్యె రక్తమునఁ దడిసి 8
రథములందున్నభీకరరాక్షసు లపుడంత కోపములై నిశాతాస్త్రచయము
విసిచి సింహనాదములు పెక్కు క్రిందఁ, బడ కొనర్చుచు నుండిరి విడువకుంగ 9
వానరమహాకాయులుకూడ వారిఁ ద్రుంపఁ, బెఱుకుచు మహాద్రుమంబుల విడుచుచుఁ గడు
రాక్షసుల యుష్ట్రముల గజరాజ వశ్వ, చయముఁ గూల్చుచు నుండిరి రయమెలంగ 10
శైలశృంగమ్ములను వృక్షసంచయమును, రెక్కటిన్ వివిధంబును నొక్కటఁ గొని
యాంజనేయుండు చని మీఁది కంబరంబు, నుండి కురిపించెఁ గుంభకర్ణునిశిరమున 11
శైలశృంగమ్ములను వాఁడు శూలముఁగొని, నడుమ ఖండించి పిండి సొనర్చె నట్టి
వృక్షసంచయవర్షమున్ వివిధముగ నలిఁ, బాత్మశూలంబునన్ ద్రుంచె నవనిఁ బడఁగ 12
నిశితశూలముఁ గొనుచు మారుతి మాఱఁగఁ గుంభకర్ణుఁగన్
పనివడిఁ బొడఁగొట్టఁగను వానరయూథప నాంజనేయుఁ డా
క్షణమున వచ్చి నిల్చె నతిసాహసయుక్తుఁగ వానిముందుఁ జే
గను గొని పర్వతాగ్రమును దాయనమై కనుపట్టుదానినిన్ 13
శైలగమానభకరవిశాలశరీరుని కుంభకర్ణునిన్
గాలము దాల్చియున్నతని కోఁగ మనందఁగఁ గొట్టె గట్టగాఁ
నేలఁ గలట్టిశృంగమునఁ గీశవిభుం డనుఁ డాంజనేయుఁ డా
శీలము గాఁగ నస్త్రమును వెంటనె కుదియఁగ గాఱ నొంటిపై 14
చలనము గని కుంభకర్ణుఁడు మహాశౌర్యంబు దీపింపఁగా
నలుకం బూని తటిత్ప్రకాశమున దివ్యంబైనశూలంబుతో
విలసత్కూటయుతాద్రిభంగి భుజమున్ భేదించెఁ గ్రౌంచమ్ము ని
మ్ములఁ జెదించె షణ్ముఖుం డనఁగ సౌమ్యున్ మారుతిన్ గెల్వఁగన్ 15

హనుమమహోభుజాంతరము నయ్యరిశూలము గ్రుచ్చికొన్నఁగా
తొను బహురక్తధార లవు డాతఁడు విహ్వలమానసుండునై
ఘననినదం బొనర్చె లయకాలభయంకరమేఘముట్టు ల
య్యనిమొన భూతజాలము భయంబున మిక్కిలి విహ్వలింపఁగన్ 16

హనుమ యటుల్ ప్రబాధితుఁడునై శరమున్ నినదం బొనర్చుటన్
గనినసమస్తదైత్యులును గాంచిరి హర్ష మనంత మాకపుల్
కనుఁగొని కుంభకర్ణుఁ గడు గాఢభయంబున వీడి సంగర
మును మఱి పాఱఁజొచ్చిరటు పూర్వగతిన్ జలనంబు నందుటన్ 17

అంత నీలుఁడు బలవంతుఁడైనవాఁడు, కపిబలంబును నిలిపి భీకర మగు కొక
శైలశృంగంబు పైచె నిశాచరుపయి, వాఁడు దానిని ముష్టిచేఁ బగులఁగొట్టె 18

కులిశసమముష్టిహతి నగి కూలి పిండి, పిండియై నిప్పురవ్వల వెలువఱచుచు
జ్వాలలం గ్రక్కుచున్ ధరాస్థలిఁ బడియెను, నంత వానరవిశ్రుతులైదుగురును 19

శరభుఁడు గవాక్షుఁడు నఱి ఋషభుఁడు గంధమాదనుండు నీలుండును మహితశూర
సింహులు లోకసారిగా గిరిశిఖరములను, శైలవృతపాదపమ్ముల సంభోగముగ, 20

ముష్టిఘాతులను గరతలమ్ములను గుంభకర్ణు మర్దించిరంతయుఁ గనలి కాని
వాని కవి హాయినే కూర్చె బాధగాక, యొడలు పట్టినసుఖమునే యొసఁగుట నని 21

ఋషభు నాకేఁగు నట్టి యెంతేని బలిమి, దృఢపరిష్వంగ మొనరించి నిలువఁ బడియె
నతఁడు రక్తంబు గ్రక్కుచు నంత శరభు, ముష్టిఘాతుఁ జేసి నీలుని మూర్ఛితునిగ 22

జానుఘాతుఁ జేసి మఱి గవాక్షుఁ బథితుని, గరతలంబునఁ గొట్టి పై గంధమాద
నుని మహాకోపమునఁ దన్నె ఘనులు వారు, వ్యథితులై శోణితోత్తుకులై పడి రిల 23

కంటిలము లైనకింశుకతర్వురుహములు,గలిని వానరవీరులగతి నరసిన
వేలకొలఁది వానరవీరు లాలసింప, కతనిపైఁ బడి రొకమారె యద్రులట్లు 24

పైఁబడుచు దంతములతోడ వానిఁ గొఱికి, రక్తసిక్తు నొనర్చిరి రయమెసంగ
కోళ్ళ రక్కరి పిడికిళ్ళఁ గోపమునను, గ్రుమ్మి జానువులం గొట్టె కుంభకర్ణు 25

భీంరశరీరు వానరవీరులు శత,విధములన్ బీడితుం జేయ వృత్తియుతము
హాద్రివలె వాఁడు కపులను హస్తములను బట్టి విఱిచి తినఁదొడఁగె ఫణిగణమును 26

ఖగకులేంద్రునివిధానఁ దీవ్రకోప,మువను, పాతాళసన్నిభమును భయంక
రంబయిన వక్త్రమున నైన రాక్షసుండు, కపుల వాఁ గేగి లోనికిఁ గడురయమున 27

చెవులనుండి ముక్కునుండి చెక్కుచెదర,కుండవచ్చుచున్నడి క్రూరుండు దీనిఁ
గాంచి సంక్రుద్ధుఁడై కపిగణము నింకఁ, జీల్చి వైచియే తినుచుండె జీర్ణముగను 28

మాంసశోణితపంకక్లేద మహి నొనర్చు, కాలవహ్ని విధంబునఁ గపిగణమును
గాల్చుచుని కేళిసలుపంగఁ గడఁగె నతఁడు, వజ్రహస్తుఁ డింద్రుని భంగి నాకరుఁడు 29

యిట్టివిధమున శూలము హస్తమునను, బరగఁగాఁ గుంభకర్ణుండు బాహుబలుఁడు
గ్రీష్మవేళ శుష్కాటవిన్ జ్రేష్ఠవహ్ని, మాడ్చివేయువిధమ్మున మాడ్చెఁ గపుల 30

వధ్యమానమహాకపివ్రజము గాఁగ, నాయకవిహీనమై మహాభయమునను
గినసి పసిపైన్య మపు గతిభయదమైన, విస్వనంబు నొనర్చె నపస్వరమున 31

కుంభకర్ణుండు కపులఁ జెక్కురఁ బధింప వ్యథితులై చాల ఖిన్నులై వానరులు
డరగి చొచ్చిరి శరణు రాఘవుని,నింతలో నంగదుం డిది యెల్ల నరసి 32

శైలశృంగంబు నొకటి హస్తమునఁ బట్టి, సింహనాదమొనర్చుచుఁ జెలఁగి మిగుల
కుంభకర్ణానుచరులు రక్షోగణములు, బెదరఁగాఁ గుంభకర్ణునియెదుట నిలిచి 33

చూచి నడినెత్తి వానిది చూర్ణమగువిధంబునన్ పైచి దానిని దత్క్షణంబు,
దానిదెబ్బను దినియును ధైర్యశాలి, కుంభకర్ణుండు మిక్కిలి కోపమునను 34

వానరుల నెల్లఁ దినివైచువానివలె రి,యంబున నదిర్చె నంగదు నత్తభీక
రారవంబును గావించి యతనిమీఁదఁ, జేత నున్నశూలము నేసె శౌర్యమంది 35

వచ్చుచును నుండ నది పైకి వానరర్షభుండు యుద్ధమార్గవిశారదుండు కరము
లాఘవంబున దానిఁ దొలంగఁ జేసి,కొని తలంబున నురమునఁ గొట్టె నతని 36

పద్దపర్వతిమంతటిపృథుశరీరు, డంగదునిదెబ్బకుం బడె నవని యయిని
లబ్ధసంజ్ఞుండై లేచి లక్ష్యము గన, యంగదుని గొట్టె ముష్టిచే నతఁడు వేగ. 37

మూర్ఛనొంది విసంజ్ఞుఁడై నేలపయి నతిండు, గాంచి దీని సుగ్రీవుండు కడు రయమున
దనపయికి వచ్చుచున్నట్టిదనుజునిగని, పర్వతాగ్రము నొకదానిఁ బట్టి చేత 38

ఘోరభంగిని నెదిరించి కుంభకర్ణుఁ, గపిమహాశోణితాంగుని గపిసమూహ
భక్షకుని గాంచి సుగ్రీవవానరవరుఁ, డిట్లు పలికెను "మూకపు లిందఱిఁ దిని 39

ఎందఱినో చంపి దుష్కరకృతి యొనర్చి, విజృంభించుచున్నావు విడిచి వారి
ప్రాకృతుల నివ్వు కచుకోరా యనియు, శైలఘాతము గీన నీచావు నిజము" 40

ఆవెడసుగ్రీవుసత్త్వధైర్యాన్వితవచ,నమ్ము విని కుంభకర్ణుండు సమ్ముఖమునఁ
బలికె నిట్లని "ఆ ద్మఖవునిపౌత్రుఁ,డవును ఋక్షరజునిపుత్త్రుఁడవును నీవు 41

నీవె యము గల్గువానరవరుఁడ వనియు, వినియె యుంటిని వట్టిగర్జన లవేల!
నేఁడు నను జూపు నిచేవ నాకు, వట్టిమార్పులతో నేమిపని!" యనంగి 42

విని సుగ్రీవుఁడు తత్క్షణంబతనిపై విఖ్యాతశైలాగ్రముం
గొనివైచెన్ బరభీకరంబుగను సంకోచింప కావంత చ
చ్చునె వీఁడంచును గాని తాఁకి యతనిన్ చూర్ణంబు చూర్ణంబుగాఁ
గను నేలంబడఁ జూచి దానిఁ గడుఁ గ్రుంగంగాంచఁగా వానరుల్. 43

పొంగింగాంచిరి దైత్యు లంతట మహాంభోరాశిచందంబునన్
క్రుంగన్ వానరవీరు నొంచు తెఱచెన్ వెన్వెంటనే వాఁడు ను
త్తుంగప్రాభవ మొప్పఁ ద్రిప్ప విడిచెన దుర్నిరీక్ష్య మహాశూలమున్
బంగారంగఁ దటిత్ప్రకాశితమునై రమ్యంబుగా నంతయున్ 44

కాంచనదామదీప్త మధికంబుగ వాఁడి గలట్టిశూలముక్
గొంచెము జంకు లేక కొని కోయని యార్చుచు వాయుసూనుఁ డం
చ్యంచితవేగియై కొనుచు హస్తమునన్ వడిఁ ద్రుంచివైచె నొ
క్కించుక హాని గానియటు లెంతయు ధైర్యముతోడ నంతటన్ 45

చేయఁబడగి మహిత కాలాయసమున, వేయిభారమ్ములన్ గడు వెలయునదియు
శూలమున్ గొని చేసెను చూర్ణముగను, వినుతహనుమంతుఁ డానందవిస్మయముగ 46

కుంభకర్ణునిశూలమ్ముఁ గొని యటు హనుమంతుఁ డొనరింప భగ్నము మహితు నతనిఁ
గాంచి వానరులందఱుఁ గడు స్తుతించి, సంతసంబున నుండి రనంతగతుల 47

గంతులు వైచు వానరులఁ గాంచియు వారలసింహనాదముల్
వింతగఁ గుంభకర్ణుఁ డటు వించు మనంబునఁ గిన్క పుట్ట న
త్యంతభయంకరం బయినయానగరాచలశృంగ మొక్కటిన్
బంతముమీఱఁ గైకొనుచు వానరనాథునిఁ జేరి వైచినన్ 48

ఎడ సుగ్రీవుఁడు మూర్ఛనంది తగులన్ బ్రహ్మాండశైలాగ్రమ
ప్పుడ నేలన్ గని రాక్షసాధములు సమ్మోదంబుతో నుండఁగా
వడిఁ జేరం జని కుంభకర్ణుఁ డతనిన్ బట్టెన్ స్వహస్తంబులన్
గడు మేఘంబును దీవ్రవాయువు లుగ్రత్వంబు దీపింపఁగన్ 49

అరయన్ భీకరమేఘమో యనఁగ నొప్పారంగ సుగ్రీవుఁ డ
వ్వరరక్షోధిపకుంభకర్ణుఁడు కొనన్ వానిన్ స్వహస్తంబులన్
కరమున్ మేరుమహాగిరీంద్ర మనఁగాఁ గన్పట్టఁగా రాక్షసుం
డురుశృంగంబున వానరాధిపతి తా నొప్పారె నత్యంతమున్ 50

ఘనసుగ్రీవుని రాక్షసాధిపుఁ డిటుల్ క్రవ్యాశనం గొంచుఁ బో
యిన రక్షోగణముల్ ముదంబువను నెంతే నాదముల్ చేయ విం
ట నెసంగంగను దేవతల్ మదులఁ గంటన్ దుఃఖహాహారవం! యం
బు వినాదంబు బొనర్చి రెంతయును నాసుగ్రీవుపై జాలిచే — 51

తలఁపంగ వానరేంద్రుని శతక్రతుతుల్యపరాక్రమాన్వితున్
విలసితదేవతాధిపనివిష్టమహాబలసంపదున్నతున్
సులభముగాఁగఁ బట్టుకొని సుందరరాఘవసైన్యమంతయున్
కలఁగుచు నట్టుచే యగుచు క్షోభమునొంచుఁ దలంచె దైత్యుఁడున్ — 52

పాటిపోయెడి కపిసైన్యవాహినులను, గుంభకర్ణునిచేతఁ జిక్కుట కపిపతి
యెఱిఁగి హనుమంతుఁ డెదలోన నిట్లు చింత,నందసాఁగెను మతిమంతుఁ డగుట మిగుల — 53

"పట్టుపడె నిట్లు సుగ్రీవవానరవిభుఁ, డేమి చేయుటయో తోఁప దించుకంత
చేయఁదగినదే సర్వదా చేయువాఁడఁ, జేయఁదగనిది నాచేతఁ జేయఁబడదు — 54

అగుదును బర్వతోపముఁడనై క్షణమందె వధింతు రక్కసున్
నెగడుమదీయముష్టిహతి నిర్భరమై యది రాక్షసేంద్రునిన్
నొగులఁగఁ జేయఁ బ్రాణములనుం గొను నిట్టులు వాఁడు చచ్చినన్
బగతునిబారినుండి కడు వానరనాథుఁడు వచ్చు బైటికిన్. — 55

సంతసించును వానరచయము మిగుల, నిట్టి విడిపించుకొన నోపు నట్టిభయద
బంధమైన స్వయమ్ముగ స్వర్గవాసు, లురగదానవులోకటయి యున్నఁ దాఁకి — 56

సురశైలప్రహారాభిహతుఁ డగుటను మూర్ఛ మునిఁగెను వానరపుంగవుండు
క్షణములోపల లబ్ధసంజ్ఞుఁ డగుచు, వచ్చుఁగాక్షత! సుగ్రీవవానరపతి — 57

వచ్చి కాపించుఁగాక్షత! వానరులకు, క్షేమ మియ్యఁగా నయ్యదే శీఘ్రముగను
కా దనుచు నేను విడిపింపఁగా నతినిని, గల్గు నప్రీతి,నశియించు ఘనయశస్సు. — 58

వుదన్ నేను సుగ్రీవఘనపరాక్ర, మాన్వితవిముక్తి గాగుదాఁక నరయుచుందు
నింతలో దీనతం గని స్వాంతములను, బ్లవకులను నిలుపుదుఁ బౌరుష మిది — 59

అనుకొని మహానుభావుఁ డానాంజనేయుఁ, డాపి కపిసేన మిగుల ధైర్యంబు నొసఁగి
యుద్ధసుముఖముఁ గావించె సుజ్జ్వలములు, శౌర్యసాంత్వనవచనముల్ చక్కఁ బలికి — 60

అని నాపిమ్మటఁ గుంభకర్ణుఁడు కపిస్వామిన్ బలద్గ్రీవు సూ
ర్యనిపుత్త్రుం గొని హస్తయుగ్మమున లంకోర్వన్ విమానంబులన్
ఘనసౌధంబుల నుండి యూరనిపయిన్ గంజాతపత్త్రేక్షణల్
సుతిన్ బుష్పసువర్షముం గురియఁగా విస్మారగంధాక్షతల్ — 61

మఱి లాజల్ వెదచల్లఁగా బహుళముల్ మర్యాదఁ బన్నీరు చ
ల్లిరి దానన్ సమశీతలంబగుటతో లేచెన్ మహాగ్రీవుఁ డ
వ్వరసుగ్రీవుఁగు మూర్ఛదేఱి తెలిసెన్ వైరిప్రహస్తంబులన్
గరమున్ బందిగ నుంట తాను నది లంకామార్గమాటన్ మదిన్ 62

క్రమముగఁ దెల్విగాంచి యిటు గాఢభయంకరశత్రువర్యహ
స్తముల దృఢప్రబద్ధతయు దాఁ మహాపురిలోని రాజమా
ర్గముగ నెఱింగి యంతఁ గపిరాజు కనుం దలపోసె నాత్మచి
త్తమునను 'బంధితుండనయి దానికి నేమి యొనర్ప నర్హమో 63

అది యొనరింతు వానరుల కందఱికిన్ మహితేష్టమానటుల్
ముదము సుఖంబుఁ గల్గునటు భూరియశంబుగ" నంచు నెంచి స
మ్మదమున వాఁడిగోళ్ల రిపుమంజులకర్ణము లూడఁజేసె ము
క్కుదళనసంహతిన్ బడిమెఁ గ్రుమ్మెను గాన్లను వానిపార్శ్వముల్ 64

ఊడిపడంగఁ గర్ణయుగ మూడిపడంగను ముక్కుప్రక్కలున్
తోడుచునుండఁ బ్రాణములు దుర్భరమర్దనఁ గుంభకర్ణుఁడున్
తాడితపన్నగంబుగతి ధైర్యము వీడి క్రుధన్ వహించుటన్
వీడఁ గపీంద్రు నేలఁబడఁ బెక్కువిధంబులఁ ద్రిప్పి కొట్టుచున్ 65

పడిపడఁగాను నేలపయి వానరనాథుఁడు విక్రమించుచున్
వడివడిఁ బోయె నాకసమువంకకు మింటిపథంబునం జనెన్
చిడిముడిపాటు గాంచకయె శ్రీరఘురాముని సన్నిధానమున్
బడసెను ప్రాణసంకటము పాసి సురక్షితుఁడై రయంబుగన్ 66

కర్ణనాసావిహీనుండు కడుఁ బరాజితుండునయి కుంభకర్ణుండు తోఁచె నపుడు
రక్తసిక్తగాత్రుండయి రమ్యనిర్ఝరీయుతగిరిశైలం బనురీతి నంత 67

శోణితార్ద్రమహాకాయశోభితుండు, కుంభకర్ణుండు మిగుల నకుంఠబలుఁడు
భీమవిక్రముఁ డరిగెను వెనుదిరిగి రణంబు సల్పఁగ సురల మనమున నెంచి 68

రక్తము స్రవించుచుండఁ గరంబు క్రోధ, మతిశయింపఁగ నీలాంజనాళియట్లు
మహితసంధ్యాసమయమేఘమండలియటు, కుంభకర్ణుండు తోఁచె సక్రోధి యగుచు 69

తనచేఁజిక్కినవానరాధిపుఁ డటుల్ తప్పించుకొంచున్ వెసం
జన నత్యంతము క్రోధముం గని కరస్థంబైన దేయాయుధం
బును లేమిన్ గొని ముద్గరం బొకటి యేపుం జూపఁ గుంభశ్రవుం
డని గావింపఁగ నేఁగె నాప్రళయకాలాగ్నిక్రియన్ వేగమే 70

వెడలి కపిప్రపంచమును వేగమె చొచ్చి తినఁదొడంగె ని
క్కుడు రుచి వారలన్ గ్రుధరొ ఘోరముగా నెఱుఁగంగలేక యె
వ్వఁడు కపి రాక్షసుం డెవఁడు వైరి యెవండొ యెఱుంగలేక చే
ష్టపడిన ఘుధ సందడిని యెట్టి తినుగా గడుమోహితుండునై 71
తిరయఁగ వ్యాప్తి పెగలి యుగాంతమునన్ దినివేయు జీవులన్
ఒనిపరి యట్టు రాక్షసుఁడు పట్టి తినున్ దనవార్చితమున్
హరులని కాదు ఎక్కురను నవ్వుల కొక్కరి నిర్వరన్ ద్రయిసి
మఱియును బెక్కురన్ గలిసి మంచియుఁ జెడ్డ యెఱుంగి మింయున్ 72
సయదపాతాళబిల మనఁ బరగునోట, వైచుకొనుచుండి నములంగ వానరులను
నతనినోటినుండి ప్రవాహావితతిగఁ గన్నుఁ, గాఱుచుండ నెత్తురు మజ్జ వాఁడు తిరుగు 73
వానరులు మోదుచున్నను బర్వతాగ్ర, వితతిచేతను గడు లక్ష్యపెట్టకతఁడు
కపుల విఱచుచుఁ దినుచుండఁగాఁ గపులును, రాముఁడే దిక్కటంచును రణ మొనర్ప 74
కుంభకర్ణుఁడు తఱుముచుఁ గోరి వారిఁ, బట్టి పందల వేలను బహువులను
జట్టు ముట్టియుఁ దినుచుండఁ జూచె రిపుని, పరబలార్దనలక్ష్మణప్రభువు కరుణ 75
యుద్ధమొనరింపఁ దొడఁగి యత్యుద్ధతిమెయి, సప్తశరములఁ గొట్టె నిశాచరుఁడును
వానిని వినాశపఱచుచు వడిఁ జనుచును, లక్ష్మణుని వీడి రాము పైకంబ రాఁకె 76
భూమినెల్లఁ బగిల్చెడిపాలువు లొఁచి, రాముపై నేఁగుఘోరరాక్షసుఁడయి
రౌద్రనామకాస్త్రంబు వేసె రాఘవుండు, నిశితబాణము లేసె నన్నియు మరలను 77
కుంభకర్ణవక్షంబునఁ గ్రుచ్చుకొనఁగ, వాఁడు క్రోధంబునన్ ద్రిమ్మి వైవఁ దలఁచి
పరుగులెత్తఁగ రామునిపై పతినికి, నోటినుండి మంటలు వచ్చె నూఁఖగతుల 78
రామఘోరాస్త్రవిద్ధుఁడై రాక్షసుండు, కపులు భయపడి పరుగెత్తు భంగి నఱచె
నఱచి ముందున నేఁగిన నతనిపైని, బ్రాణహారి వ్యాధియంబు పగుల జేసె 79
దానఁ గుంభకర్ణహస్తము నున్న, భీమగద నేలఁబడె మఱి పెక్కులైన
యాయుధంబులు భూమిపాలయ్యె నైనఁ, గరిపరిణయుగ్మమున వాఁడు దురము నొనర్చె 80
బాణాలు గ్రుచ్చుకొనుటచే వానిదేహమెల్ల రక్తముల్ గాఱంగ నపుడు పతఁడు
గల పెలయేళ్లతో నున్నశైల మనఁగఁ, గ్రక్కోపంబు పేరి రుధిరముచేత 81
గద్దించు మూర్ఛిల్లి ఘోరముగను, వానరుల రక్షసులఁ బట్టి బహువిధములఁ
చఁ బరుగిడుచున్ యుముం జవఁగఁ దోఁచి, భీమపర్వతశృంగంబుఁ బెఱికి లేచ్చి 82
ముపై వేసె నది వచ్చి రాముఁ డాఁపు, లోననే సప్తబాణముల్ తాను వైచి
దాని భిన్నము గావించె దత్క్షణంబు, రాముఁ డది పడ నేలపై రయము మొసంగ 83

వానరులు చూడఁగా రెండువందలైన, దత్తు రద్దానివలన వని యెంగిలి గ్రహి
    యించి శరవర్షమున దాని నెలకుఁ బిండి, యంత గావించె శ్రీరామవీరవరుఁడు. 84

మహితధర్మాత్ముఁడైన లక్ష్మణుఁ డపు డిట్లులనియె రాముతోఁ గ్రూరుఁడైన కుంభ
    కర్ణుఁ బరిమార్చుయత్నముల్ గాంచి పెక్కు, "రామ! కంటివె యీఘోరరాక్షసుండు 85

మత్తశోణితగంధియై మది నెఱుఁగక, కపులు విరిని గిరు తాకినను లనియును
    నుభయులను బ్రమింగుచున్నాఁడు సుభటులైన వానరుల్ పెక్కుమంది కుంభకర్ణు 86

నిచ్చెనె నెక్కి యున్నచున్న వీఁడు వదల, నుదలనెంచి పడిపోవు మేదిని యి
    వంపనెంచు వానరచయము నింక", న్నలక్ష్మణువాక్యంబు లాలకించి 87

పెక్కుమంది కపుల్ రయమెక్కి కుంభకర్ణునియెడ గూడి యుండిరి కదలమెదల
    నీక యతనిని దిక్కుల నేకముగను, వాఁడు తద్భార మధికమై వరగుకలన 88

దుష్టహస్తి మావటివాఁడు తోపువడఁగ నొడలు అదరఁ గదిపెడిరొప్పు తోఁచఁ
    గదిపె నా కుంభకర్ణుండు క్షణములోన నింతమంది కపుల్ పడి రిలపయిఁ గడు. 89

చూచి విదళితకపులను శూరవరుఁడు, రాముఁ డెంచెను వీఁడు దుర్మార్గుఁ డనుచు
    వెంటనే యుత్తమం బగువిల్లు దీసి, క్రోధతామ్రాక్షుఁడై శత్రుకూటమి నిఁక 90

నిగ్రహింపఁ దలంచెడినెఱవునఁ జనెఁ, గుంభకర్ణునిమీఁదికిఁ గుంభకర్ణు
    భీతులైనట్టివానరుల్ ప్రియముగఁ గని, రారయూత్తముఁ డరిపయి నరుగు దేర 91

కనకవిచిత్రమై దృఢముగాఁ జెలువందెడినారి న్యగ్రమై
    కొనఁబడఁ గ్రూరసర్పమటు గట్టిధనుస్సును భీమబాణముల్
    గొనిచనెఁ గుంభకర్ణుపయిఁ గూల్పఁ గదంగున వానరాదిక
    మును గడు రాఁబడించి రఘుపుంగవుఁ డద్భుతవిక్రమాంకుడై 92

వరగదాశితోడను బరివృతుఁడయి, యనుసరింపఁగ లక్ష్మణుం డమితవీర్యుఁ
    డనుచుమాలు ఎదురయి దైనరాము, నగ్రగుఁడు చనెను వధియింప శత్రువీరు 93

నరిగి గాంచె మహాత్ముఁ డాతులరత్నం, దయుకిరీటు నరిందము సర్వదేహ
    శోణితాప్లుతు వఱబలు నసురుఁ గుంభకర్ణు సక్రోధు మహితదిగ్గజమువలె 94

వెదకి వెదకి వానరులను వదిమిపట్టి, మ్రింగు వాని దైత్యపవేము వింధ్య
    మందరసమాన దేహుని మహితకాంచ నాంగదవిభూషణున్ శోణితాక్షియుగళు 95

వాల్కతో నొంటిపైఁ గలనల్ల నాఁడు, కపులను మ్రింగుచువానిఁ బ్రళయ
    వేళలఁ జరించుయముభంగి భీకరుఁ డయి, దీప్తవహ్నిగతంబువఁ దేజరిల్లు 96

రాక్షసశ్రేష్ఠుఁ గనుఁగొని రయమునీతఁ, జ్యానినాదంబు గావించె వతికయుతుగి
    దాని కెంతయుఁ గోపించి దానవేంద్రుఁ, డరిగె రామునిమీఁదికి వని యొనర్ప 97

ఘనవాతోద్ధతమేఘకల్పుని భుజంగశ్రేష్ఠభోగోపమం
బును గార్కొన్నయుఁ గల్గుబాహుయుగళంబున్ బూని ఘోరాద్రివో
యనఁగాఁ బైఁబడువాని రాక్షసుని గర్వాంధున్ ఖలున్ గుంభక
ర్ణుని జూడంగనె రాముఁ డిట్లనియె ధీరుండై మహావీరుఁడై 98

'రారా రాక్షసవర్య! మానుము విచారంబున్ త్వదర్థంబె యీ
నారాచంబులు విల్లు బూనితిని విన్నావా ననున్ శక్రశ
త్రూ' రామున్ క్షణమాత్ర నిన్ను నొనరింతున్ మూర్ఖ! నిర్జీవుఁగా
రారా రార" యనంగ నవ్వుచుఁ గడున్ రక్షోవిభుం డంతటన్ 99

వికృత భీమస్వనంబున వెడలె రాము, పైకి సంక్రుద్ధుఁడై పాఱ వానరచయ
మఖిలకపులగుండెలు జాఱ నారవమును, నంబుదంబటు రావించి యనియె నిట్లు 100

రామచంద్రునితో "ఓయి రామ! వినుము, నే విరాధుఁడఁ గాను నన్ నీవు గెలువ
ఖరుఁడఁ గాను కబంధుండఁ గాను మఱియు, వాలిఁ గాను బడిపోవ నీబాణమునను 101

నేను మారీచుఁడను గాను నీకు నోడఁ, గుంభకర్ణుండఁ దెలియు మకుంఠబలుఁడ
చూడుమీ ముద్గరం బెంత మనిశితంబొ, సర్వకాలాయసమయంబు శౌర్యమునను 102

దీననే నేను జెక్కుర దేవతలను, దానవుల గెల్చినాఁడ నింతకుమును విను
చెవులు ముక్కును పోయినన్ జెట్ట నాకు, లేదు రవ్వంత బాధయు లేదు నాకు 103

నీపరాక్రమ మెల్లను నీకఁ గల్గు, శక్తి యంతయుఁ జూపింపు చాలు దేని
నాశరీరంబు మాఁపఁ గన్నంత దాని, నిన్ను మ్రింగెద" నన్నంతనే రఘుపతి 104

సునిశితబాణజాలమును సూరవరుండయి కుంభకర్ణుపై
ననుపమభంగి వజ్రిసమమైనవి వేగమునన్ సుపుంఖముల్
గనినవి పెక్కు లేయఁగను గాయము నిండఁగ నట్లు నిల్చె నా
దనుజుఁడు భీతినందఁడు వ్యథంగనఁ డించుక సంచలింపకే 105

శరమెదిర్చి మున్ను ఘనసాలము లేడిటిఁ గూల్పఁగన్నదో
శరవరమదె వాలి నిల శాశ్వతభంగిని గూల్పఁగన్నదో
శరములు వాని నేసినను జావఁడు క్రుక్కఁడు కుంభకర్ణుఁ డు
ర్వర నటు నిల్చె నించుకయు బాధను గాంచఁడు తూలఁ డేమియున్ 106

శరజాలంబది వారిధారలటు నిశ్శబ్దంబుగాఁ గుంభక
ర్ణ రయంబారఁగఁ జేరి మాటుమణఁగెన్ దోరంబుగఁ బ్రాగఁ ద
ద్వర దేహంబున ముద్గరంబునను నేలద్బాణజాలంబు ద
ప్పక భంగిన్ దొలఁగించుకో గలిగె నిక్కంబై నశక్త్యున్నతిన్ 107

కడు శితజానులిప్తమును గాఢభయంకరమున్ సురాదికిన్
విసుచును వీఁడు దీని వని విహ్వలచిత్తులునై కపుల్ కడుం
గడు భయమంది పాఱునటుగా రణమందమునం జేయఁజాలి రొ
ప్పెడు ఘనముద్గరంబువను వీరుఁడు ద్రోలెను వానరావళిన్ 108

ఘనవాయవ్యమహాస్త్రమున్ దొడఁగి యాకాశోద్ధృవంబోన్నతుం
డనుకూలప్రగతిన్ రయంబుగను నేయిన్ బోయి వెన్వెంటనే
ఘనమౌ ముద్గరయుక్తబాహువు నదే ఖండించినన్ వాఁడు చే
సెను నాదంబు భయంకరమ్ముగను విచ్ఛిత్తిన్ కరం బందుటన్ 109

ఆయుధసంయుతం బయినహాస్త్రము వేగము నంది యెంతయున్
పోయిపడెన్ గిరీంద్రమటు భూరిభయంకరభంగి సేనలో
నేమొడఁ బడ్డదో యచట నింపుగ నిల్చినవారు వానరుల్
గాయము లంది పిండియయి గాంచిరి స్వర్గము నెంతమందియో 110

హతశేషుల్ కపు లంత నెంతయు విషణ్ణాత్ముల్ భయభ్రాంతులై
కుతుకంబున్ గలఁగంగఁ జూడఁగ మహాఘోరంబునౌ యుద్ధ మ
ప్రతిమానంబుగఁ గుంభకర్ణదనుజున్ రామున్ గనుంగొంచు ని
ల్చి తదీయాహవ ముద్భటంబగుటఁ జూచెన్ వానరానీకముల్ 111

ఎంతయుఁ గుంభకర్ణుఁడు నికృత్తకరుండును హీనసత్త్వుఁడై
వింతగ నగ్ని మాడిపడఁ బెంపును గోల్పడు పర్వతంబటుల్
సుంత కలంగియున్ మరల శూరతఁ గాంచుట నున్నచేతితోఁ
బొంతఁ గలట్టివృక్షమును బూనికఁ గైకొని చేసె యుద్ధమున్ 112

సన్నగభోగకల్ప మగుబాహువు బాహువులో నివృక్షమున్
దిన్నగఁ జూచి రాముఁ డొకతీవ్రభయంకరబాణమున్ గడున్
సన్నుతమున్ సువర్ణమయశాశ్వతమైంద్రమహాభిధాన మ
త్యున్నత మేసి నేసినను దోడనె యయ్యది శీఘ్రగామియై 113

సాలముతోడఁ గూడినప్రశస్తనిశాచరవీరహస్త మా
భీలత ఖండితం బయిన వెంటనె వేగముగాఁగ నేఁగియున్
శైలముభంగి నేలఁబడెఁ జచ్చిరి పెక్కురు దైత్యవానరుల్
సాలశిలాచయంబు లను జక్కగనుగ్గుగఁ మైఁబడంగనే. 114

కరయుగ మిట్లు విస్మితను గాఁ దివిఁ గాంచి కలంగ కైకసీయున్
త్వరితగతిన్ రణ ప్రాంగణ దగ్గఱికిన్ జనుదెంచు రాక్షసున్
బరమపవంబొనర్చు భుజలు బాణయుగంబున నర్ధచంద్రమున్
రపరంగాత్రముం దతనిపాదయుగంబును స్రొంపు నవ్వియున్ 115

ధరఁబడునేళ రాక్షసుని దారుణపాదయుగంబు దిక్కులున్
మఱియు విదిక్కులున్ గిరులు మాన్యమహార్ణవముల్ గుహాళ్ మహా
పుర మది లంక సేనయును భూరికపిధ్వజ సేనలెల్ల వ
ణ్యురపడ వీకరారవము పొల్చెఁ బ్రతిధ్వనియుక్తి మెల్లెడన్ 116

కరములు బాహువుల్ పడినఁగాని చలింపక కుంభకర్ణుఁ డు
ద్ధుర ఒషబౌముఖాభ మగుతోరవునోరు భయంకరంబుగాఁ
దెఱచి పయింబడం గడఁగె ధీరత గ్రిలుచున్ గడున్ మహాం
బరమున చంద్రుపైఁ బఱొకుభంగిని రాహువు విక్రమించుచున్ 117

హేమపినద్ధపుంఖముల నెంతయు నొప్పెడిబాణముల్ కడన్
రాముఁడు వాఁడియైన వట రాక్షసువక్త్రము నిండునట్లు సం
స్తోమము గాఁగ వైవ నెఱుతోఁపక వాఁడును మాటరాక తు
ల్గో మహితధ్వనిన్ బలుకు మూర్ఛనిద్రాళను మూర్ఛితుండునై 118

అంతట రామచంద్రుఁడు రయంబున సూర్యమరీచికల్పమై
వింతగ బ్రహ్మదండమును భీకరకాలయమున్ దలంపఁగా
నెంతయుఁ బోలుచున్ నిశిత మింద్రు వరంబు వాయువేగమం
క్రాంతము స్వర్ణపుంఖమున గ్రాలెడుదానిని వజ్రశల్యమున్ 119

అసమాన తేజమును వత్యద్భుతం బగు బానుకాంతియున్
గని కీలసిల్లుదాని నధికంబు బలం బెసల రి వైచినన్
దనుచు మహో రంబదియు సర్వదిశావళి నింపి కాంతులన్
ఒనుగ ధూమవహ్నిగతి భీకరదగ్ధనమై జరాకిన్ 120

ఘనశక్ర శాసవీర్యవిక్రమములన్ గంభీరమై యొప్పుచున్
తునిమెన్ రాక్షసకంఠమున్ క్షణములో దుర్వారమై యున్న వృ
త్రునికంఠంబును గ్రొందినట్లు మహితేంద్రుం డెంతయున్ విక్రమం
బున వైవంగని గట్టివజ్రము కరంబున్ లోకముల్ పొంగఁగన్ 121

లనరఁగఁ బర్వతేంద్రమహితం బగుకూటము గాఁగ నంతయున్
గనఁగ వివృత్తదంష్ట్రిమును గాంచనకింకిణిపంచలాత్మకం
బును నగుకుంభకర్ణగళము క్తశిరం బది యొప్పు రాత్రి నిం
టను యుగతారకింబునికటంబున నొప్పుచుచంద్రుఁడుల్లగన్ 122

రావణశరాభిఘాతమున రాక్షసుమస్తక పద్రిసన్నిభం
బై మహిఁ బడ వేళఁ బథమందునఁ జ వ్యాలు గోపురంబులున్
భూమిపడెన్ మహోన్నతము భూరిమకోట్టనితాంతమున్యసం
స్తోమము నేలఁ గూలెఁ బరశోభసమస్తము నాశనంబుగన్ 123

మీఁగఁ బడునేమి యున్న యమేయభయము, తోడఁ బాతెడుకపుల నెత్తులను పకట
మాటుమణఁగెను నొకకోటిమందికపుల, చయము తత్కుంభకర్ణమస్తకము పగట 124

దానవనాథుకాయ మతిదాతహిమాద్రివిధంబునన్ రయం
బూనిపడిన్ మహోదధిని నొవ్వగ నందుఁ జరించుఘోరమా
మీనచయంబు గ్రాహతతి మేకర సర్పసమూహమంతయున్
దానని మార్ణమయ్యెఁ గడుధారుణిఁ జొచ్చె వనంతరం బడే. 125

సురలకు భూసురాళికిని శూరరిపుండగుకుంభకర్ణుఁ డీ
తెరఁగున జావ సంతసము తెల్పఁగఁ గొండలు సంచరించె భూ
సురులు సురల్ మదంబునను జొక్కి సి పోలిరి సంతసంబుతోఁ
బరుగిడి నాట్యమాడిరి శుభధ్వనులన్ జయశబ్దనంబులన్ 126

మఱి దేవర్షిమహర్షిపన్నగులు సమ్యగ్దేవతల్ యక్షులున్
మఱి గంధర్వసువర్ణగుహ్యకులు సమస్తమ్ముల్ నభోవీధి సం
చరియింపంగనువార లెల్లరును హర్షస్వాంతులై మిక్కిలిన్
వరరామప్రభువీర్యవిక్రమములన్ శ్లాఘించి రత్యంతమున్ 127

అనిమొనఁ గుంభకర్ణుని వధాదికమున్ గని యెల్ల రాక్షసుల్
మనముల ఖేదమందగనుచు మాటికిమాటికి చెప్పి రంతయున్
ఘనరఘురాముముందు మునుఁగాంచి యరన్ హరి నెంతవేడ్కగా
ననుచు మహార్తి రాక్షసనికాయము చే నిపు డంగకంటగా 128

ఏగతి రాహువుక్తుఁడయి యొంతయు వెల్గుచు జీవలోకమున్
వేగఁ దమస్సునుండి విడిపించునొ దివ్యసహస్రరశ్మి య
ట్లే గురుకుంభకర్ణు నని నిట్టె వధించి రఘూద్వహుండు సం
యోగమునన్ గపివ్రజపయోనిధి నంతయు నింపఁజేసెనన్ 129

ఆతని తేజముం గనుచు నద్భుతహర్షమునంది వానరుల్
చేతము లుల్లసిల్ల విలసిల్లు ప్రబుద్ధసరోజరాజి నా
కీతిని బాసి రాఘవిభుఁ బ్రీతిని గొల్చి రనేకరీతులన్
ఖ్యాతు మహాబలున్ రిపునికం దడఁగింపఁగ దివ్యవిక్రమున్ 130

అనుపమయుద్ధరంగములయందు జయమ్మును గాంచి మించి కీ
ర్తిని గని దేవమర్దనవరిష్ఠుఁ డనంగను నున్నకుంభక
ర్ణుని మృతి నందఁ జేయుట కనుంగొని రాముఁడు సంతసించె నె
మ్మనమున వృత్రుఁ జంపినయమర్త్యపతిన్ సరిపోలి మెఱయుచు 131

ఉలా

రాఘవమహాత్మ్యచేతను రావణానుజుండు కుంభకర్ణుండు చచ్చుటఁ గనుఁగొని
పోయి చెప్పిరి రాక్షసుల్ నాయకుండు, రాక్షసాధిపుఁ డైనట్టిరావణునకు 1

"రాజ! కాలసంకాశుఁడై రణమునందు, ద్రోలి ద్రోలి వానరసేన దొరికినంత
మందికపులను మ్రింగి తానంత మృతిని, బడసె మనకుంభకర్ణుండు కదనమునను 2

ఒకముహూర్తము తపియించి యుజ్జ్వలమగు, రామతేజస్సునన్ శాంతధాముఁ డయ్యెఁ
బడియె నర్ధశరీరము వార్ధిలోన, చూడఁగ భయంకరంబయి చోద్యముగను 3

కంఠము భుజంబులున్ మఱి కాళ్ళు రెండు, రామశరఖండితంబులై రక్తము ప్రవ
హింప నేర్పడయ్యె, సగ మొడ లేఁగుదెంచి, కూలె నడ్డముగా లంకగుమ్మమందు 4

పర్వతము భంగి,నీభ్రాత పరామరాము, శరనిపీడితుఁడై యుద్ధచండమునను
వికృతరూపమ్ముఁ గాంచెను విపినమందు, దావపావకదగ్ధపాదపముభంగి" 5

కుంభకర్ణ మహారణకోవిదుండు, నమితబలుఁడును రణమున నట్లు కూలె
నన్నవార్తను విని రావణాసురుండు, శోకసంతప్తుఁడయి మూర్ఛపోఁక పడియె 6

చచ్చె నిట్లు పితృవ్యుఁ డన్ సంగతి విని యంత దేవాంతకనరాంతకాదులు త్రిశి
రుండు నతికాయుఁడున్ గడు రోదనంబు, చేయ మొదలిడి రతిదుఃఖచేతసులయి 7

రామశరశరపీడితుఁడై మరణము, నందెను సహోదరుం డన్నయది వినఁగనె
యంత మహోదరుండును మహాపార్శ్వుఁడను నుభయులు సహోదరు లమింది రయ్యో!యటంచు, 8

స్పృహయె లేకుండఁ బడి కొంత కెటులో కాంచి, కొంతస్పృహ రావణుం డిట్లు కుందుచుండఁ
గొడఁగెఁ దమ్ముని కొఱకయి తూలి సోలి, దీనుఁడై "వీర! అరివీరభీమవహంత! 9

దైవికంబుగ నిన్నిట్లు నీవు విడచి, యమునిసన్నిధి కేఁగితివా! మదనుజ!
అకట! నను బంధుజనుల దుఃఖార్తి ముంచి, రిపుల వదలించి విడరించి యెటు దరిగితె! 10

ఒంటి నను వీడి యేఁగుట యుచితమగునె, ఖడ్గభుజమ్మువు నాకు నెక్కమిబము
నమ్మితిద! దేవతలనైన నెమ్మనమున, లక్ష్యపెట్టను నింతకాలమ్ము లనఘ 11

దేవదానవదర్పఘ్నదివ్యకీర్తి, నంది కాలాగ్ని కల్పుఁడ వైన నీవు
కటకటా! రాముచేత సంగ్రామమందు, నెట్లు హతినందినాఁడ వో హీనగతుల 12

పరమభీకరవజ్రసంపాతమునను, జీవహానిఁ గాంతి యార్తిని నొందవట్టి
నీవు రాముని బాణంబుచే విడిచితి వెట్లు ప్రాణమ్ము లకట! ప్రాణంబు దాల 13

దేవగణములతోఁ గూడి దివ్యమునులు, ఋషులు గనిని యనంతాఁడి యుబ్బి బసన
నుం గని నితాంతహర్షమ్మునుం గనుచును యుద్ధయత్నము గొనఁగిం దేలి కరట! 14

కొల్చియుండఁగ వానరప్రవరులింక, ద్రుతము వెంటనే మనమహోదర్గము
ద్వారముల నెక్కుఁగను సర్వంబు వశము, గాఁగ రాజ్యంబుతో నేమికార్య మింక! 15

ఏమి చేసికొందును సీత నింక నయ్యొ, కుంభకర్ణునిమృతితోన కూలిపోవ
నస్మదీయశౌర్యవిలసితి యనెడి సౌధ, మక్కటా! భ్రాతృహంత యౌనట్టివాని 16

రాము నిప్పుడె నేను స్వర్గంబునకును, బంపకయె యున్న మఱి యింక బ్రతుకు దేల!
చచ్చుటయె మేలు వ్యర్థమౌ సరణి బ్రతికి, యుండుటకంటెను గావున నొంటిగనని 17

భ్రాత యేఁగినదేశంబుఁ బట్టి పోదు, నతనితో నుండిపోవంగ నభిలషించి
భ్రాత విడిచి క్షణంబును బ్రతుకఁజాల, బ్రతికి యిల నిల్వఁజాల నేపగిది నిఁక 18

నన్నుఁ బూర్వాపకారిని గన్నయంత, మిక్కిలి హసింత్రు దేవతల్ ఎక్కువగను
నెట్లు గెలువంగ నోపుదు నింద్రు నింక, నీవు లేనినే నొక్కఁడ నోర్వఁగ్రా! 19

తొలి విభీషణుఁ డన్నట్టిపలుకె యిపుడు, తథ్యమయ్యె గదా మహాత్మ్రబుద్ధి కాప
పలికినట్టి దజ్ఞానవివశుఁడ నగుచు, నేను గ్రహియింపనైతిని నెక్కుడుగను 20

కుంభకర్ణప్రహస్తులు కూలిపోవ, టాదిగా విభీషణుమాట లతిశయముగ
నన్నుఁ గలఁచుచు నున్నవి, సన్నుతగుణా, ధార్మికుని శ్రీకరాత్మ నన్నాగ్రజుని 21

పురము వెల్వడఁ జేసినభూరిపాప, మంతయును పండె యకట! యిరావణ నాకుఁ
దారుణంబుగ నొసఁగుట తథ్య మనుచుఁ, దెలుపుచున్నది లేక సందియ మింక 22

అని బహుభంగులన్ హృదయ మార్తిని గుందఁగ నాకులాత్ముఁడై
చనియెను కుంభకర్ణుఁ డని చాల విషాదము దైన్యముం గనెన్
దనుజవిభుండు నింద్రుని మదంబున గెల్చి భయంకరుండునై
వినుతుఁడు కుంభకర్ణుఁ డియు వీడెను ప్రాణము లంచు నేడ్చుచున్ 23

ఉగా

రావణదురాత్ముఁ డిట్లు దుఃఖావమాన,మగ్నుఁడై విలపింపఁగా భగ్నహృదయుఁ
డనియెఁ త్రిశిరుండు జాలినిట్లని "మహాత్మ!, తగు మహావీర్యుఁ డా కుంభకర్ణుఁ డనిని 1

వీరమరణంబు నందినవిధముఁ గనఁగ, మిగుల సంస్తుత్యుఁ డగుఁగాని వగలఁ జొకులఁ
దగినవాఁ డెట్లుకానయ్య! క్ష్మాపతులకుఁ, గాదు కర్తవ్య మిట్టిది ఖము తలంప 2

నీ నాఁడు చాలవా [illegible], రూపుమాపఁగ [illegible] లేపగిదిని
[illegible] పంపఁగా వంత, బ్రహ్మ యిచ్చినశక్తులు పరగు నీకు 3

కవచ [illegible] ధ్వజ [illegible]
మేఘనిస్వనము నీకు [illegible] 4

ఆయుధము చేతిలో లేనియప్పు నిన్ను, [illegible]
ఇపుడు సర్వాయుధుండవు నిపుణమతిని, రాము గెల్చెద వంచెల రావణ! నృప! 5

ఉండుమీ సుఖముగ నింటిమొద్ద నీవు, నేను రణమున కేఁగి నీరిపులను
దన్నుకొనిపోదు గరుడుండు పన్నగములఁ, దన్నుకొనిపోవునట్లు యుద్ధంబునందు 6

శంబరాసురు నింద్రుండు చంపినట్లు, నరకదానవు మును హరి నఱకినట్లు
నేను రాముని రణమున నిమిషమందె, భూపతిఁ జేయఁ జాలుదఁ జూడవచ్చు" 7

అన్నత్రిశిరుని వాక్యంబు లాలకించి, పొంగిపోయెను రావణమూర్ఖుఁడు కడుఁ
గాలచోదితుఁడై పీడఁగన్నయట్టి, ప్రాణములు తన్నుఁ జేరినపగిది మరల 8

త్రిశిరసునివాక్యముల్ విని తెగువమీఱఁ, జెలఁగి దేవాంతకనరాంతకులు కరంబు
యుద్ధమునరింప హర్షంబునొంది రట్లె, సిద్ధమతికాయుఁడును నయ్యె యుద్ధమునకు 9

నేన ముందేఁగుదునటన్న నేన నేన, యుద్ధమునకంతు ముందని సిద్ధపడిరి
రావణసుతాగ్రగణ్యులు రావరమున, శక్రతుల్యపరాక్రమసహితు లపుడు 10

అంతరిక్షచరుల్ వార లందఱుఁ గను, నతిలమాయావిశారదు లందఱుఁ గడు
త్రిదశదర్పఘ్ను లందఱున్ వరయుతులును, మహితసంగ్రామమర్జయమహిము లరయ 11

అందఱున్ [illegible] లందఱుఁ గడుఁ, గీర్తిసంపన్ను లెవ్వరున్ గెలువ రాని
యోధులు [illegible] ఋద్ధిములను, వండఱునుబాడ గంధర్వయుతవసులు 12

సిద్ధసాధ్యులు కిన్నరుల్ చేరి చేయ, రణము గెల్తురు సర్వాస్త్రరమ్యవిదులు
వీరులున్ రణనిపుణులు విజ్ఞవరులు, లబ్ధవరు లందఱున్ గుణాలంకృతులును 13

అందఱు సన్నిహితులను గారవించి వ్యనిలాంతివర్చసుల
సందియ మొందు లేదరయ శాత్రవనిర్మథనప్రవీణులై
యుందురు వారిఁ గూడి యని కొప్పు రావణుఁ డింతయున్ మహా
నందమునన్ రిపూత్కరవినాశకసైన్యసుహేంద్రదంతులన్ 14

వారి నిండఱఁ గౌఁగిటఁ జేరిచికొని, భూషణవిభూషితులఁ జేసి భూరిమంగ
ళాశిషంబుల నొసఁగి రణాంగణమున, కంపె రాకఁ దప్పగు నచ్చెనువుగ 15

తత్కుమారసంతతి కార్ధమ్ము రావణుం డనతో సము నుత్తై గింజుమిగిలి
రణమదాంధు లౌవారల రయము పంపె, త్రిశిరు మహోదరున్ మహాపార్శ్వనాము 16

వారు రిపురావణునకు రావణున కంత, ప్రదక్షిణవందనసమితిఁ జేసి
యుద్ధసుముఖులై చనిరి మహోద్ధురతను, అలఁది సర్వౌషధీగంధ కుసుమములను 17

తనువులకు గాయముల కెక్కఁ దగులనట్లు, యుద్ధకాంక్షులార్గురు దని యుద్ధతిమెయి
త్రిశిరుఁ డతికాయుఁ డత్యంతతీవ్రవేగు,లైన దేవాంతకనరాంతకాసురయుగ 18

పరమహోదరుఁడున్ మహాపార్శ్వుఁడు నిట, లాలు గురు కాలనోదితులయి రయంబు,
నీలజీమూతసన్నిభనిరుపమమయి, మఱియు నైరావతకులాన మహితభంగి 19

పుట్టినసుదర్శనం బనుభూరిగజము, నెక్కెను మహోదరుండు పెంపెక్క నతఁడు
సకలవిధములయాయుధసమితితూణ,ముకులభూషణరాజి యొప్పారుచుండ 20

అస్తగిరిమీఁది సూర్యునియట్లు, లెక్కె, రవణాత్మజుఁ డా త్రిశిరప్రథితుఁడు
విలసిలె ధనుర్ధరుండయి విశ్రుతహయ, రాజధృతరథు [illegible] 1

మెఱుఁగుఁదీఁగలు నుల్కలు మఱియు నింద్ర, చాపములతోడ నొప్పగు శైల[illegible]తుద
నున్న మేఘంబు కిరణిని నున్నతమకుటములఁ దాల్చినత్రిశిరముల సముదితి [illegible] 22

శోభిలంగ రథోత్తమసుస్థితుఁ డయి, స్వర్ణమయశృంగములు మూఁడు చిక్కి [illegible]
రారుహిమశైలమనఁగ నొప్పారెఁ ద్రిశిరుఁ,డలరెఁ దేజస్వి రాక్షసేంద్రాత్మజుండు 23

మహితుఁ డతికాయుఁ డొప్పారె విహగరమ్య, రథమునందు ధనస్త్వలోఁ [illegible] దమఁ దనరఁగి
ఆయుధమ్ము సుచక్రాక్షమయి సుకూబరమ్ముగు [illegible] బాణసరమ్యమగుచు 24

వెలయఁ బ్రాసపట్టిసములు విమ్ములగుచుఁ, గాంచనవిచిత్రమకుటము [illegible] వివిధ
భూషణమ్ములకాంతులు పొంగ దనర, భాసితుండయ్యె మేరుపర్వత మనంగ 25

మఱియు నతికాయుఁ డొప్పారె మాన్యరాక్షసాళి కొలువంగ నమరులు నతిశయముగఁ
గొలువ నెఱఁగొందునింద్రునట్టులు కరంబు, పిమ్మట నరాంతకుం డతివీరుఁ డొప్పె 26

హయము నుచ్చైశ్శ్రవసమాన మతులగతిని, నెక్కె, యయ్యది శ్వేతమై పెక్కు కనక
భూషణంబుల నొప్పుచు భూరితనువు, భూరిజవమును గల్గి సొంపును వహించె 27

ఉల్కావంటప్రాసముఁ గొని యొక్క చేత, వాయుము నొక్క చెఱంగునరాంతకుండు
శక్తిఁ జేఁగొని చేత నొక్క చేఁ ద్రిగి బ్ర వకాగ్రింపాలె నతి శౌర్యమునను 28
వజ్రభూషణయుక్త మాఘముఁగొని, యొప్పదేవాంతకుఁడును నొప్పె రెం
చేతులన్ మందరాద్రి విచిత్రముగను, నెత్తినహారిప్రశస్తిని గుత్తగఁ గొని 29
పరిధిత దేహముతో మహాపార్శ్వుఁ డొప్పె, వీర్యవంతుండు గదగొని విక్రమయుతుఁ
డగుకుబేరునితో సాటి యయి రణమున, నప్రతిమ మైనసేన త న్ననుసరింప 30
విజబలంబులతోడను నిర్జరు లను, రావణిని విడి కాడవెడునట్టిరీతి
రాక్షసకుమారు లంతట రాక్షసబల, మక్షగముఖులపైని రథాళికము ని 31
బహువిధాయుధములతోఁ బహువిధముల, ననుసరింపఁగ దుష్క్ర నొప్పారిరి
సూర్యవర్చస్వులయి, మహాశూరులగుచు, నంగ మైనకిరీటము లపుడు తాల్చి 32
ఆకసంబున వెలుఁగుగ్రహంబు లనఁగ, నాయుధంబులకాంతులు వేయిగుల
శారదాభ్రంబు లనఁగ సుస్వచ్ఛహంస, సముదయం బన వార లందము నొ గనిరి 33
విజయమో లేకపోయిన వీరనాశ, మో గరింత మనినిశ్చయమ్మునను వార
లేఁగి రనిచేయ గర్జన లెసకమెసఁగ, క్ష్వేళితాస్ఫోటనినదంబుచేత ధరణి 34
సంచలించెను మఱి యాకసంబు నిండె, సింహరవము పగిలి నింగి శీఘ్రముగ నె
క్రిందఁబడునట్లు తోఁచె నిశితిఁ జనిరి, రాక్షసకుమారశేఖరుల్ రణమునకు 35
వారు చూచిరి వానరవరుల గిరుల, నగములను లేతిఁ బూని రణంబునకును
సిద్ధమై యున్నవారిని ప్లవగపులు, చూచి రప్పుడు యారాక్షసులబలంబు 36
హస్తిరథవాజిసంబాధ మైనదాని, కింకిణీరతినాదవికీర్ణ మైన
దాని నీలాంబుదనిభమహాదాని మఱి సముద్యతాయుధ ము దాని నుదితదీప్తి 37
అగ్నివలె సూర్యునట్టులు నలరుదాని, సర్వదిశలను రాక్షసచయయుతమయి
యొప్పుసేనను గాంచినయప్పు డా తమ, కోర్కి సిద్ధించెఁ గడు ననుకొనిరి కపులు 38
రాక్షసశ్రేణి యాసింహరవములు విని, యుద్యతమహాయుధంబుల నొప్పికపులు
చేసి రప్రతిమప్రతిసింహరవము, ఘనతభోంతరవ్యాప్తమై ఘోరమునఁగ 39
వానరగియూధపావళి రవంబునను వించు సహింపలేక ర
క్షోనివహంబు లంతటను గోటిమడుంగులు హెచ్చుగాఁగ నం
గేని నగ్రంబు పెంచి మొనరించిరి రావము భీకరంబుగా
వానరసైన్యవాహినులు భయంబుగా నెదిరించి కపులన్ 40
వైలములతోడఁ బ్రుధులవృక్షములతోడ, దైత్యులను జొచ్చువానరులంతము లవి
శిఖరములతోడిపర్వతశ్రేష్ఠములటు, లొప్పఁగొందఱు కపులు మహోద్ధురులయి 41

మింటి కెగయంగఁ గొందఱు మేదినిపయి, నిలిచి కొందఱు కోపంబు నెగడ మిగుల
ద్రుమశిలాయుధములను శత్రులగణమ్ముతోడఁ బోరిరి వానరుల్ దురమునందు 42

ఘోరమయ్యెను యుద్ధము ఘోరవృష్టి, ననుపమశిలాతరువుల మహాకపులు ర
యంబు గురిపింప శత్రుసైన్యంబుమీఁద, రిపులశరజాల మెల్ల వారించుకొనుచు 43

ఉభయసైన్యము లొనరించు నుద్ధురముగ, సింహనాదంబు దివి భువిఁ జేరి నిండె
శిలలఁ జూర్ణంబుచేసిరి శీఘ్రము కపు,లపుడు రాక్షసులను గవచాదికముల 44

భగ్న మొనరించి కొండఱు వారివారి, రథము లెక్కి కొందఱును గుఱ్ఱముల నెక్కి
యేనుఁగుల నెక్కి పోయి యెంతేనిసాహ,సమునఁ జంపిరి కపులు రాక్షసబలమ్ము 45

శైలశృంగాంచితాంగులై శౌర్యమమి, ఘాతులఁ గన్నులు తిరిగిన క్షితిపయిఁ బడి
రాక్షసులు చచ్చి రావానరప్రవరుల, హస్తముల, నట్లె దైత్యులహస్తములను 46

తీక్ష్ణబాణాభిహతులయి దివి కరిగిరి, కపులు కొందఱు, కొందఱు ఖడ్గశూల
ముద్గరప్రాసశక్తుల భువిని బడిరి, పోరి రుభయులు జయకాంక్ష పొంగిపొరల 47

ఉభయరాక్షసవానరయోధు లంతఁ, జంపుకొనిరి పరస్పరక్షతము కాఁగ
శత్రుశోణితదిగ్ధాంగసముదయమునఁ, బడిరి వీరును వారును భండనమున 48

శైలముల వృక్షముల ఖడ్గశూలములను, కూలఁగా రాక్షసుల్ కపుల్ ఘోరభంగి
క్షణములో నిండె భూమి రక్తప్రవాహ,ములను బడిరి రాక్షసులు కొండలవడువున 49

కొండలంతటివానరుల్ కూల్పఁ దిమ్మ, వానరులు రాక్షసుల బాహుబలముకలిమి
త్రిప్పి పడవైచుచుండిరి చప్పున భువి, విఱిచివైచి తదాయుధవిసరములను 50

మగిడి వారలు యుద్ధంబు మరలఁ జేసి, పాదముల హస్తములతోడ బహువిధముల
వానరుల వానరులతోడ బవరమునను, గొట్ట వానరు లట్టులే కొట్ట వారి 51

దనుజులకరంబులన్ సుశస్త్రమ్ము లుండ, లాగికొట్టిరి వానరుల్ వారినె యవి
వారలచ్ఛిద్రశస్త్రాళి వాడి వీరిఁ, బంపుచుండిరి యముని డాపజ్జఁ జేర 52

ఇట్టులు పరస్పరంబు జయేచ్ఛతోడఁ, గొట్టుకొనుచుండ్రి వానరకుంజరులును
మఱియు రాక్షసులున్ సింహమహితనాద, మొనరఁ జేసిరి మిక్కిలి నుభయులు నట 53

ఛిన్నవర్మతనుత్రాణశీర్షు లగుచు, రాక్షసులు కాఱ రక్తధారలు తనువుల
ద్రుమకులందలిరససారసముదయ మనఁ, గపులచేతులఁ జచ్చిరి క్షణములోన 54

రథముచేతను రథము వారణముచేత, వారణంబును వాజిచే వాజిని గపు
లంతఁ గూల్చుచు నత్యంతహర్షు లగుచుఁ, గరముల మహాశిలల నన్నె కైకొనంగ 55

యుద్ధ మొనరింప రాక్షసు లుద్ధురతను, వారి నెదిరింపఁ బోరయ్యె ఘోరముగను
ఘోరరాక్షసవానరకోటియుద్ధ,మయ్యెఁ దుములంబు నసదృశ మతిభయదము 56

అర్ధచంద్రబాణమ్ముల క్షురప్రభల్లముల శితశరంబుల వానరులను
రక్కసులు చంపిరి శిలలఁ బెక్కువృక్షములను ఖండించిరైవి నిస్తులరణమున 57

కడు వీరశైలాగ్రములు ఖండితములు వృక్షనికరంబులున్ కపిబులరాక్ష
సకరములను రణభూమిఁ బచ్చిపడఁగ, నయ్యెఁ గమన వరోదంబు లన్నిగలిపి 58

వానరయోధులెల్లరు నవారితగిరివృక్షహస్తచేష్టులై
దానవయోధులెల్లరును దమ్ము మహాయుధశక్తిచేత నెం
తేనియుఁ జల్పుచున్నను మదింగవఁబోవక దైన్యసంతతియున్
దానవశస్త్రరాజిఁ గొని తా రొనరించిరి పోరు వారితో 59

తుములముగాఁగ యుద్ధమిటు ధూర్వహవానరసేన యెంతయున్
ప్రమితముఁ గాంచుచుండఁగను రాక్షససైన్యము దైన్యమందుచున్
క్షమపయిఁ గూలుచుండుటయుఁ గాంచి నభంబున దేవసంఘముల్
విమలమహర్షిపుంగవులు వేడుకఁ జేసిరి హర్షనాదముల్ 60

మారుతతుల్యవేగబలమండిత సైనహయంబు నెక్కి వి
స్ఫారసుతీక్ష్ణశక్తిఁ గొని బాహుబలంబున మించి వానర
క్రూరవిమర్దనక్రియకు ఘోరముగాఁ గవిసెనఁ జొచ్చె నెం
పారి నరాంతకుం డుదధియందునఁ జొచ్చుఝషంబుపోలికన్ 61

తనచేతన్ వెలుఁగొందు ప్రాసమున నత్యంతంబు ఘోరంబుగాఁ
గను నాతండు వధించె వానరుల నొక్కం డొక్కలిష్టన్ గడున్
ఘనుఁడై సప్తశతంబు వీరజనులన్ గావించెఁ దత్సైన్యమున్
వినుతిన్ దీనము భీతమున్ బొగడఁగన్ వేడ్కతో రాక్షసుల్ 62

శీఘ్రవాయువున వీరుల శ్రేష్ఠుఁ డౌన, రాంతకుండు స్వేచ్ఛగ విహరణ మొనర్పఁ
గపిబలంబునఁ జూచిరి కిన్నరులార, మహితవిద్యాధరమహర్షిమాన్యులు దివి 63

మాంసశోణితకర్దమమండితంబు, మార్గమగుటయు వానరుల్ మహితగిరుల
భంగిఁ గూలుట నేలపై వారు గనిరి, కపులు గుమిగూడి యొకటయి కలిసివచ్చి 64

వాని నెదిరింత మనుకొనులోనని యతఁ, డడరి పైకొని భేదించు నందఱఁ గడు
పరమభీకరవహ్నినాఁ బ్రజ్వలించు, ప్రాసముం గొని యాతండు పాణియందు 65

వనమును విభావసునియట్లు భస్మపటల, మొనరఁ జేయును గపిసేన, వనచరులట
శైలశృంగంబులన్ వృక్షచయముఁ బోయి, తెచ్చులోనన పైఁబడి ధీరుఁడగుచు 66

కూల్చువద్రిముచే గిరుల్ కూల్చునట్లు, నలుదెసలఁ గూల్చివైచు వానరబలంబు
వర్షకాలమునన్ మహావాయువట్లు, వేగఁ బైఁబడి చంపును వీరవిప్రుల 67

నిలిచియేయున్న నెగిరిన సింగివలెను, నిలచి యెగిరి చంపును వారి నిమిషమునని
యంతకుం డన రవితేజమట్టు లున్న, ప్రాసమునఁ గొట్టి యెంతటివారికైన
కానఁ గపులకు నిలిచినఁగాని మింటి, కెగిరినంగాని యేమైన నింక నిలువ
వసువు లన్నటులుండె సైన్యంబు వారు, వజ్రనిష్పేషసన్నిభప్రాసహతుల
నేలఁగూలుచు నుండిరి, తాళలేక, భీకరనరాంతకప్రాసవీర్యహతులు
భయముతోడుత నడచిరి బహువిధములఁ, గపులు, పడిపోవుచున్నట్టికపుల కనఁగ
వజ్రభిన్నాంగకూటపర్వతములట్లు, కానవైరి, పూర్వము వీరు కుంభకర్ణు
చేత దెబ్బలు తిన్నప్రసిద్ధకపులు, తేరి నేఁటికి సుగ్రీవుఁ జేరఁగనిరి
కాంచె సుగ్రీవుఁ డప్పుడు కని భయంబు, పాఱిపోయెడుకపులను బాలువారిఁ
దఱిమికొట్టునరాంతకుఁ దత్కరమునఁ, బ్రజ్వలించెడుప్రాసము వాఁడు ప్రీతి
అధివసించుమహాశ్వంబు నరసి యున్న, యమితతేజస్వి సుగ్రీవుఁ డనియె నిట్లు
శక్రతుల్యపరాక్రము సర్వవీర్య, నిలయు నంగదుఁ గనుఁగొని "నీవు వేగ
మార్కొని వధించి రమ్ము కుమార! అదిగొ, అశ్వరాజముపైని ప్రాసాయుధుఁడయి
అఖిలవానరసైన్యధైర్యాపహారి, యగుచు విహరించుచున్ననరాంతకు ఖలు"
అన్న సుగ్రీవునాజ్ఞ రయంబునఁ దన, యోదల ధరించి మహాతాంబుదాళినుండి
బయటికి రుదెంచుమార్తాండుని గిది స్వీయ, సేన వెలువడి శాత్రవుపైని బడఁగ
అంగదుండు నభిల్లెను నతిశయమును, ధాతుసంపద విలసిల్లుధాత్రిధరము
భంగిని నిరాయుధుండయ్యు బహుశితనఖ, దంష్ట్రలే యాయుధాళిచందము వహింప
ఎదురయి నరాంతకునకిట్టి విహీనభీతి, నంగదుం డనె "నోరి! అసదృశమగు
నీబలము చూపి దేలరా నీచ! కపుల, పైని వజ్రసన్నిభ మైనప్రాసముఁగొని
శక్తి గలదేని నాయురస్థలము మిదె కని, దానిపై నేయరా! చూతుఁగాని ఫలము"
అన్న నత్యంతకోపియై యానరాంతకుండు పటపట తనపళ్ళు కొఱికికొఱికి
క్రాచువలె బహునిశ్వాసతతి విడుచుచు, నెదురుచను దెంచి యంగదుఁ గదిసి పిదపఁ
'గాచుకొమ్మర నాశక్తిఁ గందు విపుడు", అని నరాంతకుఁ డత్యంతమైనబలిమి
గిరగిరఁ ద్రిప్పి ప్రాసముచు గీడ్పడ నంగదువక్షమందుఁ దా
చ్చెర ఖలుఁ డేసె నయ్యదియు శీఘ్రమె యంగదుఁదాఁకి యెంతయో
యుగకుది వజ్రసన్నిభము మహోత్తమమహాటను వ్యర్థమై పడెన్
ధరణిని నెవిధంబుగను దా నొనరింపఁగలేక హానియే

గరుడునిచే నికృత్తమయి క్ష్మాస్థలిపైఁ బడుసర్పశీర్షము
ట్లురవడి వృష్టమై పడెఁ జుర్విని ప్రాసము వాలిపుత్త్రుఁ డు
ద్ధురత నరాంతకాశ్వమును ద్రొందరగాఁ దలపైని మోఁదె భీ
కర మఱి చేతిదెబ్బలను గాఢపవిప్రహారంబులట్లుగన్ 81

తల చిదుకంగఁ దాలువు లుదగ్రిలోనికిఁ బోవఁ గంటిగ్రు
డ్లులు పగులంగ జిహ్వయుఁ గిడుంగఁగఁ జిత్రముగాఁగ నూడఁగా
నిలఁబోఁ జచ్చి గుఱ్ఱమది యెత్తగుపర్వతమంత యుంగియున్
బలమగునంగదప్రహారబాధితమై క్షణమాత్రలోపలన్ 82

తన దగునశ్వ మీఁగిడి ధారుణిపైఁ బడిపోవఁ జచ్చి చూ
చినదనుజుండు క్రోధవివశీకృతుఁడై కడుఁ జేరి యంగదున్
తన దగుతీవ్రముష్టిహతి తత్క్షణము పరగించె వాలిపు
త్త్రునిశిరమందు భీకరము తుల్యము వజ్రనిపాతఘాతికిన్ 83

తల తిన దెబ్బ ధారలుగఁ దద్రుధిరం బది కాఱ మిక్కిలిన్
కలఁగిక మూర్ఛవోయి క్షణకాలము వెంటనె తేఱి సర్వమున్
దెలిసి నరాంతకప్రథితు దివ్యబలంబున కంది సంభ్రమా
కులతయు విస్మయంబు నొకకొంతవిలంబము చేయ కంతటన్ 84

అంగదుఁ డంది వజ్రసమమై తగుతీవ్రఘత సర్వశక్తి ను
త్తుంగమహాద్రిభీకరతఁ దోఁచుచునుండఁగ ముష్టిచేతఁ ద
ద్భంగి మొనర్ప రాక్షసునివక్షమునం బొడిచెన్ బదింబడిన్
సంగరరంగమందు నిజశౌర్య మవార్యమునై యెసంగఁగన్ 85

కను నిష్పిష్టవిభిన్నవక్షుఁడయి సంగ్రామంబునన్ ముష్టిచే
వడిగాఁ బాఱఁగ రక్తధార లవియున్ జ్వాలాగ్నులం బోలి యా
పుడమిన్ గూలె నరాంతకుండు మహితంబున్ వజ్రధారాహతిన్
బడు భగ్నంబగు పర్వతంబుగతిఁ దద్భవ్యాంగదాఘాతియై 86

అవనిని వానరవ్రజము లాకసమందున దేవతల్ కడున్
వివశత నంది మోదమున వేయివిధంబుల హర్షసూచనా
రవము లొనర్చె రాక్షసులనరాంతకుఁ డీల్గుట వాలిపుత్త్రుచే
భువనహితంబు కల్గె నని భూరిభయంబు తొలంగిపోవుటన్ 87

ఎంతటివారలైన భువి నింతటికార్య మొనర్ప లేరు తా
    వింతగ నిక్కముంగ నెఱపెన్ ఘనుఁ డంగదుఁ డంచు రాముఁ డా
    శాంతపరాక్రమాన్వితుఁడు చాల సువిస్మితుఁ డయ్యె మెచ్చె న
    త్యంతము వాలిపుత్త్రుఁ గపు లందఱు మిక్కిలి సంతసింపఁగన్ 38

౮౦

పడుటఁ గాంచి నరాంతకప్రధనుఁ డవని, కుంది యంతట దేవాంతకుండు త్రిశిరుఁ
    డామహోదరనాముండు నతిశయముగ భూరిపౌలస్త్యవంశజుల్ వీరవరులు 1

అంబుదోపమవారణేంద్రంబు నెక్కి, వాలిపుత్త్రుమహావీర్యుపయికిఁ జనియె
    నంతట మహోదరుండు రణాంగణమున నతనిఁ జంపఁగ బగదీర్చుకుతుక మెసఁగ 2

బలయుతుండు దేవాంతకప్రధనుఁ డటులె, భ్రాతృమరణమహోదుఃఖబాధితుండు
    దీర్ఘపరిఘంబుఁ గైకొని కీర్తియుతము, చనియె నంగదుపై వానిఁ జంపుకొఱకు 3

భానుసంకాశరథ మెక్కి పరమవాజి, ధృతము త్రిశిరుండు మిక్కిలి ధీరుఁ డగుచుఁ
    జనియె నంగదుపై వానిఁ జంపుకొఱకు, ముగ్గురును దేవదర్పఘ్నముఖ్యులగుచు 4

తనపయికి నేగుదెంచుటఁ దక్షణంబుఁ, గాంచి యంగదుఁ డొక్కవృక్షంబు మహిత
    విటపసంయుతమును బెకలించె నటికి, ముగురురక్కసులం గూల్చి నెగడుకొఱకు 5

చేతనున్న వృక్షంబును శీఘ్రముగను, విసరివైచె దేవాంతకు వెన్నుపైని
    వీరుఁ డంగదుఁ డంగలో వేగముగను, దాని ఖండించె త్రిశిరుండు తత్క్షణంబు 6

ఇంద్రునశనివలెన్ భీమ మెంతయునయి అమితశాఖావృతంబు మహావనజము
    నంగదుం జేసినది వ్యర్థమగుట చూచి, యెగసె నంగదుఁ డటుపైని గగనమునకు 7

వృక్షశైలప్రవర్షమ్ము వేగముగను, నతఁడు కురిపించె రిపులపై నవ్వి యన్ని
    నిశితశరములఁ ద్రిశిరుండు నిమిషమునను, క్రుద్ధుఁడై కూల్చె నేలపై ఘోరభంగి 8

స్వీయపరిఘాగ్రమున మహావృక్షచయము, నటుకె దేవాంతకుండు బాణప్రవర్ష
    కారకుండయి త్రిశిరుండు కదనవడిమెయి, నంగదు నెదిర్చె ఘనసమరాంగణమున 9

గజముపై నెక్కి వచ్చి యంగదునిఁ దాఁకి, క్రుద్ధుఁడై నమహోదరక్రూరుఁ డతని
    వక్షమున మోఁదె నంతయు వజ్రతుల్య, తోమరంబున గట్టిగా దుందుడుకున 10

కోపమున వచ్చి దేవాంతకుండు కూడ, బరిఘమున నంగదుని గొట్టి తరలిపోయె
    నీవిధంబున ముగ్గురుఁ గావరమున, నొక్కపరి మీఁదఁ బడినను నొందక వ్యథ 11

వాలిపుత్త్రుండు ఘనవీర్యవంతుఁడును పరాక్రమాన్వితుఁడును గాంతిరాజితుండు
    చెక్కు చెదరక నిల్చెను శీఘ్రభంగి, పరమదుర్జయుఁ డాతండు పై కెగయుచు 12

[illegible] సజపై [illegible] రిప్ర గారగిరము, నెత్తిమీఁదను దెబ్బకు మత్తగజము
[illegible] లి చచ్చెను నేలఁగూలి భయద,నాద మొనరించి యేడ్వ మహోదరుండు 13

అంత తాఁ వంతుఁ డైనట్టి [illegible] గజదంతము నొకటి తత్క్షణము పెఱికి
[illegible] దేవాంతకుని మీఁద వైచె దాన,నిగము భీకరమైనసంగ్రామమందు 14

అపు వాతోపహతిని వృక్షము విధమున, విహ్వలితసర్వదేహుఁడై పీరుఁడయ్యె
నప్పు దేవాంతకుండు రక్తాస్యుఁడగుచుఁ, గ్రక్కె నెత్తురు లత్తుకరస మనంగ 15

తను మహాతేజుఁ డతఁడు వేగముగ లేచి, బలియుఁడగుటచేతను గొని పరిఘ నొకటి
ఘోరముగ నంగదుం గొట్టె గొట్ట నతఁడు, బోరగిలఁబడి భూమి నప్పుడె మరలను 16

లేచినంతన త్రిశిరుం డేసి యతని, మూఁడుబాణమ్ములను గొట్టె ముఖముపైని
నాతనిలలాటముం దాఁకె నవియు నపుడు, సరకుగొనఁ డంగదుం డింత జరగుచున్న 17

అంతటం గావఁగాఁ బోయె హనుమ నీలు,తోడఁ గూడి రయంబున, దుస్సహమగు
శైలశిఖరము నొకదాని సగ్రహించె, నీలుఁ డేసెఁ ద్రిశిరుపైని నిబ్బరముగ 18

రావణసుతుండు త్రిశిరుండు రయముగ నిజ, బాణముల దాని ఛేదించెఁ, బర్వతశిఖ
రంబు శతధా ప్రభిన్నమై రాలిపడియె, నేలమీఁదను హర్షంబు నగడ మిగుల 19

అపుడు దేవాంతకుండు పరిఘాయుధమున, నాంజనేయునితోఁ బోర నరిగె వెసను
ఎక్కు మోఁదాన వానిపై నురవడించి, పైకెగిరి భీకరంబుగా వాయుసుతుఁడు 20

వజ్రతుల్యమ్ము[illegible] గొని వానితలను, చెక్కలగునట్లుగాఁ గొట్టె శీఘ్రముగను
[illegible]లముగా నెత్తిపయిఁ గొట్టె భయదసింహ,నాద మొనరించె హనుమ యున్మద మెసంగ. 21

అని నిష్పిష్టవిశీర్ణమూర్ధుఁడయి యత్యంతంబుఁ దన్మస్తిషా
తనితాంతార్తిని గన్నుగ్రుడ్లును దంతంబుల్ వెలింబడ్డయుం
తన క్రేళ్లఁగ జిహ్వ చొచ్చిపడియెన్ ధాత్రిస్థలిన్ వెంటనే
చనె దేవాంతకనామధేయుఁడు ర[illegible]గ్రత్వంబు చల్లారఁగన్ 22

రాముల దేవశత్రుఁడయి రాక్షసముఖ్యులలో నొకండనై
[illegible]లాన్విమతి పతఁడు నెఱఁగఁ బ్రాణము లిట్లు చూచి హె
చ్చినక్రుధ వాఁడి బాణముల శీఘ్రముగాఁ ద్రిశిరుండు వైచె నీ
లు[illegible] మునవకుపంబు రణలోలమహోదరరాక్షసుం డటన్ 23

పర్వతోపమమా[illegible]వరముసెక్కి, మందిరంబును సూర్యుఁ డానందమునను
[illegible]ను క్రోధుఁడయి నీలు నేసె నిశిత, శరపరంపర నతనివక్షంబు గుఱిగ 24

మెఱపుల నింద్రచాపయుతమేచకమేఘము కొండమీఁద ను
మ్మరముగ వర్షమున్ గురియుమాడ్కిఁ గపిసైన్యపాలుపైఁ
గురియఁగ బాణవర్షమును గొప్పగ నీలుఁడు నిల్చి సైఁచి భీ
కరముగ దేహమంతయును గాఁడఁగ దచ్ఛరపంక్తి మిక్కిలిన్ 25

ఆఁతగు కొంతసేపు కదలాడఁగనైనను లేక యుండి య
ల్లే తదనంతరంబు స్మృతి యొంతయుఁ గల్గ మహీజపంక్తిలో
ఖ్యాతము నైనకొంగను రయంబునఁ జేతులఁ బెల్లగించి సం
జాతపరాక్రమంబున నిశాచరునత్తిని దానివైచినన్ 26

వేగముతోడఁ గొండపడి వీరమహోదరరాక్షసుండు ను
ద్వేగముతోఁ గరీంద్రియుతభీకరకాయుఁడు నేలఁగూలెఁ దా
మేగఁగఁ బ్రాణముల్ విడిచి యాతని బొందిని వజ్రఘాతమున్
బాగుగ నంది కూలు గిరివర్యము పోలిక నాక్షణంబునన్ 27

ఆమహోదరరాక్షసుఁ డట్లు పడుటఁ, గాంచ త్రిశిరుండు చాపంబుఁ గైకొని క్రుద్ధ
నాంజనేయునిపై నేసె నతిసునిశిత, బాణజాలంబుఁ గోపియై వాయుసుతుఁడు 28

గిరిశిఖరి మొక్కటిం దెచ్చి యురుజవమున, నాంజనేయుండు విడిచిన నతనివయిని
త్రిశిరుఁ డాకొండఁ గావించెఁ దీవ్రశరచయమ్మునన్ పిండిపిండిగా నవనిఁబడఁగ 29

కొండ యట్టుల పిండియై గుండయైనఁ, జూచి హనుమంతుఁ డెంతయుఁ జోద్యముగను
వృక్షవర్షంబుఁ గురిపించెఁ ద్రిశిరుపైని, రావణకుమారుఁ డాత్రిశిరప్రథితుఁడు 30

నిశితబాణంబులన్ వైచి నిమిషముననె, మిక్కిలిప్రతాపవంతుఁడై పెక్కుశరము
లేసి ఖండించివైచె నావృక్షవితతి, సింహనాదంబు నాతండు చేసెఁ బిదప 31

దానితోఁ గ్రోధియై హనూమానుఁ డపుడు, వేగ నెగిరి త్రిశిరుహయవిసరముపయి
వ్రాలి నఖములఁ గడుఁ జీల్చివైచె వాని, సింహపోతము గజరాజుఁ జీల్చినట్లు 32

అంత రావణపుత్త్రుండు నగుత్రిశిరుఁడు, శక్తి నొక్కటిఁ గొనియెను సంయమనుఁడు
కాలరాత్రిని గైకొన్నకరణి వేగ, దానివైచెను శ్రీహనుమానుపయిని 33

భీకరోల్కాసమంబయి వచ్చుదానిఁ,బట్టి విఱిచెను క్షణములో వాయుసుతుఁడు
హాని లేకుండఁ దన కించుకైనఁగాని, విఱిచి బ్రహ్మాండరవముఁ గావించె నంత 34

ఆంజనేయుని విజయము నభినుతించి, కపులు మేఘధ్వనిం జేయఁగా ముదమునఁ
ద్రిశిరుఁ డెంతయుఁ గోపించి తీక్ష్ణమైన, ఖడ్గమును వైచె హనుమవక్షమ్ము గుఱిగ 35

కత్తిదెబ్బకు వెఱపక కరతలమున, నాంజనేయుఁడు పొడిచె నాయసురుగుండె
దానితోఁ ద్రిశిరుండు చేతంగలట్టి, కత్తితో నేలఁ గూలెఁ బొంగంగఁ గపులు 36

చేతఁ గైకొని యాత్రిశిరుఁడును సకలరాక్షసులకు భయమ్మొంతులుగను
 పర్వతంబంతవాఁడైన వాయుసుతుఁడు, సింహనాదంబు భయదమున్ జేసె నంత 37
త్రిశిరుఁ డాధ్వని విని లేచి తీవ్రకోపమునను బొడిచెను బిగికిట హనుమగుండె
 సరకుగొనక యది హనుమ రాక్షసుని బట్టి వజ్రఖచితకిరీటసంభావ్యశిరుని 38
మును పాయింద్రుఁడు విశ్వరూపుశిరముల్ మోదింపఁగా దేవతల్
 తనవజ్రాయుధసంహతిన్ దునుముచందం బొప్పఁగాఁ ద్రుంచెఁ బా
 వని యారాక్షసుమస్తకత్రయిని సంభావ్యంబు లౌహాళులన్
 ఘన మహాకుండలసంయుతంబు శితిమహాఖడ్గంబునన్ శీఘ్రమే 39
ఆయతనేత్రపంక్తులనలార్చులరీతిఁ బ్రజ్వలింపఁగాఁ
 గాయము పర్వతంబవలె కన్పడఁగా సురరాజశత్రువై
 మాయునికీర్తి గన్నతనిమస్తకముల్ పడె నేలమీఁద శో
 భాయతకాంతిపుంజములె యర్కపథంబునుండి వ్రక్కలల్ 40
త్రిశిరుని దేవశత్రువును దివ్యపరాక్రమసంయుతున్ మహా
 యశుని ధరిత్రిఁ గూల్పఁగని యంజనపుత్త్రుఁడు శక్రతుల్యస
 ద్యశము పరాక్రమంబుఁ గని యాడిరి హర్షముతోడ వానరుల్
 భృశ మగుగతి రక్కసులు వేగమె పాఱిరి ప్రాణరక్షకై 41
త్రిశిరుఁ డిట్లు చచ్చి ధాత్రిం బడంగ, నట్టులె మహోదరుండును నంతమొంద
 క్రూరదేవాంతకనరాంతకులు మడియఁగ, మత్తుఁడై మహాపార్శ్వుఁ డమర్షమునను 42
భీకరంబయి కాంతులు వెలికిఁ గ్రక్కు, చతులకాంచనపట్టసమన్వితమయి
 మాంసశోణితఫేనసమ్మార్ద్ర మగుచు, సంప్రదీప్తాగ్రమై మహోజ్జ్వల మగుచును 43
రక్తమాల్యవిభూషితరమ్య మగుచు, దిక్కరీంద్రభయావహతేజముగను
 వెలయుగద యొక్కటిం బట్టి విహ్వలుఁడయి, కపుల భయపెట్టి కాలాగ్నిగతిని ద్రోలె 44
ఋషభుఁ డనువానరుం డపుడేరి యొక్క, యెగురు రావణానుజునిపై కేఁగి నిలిచెఁ
 బర్వతంబంత యున్నయవ్వానరుఁ గని, వజ్రతుల్యగదం గొట్టె వానియురము 45
మత్తుఁ డన్నమహాపార్శ్వమాన్యదైత్యుఁ, డంది మూర్ఛను దానికి నాఋషభుఁడు
 రక్తమును గాఱఁ బడి లేచి రయమె మూర్ఛఁ, దేఱి యారాక్షసుం గదఁ జేరి బలిమి 46
అతనిచే నున్నగద లాగి యటుల నిటుల, ద్రిగులఁ ద్రిప్పి మహాభీమముగ నతండు
 కొట్టె మత్తమహాపార్శ్వ ఘోరముగను, మహితరాక్షససైన్యంబుమధ్యమునను 47
దారుణం బగు వజ్రపాతమునఁ బడెను, పర్వతంబట్లు రావణభ్రాత పడియె
 భగ్నశీర్షేక్షణంబును భగ్నదశనుఁ, డగుచు భీతిని బాఱి రాయసురులెల్ల 48

రావణసోదరుం డా రణరంగమునఁ బడిపోవ నట్లు
జీవము లేఁగ వ్యాఘ్రగతిఁ జెంతయు రావణసేన పాఱె వే
దావహాసన్ని వేశమున నాయుధముల్ త్యజియించి యన్నిఁగుమ్
గేవల విభ్రమము న్నత భిన్నమహాప్లవంబటుల్ 49

౭౧

దనుజబలములు కడు వ్యథితంబు లగుట, భ్రాతలు హతులగుట మహారాక్షసుఁ డిలఁ
బడుట విని రోమహర్షణబాధితుఁ డయి, బ్రహ్మదత్తవరుం డతిబలయుతుండు 1
దేవదానవదర్పహ తేజుఁడున్ మహాద్రిసన్నిభదేహుండు నైనవాఁడు
అతికాయుఁ డతికాయుఁ డన్నమహాదనుజుఁడు, వేయిమందిసూర్యులకాంతి వెలయురథము 2
చక్కఁగా నెక్కి విచ్చేసి సకలకపులు, బెదరునట్లుగ ఘోర మహావిల్లు దాల్చి
కుండలకిరీటశోభితాంగుం డగుచును, బెరుచెప్పుచుఁ జేసెను భీమరవము 3
అతనిసింహనినాదము నాలకించి, గొప్పగాఁ దనదగుపేరు చెప్పుకొనుట
విని యతనిజ్యానినాదము విని కపులు, భయము నందెను వానరభటచయంబు 4
అతనిపృథుదేహమున్ గాంచి యంతఁ గపులు, కుంభకర్ణుండు ప్రాణముల్ గొని మరలను
లేచి వచ్చె సందియమింత లేదనుకొని, భయముతోఁ జేరి యొండొరుల్ భద్రితకయి 5
చూచి యతికాయురూపంబు చోద్యమంది, యిది త్రివిక్రమరూపమె యొన్నఁగ నను
కొని రయంబునఁ బఱచుచుఁ గొంతమంది, శరణుచొచ్చిరి రాముని జాలమంది 6
రథముపైఁ బర్వతంబున రాజిలునది, కాయు ధన్విని గర్జించుకాలమేఘు
నిభుని దవ్వునఁ గనుఁగొని నివ్వెరపడి, వానరుల నూఱడించి యభయము నొసఁగి 7
రాముఁ డడిగె విభీషణు "రాక్షసుండు, వీఁ డెవండు! గిరినిభుండు వీరధన్వి
హయసహస్రవిశాలసుస్యందనమున, నున్నహరిలోచనుండు భయోద్ధతుండు 8
నిశితశూలము మఱియును నిశితములగు, ప్రాసముద్గరములు దాల్చి పరగువాఁడు
భూతగణములతోఁ గూడి పొల్చురుద్రు, భంగిఁ గాంతులు విమ్మదువాఁ డెవండు! 9
కాలజిహ్వోగ్రమల్లు ప్రకాశమానుఁ, డావృతుండగ నథశక్తిసమ వృతుండు
మెఱుపుఁదీగెతోఁ గూడు మేఘునిగతి, వెలుఁగువీఁ డెవ్వఁడోయి విభీషణ! కను 10
హేమపృష్ఠము గలవిల్లు భీమమగుచు, నద్భుతమై యున్న దీతనిస్యందనంబు
శ్రేష్ఠమయి శక్రచాపవిశిష్టమగుచు, శోభిలుచు నున్న దెవ్వఁ డీసురరిపుండు! 11
శ్రేష్ఠరథికుండునై రథశ్రేష్ఠమందుఁ, దేజరిలుచుండె నాదిత్యతేజమునను
నెవ్వఁ డీదైత్యశార్దూలుఁ డీరణతల, మతులకాంతివంతము చేయునట్టివాఁడు! 12

సూర్యరశ్మిచే సముత్ప్రకాశితంబై దశదిశలఁ గాంతి నింపుచుఁ దనరునదిగో
 దివ్యకేతనశ్రేణి యంత్రిస్థితుఁడగు రాహువు కరంబునందు విరాజిలుఁ గను 13
మూఁడువంపులతో మేఘములరవంబు, మించి జ్యానాద మొసఁగంగ మిగులభూషి
 తంబయిన హేమపృష్ఠయుతంబగుచు, నింద్రధనువును మించిన దితనిధనువు 14
సధ్వజమ్మగు సపతాకానుకర్షముగల చతుస్స్వరథికవ మయకులమేఘ
 నినద మొనరించునీతనిఘనరథంబు ముప్పదెన్మిదిగాణేరములు చెలంగు 15
ఈతనిరథంబునందు నెంతేని భయము, గొలుపు కార్ముకములు స్వర్ణగిలసితములు
 పింగళజ్వాలలై కను వెలయు నింక, ఈరథము రెండువైపుల నెలఁగుచుండు 16
దశకరాయతమై యొప్పు తనువులు నాలు, చేతులవెడల్పు కలిగి విశిష్టములగు
 ఖడ్గములు రెండు మహనీయకాంతి గద, రెండు ... ల నలరారు శ్రీకరముగ 17
రక్తకంఠగుణుండు ధీరప్రసిద్ధుఁ, డమలపర్వతసన్నిభుఁ డయి నితాంత
 కాలుఁడయి కాలవక్త్రము క్రాలుచుండ, మేఘసంస్థితరవియట్లు మెలఁగు నతఁడు 18
కాంచనాంగదసుందరఘనభుజములు, శోభిలుచు నున్న యతనిఁ జూడఁజూడఁ
 గుంగ హిమవన్మహాద్రి శృంగములన, నున్నతంబులు బహుమన మొప్పునవి 19
సుందరశుభేక్షణంబుల సొంపుగన్న, దతనివక్త్రము కుండలయుతము లితని
 చెవులు, శోభిలు నీతనిశ్రేష్ఠముఖము, శ్రీపునర్వసుతారలలోఁ జెలఁగునట్టి 20
పూర్ణిమాచంద్రబింబమ్ముఁ బోలి మినుఁ, జూచి పాఱుచున్నది లేచి భీతి
 పర్వకపిసేన చెప్పుమీ సర్వమింపు వీఁ డెవండో" యనంగ విభీషణుండు 21
అమితతేజస్వియైనరామావనీశు, తోడ నిట్లనెఁ "గను మహాత్ముఁడు ధనదుఁడు
 తత్సహోదరుఁ డగుఁజుమ్ము దశవదనుఁడు, భీమకర్ముఁడు మిక్కిలి భీకరుండు 22
రావణుండు మహోత్సాహి రాక్షసపతి యతిప్రవృత్తుఁడై వీఁడు వీర్యప్రసిద్ధుఁ
 డతనితో సాటి యంగరమందు దితండు, వృద్ధసేవలో నాతితేజోయుతుండు 23
శ్రుతిధరుండు సర్వాస్త్రసంతతివిదుండు, అస్త్రవిదుల శ్రేష్ఠుఁడను నంతెకాదు
 అశ్వరథనాగఖడ్గమహాధనువుల, యుద్ధ మొనరించుటందు సమున్నతుండు 24
సామదానభేదముల విశారదుండు, వ్యాయమంత్రవిశేషనిర్ణాయకుండు
 నిర్భయుండుగ నీలంక నిలుచు నింతి, వజ్ర నీతనిబలమున భద్రముగను 25
ధాన్యమాలిని కతండు తనయుఁ, డంకురితని నతికాయుఁ డని, బ్రహ్మ నితఁడు ఘోర
 తపముచేతను మెప్పించి తా గడించె, నన్నివరముల రిపుల జయింపఁగల్గు 26
అస్త్రముల నన్ని గడియించె నందువలన, నితనికి సురాసురులచేత నేవిధమగు
 నోటమియు లేదు మృతి లేదు నేఁడివఁడు కవిసముజ్జ్వలకవచము రమ్యరథము 27

బ్రహ్మ యాతని కిచ్చిన [illegible]వలన, సురలు దేవదానవులును [illegible]
మాటిమాటికి యుక్తుల మార్గానఁ, రావణుఁ బ్రోచెఁ దన [illegible] 28

ఈతఁ డేసినబాణంబు లింద్రవజ్ర, శక్తి స్తంభింపఁ జేసెను [illegible]
వరుణపాశంబుఁ జేసెను బ్రతిహతంబు, నితని బలవంతుఁ [illegible] 29

దేవదానవదర్పఘ్నదీక్షితుండు, రావణసుతుండు ధీనిధి నీ వితని
జంపఁజాలుదు వేగమే సాయకముల, నితనిఁ జేయుము ముందర [illegible] సేన" 30

అనుచు బుంకించి చెప్పె నాతఁడు కపి, సేన జ్యానాదములను గడఁ జేయుచుఁ గని
రథము నందున నతిరథుఁ బ్రధుశరీరు, భయదు నతికాయు వానరవరులు వేగ 31

ఎదుర్కొని రెంతయున్ ఘోరకదనమునందు, వృక్షశైలాగ్రముల్ గొని భీకరులయి
ద్వివిదమైందులు నీలుండు వీరవరులు, కుముదశరభులు సంగ్రామకోవిదులును 32

వారు తనపైని వైచినపాదపముల, శైలముల దారిలోననే సాయకముల
నతఁడు ఖండించివైచెఁ దా నభిముఖుఁడయి, రణమొనర్చుచు వారికి రాక్షసుండు 33

శరవర్షంబు కురిసి యావానరులను, భిన్నగాత్రులఁ గావించె వీరుఁ డతఁడు
వానరవరేణ్యులేమియుఁ బ్రతియొనర్పఁ, జాలరై రాతనికి నాఁటి సంగరమున 34

శరమయావనదర్పంబు పరిహసింప, వనమృగయూథముల నెట్లు పాఱఁద్రోలు
నట్టు లతికాయుఁడు వానరాళిఁ ద్రోలెఁ, దాఁప మందఁగ వానరప్రవరు లచట 35

వానరసైన్యమం దెవరు వాని నెదుర్పఁగఁజాలరై రవం
[illegible] నొకఁ డున్న నాతనిని నీతఁడు లక్ష్యము చేయ కెంతయున్
దాను శరాసనంబు శరతండము చాపముఁ బూని యేఁగి యొం
తేనియు రామసన్నిధిని నిట్లని బింకము గర్వమొప్పఁగన్ 36

ధనుశ్శరంబులం గొని రథంబున నుంటిని యుద్ధకామినై
యొనరుపఁ [illegible]ర నీచజనయుద్ధము యోధవరేణ్యు లున్న నీ
వనచరసైన్యమందు నిదె వత్తురుగాక రణంబొసంగ నా
కును నిపుడే యటన్ దెలియఁగోరుదుఁ జెప్పుఁ డనంగ గర్వమై 37

ఘనపౌరుష[illegible]త్రివాంత విని వాక్యంబుల్ తదీయంబు లే
చినకోపంబున [illegible] యతన్ [illegible] శిఘ్రంబుగాఁ
గను విస్ఫారి నిశాంత[illegible] లెక్కించేయ [illegible]
దనశత్రున్ రణమాయఁగా నిలిచె సౌద్ధత్యస్వరూపం బనన్ 38

కార్ముకజ్యానినాదంబుఁ గలుగఁజేయ, నానినాదంబు నిండె భూమ్యంతరాళ
శైలసాగరదశదిశాచయముఁ దానఁ, ద్రిసమందిరి [illegible] దైత్యులందు 39

అతిభయంకరసౌమిత్రి హ్యారవంబు, విన్న యింద్రజిత్తు డుంచెను విస్మయంబు
నంది పిమ్మట గ్రోధంబు వనిచె నిట్లు, లక్ష్మణునితోడ శరముల గేలం బూని 40

"లక్ష్మణా! నీవు చూడ బాలకుడవగుట, విక్రమావిచారణ జేయవు వేగ బొమ్ము
మరలి యనిచేయ నోపవు మహోగ్రములగు యమునికానుల మనియె హా మ్మావలి కిక 41

నేను విడిచినబాణంబు నీపై గాదు, భువియు దివియు హిమాద్రి యూభూధరపతి
సైప గష్టము వేగము చాలగలవి, పొమ్ము నన్నెదిరింపక మూర్ఖుడవయి 42

నిద్ర మునిగినకాలాగ్ని నీవు లేప, దలచుచున్నావు బాణంబు దాపురింప
ధనువు వెంటనె పడవేసి ధాత్రిపయిని, పొమ్ము ప్రాణమ్ములన్ వ్యర్థముగ విడువక, 43

కాదు పో నెదిరింతు సంగ్రామమందు, నన్ను నిల్వుము పంపింతు యమునతిథిగ
జూడు మరిదర్పహారములు సునిశితములు, తప్తకాంచనభూషణభాసములును 44

ఈశ్వరాయుధతుల్యంబు లీమదాయు, ధంబులం జూడు చూడగు మీదారుణములగు
నిశితశరములను గ్రోలెడునీశరీర, రక్తమును సింహము యేన్గురక్తమట్లు" 45

అని కోపంబున బాణముం దొడిగి బ్రహ్మాండంబు నొవ్వింట ని
ల్చినరక్షోగణనాథపుత్త్రుc గని పల్కెన్ లక్ష్మణుం డంతయున్
గని క్రోధంబును గర్వరోషవచనగ్రామంబు సైపంగ లే
పనివాడై యమితార్థవంతమగు నావాక్యంబు లీరీతిగన్ 46

"ఎలుకలమాత్రచే నెవడు క్రొత్తభవముం గనలేక శోకింతయున్
తెలిసినబుద్ధిమంతు లిటు తెల్పిని గోల్పడి ప్రల్లదంబులన్
బలు రు ధన్వినై వివిధబాణములం గని నిల్చియుంటి నీ
బలము ను జూపు మున్న యెడ భంగపడవుం దలికాయ! దర్మతీ! 47

క్రియను జూపింపవలయును కేవలంబు, కాదు స్వీయప్రశంస యేగతి నొనర్చు
కొనుట ధర్మంబు పౌరుషంబునని కాని, పలుకులను గాదు శూరుల కొవ్వందు జగతి 48

నీవు సర్వాయుధుండవు నిరుపమాన, రథమునం దున్నవాడవు రయ మొసంగె
జూపు నీకున్న శౌర్యము సునిశితాస్త్ర, శస్త్రముల నావయిని యథేచ్ఛముగ నోరి! 49

పిదప సునిశితబాణంబు వదలి నేను, నీశిరంబును ఖండింపనేర్తు విధిగ
కాలసంపక్వమై యున్నగట్టికాటి, పండు వాయువు కూల్చిన భంగి ధరణి 50

తప్తకాంచనభూషణభాసములగు, నాశరంబులు నీదేహనాశకములు
నీతనువునందు గాయముల్ నెగడజేసి, రక్తములు గ్రోలు దృప్తి కరంబు గాగ 51

బాలకుండవు నీ వని పలికినావు, బాలుడనో వృద్ధుడనో యట్టిపలుకులేల
తెలిసికొను మోరి! నన్ను సందేహ మెడలి, నీదుపాలిటిమృత్యువున్ నిజ మెఱుంగ 52

బాలుఁడ నటంచు నన్ పొరపాటుపడకు, బాలవిష్ణువు మున్ను జృంభణముఁ జూప
యా త్రివిక్రమరూపంబు నందలేదె, బాలుఁడ నటంచుఁ జులకనభావ మేల" 53

అతిసహేతుకములును సత్యంబులైన, లక్ష్మణునివాక్యరత్నముల్ రాక్షసుండు
విని మహాక్రోధముం గాంచి కొనియెఁ జేత, నుత్తమాస్త్రము నొకటి మహోత్కటతను 54

దైత్యదేవమహర్షివిద్యాధరులును, గుహ్యకులు సర్వభూతపంక్తులు తదీయ
ఘోరయుద్ధముఁ దిలకించుకుతుకమునను, వచ్చి నిలిచిరి తోఁచినపట్టులందు 55

అంత నతికాయుఁ డెంతయుఁ బొంగుననును, శరము సంధించి వింట లక్ష్మణునిపైని
వైచె నాంబరభూమి సర్వము గ్రసించు, చండమున సర్పసన్నిభశర మదియును 56

సన్నిధికి వచ్చులోన లక్ష్మణుఁడు వైచి, యర్ధచంద్రబాణమ్ము దివ్యమ్ము నొకటి
దాని ఖండించివైచె రాత్రిచరభయంకరుండు కని దీని మిగులఁ గ్రోధుం డగుచును 57

బాణపంచక మేసె దుర్భరము గునది, రక్కసుం డతికాయుండు నుక్కుమిగిలి
అవియు మీఁదికి వచ్చెడునంతలోన, వాని ఖండించె శ్రీభరతానుజుండు 58

శితశరంబుల సౌమిత్రి శీఘ్రముగను, ముక్కముక్కలుగాఁ జేసి మోదమునను
నగ్నివలె మండుచున్నట్టి యస్త్ర మొకటి, తీసి వింటను సంధించి దివ్యముగను 59

కర్ణములదాఁక లాగి విక్రమ మొసంగ, విడిచె నది పోయి యతికాయుభీకరబలు
నున్నతలలాటమునఁ దాఁకె నుగ్రముగను, రక్తము స్రవింప నెంటనే రాక్షసుండు 60

అచలమున నున్న పన్నగమట్లు మిగుల, బాణపీడితుఁడై చాల బాధపడుచు
రుద్రబాణపీడితత్రిపురునినితాంతి, గోపురంబట్లు మిగుల నూఁగుచుఁ జలించె 61

తలఁచి యొక్కక్షణంబు కర్తవ్య మేమొ, మరలఁ దలపోసి తలపోసి మంచిచెడ్డ
పలికె నిట్లతికాయుండు బలయుతుండు, లక్ష్మణునితోడ "నీయస్త్రలాఘవంబు 62

ముదము నొనగూర్చె నాకు నీ వొదవినావు, తగినప్రతియోధుఁడ" వటంచుఁ దక్షణంబు
భుజము సరిచేసికొని వంచి మొగమొకింత, రథమునం దిటునటు సంచరణ మొనర్చి 63

ఒకటి మూఁడైదు నాలునొక్కటి వరుసగ, బాణములు తీసి సంధించి భద్రముగను
వింట వైచెను లక్ష్మణు విరవరుని, గురిగఁ జేసి యాబాణముల్ ఘోరముగను 64

కాలసంకాశములు శౌర్యకలితము లవి, హేమపుంఖయుతంబులై యినసమాన
కాంతిమంతములై మిన్ను గప్పివైచె, వచ్చుచున్ లక్ష్మణునిపైకి బహువిధముల. 65

రాక్షసోత్సృష్ట మాశరవ్రాతము నవుఁగాంచుకంతయు సంభ్రాంతి నొసఁగనియటు
నిశితశరముల ఖండించె నిమిషమందె, వీరలక్ష్మణుఁ డెంతయు విక్రమమున 66

అది సమస్తము గని రావణాత్మజుండు, రోషసంరక్తనయనుఁడై యూఁకొనితృ
ణముల మిక్కిలి తీక్ష్ణబాణంబు నొకటి, వింట సంధించి విడిచె నావిరుపైని 67

వచ్చి వేగంబుగా నది బహునిశితము, లక్ష్మణు హస్తనాంతరమున నలముగాఁగఁ
దాఁకి రక్తము స్రవియించెఁ దత్క్షణమ్మె, మదకరి మదంబు విడిచినమాదిరగను 68

దిన లక్ష్మణుఁ డావంతయైనఁ గలఁగ కా శరము లాగివైచి దేహంబునుండి
యన్యశర మొక్కటిం దీసి యతినిశితము, దాని నాగ్నేయమంత్రయుక్తం బొనర్చి 69

వింట సంధింప నది కాంతివెల్లువయయి, తోఁచె, నింతలో రాక్షసేంద్రుని కుమారుఁ
డస్త్రమున్ సౌరమంత్రయుతాత్మకంబుఁ, జేసి భుజగసన్నిభమును శీఘ్రముగను 70

హేమపుంఖయుతంబు నింపెసఁగు దాని, సిద్ధముగ నుంచె, సౌమిత్రి శ్రేష్ఠముగను
ప్రజ్వలించెడు బాణంబుఁ బగతుపైని, యముఁగు యుగదండమును బోలు లఘుఁడు వైచె 71

లక్ష్మణాగ్నేయశరము బలంబుమీఱ, వచ్చుచుండుటఁ గని దైత్యవరుఁడు దీప్త
సౌరమంత్రప్రభావితాస్త్రంబు వైచె, దానిపై రెండు నొండొంటిఁ దాఁకి పోరె 72

క్రోధవివశము లగుచు డీకొన్న రెండు, క్రూరసర్పములట్లుగ ఘోరముగను
పోరి భస్మమై పడియెను పుడమిపయిని, సంప్రదీప్తాగ్రయుతము నౌ శరచయంబు 73

ముక్కలైయినశరము లప్పుడు ప్రకాశ, వంతములు కామి చూచి కోపమును గాంచి
విడిచె నతికాయుఁ డైషీకవిశ్రుతశర, మది కనుంగొని లక్ష్మణుఁ డాక్షణంబె 74

ఇంద్ర మనుసస్త్రమేయంగ నది చని త్వర, ఖండన మొనర్చె నైషీక కాండ మప్పు
డవలి యతికాయుఁ డపుడు యామ్యాభిధాన, బాణమేసెను లక్ష్మణుపై నతఁడును 75

వేసి వాయవ్యబాణంబు నింతలోన, దాని ఖండించి సౌమిత్రి తత్క్షణంబు
మేఘరాజము వర్షమున్ మిగులఁ గురియు, నటులు కురిసెను శరవర్షమతులితంబు 76

ఆశరంబులు సర్వము నరిగి రిపుని, వజ్రకవచముఁ దాఁకి సంభగ్నములయి
మొనలఱిగి నేలఁబడియె నప్పుడె శరములు, వ్యర్థమగుటకుఁ గోపించి యాక్షణంబె 77

తీక్ష్ణాస్త్రంబులన్ గొని వేయిపైఁగ, నేసె నతికాయుపయిని నంతేనివేగి
రంబు సౌమిత్రి రిపుకవచం బభేద్య, మగుట నవి వ్యర్థమయ్యెను మిగుల నంత 78

వజ్రవరదత్తకవచము వాని కుంట, చీమకాలంత బాధయుఁ జెందఁడయ్యె
నిన్ని బాణముల్ సౌమిత్రి యేసిన నతి, కాయుఁ డంతటఁ జనుదెంచి వాయువు కృప 79

పలికె లక్ష్మణుతో "బ్రహ్మవరముకతన, నితఁ డవధ్యమహాకవచావృతుండు
చావఁ డేబాణమునఁ గాన నీవు వేగ, మేసి బ్రహ్మాస్త్రమున్ జంప నెంతయు నగు" 80

వాయుపు సత్కృపాపరీతి వచ్చి వచించిన భద్రవాక్యమున్
 ధీయుతుఁడై సలక్ష్మణుఁడు తెల్లముగా విని యింద్రతుల్యశౌ
 ర్యాయుతధాముఁ డంతట రయంబున వింటను గూర్చె బాణమున్
 శ్రేయము గాఁగ మంత్రమును శ్రేష్ఠముగాఁ బఠియించి భక్తితో 81

అది బ్రహ్మాస్త్రముగా శితాగ్రమయి దివ్యకాంతితో నొప్ప స
 ర్వదిశల్ భీతిలఁగా నవగ్రహములున్ స్వస్థానముల్ తప్పఁగా
 విదితంబౌనటు మేదినీవలయమే భీతిం జలింపంగ మి
 న్నదియున్ మిక్కిలి త్రాసమందె నన నాయస్త్రంబు సంధింపఁగన్ 82

భూరిభయానకంబును సుపుంఖయుతంబును వజ్రకల్పమున్
 దారుణయుద్ధరంగమున దైత్యనికాయమృత్యుకారమై
 ఘోరలు దీఁటుచున్నయది క్రూరము బ్రహ్మశిరంబువైచె నిం
 ద్రారికుమారుపైని మహితాస్త్రజ్ఞుఁడు లక్ష్మణుఁ డద్భుతంబుగన్ 83

అతికాయుండు రణాంగణంబున నితాంతాగ్నిప్రకాశంబుతో
 నతివేగింబున నుజ్జ్వలంబగుచు బ్రహ్మాస్త్రంబు పైపైకి నం
 చితవజ్రోత్తమచిత్రపుంఖయుతమై శ్రేష్ఠంబునై స్వర్ణదీ
 ధితి రామానుజసంప్రయుక్తమయి యేతేరంగనెన్ స్పష్టతన్ 84

అతికాయుం డది చూచినంతటనె దివ్యంబైన బాణావళిన్
 శితమై చాల నమోఘమైనయది దానిన్ ఛిన్నముం జేయ నెం
 చి తగన్ వైచె ననేకమున్ టుగుల వాసిన్ బ్రహ్మబాణంబు తీ
 వ్రత వేగంబును నాఁపఁజాలని సుపర్ణఖ్యాతి విచ్చేయఁగన్ 85

ఎంతటియత్నమూతిఁ దొనరించినఁగాని ప్రదీప్తమౌచు ఘో
 రాంతకకాలకల్పమయి యామహితాస్త్రము వచ్చుచుండఁగా
 సుంతయు భీతినందకయె పాలకురారగదాళు లన్నియున్
 వింతగ వైచె నాతఁడును భీకరబాణము నాఁప మధ్యనే 86

ఇన్ని మహాయుధంబులను నన్నిటివైచిన లక్ష్యపెట్టకే
 మిన్నును మన్ను నేకముగ మేదురకాంతిని వేగవచ్చి యా
 సన్నుతపద్మజాస్త్రమది చక్కఁగఁ గొనెన్ సకిరీటరాక్షసా
 భ్యున్నతమస్తకంబు నయయో యని దైత్యులు పల్లటిల్లఁగన్ 87

అప్పు డతికాయుతల కిరీటాన్వితమ్మై, లక్ష్మణేషుప్రపీడ నిలంబడియెను
 వెంటనే గిరిశృంగంబు పృథ్విఁబడిన, రీతి విక్షిప్తభూషణశ్రీ తొలంగ 88

చాన మిగిలినరాక్షసుల్ చాలఁ గళవళ గుంది దీనత మొగముల నప్పుడు వాఁడి
కొని ప్రహారశ్రమను గొల్లు గొల్లు మనుచు, నేఁడు దొడఁగిరి కరము వికృతరవమున 89

ర్వతక్షితిని రాక్షసులు యుద్ధముఁ దలఁపక, పురి మొగముఁ బట్టి పాఱిపోయిరి భయమున
నతిశయపరాక్రమాన్వితుఁ డైనస్వేయు, సైన్యనాయకుఁ డాగతిఁ జచ్చుకతన ౯౦

రవి యుదయింపఁ బద్మవిసరంబుల విచ్చినమోముల్లు హ
ర్షవివశు లైనవానరులు సంగరరంగజయంబుఁగొన్నవీ
రవరుని లక్ష్మణున్ మిగుల రమ్యజయధ్వనులన్ నుతించి రే
పవిగి దురాపదం బయినవాని భయంకరశత్రుఁ గూల్చెఁగాన్ ౯1

౮౨

లక్ష్మణమహౌజసునిచేతులన్ హతుఁ డతి, కాయుఁ డౌట వినంగని యనియె రావ
ణుండు నుద్వేగ మిట్లని నొం డెఱుఁగక, "మహితధన్వి మహామూర్తి మా స్వయముఁడు 1

ధూమ్రుఁ డంతంబు గాంచె నుద్ధరబలుండు, మృతిగనె నకంపనుండు నహీనశక్తి
విలసితుఁడు కుంభకర్ణుండు వీర్యధనుఁడు, నగుప్రహస్తుఁడు కూలినా రని మొనఁ గట! 2

వీరిలందఱు నిట్టి మహావీరులు ఘన, యుద్ధకాంక్షులు శత్రుల గోడ రెపుడు
గెలిచియే యుండి రరిసైన్యముల నెపుడును, రామశరముల వీరిరి ప్రాణములను 3

సర్వశస్త్రవిశారదుల్ శౌర్యధనులు, మహితకాయు లన్యులు కూడ మాటుమణఁగి
రకట! రాముని చేతిలో నతని నతని, తమ్ము బంధించినైచె నస్త్రమ్ముల నని 4

విశ్రుతుం డింద్రజిత్తు ప్రవీణుఁ డస్త్రములను బ్రహ్మదత్తవరంబువలనఁ గాంచె
నట్టియస్త్రప్రబద్ధుఁ డీయవని నెవఁడు, తాను విడిపించుకొనలేఁడు తథ్యముగను 5

అమితబలవంతు లైనసురాసురులును, యక్షగంధర్వకిన్నరు లైనఁగాని
బద్ధులై యింద్రజిద్బాణవరముల నిఁకఁ, గల్ల తప్పించుకొనుట లోకంబులందు 6

అట్టిరితి నన్నదమ్ము లయ్యస్త్రములను, నిట్టె విడిపించుకొననోపి రేమిమాయ
మంత్రసమ్మోహశక్తులమహిమచేత, నో యెఱుంగఁగఁ జాల నే నొక్కయింత 7

శూరరాక్షసయోధు లచ్చో మదాజ్ఞ, పాటిచేయంగఁ జనివారొ బవరమునకు
వారలందఱు హతులైరి వానరవర, కరములం, దింక నెవ్వరుఁ గానరారు 8

రామలక్ష్మణయుగము సంగ్రామమందు, గెల్వఁజాలెడివారి సుగ్రీవు మనవి
భీషణుని గెల్చు టెట్లౌరి వీరవరులు!, ఏమి రాముఁ డహో! బల మెంతయొకద! 9

అతనియస్త్రమహాశక్తి యద్భుతంబు, అతనిమహాపరాక్రమ మద్వితీయ
మతని చేతనె రాక్షసుల్ హతులయి రిట్లు, అతఁ డనామయుఁ డాదినారాయణుఁ డని 10

తోఁచుచున్నది వీరమానుష్యంపు కాఁడు, తద్భయం బనఘ! దాఁటలఁప లంక
ద్వారములు మూయఁబడుటయుఁ దోరణములు, లేకయుంటయు నెంతయుఁ బ్రల్లనగు కట! 11
అప్రమత్తులునై యుండుఁ డసురులార!, గుప్తముగ రక్షణం బొనర్పఁ గూడుఁ గరము
సుదతి యాసీత యున్నయశోకవనము, నుండి బయటికి మఱిపై టనుండి యెవరు 12
లోనికిం బోవరాదుచుం జేనిమిషము, నిక్కనిక్క బలరాశి యొసఁగుచుండు
నక్కడక్కడ గుమిగూడి యుండ నుండ, వలయుఁ బరికించుచున్ శత్రుఁ గలిగి దిగుల 13
వానరబలంబు లుండెడిపట్టు లెఱిఁగి, జాగరూకత నుండంగఁ జనును నర్ధ
రాత్రులఁ బ్రదోషవేళల రాక్షసవర్యు, లార! ప్రత్యూషవేళల నన్నిట నటు 14
వానరు లటన్న నెప్పు డెవజ్ఞ చూప రాఁ గనికించుక సిద్ధమై రాఁదలఁచకొ
అనికి నొకచోట నున్నదో యరయవలయు, వానరబలంబు నప్పటప్పటికి నెపుడు" 15
అనుచు రావణుఁ డానతిరింప నాజ్ఞను విని, రాక్షసులు నట్లె తమదు కర్తవ్యము నొన
రింపఁ దొడఁగిరి పిదప నిలింపవైరి, చింత లేక గృహాంబును జేరఁ జోటు 16
సందీప్తం బగు కోపవహ్నినిగగన్ సంతప్యమానాత్ముఁడై
గుందున్ మిక్కిలి పుత్రుడు ఖరుని నెక్కిఁ దత్సమ్ముఖుల్ వీడకే
సందర్యాంబగుఁ బుత్రశోక మది రక్షశ్శ్రేణినాథుండు తాఁ
బొందెన్ రౌదము కందళింప బహుధా పోఁబుచ్చు నిట్టూర్పులన్ 17

౨3

క్రమముగ నిట్లు దైత్యులను ఖ్యాతులు వీరులు నొక్కరొక్కరే
యమసదనంబుఁ జేరుటయు నప్పటికప్పుడు శేషరాక్షసుల్
తమపతికిన్ వచించుటయుఁ దద్విధమున్ విని రావణుండు ఖే
దము గని మూర్ఛనందుటయు దైన్యముఁగాంచుట యయ్యె నంతయున్ 1
ఘనశోకార్ణవపూర్ణమగ్నుఁ డగుచున్ గన్నీరు మున్నీరుగాఁ
దనయుల్ భ్రాతలు నేలపాలగుటన్ దైత్యాధినాథుండు పొం
దినబాధం గని యింద్రజిత్తు ఎలికెన్ దీనత్వమున్ బాప "తా
జనకా! నే నిట నుండ జీవములతో సంతాప మర్హంబొకో! 2
సురనాథుం దడలున్ రణంబున ననున్ జూడంగనే నామహో
గ్రశరసంఘాతముచేతఁ జావని మహాశౌర్యాన్వితుండేఁగి యు
ర్విరఁ? జూడంగల విలుగో యనుజుతో రాముండు యుద్ధాంగణ
ర్భర బాధన్ బడియుంట నేలపయి నిహార్యం గనుంగొన్న 3

వినుమీ గాధప్రశ్నల స్పష్టముగ నే విన్పించెదన్ గారుణం
బును దైవంబును రెండునుం గలియఁగాఁ బూరించెదన్ రామచం
ద్రుని దేహంబును లక్ష్మణాఖ్యుతనువున్ దుర్వారతీక్ష్ణాగ్రబా
ణనికాయంబున నిప్పుడే యొనరుగన్ గన్గొందు రక్షఃపతీ! 4

ఇదె వైవస్వతవిష్ణుమిత్రమనువుల్ బృందారకుల్ సాధ్యు లిం
పొదవన్ సంయమనాశ్వినుల్ మఱియు నెంతో సూర్యచంద్రుల్ జగ
ద్విదితుం డగ్నియుఁ జూడనోపుదురు మద్వీర్యప్రభావంబు మున్
విదితంబైనటు విష్ణువిక్రమము త ద్వేళన్ బలిన్ ద్రొక్కదో ॥ 5

త్రిదశేంద్రారి యిటుల్ వచించి మిగులన్ దీప్రంబుగాఁ దండ్రికిన్
ముదమున్ సంఘటిలంగఁ జేసి మిగులన్ హర్షించు వేగంబుతో
నదె యెక్కెన్ ఖరరాజసంభృతము నత్యంతంబు వేగాన్వితో
న్మదనాదాన్వితమైనయొక్కరథమున్ దా నింద్రజిత్తంతటన్ 6

హరిరథోపమమైనయాస్యందనంబు, నింద్రజిత్తు మహాతేజ మెసఁగ నెక్క
చేరె సంగ్రామరంగంబు శీఘ్రముగను, నమితసైన్యబలాళి త న్ననుసరింప 7

ధనువరంబులు వెలయు హస్తములయందు, మహితహర్మ్యమునన్ వెక్కమంది చనిరి
కొంద ఱేనుఁగులపయిని గొందఱు హయ, రాజములపైని నాయుధరాజములను 8

ప్రాసముద్గరనిస్త్రింశవరపరశ్వ, ధాది గదాళి నెన్నియో యాయుధములఁ
దాల్చి యరిగిరి శంఖనాదములు మ్రోయ, భేరినిస్వనములు కడు భీషమనఁగ 9

మహితరాక్షససంస్తూయమానుఁ డగుచు, శంఖశశివర్ణముల నొప్పు ఛత్రి మరిగ
నింద్రజిత్తు నభంబున హిమకరుఁడటు, శోభగాంచె మహాసైన్యశోభితుఁ డయి 10

హేమములు హేమభూషణస్తోమములను వెలయుచామరములు కడు వీచుచుండ
నొప్ప నింద్రజిత్తు కడు ముఖ్యుండు నగుచు, ధన్వినికరంబునందు భూతలమునందు 11

సూర్యతుల్యనితాంతతేజుం డగుటను, లంక యంతయుఁ దేజోవిలాసముఁ గని
యింద్రజిత్తుకతంబున నెల్ల నభము, రవిమహాకాంతిచేత విరాజిలునటు 12

యుద్ధభూమి సమీపించి యుద్ధురగతి, మహితతేజస్వియున్ రిపుమర్దనుఁ డగు
నింద్రజిత్తు తనచుట్టు నెసఁగఁ జేసి, రాక్షసుల నందఱిని, దివ్యరథముఁ గొలకు 13

విధివిధానమునన్ మంత్రవేత్త యగుట, నగ్ని నర్చించె హోమమహావిధాన
మునను మాల్యగంధపురస్కృతిని వహించు, లాజలను హోమమొనరించె లలితభక్తి 14

శరములనె వైచె శరపత్త్రివరములుగను, సమిధలు విభీతకక్షితిజంపుశాఖ
లయ్యె లోహితవర్ణయుతాంబరంబుఁ, గట్టి కార్ష్ణాయసస్రువకలితుఁ డగుచు 15

ఇంద్రజిత్తు తోమరముల నెసఁగునట్టి, శరవితానపత్త్రింబులఁ జక్కఁ బఱచి
కృష్ణవర్ణగళంబుతో నింపుగలుగు, ఛాగముం గొట్టి కనువిశసనము గాఁగ 16
అగ్ని కాహుతి గావించె, నగ్ని కూడ, ధూమము లేక శోభిలెఁ గడు నెగయు జ్వాల
లిడి కడుంగడు శుభమునే యెంతయు నిట, సూచితము చేసె నని పొంగె సురుఁ డంతఁడు 17
తప్తకాంచనభూషాళిఁ దాల్చి శిఖలు, తనకును బ్రదక్షిణంబుగాఁ బెరుచుండఁ
బావకుఁడు వచ్చి స్వయముగాఁ బ్రమదము నను, నైకొని హవిస్సు నర్పింపఁగా నతండు 18
ఇంద్రరిపుఁ డంత బ్రహ్మాస్త్రి మింపుగఁ గొని, దానిని రథంబుతోడను ధనువుతోడ
హోమముకొనరించె నగ్నిలో నుజ్జ్వలనవ, మంత్రములతోడఁ బిమ్మట మహిమ మెసఁగ 19
హూయమానాగ్నినుండి యాహూయమాన, మైనబ్రహ్మాస్త్రవిషయంబు నవధరించి
సూర్యచంద్రులు గ్రహములు శోభనెసఁగు, తారకలతోడ నభము సంత్రాసముఁ గని °0
పావకదీప్తతేజుఁ డగువాఁడు రయంబున నగ్నివేల్చి త
త్పావనశక్రతుల్యము ప్రభావముఁగాంచి గడించె బ్రహ్మసం
భావితబాణమున్ రథము, పై ధనువున్, వరఖడ్గమున్, మహా
ధీవరసూతు,నశ్వము ల దివ్యములన్, మఱియున్ సమస్తమున్ 21
అతఁ డచింత్యరూపమ్మున నాకసమున, సంచరింపంగ నర్చిఁ దక్షణము యుద్ధ
కాంక్ష రాక్షసబలము లుగ్రముగ వెడలె, హయనాకీర్ణములు పతాకాంచితములు 22
చిత్రచిత్రశరంబుల శీఘ్ర మేసి, వివిధభూషణయుతముల వేగవంత
ముల నిశితబాణముల శూలముల నసురులు, చంపిపైచిరి కపుల విస్తారసంఖ్య 23
ఎంతయును గ్రోధముం గని యింద్రజిత్తు, పలికె రాక్షసులకు మీరు భయపడకుఁడు
తృప్తిఁ జంపుఁడు కపులను దినుఁడు తృప్తి, యుద్ధరంగంబునం దనిరుద్ధు లగుచు " 24
అన్న రాక్షసు లానంద మంది యార్చి, విజయకాంక్షను వానరవీరులపయిఁ
గురిసి రెంతయు శరవృష్టి మఱియు నింద్రజిత్తు కనరాక మింటను శీఘ్రముగను 25
ఎడిచి నాళీకనారాచవిసరములను, ముసలములచే గదలచేత మునుకొనఁగ
రాక్షసులు క్రిందఁ దనచుట్టు రణమునందుఁ, జంపెఁ బెక్కురఁ గపుల నిస్సంశయముగ 26
పాదపాయుధు లైనట్టివానరవరు, లట్లు చచ్చుచు నున్న భయంబు గవకఁ
కలిసి రావణిఁ జంపంగఁ గడఁగి రంత, యెంత రణకర్కశుండైనఁ బంత మలర 27
అమితతేజముచేతి మహాబలమున, నింద్రజిత్తు కపిశ్రేష్ఠ నన్నాగకుల
వ్యథితులం జేసె మరియు సంబరము మీఱ, నొక్కొకనిమునఁ బెక్కుర నుక్కడంచె 28
శాతకుంభవిభూషితశరవరముల, సూర్యసంకాశముల మహాఘోరుఁ డగుచు
నింద్రజిత్తేసె కపియోధు లెందఱికొర, ణాంగణంబునఁ బడఁగొట్టి నచ్చెరువుగ 29

భిన్నగాత్రులు వానరవీరు లపుడు, శరనిపీడితులై జయాశను విడిచిరి
    మున్ను దేవాసురులకైన పోరిలోన, నసురులు జయాశ విడిచినయట్టు లగయ — 30

ఘోరబాణగభస్తులఁ గొమరుమిగులు, నింద్రజిత్తు వెలుంగుచు నెంతయు రవి
    భంగి నుండఁగ వానరవర్యు లతని, నని నెదిర్చిరి క్రోధంబు గని కరంబు — 31

అతని నెదిరించి నిల్చినయఖిలకపులు, భిన్నదేహులు చేష్టలు విడిచినట్టి
    వారగుచుఁ దన్వులన్ రక్తధార లురల, వ్యథితులై పాఱిపోయిరి పాసి రణము — 32

రాముని నిమిత్తమై చూపి రమ్యముగను, దమపరాక్రమమెల్ల యుద్ధంబునం దు
    జీవితంబులఁ దృణభంగిఁ బావనులగు, వానరేంద్రు లెందఱో ప్రథితముగను — 33

విడువఁగోరి శిలాయుధవిసరములను, గొని రణంబు నొనర్పంగ ఘోరముగను
    సింహారవములు చేసిరి, శీఘ్రముగను, విడిచి రరిపైని నాయుధవృష్టిఁ బట్టి — 34

ఆశిలావృక్షవర్షంబు నాక్షణమున నమితతేజస్వి వీరుండు నైనయట్టి
    రావణి యడంచి స్వీయనారాచములను, నగ్నితుల్యములన్ బాము లట్టివాని — 35

వానరానీకమున్ జించివైచె నతఁడు, గంధమాదనుపై మహాశుగములను
    వైచె నష్టాదశసుసంఖ్య వైచి నవశరంబులన్ నలుపైని మారంబునందె, — 36

మిగుల నొప్పించె రావణి, మేలిబాణ, సప్తకంబున మైందుఁ బంచప్రసిద్ధ
    బాణములచేత గజుని నొవ్వంగఁజేసి, నింద్రజిత్తు పరాక్రమ మేపుమీఱ. — 37

పదిశరంబుల నాజాంబవంతు నీలు, ముప్పదిశరంబులన్ నొంచె నిప్పగిదిని
    ఋషభు సుగ్రీవు నంగదు నింక ద్వివిదు, నొంచె సునిశితవరబాణసంచయమున — 38

అన్యవానరవరుల ముఖ్యమ్ములైన, బాణముల నిట్లు నొంచెఁ గోపమ్ముతోడఁ
    బ్రళయకాలమహావహ్నిభంగిఁ జెలఁగి, యింద్రజితు భయంకరుఁ డేచి మిగుల — 39

శీఘ్రగములు సుముక్తముల్ శితములైన, సూర్యసంకాశబాణసంస్తోమములను
    వానరముఖ్యులను రావణి కలంచె, మోహితమ్మొనర్చె నత్యంతమును రణమున — 40

రాక్షసేంద్రాత్మజుండు విరాజమానుఁ, డమితతేజంబునన్ శౌర్యయుతమహితుండు
    తనశరపరంపరన్ రక్తతతులు కాఱ, శత్రుసైన్యముఁ గాంచి హర్షంబు నందె — 41

అస్త్రవర్షము మఱియును శస్త్రవర్ష మపరిమితముగఁ గురిపించి యపుడు మరల
    వానరానీకమున్ భయభ్రాంతము నొనరించె నాతఁడు కడు విక్రమించి బలిమి — 42

తనసైన్యంబును వీడి రావణి మహాధైర్యంబునన్ శత్రుసే
    నను బైనుండి యదృశ్యుఁడై కనుచు నానామార్గణశ్రేణి నిం
    పెను దద్వానరసైన్యమంతటిని నాభీలంబుగా నీలమే
    ఘునికాయంబు సువృష్టి ముంచినటు లీక్ష్మాచక్రమున్ శీఘ్రమే. — 3

వానరు లద్రికల్పు లగు బాణసమూహవిశీర్ణదేహులై
కానఁగలేక యింద్రజితుఁ గప్పడ కాతఁ డొనర్చుమాయలన్
మేనులు కంద బాధలను మిక్కిలి యారవ మాచరించుచున్
గీసత వ్రదు లాఁవివాతిన్ ధరఁ గూలెడునట్లు కూలఁగన్ 44

సునిశితబాణజాలములు తీఁడఁ బడం గపు లీల్గుచుండ టే
కనుఁగొనుచుండి రాకపులు కాని కనుంగొనఁజాలరైరి మా
యను గడుఁ బూని దైత్యనివహంబులఁ గూడినశక్రజిత్తు నెం
దును నతిదారుణంబుగను దోఁచెను యుద్ధము వారి కందుచే 45

అనుపమమాయఁ బూని యిటు లామహనీయుఁడు శక్రశత్రు వెం
దును దిశలన్ శితాగ్రములతోడి శరంబులఁ గప్పివైచె సూ
ర్యుని వెలుఁగెల్ల భ్రమానుపడి నొంది విషాదము వానరేంద్రు లా
యని మొప నేమి సేఁయుదుని నద్భుతశత్రువిజృంభణంబునన్ 46

పూని పరశ్వధంబులును భోరున ఖడ్గపరంపరల్ మహా
భానునితాంతరశ్ములను పావకనిస్తులవిస్ఫులింగముల్
మానక చిమ్మునాయుధసమాజము వర్షముగాఁ బడంగ నా
వానరసైన్యమంతయును బాణమహోదధి మున్గె నంతయున్ 47

జ్వలనసంకాశశరముల శక్రజిత్తు, కురియ నవి సోఁక వానరకుంజరులకు
రక్తసిక్తములై శరీరములు తోఁచె, వివిధసంఫుల్లకింశుకవృక్షములటు 48

రాక్షసేంద్రాస్త్రనిర్భిన్నరక్తదేహములను నొండొరు లంతట భువి నితరుల
నూఁతగాఁ గొని యవ్యక్తభీతరవము, లాచరించుచుఁ గపు లిలయందుఁ బడిరి 49

ఇలను బడియున్నకపివరు లెత్తి కనులు, మింటిదిక్కునఁ జూచునిమేషమందె
పడి మహాస్త్రము లెన్నియో బాధపెట్ట, నొండొరులు వానరుల్ పడియుండి రిలను 50

ఆంజనేయుని సుగ్రీవు నంగదు మఱి, జాంబవంతుని మఱియుఁ గేసరిని ద్వివిదు
గంధమాదను నీలుని గజముఖు నలు, గోముఖుని శారిలోమునిఁ గుముదు మఱియు 51

వేగదర్శి సుషేణుని వీరకపుల, దధిముఖుని పావకాక్షుని దక్కువాన
రాధిపుల వలుఁ బెక్కుర యోధవరుల, సూర్యముఖుని జ్యోతిర్ముఖు శూరవరుల 52

హరి యనంగ విద్యుద్దంష్ట్రిఁ డనఁగి నొప్పు, వానరాధిపు లింతఱి వరుసఁ బెట్టి
మంత్రసంహితబాణసమాజమునను, బ్రాసముల శూలముల నొంచె వాఁడు కడిమి 53

బంగరుపుంఖముల్ గలుగుబాణములన్ గదలన్ రయంబుగన్
సంగరరంగమందున నెసంగఁగఁజేసి కపివ్రజంబుపైఁ
బొంగుచు రామలక్ష్మణుల భూరిబలాఢ్యులపైని గూడ నం
తం గురిసెన్ రవిద్యుతులధర్మము గల్గినబాణజాలమున్ 54

ధారావాహిని గాఁగ నెల్లయెడలన్ దద్బాణవర్షంబటుల్
ఘోరంబై కురియన్ గనుంగొనియు భ్రాంతుం డింతయున్ గాక త
ద్దైత్యారిప్రాభవ మబ్బురంబయిన సంభావించి పల్కెన్ మహో
దారుం డారఘురాముఁ డీవిధముగాఁ దమ్ముం గనంగాంచుచున్ 55

"అదిగో! లక్ష్మణ! యింద్రజిత్తు కొని బ్రహ్మాస్త్రంబునే యుండఁగా
మదమెత్తన్ మనసేన నొంచె మఱియున్ మ్రందింపఁగాఁబూని యా
పదపన్ నిన్నును నన్ను నొంచె నిటులన్ వేధప్రదత్తంబు నీ
తిద మయ్యస్త్రము బ్రహ్మదేవువరమున్ దివ్యంబునై యుండుటన్ 56

అయి యంతర్హితు డెంతయున్ రణముచేరాన్ వాని నోడించుటే
భయమొందేఁ తటివానికిన్ మఱియు నాబ్రహ్మప్రభావంబువి
స్మయముం గొల్వను గెల్చుటెట్లో యనిన్ శాంతంబుతో నోర్చినన్
జయమౌఁ గావున వత్స! యోర్చికొననౌ సర్వాపదల్ ధీరతన్ 57

ఈతఁడు శక్రజిత్తు దిశలెల్లను బాణమయంబొనర్చి వి
ఖ్యాతిగ వానరేంద్రులను నాజిని మూర్ఛలఁజేసియుంటచే
సీతతిఁ గాంతిదక్కిన దనేకవిధంబుల సైన్యమెల్ల న
స్త్రాతతవార్ధి మున్గెను మహాకపిరాజనిశాంతవాహినుల్ 58

గతరోషప్రమదంబులన్ మన మిటన్ గావింపకే యుద్ధమున్
క్షితిపై నున్న విసంజ్ఞతన్ బసి కడున్ వీక్షించి యాతండు పొం
దిగి మిందున్ జయమంచు గర్వమున భ్రాంతిన్ జేర లంకన్ మహో
ద్ధతితోడన్ జయలక్ష్మిఁ బొందినయనంతప్రీతిఁ జూడన్ వితన్" 59

అనుకొని యున్నదమ్ము లడె యప్పటికిన్ దగుకృత్యమంచు భూ
మిని బడియుండి రెంతయును మేదురశస్త్రమహాస్త్రపీడఁ గాం
చినకతనన్ రిపుం డిదియు శీఘ్రము చూచి నితాంతహర్ష సూ
చనగ మహారవం బపుడు శక్రజితుం డొనరించి యేఁగినన్ 60

రాముఁడు లక్ష్మణుండును విరాజిలు వానరసైన్య మెల్ల ను
ద్దామవిషాదమగ్నము నతంద్రిముగా నొనరించి రాక్షస
స్తోమము మెచ్చఁగాఁ జనియెఁ దొందరగాఁ బురరాజవీథికిన్
ధామముఁ జేర నెంతయు ముదంబున నింద్రజిత్తుండు విస్మటన్ 61

౭౪

శ్రీరాముండును లక్ష్మణుం డిటులు మూర్ఛిల్లిన రణాగ్రంబునన్
తోరంబావగ నందె వానరవరస్తోమం బశక్తంబునై
ఘోరారివ్రజమున్ జయించు వెలి వేఁకోశంబునం దోఁపమిన్
వీరుల్ నీలమరుత్ప్రసూతముఖులున్ విఖ్యాతసుగ్రీవుఁడున్
అంగదజాంబవంతులు మహామహు లిందరు దుఃఖితాత్ములై
నం గని బుద్ధిమంతులగణంబునఁ బెద్ద విభీషణుండు ప
ల్కెం గడు నూఱడింపఁగను గేవల మప్రతిమానవాక్యముల్
సంగతభంగి సత్యములు సన్నుతిపాత్రములై చెలంగఁగన్ 2
'వివశులునై విషణ్ణులయి వీరవరేణ్యులు రాజపుత్త్రు లీ
పవిదిని నున్నవారలని వంత భయంబుఁ గనంగరాదు చె
ప్ప వినుఁడు దుఃఖకాల మని భావనచేయఁగఁబోకుఁ డేమియున్
సువిశదభంగిఁ జెప్పెద వినుండు మహాకపులార ! అద్భుతిన్ 3
నీరికిఁ గల్గుగౌరవము విశ్వహితుం డగు బ్రహ్మపై నిత
గ్గౌరవకారణంబునన కల్గియు శక్తి తృణీకరింపఁగా
వీరు సహించి రింతయును బృథ్విపయిం బడి తత్ప్రభావమున్
మీరు విషాదమందకుఁడు మేలగు మారుతి దీనిఁ గాపెడున్ " 4
ఆవిభీషణువాక్యంబు లాలకించి, వలికె హనుమంతుఁ డీరీతి బ్రహ్మాయస్త్ర
మునకు క్షణమాత్ర తలవంచి పొందె సంజ్ఞ, "ఓవిభీషణ ! మన మిపు డుభయులము ను 5
ప్రాణములతోడ నున్నట్టివానరులను, వెదకి యాశ్వాసింత" మన విభీషణుండు
వల్లె యన నిర్వురున్ గొని వహ్నితోడి, యుల్కలన్ వెదకిరి కడు యుద్ధభూమి 6
భిన్నలాంగూలహస్తులు భిన్నపాద, భిన్నసర్వావయవయోద్ధవీరులఁ గని
గాయముల రక్తముల్ కడుఁ గాఱుచుండ, మూత్రముల వీడువానరముఖ్యులఁ గని
వానరులు చుట్టు పడియుండఁ బర్వతమ్ము, లట్లు పడియున్నవారి వీరాగ్రణులను
శస్త్రపతితుల దీప్తమౌశస్త్రఖండ,ములను గాంచిరి వా రుభయులును నచట 8

కేసరి సుగ్రీవు నంగదు గంధమాదనుని గవాక్షు సుషేణుని ఘనుని నీలు
శరభు నాహ్వకు వేగదర్శనుని మైందు, ద్వివిదు జ్యోతిర్ముఖుని నలు వీరుఁ బనసు 9
ఉభయులును వారు కనుఁగొనకోవి రపుడు, చచ్చిపడియున్నకపులను సంఖ్య నెన్న
నఱువదియు నేడుకోట్లను నాకపులను, దివసపంచమభాగ మందే యతండు, 10
చంపె బ్రహ్మాస్త్రమున రాక్షసప్రథితుఁడు, శత్రుబాణార్దితబలంబు సాగరంబు
చందమున నుండ నందులో జాంబవంతు, వెదకఁదొడఁగిరి హనుమ విభీషణుండు 11
సహజముగనే జరాభారసంయుతుండు, జ్ఞానమునఁ గూడ వృద్ధుఁడౌ జాంబవంతు
శరశతనిపీడితాంగుండు శౌర్యరాశి, యాప్రజాపతిసుతు వీరు వరసి రందు 12
జాంబవంతునికడ విభీషణుఁడు చేరి, శాంతి నందినమహాత్మాగ్నిచందమునను
నున్నయాతనిఁ బౌలస్త్యుఁ డూఱడించి, పలికె నిట్లని "ఆర్య! నీప్రాణములకు 13
నిలిచియుంటివిగద! యింత నిశితశరని, పీడితుఁడవయ్యు" నన్న విభీషణునకు
ఋక్షపుంగవుఁ డిట్లనె నంతయేని, కష్టమై మాటలాడంగ గాయములను 14
"నైరృతేంద్ర! మహావీర్య! నాకుఁ దెలిసె, నీ వెవండవొ విన్నంత నిస్స్వరంబు
నిశితబాణనిపీడితనిఖిలదేహ, యుతుఁడఁ గనఁజాలకుంటి నీ స్తుతిముఖంబు 15
అంజనయు వాయుదేవుండు నంది యెవని, ఖ్యాతి నందిరో యాతండు హనుమ వాన
రాగ్రణి బ్రతికి యున్నాఁడ! అది వచింపు, మన్నయాతనివాక్యంబు లాలకించి 16
పలికెను విభీషణుం డిట్లు వానితోడ "ఆర్యపుత్త్రులఁ గూర్చి యా కనిలతనయుఁ
గూర్చి యడిగితి వేమి మక్కువ యతఁడన, నర్కపుత్త్రాంగదులఁ గూర్చి యడుగలేదు 17
అంత స్నేహంబు నీకిట్టు లనిలతనయు, పయిని గలుగుట కేదైనఁ బ్రథితహేతు
వున్నదా!" యన్న నిట్లనె "నున్నది విను", వరవిభీషణుతో జాంబవంతుఁ డరిమె 18
"వీరహనుమంతుఁ డొకఁడె జీవించి యున్న, హతమె యయ్యును సైన్య మహతమె యగును
హతుఁ డయిన వీరహనుమ యహతమె యైన, హతసమానము సర్వసైన్యంబుకూడ 19
మారుతసమానుఁడైన యామారుతి మఱి, హుతవహసమానవీర్యమారుతి బ్రతికియె
యున్ననే కల్గు మాజీవితాశ మాకు నందుచే వాని క్షేమంబు నడిగితి" నన, 20
ఆంజనేయుండు వృద్ధుఁ డౌనట్టి జాంబ, వంతుసన్నిధి కేఁగి! తత్పాదములను
బట్టి "నే హనుమంతుండ బ్రతికియుంటి, నేమి కర్తవ్య" మన్న నెంతేని పొంగి 21
వ్యథితసర్వేంద్రియుఁడు జాంబవంతు డయ్యు, ఘనపునర్జన్మఁ గన్నట్లుగాఁ దలంచి
పలికె నిట్లని హనుమతో 'వాయుపుత్త్ర!, రమ్ము వానరులను నీయ రక్షణకు 22
కపులఁ గావంగ నోపువిక్రమము నీకె, కలదు లేదన్యులకు సఖ! కాన నీవె
నీపరాక్రమముం జూపి నిలకపులఁ, గావఁ గాల మిదే కానఁ గని నను విని 23

ఋక్షవానరసేన రక్షింపు మఱియు, రామలక్ష్మణులకును శరప్రపీడఁ
దొలఁగఁజేయుము విను చెప్పెదను నుపాయ, మొకటి యాకాశమార్గంబు నొంది నీవు 24

సాగరముమీఁదుగా హిమశైలము వఱకు, కరిగి యందందునున్నతమయి సువర్ణ
మయముచే ఋషభాద్రి విస్మయకరంబు, కానఁబడును గైలసశిఖరము నందు 25

ఉభయపర్వతశిఖరమధ్యోన్నతస్థ, లంబు రాజిల్లు నతులప్రకాశంబు నగుచు
నచట నోషధిపర్వత మలరు నదియుఁ, జూడ సర్వౌషధియుతంబు సుందరంబు 26

దానిమూర్ధంబునందు జాతంబు లగుచు, నాలుగోషధు లుండు ననన్యదీప్తి
మంతములు నాల్గు దశదిశాక్రాంతకాంతు, లం దవరు వవ్వి నామముల్ విందువు కద! 27

తొలి దగు మృతసంజీవని మలి దగును వి, శల్యకరణి యనంగఁ బ్రశస్తిని గను
తగును సావర్ణ్యకరణి సంధానకరిణి, యనెడిపేళ్ళను మూఁడు నాల్గును కపిశ! 28

నాలుగోషధులం గొని లీల వచ్చి, సత్వరంబుగ నార్తులౌ సర్వకపుల
ప్రాణదానముచేసి కాపాడవలయు, నాలసింపక క్షణమైన నందు నీవు" 29

అన్న జాంబవంతునిపల్కు లాలకించి, తోయవేగమహాసముద్రునివిధమున
సర్వబలములతో హర్షసంపదఁ గొని, పర్వతతటాగ్రమును జేరి వాయుసుతుఁడు 30

పర్వతంబును పీడించెఁ బాదనిహతి, నాంజనేయుండు మిక్కిలి యతఁడు తోఁచె
నన్యపర్వతభంగిని నతనిపాద, భగ్నమయి కనుపట్టెను బర్వతంబు 31

దీనముగ శక్తిహీనమై,వానరేంద్రు, గమనవేగనిపీడితక్ష్మారుహములు
వహ్నిపుట్టి జ్వలించెను,పర్వతశిఖ, రములు కూలెను నేలపైఁ దుములముగను 32

పరమపీడితమై భగ్నతరుశిలాత, లం బయినపర్వతముమీఁద లంకయందు
వానరులు నిల్వలేరైరి పరమఘూర్ణ, మానమైననగంబున మఱియు మిగుల 33

ఘూర్ణితద్వారబంధసంకులము మఱియు, భగ్నగృహగోపురానీకపరివృతంబు
లంక త్రాసాకులంబయ్యె శంక కలిగె, రేయి లంక నాట్యంబును జేయునటులు 34

ధరణిధరమును బీడింప ధరణిధరస, మానుఁ డైనమారుతి భూమిమండలంబు
సార్ణవంబుగ క్షోభించె నంత నతఁడు, నందుఁ గలమలయభూధ్రమునందు నిలిచె 35

మేరుమందరసదృశంబు మిగుల వివిధ, ప్రస్రవణసంయుతంబును బహువిధముల
వృక్షములతోడ లతలతో వెలయునదియు, వికసితోత్పలకమలసంవృతము నగుచు 36

దేవగంధర్వకిన్నరసేవితంబు, షష్టియోజనములమెత్తు సముచితముగ
నుండి విద్యాధరుల్ ఋషిమండలంబు, లప్సరోగణములతోడ నలరునదియు 37

అఖిలమృగగణములతోడ నలరునదియు, సుందరానేకకందరశోభితంబు
యక్షగంధర్వకిన్నరాద్యఖిలసేవ, రావృతం బగుగిరి నిల్చి హనుమ మిగుల 38

మేఘసంకాశుండై పెంచె మేను మిగులం, బాదనిహతిని శైలంబు బాధపెట్టి
బడబడలె నోరు తెఱచి పెన్ భయదసింహ, రావము నొనర్చెం గలంగంగ రాక్షసతతి 39

అభయంకరరావంబు నాలకించి, లంకలోఁ గలరాక్షసుల్ పొంక ముడిగి
చేష్ట లుడిగిరి దిగ్భ్రాంతిఁ జెంది మిగుల, భీమవిక్రముఁ డంజనా వీరసుతుఁడు 40

రామునకు వందన మొనర్చి రామకార్య, ధూర్వహుం డయ్యె నంత నెంతో మదంబు
కలుగ సిద్ధించు శ్రీరామకార్య మనుచు, నెమ్మనమ్మునఁ జెనునమ్మకమ్ము పెరుగ 41

అలర భుజంగకల్పమయి యాతనివాలము దానినెత్తి పై
కెలమి వినమ్రపృష్ఠుఁడయి యించుక వంచి చెవుల్ ముఖంబు చె
న్నలరఁగ ఘోర మాబడబయట్టిమఖప్రభ నాంజనేయుఁ డి
మ్ముల నెగిరెన్ నభంబునకు భూరిభయంకరవేగవంతుఁడై 42

అనిలజబాహు లూరువులయద్భుతవేగమునన్ గలంగుడుం
గనినమహీరుహవ్రజము గండశిలల్ సకలంబు వెంటనే
చని యొకకొంతసేపటికిఁ జల్లఁబడంగను వేగమొల్ల వా
ర్థిని బడె నీళ్ళలోఁ బ్రబలరీతినినాదము లుప్పతిల్లఁగన్ 43

సురుచిరభోగిభోగసమసుందరబాహుయుగంబు సాఁచి స
ర్వరిపునికాశవీర్యుఁ డగువాయుతనూజుఁడు సర్వదిక్కులన్
గరమును నాక్రమించినటుగాఁ జని మేరుమహీధరంబుది
క్కరయఁగ దాఁటి చేరుకొనె నాహిమవన్నగ మద్భుతద్యుతిన్ 44

సాగరవీచిమాలికలు సాంద్రముగాఁ గలఁగన్ భృశంబు త
త్సాగరజంతుసంఘములు చాల భ్రమింపఁగ భీతిచేతఁ దా
నాఁగక చూచుచుం జనియె నాహరిచేతఁ బ్రయుక్తమైనదై
వేగముతోడ నేఁగఁగను విష్ణుసుదర్శనచక్రమో యనన్ 45

జనకునితో సమాన మగుచక్కనివేగము గల్గువంజనా
తనయుఁడు పర్వతంబులును ధాత్రిజముల్ చెఱువుల్ తటాకముల్
జనపదముల్ పురంబులను జక్షువులం గనుచున్ రయంబుగాఁ
జనియెను మంచుకొండకును సన్నుతిఁ గార్యము నిర్వహింపఁగన్ 46

జనకతుల్యపరాక్రమశాలి యాంజనేయుఁ డరిగెను క్రమమున్నదే యొఱుఁగక
పట్టి యాదిత్యమార్గంబు త్వరితగతిని, మారుతజవంబునే గన్నమారుతి చన 47

దశదిశలు నిండె ఘోరనాదంబుతోడ, జ ంబవంతుని మాటలు స్మరణమునకుఁ
దెచ్చుకొనుచును బితృవేగ మచ్చుపడఁగఁ, జని కనియె హిమవంతంబు హనుమ ప్రీతి 48

బహువిధప్రస్రవణముల బహువిధముల, కందరప్రవాహంబులఁ గనులవిందు
  చేయుచున్ శ్వేతమేఘపుశ్రేణి యనఁగ, నొప్పు శిఖరాళి హిమవంతి మెఱపెను గడు 49

కరము ప్రవృద్ధమై వెలయఁగా మహితోత్తమఘోరశృంగముల్
  వఱలు హిమాలయంబు నటు వాయుతనూజుఁడు చేరి దేవతా
  వరులు మునీంద్రసంఘములు భాసిలు పుణ్యమహాశ్రమంబులన్
  పరమముదంబునం గనియె బంగగాఁ గనుదోయి కెంతయున్ 50

విలసిల్లు బ్రహ్మకోశ మనుపేర నొకానొకయాశ్రమంబు క
  న్నులఁ గని దానిఁ బిమ్మటఁ గనుంగొనె రుద్రశరప్రమోదు మ
  త్యలఘుమహాశ్రమంబు రజతాలయ మింద్రగృహంబు చూచె ని
  ర్మల మగు నా హయాననము బ్రహ్మశిరంబును దీప్తిమంతమున్ 51

కని వైవస్వతకింకరం బనఁగ విఖ్యాతిన్ గవంగన్న పా
  వన మా నాశ్రమ మావయిం గనియె వజ్రాలయంబున్ మహా
  ఘన మా వైశ్రవణాలయంబును గనెన్ గన్పండువౌనట్లు చూ
  చెను సూర్యప్రభ తన్నిబంధనగృహశ్రేష్ఠంబు నానందియై 52

అరసెన్ శంకరకార్ముకం బనఁగ దివ్యంబైన చోటున్ గనెన్
  మఱి బ్రహ్మాసన మన్నయాశ్రమము నామాన్యుండు కాంచెన్ వసుం
  ధర నాభిన్, హిమపూరితంబుల శిలాతండంబులన్ బిమ్మటన్
  వర కైలాసగిరిన్ గనెన్ ఋషభమున్ భాస్వద్గిరిన్ బ్రీతితో 53

కాంచనశైలమున్ గనియెఁ గల్గఁగ నోషధులెల్ల నందు శో
  భాంచితదీప్తిమంతమయి యన్వహ మద్ది వెలుంగు నెంతయున్
  నించిన వహ్నిదీప్తులను నెమ్మది నచ్చెరువందె నాతఁ డూ
  హించి ఘటింగమిన్ గనుట యిన్నిమహౌషధు లొక్కచోటనే 54

అచటఁ గల యోషధులలోన నవసరమగు, నాలుగోషధులన్ ఋషినాథుఁ డన్న
  వానిఁ గోఱి కిందునందును వాయుసుతుఁడు, వెదకె నెంతయుఁ గడుశ్రద్ధ విశదముగను 55

యోజనసహస్రములమేర నున్నగిరిని, ఓషధీనిలయంబును నోరిమిఁ గని
  వెదకె వలసిన యోషధీవిసరమునకుఁ, గాని కనఁజాలఁడయ్యెను వాని నతఁడు. 56

తన్నుఁ గానిపోవ వచ్చె నీతం డనుచును, నెఱిఁగి యోషధు లేమాత్ర మెఱుకపడక
  యుండె నతని కదృశ్యమై, యున్నచోటు, విగువనొల్లవు లతలైనఁ బుడమి నెందు 57

ఁనఁబడకుండఁ బోయెనని కాంచి యనంతము కోప మంజనా
తనయుఁడు కోపవేగమునఁ దా నొనరించె నితాంతనాద మ
య్యనలసమాననేత్రుఁడయి యాగిరివర్యముఁ గాంచి పల్కె "నో
వినుతగిరీంద్ర యా! రఘుపవిత్రునిపై ననుకంప లేదొకో! 58

ఆమహనీయుపైని దయయన్నది లేమి నిజంబె యైనచో
నీమనమందుఁ జూచెదవు నిస్తులమామకబాహుయుగ్మతే
జోమహిమంబుఁ జల్లెద వసుంధరఁ బిండియొనర్చి నిన్ని దే
క్షేమముగాఁగ నిర్వృతికి చేర్చెద రాఘవులన్ క్షణంబులో 59

కని యామారుతి తత్క్షణంబున సశృంగంబున్ సనాగవ్రజం
బును నప్పర్వతమున్ సధాతుమయమున్ బొల్పార స్వర్ణంబుతో
డను కూటంబులు రాజిలన్ మఱియు మండన్ సానువుల్ జ్వాలలో
యనఁ గాంతిచ్ఛటలన్ పెకల్చె మహనీయంబౌ బలం బొప్పఁగన్ 60

పెఱికినయంతఁ గొండ నతిభీకరభంగిని దానితో డుతన్
వఱలి నభంబునన్ రయమునన్ సురదైత్యులు లోకజాలముల్
వెఱపు వెఱంగు గాంచఁగను వేయివిధంబుల సంస్తుతింప ఖే
చరు లరిగెన్ మహాగరుడసామ్యత వేగమునన్ బలంబునన్ 61

భానుమహాధ్వమందు నవభానుమహాభనగేంద్రకూటమున్
భానుసమీపదేశమున భాసిలుచున్ బ్రతిభానుఁ డన్నటుల్
పూని కరాగ్రమందునఁ ద్రిలోకము లచ్చెరువందఁ దెచ్చెఁ బెం
పూని మరుత్తనూజుఁడు మహోన్నతపర్వతశృంగమున్ గడున్ 62

శైలసమానగంధవహసత్సుతుఁ డాహనుమంతుఁ డొప్పె నా
శైలములో సహస్రములు శాతము లౌతగుధారలన్ మహా
జ్వాలలవంటికాంతుల నెసంగుచుఁ బొల్పెడిచక్రరాజమున్
లీల వహించువిష్ణువటులే వెలుఁగం గనుచున్ సహస్రధా 63

హనుమసమీపదేశమున కట్లరుదెంచెడియప్పుడే కపుల్
కనుచుఁ దదోషధీయుతపుగాలులచేఁ దెలివిన్ రయంబుగాఁ
గని హనుమంతు నార్చి రధికంబుగ వీరిని జూచి యాతఁడున్
స్వనమున మించె సమ్మదమునన్ వినియయ్యది లంకలోపలన్ 64

రక్కసు లింక బిగ్గఱగ రావ మొనర్చిన నాంజనేయుఁగున్
జక్కఁగఁ దెచ్చి పర్వతము సత్వర మాకపిసేనమధ్య నిం
పెక్కఁగ నుంచెఁ బెద్దలకు నెంతయు భక్తి నమస్కరించి మేన్
గ్రక్కఁ గవుంగిలించుకొని సొంపుగ వెంటనె యవ్విభీషణున్ 65

అనుపమ మైనయోషధులయంచితవాసన సోఁకినంతనే
కని రట రామలక్ష్మణులు గ్రక్కునఁ జక్క విశల్యతన్ క్షణం
బున నట తక్క వానరులు ముఖ్యులు నన్యులు లేచి మోదముం
గనిరి నిశాంతమందున సుఖంబుగ నిద్రిలి లేచినట్లుగన్ 66

తనరి విశల్యతన్ విరుజతన్ గపివీరులు యుద్ధమందుఁ జ
చ్చిన మహనీయు లందఱును జేరినయంతనె యోషధీచయం
బునఁ గలవాసనల్ తమదుముక్కులఁ బోవ శ్రమంబు సర్వమున్
గనిరి నవంబుగా జవముఁ గాంచిరి వీర్య మమోఘ మెంతయున్ 67

లేవలేఁ డొక్కరాక్షసుం డీవరుసను, నేలయున రణహతులు నైరృతులసంఖ్య
లిపులకుం దెలియనిభంగి నపుడు వారు, మృతులయిరో వారి నపుడె వార్ధిని రయంబు 68

పాఱవేయంగ నాజ్ఞ రావణుని దగుట, నట్లె పాఱవేసిరి వారి నందువలన
నెవ్వరుం బొందఁ జాలరై రీఫలంబు, నెవరుకర్తలు తమ దౌనదృష్టమునకు! 69

అమితపరాక్రమాన్వితుఁడు నాహనుమంతుఁడు సంస్తుతంబు కా
ర్యము నిటు తీర్చి యోషధులయద్రిని వేగమె యుంచి వచ్చి పూ
ర్వము కలయాహిమాద్రిపయి భాసురభంగి యథాస్థలంబునన్
విమలరఘూత్తమున్ మిగుల వేడుకఁ జేరె సభక్తికంబుగన్ 70

౮౪

కాంతిమంతుఁడు సుగ్రీవకపిపతి రఘువరుని కేదియో యొకవిన్నపంబు చేసి
చూచి హనుమంతువంక 'నోశూరవర్య!, కుంభకర్ణుండు హతుఁ డయ్యెఁ గొడుకులు పయి 1

చచ్చి రాకారణమున రాక్షసపతియగు, రావణుఁడు యుద్ధమొనరింప రాఁడు పురము
విడిచి కావున వానరవీరులందు, బాగుగా దూఁకువారును బలయుతులును 2

లంకలోనిగృహంబుల శంకలేక, యెక్కి కాల్పంగఁ గొఱవులఁ జక్క చేతఁ
బట్టుకొని పురి నౌరనగు భానుఁ డస్తమించినయనంతరం ' బన మే లనుచును 3

హనుమ చెప్పంగ వానరఘనుల కంత, వారు చీకటి మిక్కిలి వ్యాప్తమైన
పిదపఁ గేతుల నుల్కలు ప్రియముగఁ గొని, చనిరి లంకాభిముఖులయి సత్వరంబె. 4

కపివరేణ్య ఉల్కలు పట్టి కరములందు, నలుదెసలనుండి తఱుముంగఁ గలఁగి లంక
రక్షణమునర్చు రావిరూపాక్షులైన, రాక్షసులు పాఱిపోయిరి రక్షలేమి 5

గోపురాట్టప్రతోళులఁ గొమరుమిగులు, చర్యలందును వివిధవిశాలశాల
లందుఁ బ్రాసాదములయందు నరసి యరసి, పెట్టివైచిరి నిప్పు కపిప్రవరులు 6

వేలకొలఁదిగృహంబులు చాలవఱకు, దగ్ధమయ్యెను గాలి సౌధములు పెక్కు
పర్వతాకారములు భూమిఁ బతనమయ్యె, సౌధరాజని గలవారిచందనంబు 7

అగరువులు సర్వమున్ భస్మమయ్యె మౌక్తికంబులును వజ్రముల్ మహాగణ్యములగు
పగడములు పట్టువస్త్రముల్ బహువిధముల, సున్నితకుశేశయంబులు చూఁడిపోయె 8

రత్నకంబళ్లు స్వర్ణాభరణములు మఱి, యస్త్రశస్త్రములున్ తురగాదివాహ
నములపై వైచుపఱపులు నాగములను, రథములను వైచుదిండ్లు సర్వము నశించె 9

హయగజాదులకవచము లల్లె యోధవరుల, కవచంబులున్ ఖడ్గవరము లస్త్ర
ధనువులున్ తోమరాంకుశప్రాసములును, శక్తులున్ జ్వాలు నగ్ని నాశనము నందె 10

రోమజములు వాలజములు భీమచర్మ, జములు వ్యాఘ్రజములు నండజములు నెల్ల
చిత్రముక్తామణులతోడి శ్రేష్ఠసౌధ, రాజములు నగ్నిదగ్ధమై రాణ చెడియె 11

బహువిధంబుల నిర్మింపఁబడినరాక్ష, సాళిగేహంబు లెల్ల భస్మాకృతిఁ గనె
హేమచిత్రతనుత్రాణమే మిగిలిన, వాఁడు ప్రక్ష్వేదనాదుల వరలువారు 13

శీధుపానచలాక్షులఁ జెలఁగువారు, మహితమదవిభ్రాంతతోడ మసలువారు
కామినీవస్త్రహస్తులు ఘనరిపులను, గోపమునఁ జూచువారు పెక్కురు గల రట 13

గదలు శూలంబులున్ మఱి ఖడ్గములును, దాల్చియున్నట్టివారు మదం బెసంగఁ
దినుచుఁ ద్రాగుచుఁ బ్రియురాండ్రఁ గొనుచు మహిత, శయ్యలఁ బరుండు వారు కాంచఁగ స్వైరి
భీతితో రాక్షసులు తమబిడ్డలఁ గొని, పాఱఁదొడఁగిరి కొందఱు బహువిధముల
లక్షలను లక్షలను మించురాక్షసులను, అగ్ని దహియించె నీరీతి నతిశయముగ 15

మరలమరలను లేచుచు మంట లవ్వి ఆకసము నంటుచున్ భస్మమగునటు లొన
రించె సర్వము అగ్ని దహించె మిగుల, సారవంతము లగువాని చక్కనివయి 16

మిగులగంభీర మగునట్టిమేలివస్తు, తతిని హేమచంద్రాకృతిఁ దనరునవియు
నర్ధచంద్రాకృతి నెసంగునవియుఁ జంద్ర, శాల లున్నతములను భస్మం బొనర్చె 17

నగ్నిచిత్రితగవాక్షవిరాజమాన సుందరసమస్తవస్తుల శోభలీను
మశిఖచిత్రచిత్రసంతతి మహితచండ భానురశ్ముల నీనెడువస్తువులను 18

క్రౌంచబర్హిణవీణల ఘనవిఘోష, ణాంచితంబుల మహితరావాంచితముల
సౌధముల నగ్ని మిగుల భస్మంబుచేసె, అచలసన్నిభములను భయంకరముల 19

రమ్యకాంచనసౌధవిరాజమాన, తోరణము లంటుకొని కాల దారుణముగ
వెలిఁగెను సువృష్టి కురిసెడు వేళ మెఱయు, మెఱుపుతీఁగలభంగిని మేదురముగ 20

వజ్రివజ్రహతంబులై వసుధఁగూలు, మహితపర్వతశిఖరసమాజమట్లు
సౌధములు నేలఁగూలెను జ్వాలవహ్ని, తీవ్రదగ్ధంబులై కడుఁ దెజరిల్లి 21

సుందరవిమానముల సుఖసుప్తి నందు, సుందరీతతి మంటలు సోఁకఁ దమ్మ
భయమునన్ దవ్వుదవ్వుగాఁ బాఱవైచి, నగలు నూయిడఁ జొచ్చిరి వగలఁ దగిలి 22

మహితవహ్నిదగ్ధములు విమానము లవి, రాత్రులం దోషధులతోడిరమ్యవనము
లొప్పు హిమగిరిశృంగంబు లో యనఁగఁ, గానఁబడియెను వెలుఁగుచుఁ గన్నుఁగవకు 23

పురమునం గలహర్మ్యాగ్రములును మంట, లెగయఁ బూచినకింశుకవృక్షములటు
లరుణకాంతులు నలుగడ లలముకొనఁగఁ, జూడ నింపుగఁ బొడకట్టె సొగసుమిగిలి 24

వచ్చి పైపైకి మంటలు వ్యాప్తిచెందఁ గరులహయములకుం గల్గుకట్టుత్రాళ్లు
త్రెంచి తద్రక్షకులు పీడ నంచితముగఁ, బాఱ నయ్యవి మంటలభయమువలన 25

ప్రళయవేళలఁ బొంగఁగా వార్ధి యలల, తాఁకునన్ గ్రాహములు కడుదైన్యమందఁ
గలఁగుచుం గనువారాశికరణి నుండె, లంక యెల్లెడ నిట్లు కలంగె మిగుల 26

భీతిఁ బోఁ బాఱు నేనుఁగు నాతురతను, గాంచి హయమును బాఱెను గని పరుగిడు
గుఱ్ఱమును గాంచి పాఱె నేన్గును రయంబు, భయమునం బాఱె నాజంతువర్గ మంత 27

కాలిపోయెడునట్టిలంకాపురంబు, నరుణ మగుఛాయ లావార్ధియందుఁ బడఁగ
నెఱ్ఱనిసముద్ర మిది యన నెసఁగె నబ్ధి, జలము లెఱుపెక్కినటు లుండె సాంద్రముగను 28

కపులు లంకాపురం బిట్లు కాల్చి మంట, లెగయఁజేయఁ బొగల్ క్రమ్మి నిల యెసంగెఁ
బ్రళయకాలమహావహ్నివిలయమందు, ఘనవసుంధరవలె, నేఁచి యనలుఁ డంత 29

పొగలుసెగలు గ్రక్కుచు మంట లెగయఁజేయఁ, జూచి నారీజనంబులు శోకదైన్య
మానసంబుల రోదనధ్వానములను, జేయఁ బదియోజనము లవి చెందె వ్యాప్తి 30

రాక్షసులు తమతిమశరీరములు దగ్ధ, పటలమగుచుండ లోనుండ వలనుపడక
పైకి విచ్చేయు వారలఁ బట్టి కపులు, రణమునం దాఁకి యమమందిరమున కంప 31

కపివరేణ్యులనాదముల్ కలఁగియున్న, రాక్షసులనాదముల్ వారిరాశియలల
మహితనిస్వనములు దిశల్ మలయ నిలను, నింపివైచెను పెక్కు తౌనిస్వనములు 32

రామలక్ష్మణు లిరువురు రాజసుతులు, కడువిశల్యులునై పరాక్రమ మెసంగ
సంభ్రమము లేక తమదుహస్తంబులందు, ధనువరంబులు నవలీలఁ గొనిరి వేగ 33

తవరఁ గోదండ మది చేతఁ దత్క్షణంబు, రాముఁ డొనరించె నప్పుడు జ్యారవము దైత్య
భీకరంబుగఁ గోపంబు పెల్లుబుకఁగఁ, బురహరుఁడు వేదమయ మైనభూరిధనువు 34

ప్రోఁగఁజేసినరీతిని ప్రోఁగఁజేసెఁ, దనరె నది మించి సింహనాదము కపులది
ఆర్తనాదము రాక్షసులందఱిది ని,తాంతకును మూఁడునాదంబు లలరె దిశల 35

రామకార్ముకముక్తనారాచవరము, లాపురద్వారమున్ శకలాళిఁ జేసి
కూల్చె ధరణిని కైలాసగురుశిఖరముఁ, బోలుదానిని రాక్షసుల్ భూరిబలులు 36

గృహవిమానములందుండి యది కనుఁగొని తుములయుద్ధమొనర్పంగఁ దొడఁగె కడు
దైత్యవరులు కాఁజొచ్చి సిద్ధంబు లీక,రాయుధంబులు గొనిరి భయంకరులయి 37

దైత్యవరు లంత సింహనాదము లొనర్ప, రాత్రి రౌద్రిగఁ గనుపట్టెఁ బ్రళయరాత్రి
గాఁగ,సుగ్రీవుఁ డంతటఁ గపివరులకు, నాజ్ఞ నొసఁగె సమీపింప నంతిపురము 38

దానికి సమీపమం దున్నద్వారముకడ, రిపుల నెదిరించి పోరంగ శ్రేష్ఠభంగి
"సీతదాక్షను బాటింపలేని కఱుడు, రాజశాసనకామకరాళి గాఁగ 39

వారిఁ జంపుఁడు వెంటనే ఘోరముగను", ననుచు శాసింపఁ గపులును హస్తములను
నుల్కల ధరించి యవి కడు నుజ్జ్వలముగ, రావణద్వారముం జేరి రావరుసనె 40

ద్వారముం జేరి నిలిచినవానరులను, గాంచి రావణుఁ డెంతయుఁ గవలునఁ దన
యంగముల జృంభణ మొనర్చె నంతనె దశ,దిశలు భీతిల్లె నాతనితీవ్రతఁ గని 41

ప్రళయకాల భయంకరప్రథితరుద్ర, రూపమును దాల్చెనో యనఁ దోఁపఁ జేసె
నపుడు రావణుఁ డుగ్రుఁడై యతిశయముగ, వెనుక నాతఁడు కుంభకర్ణునితనయుల 42

కుంభుఁడు నికుంభుఁ డనువారిఁ గోరి పంపె, రణమునకు బెక్కురం గూర్చి రాక్షసులను
రావణాజ్ఞను నాయిద్దరను గ్రమమునఁ, గూడి యూపాక్షుఁ డనువాఁడు క్రూరబలుఁడు 43

శోణితాక్షుఁడు మఱియును శూరుఁ డౌ ప్ర,జంఘుఁగున్ గంపనుండు నుత్సాహమునను
వెడలిరి రణం బొనర్పంగ వీరదైత్య, బలముతోఁ గూడి యత్యంతపౌరుషమున 44

వెడలు నవ్వీరులకు దైత్యవిభుఁ డొసంగె, వీడుకోలు "మహాసింహవీరనాద
ములఁ జనుఁడు వానరబలంబు కలఁగఁజేసి, విజయసంపన్నులై రండు" వేగ మనుచు 45

అతనియానతి రాక్షసు లపుడు చనిరి, యుద్ధ మొనరింపఁ దళతళలుద్భురమగు
కత్తు లాయుధములు పూని కరములందు భయదనాదము లొనరించి పలువిధముల 46

కపులతను కాంతి చేతియుల్కలవెలుంగు, దనుజసంతతి వివిధాయుధములకాంతి
యొక్కటై యుత్కటంబగునుర్విఁ దమము, విరిసిపోయెను దశకాంతి వెల్లువలను 47

అపుడు యుదయించినట్టితారాధిపద్యుతి తారకాకాంతి వానరదైత్యసైన్య
భూషణవితానరుచియు నభోధరణుల, గాంతిమంతముఁ జేసె నుత్కటము గాఁగ 48

పండువెన్నెలలోఁ బ్రభావంతము లగు, భవనములకాంతి బహువిధాభరణకాంతి
ఉభయసైన్యములకు నిచ్చె నుజ్జ్వలముగ, దీప్తి యెంతయు,జ్వాల లుద్దీప్తములయి 49

పై కెగయుచుండ మండఁగ ఘనములవి, తత్ప్రకాశము కని సముద్రంబులోని
 యలలమాలముగా రసాతలము వ్రాఁగ, నుదధికూడను దాల్చె మహోజ్జ్వలరుచి 50
ఆకసముదాఁక నెగురుపతాకములను, వివిధచిహ్నధ్వజవితానసుస్ఫురితను
 ప్రాసతోమరగదలను ప్రథితఖడ్గములను భీమాశ్వరథచయమ్ములను మఱియు 51
భీమవిక్రమపౌరుషాన్విత మగుచును, కింకిణీశతనాదవికీర్ణ మగుచు
 దీపితప్రాసమై యుండె దితిజనికరం, సైన్యమింతయుఁ దద్యుద్ధసమయమందు 52
భూషణవిరాజమానసద్భుజులయి కడుఁ, బరశువులఁ ద్రిప్పుచున్ శస్త్రవర్గమునటు
 కడుఁ బరికర్షించుచున్ శంకలితధనువు, లతిభయంకరభంగి నొప్పారుచుండ 53
గంధమాల్యమధూత్సేకకలితమోద, దాయకమహానిలంబులు ఘ్రాణములకు
 విందుచేయంగ వీరాధివీరయోధ, పరివృతంబయి మేఘభాసురరవంబు 54
సింహరావంబు లెన్నియో చేయుచుఁ గడు, వేగవచ్చు రాక్షససైన్యవిసరముఁ గని
 సంచలించి వానరసేన సమదనిస్వనంబు గావించె,దనుజసైన్యంబు మిగుల 55
వార్ధిభంగి సుప్పొంగుచు వచ్చిపడిరొ, ఘోరభంగి వానరసేన మూరుకొనఁగ
 పావకుని మీఁదిమీఁదికి వచ్చిపడెడి, బుద్ధిహీనపతంగాళిపోలికఁ గని 56
భుజపరామర్శనోత్సన్యభూరికీర్తి, రాయుధంబుల రాపిడి నతిశయముగ
 శోభ నందెను గాక రాక్షసులబలంబు, నూతనోత్సాహమును గాంచి భీతిఁ దొలఁగి 57
అతిమదోద్ధతి వానరు లసురసైన్యములను దాఁకి శైలమ్ముల భూరివృక్ష
 ములను ముష్టులఁ గొట్టుచు భూమిఁ బడఁగఁ, జేయఁదొడఁగిరి రాక్షసశ్రేణికూడ 58
అతిభయంకరభంగి ఖడ్గాదులఁ గొని, కపులశిరములు నఱుకుచుఁ గడు మదింపఁ
 గపులు దశనంబులన్ శెవుల్ కసి కొఱికియు, ముష్టిహతులను రిపుశిరమ్ములఁ బగిల్చి 59
బహువిధశిలాప్రహారముల్ పఱపి రిపుల, యంగముల భగ్నములఁ జేసి యతిశయించి
 రెండఱినొ చంపి, రట్టులే కొంద ఱసుర, వీరులను గూల్చి, రాపయి విక్రమించి 60
అసురవీరులు తీవ్రఖడ్గాదికమునఁ ద్రుంచివైచిరి కపులయుద్ధురశిరములు
 ఒకఁ డొకటి కొట్ట రిపుని దప్పక యతండు, తిరిగి కొట్టెఁ దక్షణమును తీవ్రభంగి 61
ఒక్కఁ డొక్కని బడఁద్రోయ నుక్కుమిగిలి, వాఁడు వీనిని బడఁద్రోయ బలముమీఱి
 ఒకఁ డొకనిఁ దిట్ట నొక్కటి వికలమతిని, వాఁడు వీనిని దిట్టు పదివిధముల 62
ఒక్కఁ డొక్కని గొఱుకంగ నొక్కమాఱు, పెక్కుమాఱులు కొఱికెఁ దా నుక్కుమీఱి
 వాఁడు వీనిని "రమ్మోరి ఖండనమున, కనఁ నొక్కఁడు" "వచ్చితి" ననుచు నెదిర్చి 63
అన్యుఁ డొక్కఁడు "నిలు నిలు" మనఁగ నొకఁడు, "నిలిచితిని రార" యనుచు నిట్టులు పరస్ప
 రమ్ము భాషించుకొనుచు వైరమ్ము పెరుగ, యుద్ధమొనరించి రాదైత్యయోధకపులు 64

విప్రలంబితతనువస్త్రవిశాలీల విమానస్థశిఖాచయ యుధులును సముద్యతమగు
ప్రాసయష్టిశూలాయుధప్రకరులు నయి, ఘోరముగఁ బోరొనర్చిరి వారు మీఱి 65

దైత్యవానరమహిత యుద్ధంబు క్రమముగ, గాఁగ భీకరమయ్యె, రాక్షసులు కపుల
సప్తదశసంఖ్యలఁ బట్టె చయ్యన విసరం దొడంగిరి దవ్వు దూరంబునందు 66

వానరులు కూడ నేర్పుగఁ బదుగుర నొక్కసారి పట్టి రాక్షసులను జంపఁ గొనఁగి
రామహోహావరంగం బనందు విక్రమించి జయశాంతి శౌర్యము మేదురముగ 67

అతులవిస్రస్తకేశవస్త్రాన్వితంబు, అలవిధ్వస్తకవచధ్వజాకరంబు
రాక్షసబలంబుఁ గన్గొని యాక్షణమున, జట్టుముట్టె వానరసైన్యశూరదవము 68

౮౬

ఘోరమయి వీరసంక్షయకారణమయి, సంకులంబయి కొనసాగుసమరమందు
సంగరోత్సుకుఁ డైనట్టియంగదుండు, వీరుఁ గంపను మారొక్కన విక్రమమున 1

అంగదుని బిల్చుచున్ వాఁడు సంగరమునఁ, గోపవశుఁడయి గదఁగొని కొట్టెఁ గరము
త్రిప్పుచున్ భీకరంబుగ నప్పు డంగదుండు మూర్ఛిలి దానికిఁ దోఁడ లేచి 2

గిరిశిఖర మొక్కదాని వేగిరము తెచ్చి, గిరగిరం ద్రిప్పి కొట్టె నాదుష్టరాక్ష
సుని నతండును నాదెబ్బకును గలంగి, యిలను గూలెను, గంపనుఁ డిట్లు చావ 3

శోణితాక్షుండు గాంచ యచ్చో రయంబు, రథమునం జని యంగదు రణమొనర్చెఁ
గరము నిశ్శితపటుబాణ శరములనటి, సునిశితంబుల బరగించి శూరతమయి 4

తీక్ష్ణములు దేహదారణాధికసమర్థములును గాఁ గాన్పించు పలుక్రములు ముల్కుల నతఁ
డా నంగదుపై మఱి వేసె వాఁడి,గలక్షురి క్షురనారాచ [illegible] ములఁ బయి 5

వత్సదంతశిలీముఖప్రతతి వ్రాలె, కర్ణిశల్యవిపాఠనకరిముఖైన
సునిశితాస్త్రము లెన్నొ గ్రుచ్చుకొన నొవ్వక, యంగదుండు [illegible] డయ్యె 6

వీరవాలితనూజుండు వీరవరుఁడు, నగుట జృంభించి రిపుగాత్రం దకమును
రథము బాణమ్ములను ప్రచూర్ణం బొనర్చె, శోణితాక్షుఁ డింకేమియుఁ జాలిండ 7

అసియుఁ జర్మంబు గొని నేలమంబరమున కెగసె నెగసిన నంగదుఁ డింతయుఁ గని
వానికంటె వేగంబుగాఁ బయి కెగురుచు, గయిఁకొనియె వానిచేతను గలమహాసి 8

[illegible]ణంబును బలముగాఁ దాల్చి చేత, సింహనాదము చేసి ప్రసిద్ధభంగి
[illegible] వైచె [illegible] యసురాధముమెడ [illegible] యజ్ఞోపవీతవిధమునఁ జట్టు 9

[illegible]లినను గాని యద వాఁడు దానఁ జావ, కుంభ నంగహుఁడును ఖడ్గ మొండఁ జేతి
సింహనాదంబు చేయుచు శీఘ్రమిలద, శిబిరములఁ జూప రణమా మస్తకముఁ జేరె 10

శోణితాక్షుఁడు వరగదాపాణి యగుచు, వినుతికనకాంగదుం డంగదుని వెనుకను
జనియె రథమున రాఁగఁ బ్రజంఘుఁడు మఱి, వీరయూపాక్షుఁ డనువాఁడు వెంటనంటె 11

ఆ నిశాచరప్రజంఘులు చుట్టుముట్ట, మధ్యమున నున్నయంగదమహితుఁ డొప్పె
ఘనవిశాఖాఖ్యతారకాగతమనోజ్ఞ, పూర్ణచంద్రునరీతి సొంపుగఁ గరంబు 12

ద్వివిదమైందు లంగదుని సందీప్తయశుని, గావ నిలిచిరి ప్రతివీరుఁ గనుటకొఱకు,
మహాకాయుల బలయుతుల నసామాన్యులైన, రక్కసుల దాల్చి యాయుద్ధప్రబలు నంత 13

రిపుల నెదిరించి, రంగదశ్రేష్ఠమైందు, లిర్వురున్ ద్వివిదుండును నేర్పుమీఱ
శోణితాక్షయూపాక్షవిక్రమతుల మఱియు, నాప్రజంఘునిఁ దాఁకఁ బోరయ్యెఁ గరము 14

రణము ఘోరంబు రోమహర్షణకరంబు,గాఁ బరిఘవిల్లెఁ గపులు వృక్షములు వైవ
మీఁద ఖండించె వాని నసేయురుమను, ఖడ్గమునఁ బ్రజంఘుఁడు సహంకార మొసఁగ 15

ఆహవంబున రథముల నశ్వములను, ద్రుమములన్ శైలములఁ గొట్టసుమహితబలు
లైనవానరు లంత యూపాక్షుఁ డవ్వి, ఖండఖండము లొనరించె ఖడ్గమునను 16

ద్వివిదమైందులు వైచినవివిధవృక్ష, నివహమును శోణితాక్షుండు నిరుపమాన
గదను ఖండించె నంత,నంగదునిపైకి, నడరెను బ్రజంఘుఁ డసి చేత నలరఁ గ్రుధను, 17

ఉద్యమంబున విపులఖడ్గోత్తమంబు, శత్రుమర్మనికృంతనశక్తముఁ గొని
మీఁదిమీఁదికి వచ్చుదాయాదిని గని, అంగదుండు మహాబలసంగతుండు 18

అశ్వకర్ణవృక్షంబుల నతని మోదె, మఱియు ముష్టిని వాడిచె సామర్థ్యమునను
నసి వహించినయాతనిహస్తమువయి, వెంటనే యసి జఱి పృథ్విం బడంగ 19

ఉత్పలసమానఖడ్గ మాయుర్వి నిబడ, వజ్రతుల్యముష్టిని జేరి వానరవరు
నుదుటఁ బొడిచెను దానితో నొక్కకొంత, సేపు చలియించి వెంటనే సేదదేఱి 20

వాలిపుత్త్రుఁడు కడువిర్యవంతుఁ డసిని, శిరము కాయమునుండి సంఛిన్నమగుచు
నేలఁబడునట్లు ఖండించె నిమిషమందె, రాక్షసుండు ప్రజంఘుండు రాలె నేల 21

అపుడు యూపాక్షుఁ డశ్రుపూర్ణాక్షుఁ డగుచు, మృతిని గనుటఁ బితృవ్యుం డనింకఁ జేత
బాణములు లేమిఁ గొని ఖడ్గవరము నొకటి, రథము దిగి మీఁదిమీఁదికి రాఁగఁ జూచి, 22

ద్వివిదకపికుంజరుం డతివిక్రముండు, వక్షమునఁ గొట్టి యూపాక్షు బలమొసంగఁ
బట్టుకొనియెఁ దమ్ముం డటు పట్టువడఁగ, శోణితాక్షుండు చూచి యుగ్రస్ఫులు రాల 23

ద్వివిదువక్షంబునం గొట్టె ద్వివిదుఁ డంతఁ, గొంత చలియించి దైత్యుఁడు గొనియె గదను
మరలఁ గొట్ట నింతటిలోనఁ గరముఁ బట్టి, ద్వివిదుఁ డతని వడిం బట్టెఁ దెబ్బమొయిని 24

ఇంతలోన వానరయోధపేంద్రుఁడైన, మైందుఁ డరుదెంచి యూపాక్షుం మహితహస్త
తలముచే వీర్యవంతుఁడై తత్క్షణంబు, పొరిచె, వానరవరులతోఁ బోరుసల్ప 25

ఘోరాక్షియూపాక్షులు పోరఁ బోరు, దారుణంబయ్యె నంత నుత్పాటనంబు
కష్టణంబును నధికించు గాఁగ ద్వివిదుఁ డంత నఖముల శోణితాక్షావనంబు 26

ప్రాణ మెమ్మెయి వాతనిఁ గూల్చి నేల, ముద్దగావించెఁ బోడిది, సముద్రదము మదము
నలర మైందుండు యూపాక్షు నదిమిపట్టి, బాహువులఁ గొట్టి కూల్చెను వాఁడు చావ 27

రక్షోవీరులు హతులయి పడుటఁ జూచి, దైత్యసైన్యము మిక్కిలి దైన్యమంది
కుంభకర్ణునితనయుండు కుంభుఁ డసుర, నాయకుం డున్నకడ కేఁగినన్ రయమున 28

కుంభుఁ డది ప్రోత్సహించి సైన్యమును దెలిపి, మహితవానరసైన్యభీమప్రవృత్తి
దైత్యసైన్యము కూలుట దారుణముగ, నతిసుదుష్కరరణముఁ జేయం దలంచె 29

ధనువు దాల్చె వార లెంపజిన్ మించు, ధన్వి యాతఁడు శ్రేష్ఠమౌ ధనువును గొని
చేత సుపమాహాతుండయి శీఘ్రభంగి, దేహదారణశక్తిసందీప్తములయి 30

ధగధగసర్పనిభంబులై పరఁగుశరము, లెన్నటికో వైచె నాతనియురశరం
కలితధను వుత్తమంబయి కానఁబడియె విద్యుదైరావతార్చుల వెలయుచుండు 31

సురపహానేంద్రధనువును గంబు మించె, పత్త్రివాననమై బహుపత్త్రిములను
స్వర్ణపుంఖముతో నొప్పు శరము నొకటి, వింట సంధించి లక్ష్యము ద్వివిదుఁడుగను 32

చెవిపజను లాగి విడిచెను శీఘ్ర మతఁడు, గిరిశిఖరభంగి నొప్పరువానరపి యది
అగలి వక్షస్థలంబున మిగుల విహ్వ, లుండయి తడంబడంగఁ గాళ్లును గరములు 33

కేలఁగూలెను, మైందుఁ డీరీల భగ్న, మానసుం డైనసోదరు మహిని బడ్డ
వానిఁ గనుఁగొని పెనుశిలఁ బూని చేతఁ, బరుగుపరుగున వచ్చి యుద్ధురత నేసె 34

కుంభుశిరస్సు పగులను గూలు నాతఁ, డనుకొనుచు వాఁడు తచ్ఛిల నాక్షణమున
భగ్నమొనరించె నిజశరపంచకమున, మఱియు సుముఖము నగునవ్యమార్గణమ్ము 35

ఘోరవిషసర్పసదృశముఁ గొని యతండు, ద్వివిదుసోదరునురమునఁ దెగువ నేసె
నది తగిలి మైందుఁ డంతట విదితమర్ము, డాత్మపాటు మూర్ఛిల్లి కడుఁ బడె ధర 36

మామసమూహ మైందుం డిట్లు మేదినిఁ బడఁ, జూచి పరుగెత్తుకొని వచ్చి శూరవర్యుఁ
డంగదుండు కుంభు నెదిర్చె నాతఁడు కడు, నాగ్రహించి యంగదుపైని నాక్షణంబె 37

ఆయసారంబులై చేసి యతఁడు మఱియు, శితశరము లన్యములమూఁటి శ్రేష్ఠశరిని
నంతకంబునఁ బోఁ చెడియట్లు లేసె, నవ్వి బాధింపఁ దగిలి యయ్యంగదుఁ గడు 38

వేగములు తీక్ష్ణములు మఱి నిరుపమములు, కనకభూషణయుతము లెక్కరణి నవ్వుతు
వెంటములు కానివానిఁ బెక్కులుశరముల, నిసి నొప్పించె కుంభుఁడు నింక నైన 39

అంగదుఁడు ప్రతివిద్ధుండుఁ డలయుక మఱి, సంచలింపక గిరుల వృక్షముల శ్రాళ్ల
వర్షమున్ గురిపించె నవ్వానితలను, వాని నన్నిటిఁ గుంభుండు బహుశరముల. 40

దారిలోనని ఖండింప దారుణమగు, కోపమున నంగదుండును గుంభుపయికి
వచ్చుచుండుటఁ గని శరశైలయుగళిఁ, గుంజరంబును నల్కలఁ గట్టినట్లు 41
అంగదునిగనుంగొని యుల్ల మధ్యంబునందుఁ, గ్రొత్తదానను రక్తంబు గూడ కాఱ
మూర్ఛపడియెను గన్నులు మూసికొనుచు, నొక్కచేతను బవియు వేఱొక్కచేత 42
సాలవృక్షమ్ము నొక్కటి లీలఁ బెఱికి, పోయి వాక్యము కామిని భూరివడిఁ
మూఁతగాఁ గొంత వంగ మహోన్నతగజ మువనిజమ్మ్ము పెఱికి మహాబలమున 43
ఇంద్రకేతుసమంబయి యొప్పుచుండుదాని, మందరమహానగంబునమలయుదాని
నంగదుం డేయుచుండుట వరసి కుంభుఁ, డఖలరాక్షసుల్ కనుఁగొన నచ్చెరువడి 44
కాయభేదననిపుణభీకరశరముల, నేడిటిని నిశితంబుల నేసి చీల్చె
సాలమును నంగదుంగు మూర్ఛను మునింగి, నేలఁబడయెను వార్ధి మునింగినట్లు 45
కడు దురాసదుఁడైనయాకపివరుండు, మూర్ఛమునిఁగినసంగతిఁ బోయి చెప్ప
రంతఁ గపులు రామునితోడ నాతఁ డపుడు, జాంబవంతుఁడు మున్నగుశౌర్యనిధుల 46
అంగదునిసాయమునకుఁ బంపె నా క్షణమున, రామునాజ్ఞ ననుసారంబు రయము మెసంగ
మిగుల సంక్రుద్ధులై కరనగసహితులు, కోపసంరక్తనయనులై కొని ద్రుమముల 47
అంగదప్రాణసంరక్షకయి చనంగఁ, గుంభుమీఁదికి వానరకోటియందు
జాంబవంతుఁడు మహితులు శౌర్యధనులు, వేగదిగ్గి సుషేణులు వెడలి రనికి 48
వారు వచ్చుటఁ గనుఁగొని దారుణముగఁ, గుంభుఁ డాసి శరౌఘముఁ గుపితుఁ డగుచు
నగముల ఖండించియు నిల్పినగతి వారి, నిలువరించెను వరుఁడు చేరనిగతి 49
కుంభుబాణపథంబును గోరి దాఁట నేరరైరెంత శౌర్యసన్నిధులైన
వానరేంద్రులు భీకరవార్ధి యేల, వేల దాఁటంగ నోపనిపోల్కిఁ గాఁగ 50
కుంభశరవృష్టి వానరపుంగవులకు, దరికానక్కులునై నిల్చి రవ్వవిషయ
మెల్లఁ గనుంగొని గపికులాధిపుండు బలుఁడు, సుగ్రీవుఁ డారాక్షసేంద్రు నెదుర 51
శైలసముచ్చయంబును సత్త్వమతిని, వైచెను ... బిలుచు
మహితశైలమహీజముల్ బహుళములను, వశ్యకర్దమ ధాముల నున్నతరులు 52
తెచ్చి సుగ్రీవుఁ డేసెఁ దిద్దిపెజుపైన, వృక్షవృష్టి యొరంబు నెల్ల నింపె
కడు దురాసదమై యుండఁగా క్షణమునఁ, గుంభకర్ణాత్మజుండైన కుంభుఁ డేచి 53
నిశితశరములచేత నన్నిటిని యువ్వి, త్రుంచివైచెను వెంటనే ద్రుమచయంబు
శరము లయ్యెని వృక్షనాశనముచేసి, వేళ మండె శతఘ్నులవిధమునఁ గడు 54
వృక్షవల్లులు కుంభుఁడీ గతి వృక్షములను, భగ్నమొనరించె నని భంగపాటు కనక
వానరేంద్రుఁడు సుగ్రీవుండు బాణములవి, తనకిగ్గము రక్షసిక్తంబుఁ జేయ 55

సహానముసు చూపుచున్ రాతుఁవరుపైకి, రేఁగి యింద్రధనుస్సటు మ్రోఁగి వెలుఁగు
  వింటినిన్ లాగి విడిచి యుగ్రుఁడయి తా దె నతిసుమమ్ము కుంభకర్ణు మి ట్లాచరించి — 56

పలికె సుగ్రీవుఁ డాకుంభ భగ్నశృంగ, మదకరింద్రసముం గని మండిపడుచు
  "కుంభుఁడ! నికుంభునగ్రజ! ధర్మప్రదసమ, బాణవేగసమానము బలము నీది — 57

ప్రభావము సన్నుతి నిరు మము, రావణ సోదరునౌ రాత్రిమయుత
  బలిసురాధిపప్రహ్లాదభవ్యవిర, వంశమూనము విద్యాభిత్రమునలలోన — 58

వి కెండవె బలవృత్తుని మతిలఁ, దంష్ట్ర కన్ దుల్యుఁడవు నీ ధనువుఁ దాల్చి
  కరముసన్ శత్రువులకు నుగ్రుఁడవు మీర, యింద నేర్పరి వెంటయు పొంపుమీఱ — 59

అమరులైనను పిడ్డాట తాఁకు చేరు, ని యింద్రియి మునుముందు నిలువజేని
  యటుల నింద్రియావళులు నీకు నలలుమ, ఇంపునా పై ని నే నది చూఁచిగాంతు — 60

నీసితృవ్యుఁడు రావణుం డనిఁ దేవులు ల్వ యుద్ధమునందు నాథల్వవరబ
  లంబునన్ కుంభకర్ణుండు లావు మీఱ, గెల్చెను సురాసురుల నిన్నుఁ బోల్చి చూఁ — 61

దిరువురి యమ సరుఁడవు మఱి యింద్రజిత్తు, నటి నీవు దనుర్విద్య నాటినీవు
  బల పరాక్రమ మునను రావణునితో, వశులదై న్యల శ్రేష్ఠుఁడ వగుదు వందు — [illegible]

నీదు నాదు నద్భుతమును నిరుపమమగు, పోరగును టా చుఁగాఁపుతి మాతనిగతి
  శక్ర శంబరయుద్ధంబు వంటిదనుచు, యూరిస్ఫ్రక్రమమును మహాద్భుతమవు గాఁక — [illegible]

చూచి తివరులను నిమమంథిరవయి, మూర్ఛపడఁగ సెలిపి [illegible] గని బ
  [illegible] జంప సింటకూ నని విడిచితి, [illegible] బల గురియు మనల — [illegible]

నావమా కరంబులొ నట్టివాని, వాక్యములు విన్న కుంభుండు [illegible]
  మించు యుగ్ర్యాదుణితన్ వ చుమస్న దం, మాదిపటి సాహసువులఁ బటి మర్కటేంద్ర — [illegible]

మునకేంద్రదుల యుల మారో గని రుభయులు భయంకరంథంగ నిలువులు విడుచుచు
  పరిపటినిధంబులన్ బరిప్పరము నించు, కొంచ దేహంబుల వంచుకొందుఁ బోర — [illegible]

అలసినాలసి మహాయుద్ధమందు వారు, భామసంయుతు లగ్నివహోర్భులవిధమున
  ముఖములఁదు జ్వాలారుచుల్ పొంగ వారు ఘోరముగఁ బోరఁజొచ్చిరి కోరి జయము — 67

నారి దాఖిఘాతంబువలన భూమి, క్రుంకసలుం మఱియు వ్యాయుగ్గ్తమగు
  కలలఁ గిలఁగిలుడుముడు నబ్ధి మిగుల, నత భయంకరరూపంబు నందఁ బోరు — [illegible]

[illegible] సుగ్రీవుఁ డాకుంభు నతిశయముగి, నెత్తి త్రిప్పి మహోదధి నెంతయుఁ బర
  [illegible] గిసుంగ యనట్లు విసిరి, పైచె వాఁడు పడెన్ సాగరాంతరమున — 69

[illegible] ఘోరముగనవ, వింధ్యయుండరములు పద్దవిధముగ నపు
  సింబువులు లేచె వారాశి నాకసమ్ము, దాఁకఁ గుంభుఁడు వడి లేచి తాను వచ్చి — 70

వజ్రముష్టిని సుగ్రీవవక్షమునను, బొడిచెఁ బొడిచిన గ్రక్కునఁ గాఘూర్ణిం
 చిలపయింబడి పొలె నాబలునిదెబ్బ, యర్కజునియుష్టింబు మంతఁ దాకి 71
ప్రతిఘాతంబయ్యె,సుగ్రీవవానరాగ్రణి, వక్షమునఁ గొట్టఁ గుంభుండు ప్రభవమైన
 యగ్ని దేవేంద్రుఁ డధికకోపాతిశయతఁ, గొట్టినప్పాపు వజ్రంబుఁగొని పటువుగ 72
మేరుపర్వతసంజాతభూరివహ్ని, కీలలట్టులు తోఁచెను,గ్రీవుఁ డంత
 వజ్రకల్పము ముష్టి వానిఁ బొడిచె, నక్షమందున సుగ్రీవవయునిముష్టి 73
కోటిరశ్మలతోఁ గూడి నాటిలెక, పొల్చురవిమండలప్రభఁ బొలిచె ముకుల
 కడుభయంకర మాముష్టిమాత్రమునను కుంభుఁ డతిబాధితుండయి కూలె నేల 74
శాంతిదలఁగినపావకుగతి రయంబు, ప్రాణములు పోవ రాక్షసవరు తనువది
 నేలఁబడిపోయెఁ గాంతికి నెలవయి గగ, నంబునుండియు యాదృచ్ఛికంబు గాఁగ 75
నేలఁబడాలోహితాంగునిలీల,మట్టి, హాతని వక్షంబు బ్రద్దలై యవనిఁబడిన
 కుంభురూపంబు పొగడెట్టి భూరిరుద్రు, వలన నభిపన్నమహాసూర్యచక్రవృత్తిన 76
రణమున వానరేంద్రునిపరాక్రమవృత్తి హాయంబు గాఁగ దా
 ల్పిణముగఁ గుంభుఁ డాపుడమి గ్రుంగఁ బడంచె మహీంద్రముల్ లిరుల్
 గణములు గాఁగ విహ్వలతఁ గాంచెను రాక్షస లెల్లరున్ రయం
 బునఁ బరువెత్తి రార్తులయి భూరిభయంబున లంకలోనికిన్ 77

౭౭

భయదసుగ్రీవసహాతుఁ డౌ భ్రాతను గని, యమితకోపము దహింయింప నుక్కడఁగని
 ఘటకుంభుని కుంభుండనుజుఁ డయినిసం , బాతసంగ్రామసంసిద్ధుఁ డన్యుఁ గడఁచ 1
కలమున నురుశిఖరము గిరిఁ బోలంగు, పరిఘమును శుభంబగును వజ్రమణివి
 భూషితంబును యమదండమునను భయంకర, రత్నమున మంమెచున్ సర్వరాక్షసులను
[illegible] కాపునై నైయుక వేళ్ళ చ [illegible], ట్టుకొన నాధ్యమైన స్వర్గ పట్ట 3
 సహాతమును దాల్చ శక్రధ్వజంబురీతి, వెసఁగుదానిఁ ద్రిప్పుచు నిటు నటు [illegible]
[illegible]యవి తిరుగు నికుంభుఁ డింతఁ బెట్టు హోరు లోఁబడి సీకర [illegible] దారుణము [illegible]
 రవము [illegible] యుదు జ [illegible] ప్పు [illegible] గ్రాముగంగ, మపు [illegible] వక్షంబు [illegible] రత్నహార మొకటి, 4
[illegible] సంగదంబులు భూరికర్ణ, యుగళిఁ గుండలములు చిత్రిముగఁ [illegible]
 చిలిపి [illegible] లమాల విశిష్టయుగిను, నిరవామణములుకూడ [illegible] 5
అతఁడు పరిఘముఁ [illegible] న వుచ్చుచుండు, మెఱపులదీఁగలతోడను మొరయుచుండి
 యుండ్రధనువును నెసఁగంగ నెంతయు ఘుగ, గర్జచే [illegible] కుంభుకిరణ కొప్ప 6

వాఁడు పరిఘాగ్రమును బంటిపై ద్రిప్ప, నట్టి మహాభయంకరమై యుద్ధతమౌగఁ
బ్రజ్వలించెను మహాఘోరరూపము, గాఢముగ దానిని గాంచె
అసురవర్యుఁడు పరిఘంబు ద్రిప్ప, సురగణాసి సర్వభువనముల్ కరమునఁ బరిగె
మహితగంధర్వసంచారమార్గమైన యట్టిపటపాళిని మఱి యుజ్జ్వలము దివి 8
అమరగృహముల తోడను నడు దిరిగె, తారకాగ్రహ నక్షత్రతతియుఁ జంద్రుఁ
డును మహాగ్రహములు నభంబును దిరిగెను, భీకరంబుగ ననఁ దోఁచె వివిధగతుల 9
వివిధపరిఘాభరణకాంతివిసరములన, వెలుగుచున్న నికుంభుఁ డన్ జావ్యనామ
ముండు కాలాగ్నిగ దురాసదుండౌ నయ్యె, సర్వప్రజలకు రాక్షససంఘములకు 10
దైత్యవానరు లెవ్వ రాతనిని దరియ, నోపకుండిరి పవనసుతుండు
వివృత వక్షఃస్థలము గావించి భీతిచేక, నిలిచెను వాఁడును, ఘోరములును 11
బాధపరిఘోపమంబులౌ బాహువులను, భూరిద్రవ్య ప్రభ లీను పరిఘముఁ గొని
బలము నంతయుఁ జూపుచు బలయుతుండు హనుమవక్షముఁ దాఁకంగ నప్పుడు పైచె 12
స్థిరము కర్కశమును గడు శ్రేష్ఠము నగు, విపులమైన తద్వక్షము నప్పు డాఁకి
పరిఘ మాశ్చర్యకరముగా బహుళములగు, శకలములునై మహోల్కల శతములుగను 13
మింటఁ దోఁచి యాపిమ్మట మేదినిఁ బడెఁ, దత్ప్రహారంబునను వాయుతనయుఁ డెదఁ
గొంతకును గొంత చలనంబు నంతఁ గాంచె నయుపదూ సమహాబలుఁ డయ్యె నప్పుడు 14
భూమిచలనంబునన్ మహాయుద్ధము చల, సంబరమునఁ బలసంబు గాంచి
యాంజనేయుండు సతతమహాబలుండు, పిడికిలి ఘటించె వగ్రంతభీకరముగ 15
ఎత్తి దాని మహాతేజ మెసఁగునతఁడు, వాయువిక్రముఁ డత్యంతబలయుతుండు
కుంభవక్షము గుఱిచూచి ఘోరముగను, గొడిచె నాతని నాయొక్క పోటుతోడ 16
చర్మమెల్ల సంభిన్నమై చాలఁ బఱ తె, నేలబడి యుధిరము మఱియు నీప్రచండ
మాతమునఁ బుట్టె రాక్షసు కర్కశోరము, మున్ను విద్యున్నిభప్రభ కనఁబడంగ 17
పిన దానికిఁ జలియింప కామసురుఁడు, లేచి వచ్చి హనుమంతు లీలగాఁగ
నెత్తుకొనిపోవఁదొడఁగెను నల్లియుసుర ఘోర కార్యము నినదంబు లాచరింప 18
అనికుంభుఁడు కొనిపోవ నటు లిమ్ము, వజ్రసన్నిభ ముష్టిని వానిఁ బొడిచె
వానును దృఢముగ విడివడి యిలనిలుచి, వానిఁ బడవైచె భూమిపై బలిమి మీఱ 19
పొడిచివాడిచి ముద్దగఁ జేసి పడిఁ బయికిని, సెగసి వానిపయింబడి యుగ్రుఁడు
వాని మెడఁ బట్టి త్రిప్పి యార్పంగ వాఁడు, తచ్ఛిరంబును ద్రుంచె నంతటను హనుమ 20

హనుమ నికుంభు నిట్లు దివి కంపఁగ వేటొకచోట ఘోరమై
పనుపడ నోరు రామునికిఁ బాపనిశాచరనాథపుత్త్రుఁడై
మను మకరాక్షనామునికి, మచ్చరమున్ గ్రుధ హెచ్చఁగాఁగ న
త్యనుపమమై భయంకరమునై యది సాఁగఁగ నద్భుతంబుగన్ 21

పోవ నికుంభుప్రాణములు భూరిభయంకరభంగి వాజిలో
నీవిధి వానరుల్ కనుచు నంతయు హర్షము వెంటనే జరా
రావము లెన్నొ చేసి రిఁక రాక్షసు లందరి వాల భీతి సై
న్యావళి దీనమై మిగుల నాంతరమందుఁ గలంగ నవ్వగన్ 22

౮౯

కుంభురణమృతి మఱియు నికుంభుచావు, విన్నరావణుఁ డనలునివిధిని మండి
పడి మహాకోపమున శోకపరవశుఁడయి, ఖరకుమారువిశాలాక్షు వరబలయుతు 1

పిలిచి మకరాక్షుఁ డనువానిఁ బలికె నిట్లు, "తనయ! నాయాజ్ఞఁ గొని సైన్యతతిని గూడి
రామలక్ష్మణులను గపిరాజి గెలిచి, శీఘ్రమే రాఁగదే" మ్మని చెప్పినంత 2

అట్లె యని మకరాక్షుండు నాక్షణంబె, మ్రొక్కి రావణునికిఁ గడు మూర్ఖుఁ డగుట
శూరమానియు నగుటను జుట్టుతిరిగి, రావణాజ్ఞ బయల్దేఱె రణ మొనర్ప 3

గాంచి యతఁడు బలాధ్యక్షుఁ "డీక్షణములోన, రథము సిద్ధ మొనర్పుము ప్రథితసైన్య
మిపుడె రప్పింపు" మన విని యపుడె యతఁడు, సర్వమును సిద్ధ మొనరించె క్షణములోన 4

రథమునకు నొనర్చి ఖరసుతుఁ డధికభక్తి, నొకప్రదక్షిణ మం దెక్కి యెసఁగె వాజ్ఞ
సూతునకుఁ ద్రోల రథమును జూచి సైన్యమునకు నిట్లని యొసఁగె నాజ్ఞను రయంబు 5

"రాక్షసవరేణ్యులార! కిరంపు మీరు, రణమొనర్పుఁడు రిపులతో రావణాజ్ఞ
రామలక్ష్మణులను సమరమున నేను, హతులఁ గావింతు నావానరాధిపతిని, 6

శరముల వధింతు మహాబలవరమునఁ గపి, సైన్యమును నొంచుకొట్టెద క్షణములోన
భస్మ మొనరింతు ఘనహవ్యవాహుభంగి", అన్న మకరాక్షువాక్యంబు లాలకించి 7

రాక్షసులు పొంగి యాయుధప్రకరములను, బహువిధబలాన్వితులు ఘోరభండనమున
కరుగుదెంచిరి చూడఁగా నందఱుఁ గడుఁ, గామరూపులు దంష్ట్రికకల్గువారు 8

సింగశేషుఁ లగుచు మాతంగములటు, ఘీంకృతులు చేయుచున్ రణక్షేత్రమందు
సంచరించిరి ధ్వస్తకేశముల భీకరంబుగా వారు సపరివారముగ నంత 9

నీవ కాయుఁగ రాక్షసభీమతనుల,నోడ నావఁగఁ జలనమందూట ధరిత్రి
గాంచి కెల్లరు వేలు శంఖములు భేరు, లొక్కటిగ మ్రోసె భూమి నల్దిక్కులందు 10

క్ష్వేళితాస్ఫోటితరవంబు లీతిని బర్వ, దోడ దొందు నాశ్చర్యదాయకముగ
  సూతు చేతిప్రతోదకం జాఱి బడెను, [illegible] ధ్వజ మవనిఁ బడెను 11

గథ్యవుల యున్న సర్వవిక్రియము తోఁగె, ఒడఁబడియె వానిచరణముల్ దైన్యము గని
  నశ్రువులు రాలె రథ్యనేత్రానినుండి, దారుణంబుగఁ బాంసువంతయుఁ లేచె 12

గాలి వీచెను, లవము లక్ష్యంబు లేక, దుశ్శకునముల కామకరాక్షుఁ డగని
  దుర్మతి రణంబొనర్పంగ గుందుచుండ, రాక్షసులు కూడి రాఁగ, దుర్బలబొనర్ప 13

కరిమహిషాంగతుల్యములుగాఁ గనుపట్టెడి దేహవర్ణముల్
  పరగ రణాంగణంబునను బంధురఖడ్గగదాభిఘాతముల్
  కరము సహించుచున్ పొగరు కన్నులఁ గ్రమ్మఁగ రామలక్ష్మణుల్
  వెఱలెడివారు చేరి రఘువంశ్యులఁన్ సకలాసురుల్ కడున్ 14

రేకు

ఈవిధంబుగ మఱి రాక్షసుఁ డెగుదెంచు టరసి వానరయూథపు లద్రి[illegible]గను
  విరిచి గంతులు వేయుచు నెదురుకొనఁగ, రాక్షసబలంబు ఘనసమరంబు సలిపె 1

ఆమహాయుద్ధమప్పుడు రోమహర్షణమ్ముగ జూర్చెను దేవదానవరణముగ
  జోలి పరిఘలు శూలముల్ పూని దైత్యు, లవనిజశిలాగములఁ గాని యూకపులును 2

ఒండొరులఁ జంపుకొనిరి తీవ్రయుద్ధమందు, శక్తిఖడ్గగదాకుంతపట్టిసములఁ
  తోమరంబులఁ బట్టి స్తోమములను, భిండివాలములఁ బాణగణములను 3

పాశముద్గరదండముల్ బహువిధముల, నాయుధంబుల నిర్ఘాతంబుల [illegible]
  ధముల వాడి రసురులు యుద్ధమునను, వానరాళిని గెలువ గుర్భరము గాఁగ 4

ఇంద్రకుమారుఁడు మహారాక్షసుఁ డయశస్వి, శరపరంపర వానరశ్రేణిపై వేయఁ
  జేయ సంభ్రాంతులై భయచేతసులయి, పాఱఁజొచ్చిరి వానరవరులు [illegible] 5

ప ఱిపోవు వలీముఖవారముఁ గని, పాఱఁగొట్టెను రాక్షసవరులు [illegible]
  ఒయము గను వారలాట వ్యాప్తి నొనర్చి, రవుడు సింహానినాదము లవరిఖితము 6

రాముఁ డది గాంచి వెంటనే రాక్షసులను, ఘోరశరవర్షమున ముంచి పాఱిపోవు
  వానరుల నిల్పి దైన్యసంభ్రమముఁ బాపి, ధైర్యమును గొల్పి యుపరి సాలంబు గాఁగ 7

రామశరవారితుల దీనరాక్షసులను,గాంచి మఱి రాక్షసుఁ డత్యధికంబుగాఁగ
  గోపమును గాంచి రఘుపతిఁ జూచి బలికె "నాఁగు మాఁగుము రామ! పౌరుషమున 8

ద్వంద్వయుద్ధము నాతోడఁ దగు నొనర్పు, మచ్చిలిక [illegible] సమానములను
  గీగు దును [illegible] దండకవ్ దీసివావు, తండ్రి ప్రాణము లది మొదల్ [illegible] 9

దినదినము వృద్ధిపొంది సందీప్తమునయి, రోషవహ్ని గపించు నాలోన మొదలు
నేఁటిదాఁకను నినుఁ జూడనేరనైతి, నేఁడు నాకంటఁ బడినావు నిను వధింతు 10

కడు క్షుధార్తిని భీకరకాననమునఁ, దిరుగుసింహము నకు ముందు దొరకినట్లు
లల్పమృగము లభించితి వరయ నాకు, కనఁగలవు యమ బాణవేగమున నిపుడె 11

అన్యవీరులతోఁ గూడి యాహవమ్ముతిఁ, బలు లుసు లేల రామ! యీపలుకు వినుము
సర్వలోకములున్ జూడఁజాలు నిన్ను, నన్ను సమరాంగణమ్మున సన్నుతముగ 12

అస్త్రయుద్ధమ లేక గదాయుధమున? బాహుబలముననా నీకుఁ బరిచితమగు
నిష్టరీతి గణించి పోరిమ్ము రామ! ఏది యభ్యస్తమో నీకు మేదినీశ!" 13

అన్నమాటి రాక్షసు గర్వవాక్యములు విన్న, రాముఁ డపహాస మొనరించి "రాక్షస! యిటు
ప్రల్లదంబులు పలుకంగ వలదు వ్యర్థముగను బల్కులు గెలువంగ నగునె నీకు? 14

అరయఁ బదునాల్గువేల దైత్యప్రకరము, తోడవచ్చిన నీతండ్రి కీడుగన
త్రిశిరదూషణనామకుల్ భృశముగ నెదిరించి నన్నుఁ జచ్చినారు మడించి మున్ను 15

గృధ్రగోమాయువాయసబృందము లవి, తీక్ష్ణతుండనఖాంకురదీప్తి మెసఁగఁ
దినఁగలవు నీదుమాంసముఁ దృప్తితోడ", నన్న మకరాక్షుఁ డాపల్కు లాలకించి 16

శరచయంబును శ్రీరఘువరుని యిని, బలిమి నమితంబుగా రఘువరుఁడు పఱపి
రుక్మపుంఖయుతంబులఁ గ్రూరములగు, ప్రతిశరంబుల నొనరించె భగ్నము నవి 17

వేలకును వేలు ముక్కలై పృథ్విని బడె, ఖరకుమారుని బాణముల్ క్షణములోన
రామమకరాక్షులకు సుఘోరంబునైన రణము జరిగెను గడు భీకరంబుగాఁగ 18

గగనమునయందు జీమూతగణరవమటు, సమరరంగంబునందు నస్పష్టముగను
చాపముక్తిస్వనంబులు జ్యాతలరవములును వినవచ్చె భీకరంబులుగ దిగుల 19

దేవదానవగంధర్వులా వరుసన కిన్నరమహోరగుల్ [illegible] నన్ను
లంఅచితిచరల్ చూడ నారణంబు, వచ్చి నిల్చిరి నివ్వెఱపడుచు దిగుల 20

ఒక రొకరినన్య నొవ్వఁజేయుటయ దాని, కిరుమగల నొవ్వఁజేయుట యితని నతఁడు
ఒకఁ డొనర్చిన నొకటి దానికిఁ బ్రతిక్రియ, నన్యుఁ డొనరించుటన్ ఘోరమయ్యెఁ బోరు 21

రాముము [illegible]బాణరాజి నవము, రాక్షసుఁడు భిన్న మొనరించె రమ్యభంగి
రాక్షసవిముక్తబాణపరంపరలను, రాముఁ డొనరించె భిన్నముల్ రమ్యభంగి 22

ఆ [illegible] లంబులైన బాణ, వితతిచేతను దశదిశల్ పృథ్వి నిండి
యుండుటను గానరాదయ్యె నొక్కయింత, భూప్రదేశము శరహీనము పరింప, 23

అంత రాముండు క్రుద్ధుఁడై యమితము గను, రాక్షసధనుస్సు ఖండించె రయమెసంగ
ష్టశరముల సూతుని పవనిఁ గూల్చె, రథము ఖండించి చంపెను రథ్యములను 24

విఫలమై నిలిచెను మకరాక్షుఁ డవనిమీఁద, ... చేఁ గొని భూతజాలము నది
త్రాసముఁ గఁ జేసెఁ గాలాగ్నిరమ్యకాంతిఁ, గనుచు మిటుమిట్లు గొల్పెడి కరణి విసఁగి 25
గిరిశుం ద్రిప్పి శూలంబు ఖరసుతుండు, కోపముం గాంచ మిక్కిలి హోంభఁగి
రామునిపై వేసె సంగ్రామరంగమందు, తీక్ష్ణశూలము మీఁది కేతెంచుట కని 26
మార్గమధ్యంబునను త్రుంచె సుహితముగను, మూఁడుబాణంబులను దానిఁ బుడమిఁ బడెను
నదియు సంభిన్నమై యుల్క యనఁగ మిగుల, భూతజాలము రామునిఁ బొగడె మింట 27
శూల మీగతిఁ బడఁగని నేలపైని, పిడికిలి ఘటించి రాక్షసవీరుఁ డప్పు
నిల్వుమీ రామ! నిలువుము నిలువు' మనుచు, పైపయికి వచ్చె రాక్షసవరుని గాంచి 28
చిందులాడఁగ మోమునఁ జిఱుతనవ్వు పావకాస్త్రముఁ దీసి రాఘవనృపతి
వింట సంధించి లక్షించి విరుసురము, గాఁగ విడిచిన నది పోయి క్షణములోన 29
చీల్చె మకరాక్షువక్షము శీఘ్ర మతఁడు, పడియె నేల మృతిం జెంది భండనమున
ఇట్లు మకరాక్షుఁ డీల్గుట యెల్లరాక్షసులు కనుంగొని క్షణమైన నిలువలేక 30

పాఱిరి లంకలోని కిటు పార్థివబాణహతుండునైనయు
వీరు ధరాస్థలిం బడినభీకరు వజ్రనిపాతపర్వతా
కారుని దేవతల్ గని నికామముదంబును గాంచి రాయెడన్
పొరి జయాంతమయ్యె నృపపుత్త్రుని కీగతి నద్భుతంబుగన్ 31

౮౦

అతిబల్లిదుఁడున్ సమితింజయుండు, రావణుఁడు మకరాక్షునిచావును విని
మండిపడి పండ్లు కొఱుకుచు మహితకోప, సంభృతుండయి కార్యనిశ్చయము చేసి 1
ఇంద్రజిత్తును బిలిచి యెంతేనికోప,మొదవ నతనితోఁ బలికె నిట్టు లనియె
'వత్స! రణమునకుం బోయి వారు రుభయులు, రామలక్ష్మణులం జంపి రమ్ము వేగ 2
వ రికించెను గడుబలవంతుఁడవు కనుంగొనంగ దృశ్యాదృశ్యభంగుల నెటో
వారి వధియించి రమ్ము సుర్వారదేవ,తాపతిని గెల్చి యున్నని వగ్గలిక నెటు 3
వారు నిల్వంగ నోపరు దారుణాంగ, శక్రవిజేత్రుఁడ వట నీవు చిటికలోనఁ
జేయఁగలవు వరుల్ నీకు నీయెడ రిపు,లెంతసేపు జయింపంగ నెంచ నీకు!" 4
అన్న రావణునాజ్ఞను నౌదలను ధరించి యజ్ఞశాలకు నేఁగె నింద్రజిత్తు
విధివిధానము గన్ వహ్ని వేల్చినంతి, రక్తవస్త్రముల్ గొనివచ్చి రమణు లీయ 5
శస్త్రచయమది శరపత్త్రిచయము గాఁగ, సమిధలుగ విభీతకవృక్షశాఖలవ్వి
లోహితంబులు వస్త్రముల్ ప్రసవములుగను, మహాతికార్ష్ణాయసంబులు మఱియు స్రువము, 6

అగ్నిహోత్రము దెచ్చియు సమరఁజేసి, తోమరంబుల శరపత్రితో యుంచు
బఱచి నల్లనిమేఁకను బలి యొసంగి, ప్రాణముల్ గలదాని బదిలముగను 7
హోమమొనరించెఁ బొగలేక హోమవహ్ని, జ్వాల లెగయంగ శుభమగు జయముగనను
నూచనల్ వొడకట్టంగ శుచియయి యతిఁ, డగ్నిచుట్టుఁ బ్రదక్షిణ మాచరించె 8
మేల్మిబంగారురంగును మీఱి జ్వాల, లిటునటుల్ లేచెఁ గకుశోర్ధ దీపకమెసఁగ
స్వయముగా వచ్చి యందుండి సంబరమున నగ్నిదేవుఁడు గ్రహియించె నాహవిస్సు 9
అగ్ని నర్చించి యిటు రాక్షసాంతకమతి, హర్షముం గూర్చి రావణి యుప్పు డెక్క-
శ్రేష్ఠరథమును బ్రహ్మదృష్టికి నగోచరంబయినదాని శుభదాయకం బయినది 10
రథము లాగగునాల్గుగుఱ్ఱము లెసంగ, నిశితబాణంబు లెన్నియో నెగడ మిగుల
వఱలి యారోపితంబు చాపంబు గాఁగ, రథమెసఁగు నుత్తమోత్తమరథము గాఁగ 11
రథము హేమపరిచ్ఛదరమ్య మగుచు, మిగుల జాజ్వల్యమానమై నెగడఁ దనువు
మఱియు నర్ధచంద్రాకృతుల్ మంజులములు, చంద్రమహితాకృతుల్ మృగసమితిఁ బోలి 12
బహువిధాకృతు లొప్పంగ బహువిధములఁ, జక్కఁగ నలంకృతంబయి సౌరుమీఱె
రథముపైఁ గేతు వొప్పారె రమ్యదీప్త పావకనిభంబు వైడూర్యభాసురంబు 13
స్వర్ణకంబుయుతంబు శ్రేష్ఠంబు నగుచు, ఉదితభానునిభంబయి యుజ్జ్వల మగు
నొక్క వస్త్రమహిమ సర్వోత్తమమగు, రక్షణము గాంచి యుండెఁ గరంబు రథము 14
సుమహితబలుండు రావణసూనుఁ డరయఁ, గడు దురాధర్షుఁడై యుద్ధకాంక్ష పురము
విడిచి సమితింజయుం డేఁగె వీతిహోత్రు,నందు వేల్చి దైత్యమంత్రాళిఁ జదివి 15
ఒరులకుం గనఁబడకుండనుండి యనియె, వట్టిమునివేషధారు లౌవారి రామ
లక్ష్మణులఁ జంపి యిపుడ నలక్షణముగ, జయమొసంగుదుఁ దండ్రికి సంతసమున 16
ఉర్వి నిర్వానర మొనర్తు నుభయరాము,లక్ష్మణులఁ జంపి ముదమును లాభ మొసఁగి
తండ్రి నలరింతు" ననుకొని తగ నతండు, పొందె నంత నంతర్ధానమును గరంబు 17
అటు దశగ్రీవచోదితుఁడై నిశాంత, కోపమునఁ దీక్ష్ణకార్ముకక్రూరబాణ
సముదయంబున నతితీవ్రసంరంభమునను, నరిగె రావణి కనుఁగొన రాక్షణమున 18
మహితవీరుల రామలక్ష్మణులఁ గపుల, మధ్యమందున్న వారిని మస్త్రకత్రి
యం బెసఁగుక్రూరఘనులట్లు లాఘవమున, శరపరంపర నిగిడించు దృఢధనుల 19
కనుచు "వీరలె రామలక్ష్మణు లనుకొని, వింట నపుడు సజ్యమ్ముఁ గావించుకొనుచు
సంతతేషుధారావృష్టి సర్వగతుల, మేఘుగతిని గల్పించెను మిక్కుటముగ 20
ఇట్లు లాకాశమును జేరి యెవ్వరికిని, గానరాక రథంబునఁ గ్రాలుచు శిత
శరపరంపర రామలక్ష్మణులఁ గప్పె, నింద్రజిత్తు, సోదరు లగునిర్వు రపుడు 21

శరములన్ జక్క సంధించి చాపములను, దివ్యబాణంబులన్ వైచి దివిని గప్పి
రైన నయ్యది దివి స్వేచ్ఛ నటునిటు కదుఁ, దిరుగురిపు నేమికూడఁ గాంచవయ్యె 22
వాఁడు ధూమాంధకారంబుఁ బొనఁగఁజేసి, యాకసం బెల్ల నింపిన నది దెసలకు
వ్యాప్తి గనియె నీహారంబువలనఁ గల్గు, తమమువన్ గాన వానిపాదములరవము 23
జ్యాతలనినాదమున్ ఖురసంచలరవ,మునల నేమిధ్వనియు నించుకైనఁ గాని
వినఁబడదు వానిరూపము కనఁబడదు మ,హాంధకారమువన్ గ్రమ్మ నస్త్రవృష్టి 24
కటికిచీకటిలోపల గాఢవృష్టి,గతిని రావణి శరవర్ష మతిశయముగఁ
గురియఁజేసెను, పరతప్తశరములగుట, రవిమహాసన్నిభము లౌట రాముఁ గప్పె 25
క్రుద్ధుఁ డగునింద్రజిత్తు ముల్కులు క్షణమున, వర్షధారాళిపైఁ బడుపర్వతముల
గతిని శ్రీరామలక్ష్మణుల్ పైఁచి వాని, హేమపుంఖశరవ్రజ మెలమి విడిచి 26
ఆకసము నింప నవి యేఁగి యసురుదాఁకి, మర్మములఁ గొట్టి రక్తార్ద్రమహితములయి
కంకపత్రిణములరీతిఁ గాంచి రక్త,వర్ణమును నేలపైఁబడె బహువిధముల 27
మిగుల రిపుబాణవితతిని నొగులు గనియు, రామలక్ష్మణు లిరువురు భీమశత్రు
బాణభల్లము లెల్లఁ ద్రుంపంగడఁగిరి, శాతశరముల లక్ష్యవిస్తారశక్తి 28
ఆకసమునుండి బాణము లరుగుదెంచు, దిశను గనుఁగొని నేర్మి నాదిశను వారు
విడిచి రెంతయుఁ గ్రూరాస్త్రవిసరములను, అంబగమున నదృశ్యుఁడై యలరు రిపుఁడు 29
అతిరథుఁడు తాన దిశలకు నటునిటు తిన, రథముఁ బఱపుచు రిపులశరవ్రజంబు
నతఁడు తప్పించుకొనుచునే శితశరములఁ, గరము నొప్పించె రామలక్ష్మణుల నాఁడు 30
మేల్మిబంగరుపిడులను మిక్కిలి చెతు,రతఁ బ్రయోగింపఁబడినశరంబు లవ్వి
డోఁకి తనువుల రక్తముల్ సుంత క్రమ్మఁ, బుష్పితములైనకింశుకభూజములట్లు 31
రామలక్ష్మణు లొప్పిరి రణమునందు, ఇంద్రజిత్తుధనుర్బాణగ్రాహిముఖులకు
గతియు రూపము నేవియుఁ గానరావు, మరుచిరాంబుదసంప్లవసూర్యునివలె 32
శరపరంపరఁ బరగించి సత్వరంబు, కపుల నెందఱినో కూల్చి కదనమందు
నేలఁబడఁగొట్ట రావణి లీలగాఁగ, నంత లక్ష్మణుఁ డెంతయు నాగ్రహించి 33
"నేను బ్రహ్మాస్త్రమున్ వైచి నిఖిలరాక్ష,సకులమును గూల్తు రామ! గత్తఱి"యనంగ
రాముఁ డట్లనే కగురిమ్యలక్షణుఁడగు, లక్ష్మణునితోడ మిగుల వత్సలత నొసఁగి 34
"ఒకనికోసము లక్ష్మణా! యుర్విసర్వ, రాక్షసులఁ జంపుటది యధర్మంబుసుమ్ము
సర్వథా యుయుధ్యమానుఁ బ్రచ్ఛన్ననిశర,ణాగతుని ప్రాంజలిన్ బలాయనుని మఱియు 35
సోదర! ప్రమత్తుఁ జంపంగరాదు కాన, నితని రణమునఁ జంపంగ నెంతయైన
యత్నమొనరింత మింక సుమహాజవయుత, సర్పసన్నిభశరముల సత్వరంబె 36

క్షుద్రమాయావి పథము నెవ్వో నదృశ్య భంగి నిలిపెడివాఁడు కన్పడినయెడ
నంత మొందింపఁగలుగు క్షణార్థమునను, మహితవానరయూథపవరా [illegible] 7
భూమిని నెందు దాఁగినను భూరిరథంబును జొచ్చి [illegible]
క్షేమముగా రసాతలముఁ జేరి వసించినఁ జేరినన్ దివిన్
మామకభీమబాణమున బ్రిందక తప్పదు తప్పదింక నీ
భూమిపయిన్ మృతిన్ బడక పోఁడు నిజాస్త్ర నెందు [illegible]చ్చినన్ 38
అని వచియించి యెంతయు మహాత్ముఁడు రాముఁడు వానరాలిచెం
తను గలుగన్ దురాత్మునివధన్ త్వరగా నొనరింపఁగోరి దానికిన్
మనమున మార్గమారయుచు నాకిఁక రౌద్ర నృశంసకర్మత
ప్పనిసరియయ్యె నంచుఁ దలఁపంగను రాముఁడు సద్వివేకియై 39

౮౧

ఇంద్రజిత్తు రాముని భావ మెద గ్రహించి, పాసి రణరంగమును [illegible]రమునకును
జనుచు నూహించి రాక్షసఘనులమృతిని, గ్రోధతామ్రేక్షణుండయి కోరి మరల 1
వెనుక కేతెంచె రాక్షసావృతుఁ డగుచును, దేవకంటకుఁ డతివీర్యదీధితుండు
ఘనుఁడు పౌలస్త్యుఁ డంతటఁ జని పడమటి, ద్వారమును దాఁటి యనిచేయుస్థలమువంక 2
రణసముద్యమవీరుల రామలక్ష్మణులఁ గనుంగొని యాతఁడు పొలువగునొక
మాయ చేయఁగఁ బూని యామాయగాఁడు, చేసి యొకమాయసీతను జేర్చి రథము 3
ఎల్లరును జూచుచుండఁగా నింతిఁ జంపఁ, బూనె, దుర్మతి కావున మోహపెట్ట
వానరులు గట్టివోటికిఁ బాఱి వాఁడు, వారి కభిముఖుఁడై యుండె భ్రాంతిగొల్ప 4
వానిఁ గనినంతనే యెల్లవానరులును, గ్రోధతామ్రాక్షులై శిలాకోటిహస్తు
లగుచు నదిరించ రాతని నాహవమున, నతిదురాపదమైన పర్వతశిఖరము 5
పృథుల మొకదానిఁ జేబూని వీరహనుమ, వారిముందుండి యింద్రజిద్వరరథమున
నున్నసీతను నుపవాస ముదుకలి[illegible]నయై మోము వాడి యొంటేనికృశత 6
ఉన్నసతి నేకవేణిని నొక్కటట్టె మాత్రమే కట్టియున్నట్టి మంజులాంగి
రాఘవప్రియ నమ్మృజ వార్యనుఁ గనుఁగొనె, ధూళిధూసరితాంగను దొయ్యలి నట 7
మైథిలిం గాంచి యొకక్షణమాత్ర మచట, నిదివటుకె తాను గాంచనయింతగిఁ దల
పోసి బాష్పనేత్రుఁడు నయి భూరిదుఃఖ, మొంది హనుమంతుఁ డాపయి నరసి మరల 8
శోకచిత్త నిరానంద భీకరార్త, రాక్షసేంద్రసుతార్చిత రామ యేల
రథముపై నున్న దనుకొని రయమొసంగ, కపిబలంబులతో నేగ రిపుపయికిని 9

వానరబలంబుఁ గాంచి రావణి నితాంత, కోపమూర్ఛితుఁడై చిత్రకోశము వెలి
కింత లాగి సీతశిరంబు నతఁడు పట్టెఁ, బట్టి తాడన మొనరించె బహువిధముల — 10

వానగిలముంగఁ దన్మాయ వనిత యేడ్చె, "రామరామా" యటంచు నారావణి జన
క్రోధరంబును బట్టి యాకాశి నట్టె, హనుమ దీనత నశ్రుచయంబు విడిచె — 11

అందమున నెల్లయంగములు లకుజాని, రామమహిషియుఁ బ్రియయునై రాజిలుసతి
నా క్రోధంబునం గల్కి నాదురాత్మ, నింద్రజిత్తును గనుచు "నోరి! దురాత్మ! — 12

ఆత్మనాశంబుకోసమే యటివ కేశ, పక్షమును బట్టుకొంటివి పాడు చేతఁ
బుట్టి బ్రహ్మర్షి కులమునఁ బుణ్యమునను, రాక్షసీగర్భజననదౌరాత్మ్యమునను — 13

పాపబుద్ధి జనించె నీపని నీకు, నిది నృశంస్య మనార్యము హీనము కద
దుష్టవర్తన మెంతయు దూష్య మోరి! అఘపరాక్రమ! నీచేత యున్నిగతుల, — 14

నీచ మీపని మిక్కిలి నీచ మోరి! అతిదయాహీన మోయి దయావిహీన!
గృహమునుండి రాజ్యమునుండి శ్రీకరరఘు, వరకరమునుండి చ్యుత యైనవనిత యీమె — 15

ఏమి ద్రోహముఁ జేసెరా! యిటుల చంపఁ, జంపి యీమెను నీవును బత్తు కోరి!
మత్కరంబునఁ బ్రేతవై మసలుదు విఁక, మఱియుఁ బదునాల్గుజగముల మగువఁ జంపి — 16

ఎవ్వఁడైనను నెంతటిహీనగతిని, గాంచునో యంత దుర్గతిఁ గందువీవు"
అనుచు హనుమంతుఁ డతికోపమంది యరిగి, సాయుధులు వానరులఁ గూడి క్షణములోన — 17

ఇంద్రజిత్తుండయిం బడె నింతలోన, రాక్షసబలంబు చూపి పరాక్రమంబు
మిగుల వారల నిలిపె నాహనుమఁ జోకు, రావణియు నేసి శరసహస్రముల నంత — 18

కపికులంబది క్షోభింపఁగా నొనర్చె, నంత హనుమంతునిం గాంచి యనియె నిట్లు
లింద్రజిత్తు 'సుగ్రీవుండు నీవు రాముఁ, డెవ్వరైన యిందు వచ్చితిరి యేవిధమున — 19

ఆమెను వధింతు నిప్పుడే యందఱీమును, ముంగుఁ జంపుదుఁ బిదప రాముని తదనుజు
మఱియు నిన్నును సుగ్రీవు మఱి విభీష, ణుని నన ర్యుని స్త్రీఁ జంపు టనుచితంబె! — 20

పీడ గావించునట్రుల వీరి దయను, జంపవచ్చును గర్తవ్యసాధన మదె"
అనుచు నేడ్చుచు నున్నమాయాజనకజ, నఱకె శితధార గలకత్తిఁ గర మతండు — 21

స్వయముగా నింద్రజిత్తు విస్మయముగ నిటు, పూతయజ్ఞోపవీతంబు బోలుక మనఁగఁ
ద్రెంచినటు ద్రెంప సీత గాదేహ మపుడు, ముక్క ముక్కలై పడె నేల ద్రోవు గాఁగ, — 22

పిదప హనుమంతునిం గని యదయుఁ డింద్రజిత్తు పలికెను "నృపపత్ని సీత నిపుగా
నఱకితిని జూచినావు గా నాకరమున, వ్యర్థమయ్యె మగద నీ ప్రయత్నమెల్ల" — 23

అని యతండు రదం బెక్కె యనుపమరవ, మాచరించెను వానరు లదివిని కను
హారము నచుండి గాక మొగుటనె యతని, గనిరి రాక్షసపరివృతు గాధరపుని — 24

ఈవిధి నింద్రజిత్తు వధియించి యసత్యలకాంగిసితి మా
యావనితన్ మృతంబుఁ గని వారలు లెల్లరు దీనిఁ జూచి మో
హావిలచిత్తులై మిగుల నార్తిని గాంచి విషణ్ణమానసుల్
భూవిభు రామచంద్రుఁ దలపోసిరి సంగరరంగమందునన్ 25

రాగ

ఇంద్రజిద్భీమనిస్వన మెసఁగ దెసల, భగదళత్కాశనిసమాన మయి భయమున
చెసలకుం బాఱువానరవిసరముఁ గని, యాపి వలికెను హనుమ ధైర్యాన్వితుఁడయి 1
"ప్లవగపుంగవులార! ఈపగిదిఁ బాఱు, కారణం బేమి! యేమయ్యె శూరత మతి
రణసముత్సాహ మెల్ల? పాఱకుఁడు నిల్వుఁ, డరుగుదెండు నావెనుక భయంబు లేదు 2
రణమహోత్సాహులై రణరంగమునను, జయమునే కోను మీ రిట్లు జంక నేల?
వెనుక కేఁగుదురే మహావీరు లనిని? ఇది అయుక్త మనార్యము హీనము కదు" 3
అన్న హనుమద్వాక్యము లవి యలరి కపులు, శైలశృంగమహావృక్షసముదయంబు
తోడుతన్ సింహరవములతోడ రణము, చేయఁగోడఁగిరి రాక్షసశ్రేణితోడ 4
వీరహనుమంతు వెనుక మహారణంబు, చేయ నిలిచిరి కపివరుల్, క్రోధవాన
రావృతుండు హనూమంతుఁ డపుడు తోఁచె, మంటలన్ గూడినమహాగ్నిమాడ్కిఁ గరము. 5
శత్రువాహిని దహియించి సత్వరమున, హనుమ సంగర మొనరించె నఖిలకపులఁ
గూడి కాలాంతకయముండు కూల్చునట్లు, ప్రాణికోటిని గోపము వగ నెసంగ 6
ఆంజనేయమహాకపి యపుడు వైచె, రావణిరథంబుపైఁ గను రయమెసంగ
నొకమహాశిలఁ గని దాని నొక్కత్రుటిని, సారథి విధేయరథ్యాళి మార్గముగను 7
త్రోలి తొలఁగించెను ప్రమాద మాలలి నది, వ్యర్థముగ నేలఁ బడి భూవివరముఁ జొచ్చె
దాని క్రిందను బడినట్టిదైత్యు లపుడు, పిండిగుండయి నైరి, సంప్రీతిఁ గపులు 8
బహుళరావము లెసఁగంగ బలముతోలఁది, వృక్షములు కొండశిఖరముల్ వేలతోలఁది
వైచి రాయింద్రజిత్తుపైఁ బౌరుషమున, ఆళ్ళవానను వృక్షవర్షముఁ గురిసిరి 9
ఈవిధంబున వానరు లేసరేఁగి, యతిభయంకరరవముల నరుల నేఁచ
ఆళ్ళదెబ్బలు వృక్షవర్షప్రహతులు, తినిరి దైత్యులు, వానరార్దితు లసురులు 10
దైన్యపడ నింద్రజిత్తతిధైర్యమునను, నాయుధంబులఁ గైకొని యతిశయమగు
కోపమున నెదురునడచెఁ గోరి యరుల, రూపుమాపఁగఁ గొని తనచాప మతఁడు 11
చుట్టు రాక్షసు లుండంగ శూరుఁ డగుచు, శరపరంపరఁ బరగించి యరులపైని
గపుల నెందఱికో చంపఁగలిగెఁ దోడి, రాక్షసులు కూడ నతిభీకరంబులైన 12

అశనులుగ్ శూలముల్ గిత్తులు కొట్టి, గులు కూటముద్గరములు జాలఁ దాల్చి
కపులఁ జంపి, దాని హుగ్రవమాంచి, యాంజనేయుంగు దాల్చి మహాశిలలను 13

[illegible] విటపప్రజంబున సాలువులను, భీకరరిపుగణు గాంచె వివిధగిరుల
[illegible] రగణములతో నిబు వ [illegible] స్వబలముగు గాంచి యిటని పలికె నంత 14

"వనము సాధింపఁగనినది కనాను [illegible] ప్రాణములనైన లవముగు బరిగణింపఁ
[illegible] యేరామసుగ్రీవయుమున [illegible] చున్నాము తన్నారి [illegible] 15

[illegible] దీయుంగ్రి [illegible] ఆవిఘయు మెల్ల నెజేఁగింప శీఘ్రవలయు
రామసుగ్రీవులకును వారి [illegible] చెప్పునది చేయుదుము కంగశ్రీఘ్రము [illegible]" 16

అని నివారించి కపుల నయ్యాంజనేయ, ందరి లవంబు భయము తన్ననుసరింప
వారు మెలమెల్లఁ జనియెను పిరకొ్గాండుగు కలవోటి కతిదుర్జయుం డెలండు 17

వానరులఁగూడి యాహానుమాను [illegible] జూచి రావణి గురిగా దుష్ట
చిత్తుఁ డగుట నికుంభిలా[illegible]శ్రేష్ఠచైత్య, సదనమునకున్ మహాహోమసమితి చేయ 18

ఆనికుంభిళఁ గూర్చుండి యద్వి డింద్రజిత్తు వహ్నిని వేల్చి ప్రసిద్ధహోమ
గృహమహాగ్ని రగుల్కొల్పి కేవలమును, మాంసళోణితములనె హోమము మ్మొనర్చి 19

ప్రజ్వలింపఁగఁజేసెను పావకుఁ గడు, హోమశోణితతర్పితుఁ డౌచు మహాగ్ని
ప్రజ్వలించి దశదెసలకు వ్యాప్తిగాంచి, మహితసంధ్యాసమయరవి యట్లుగాఁ దోఁచె 20

అంతట నింద్రజిత్తు సకలాసురవర్గహితైషి మెంచి య
త్యంతమహావిధిన్ మతి విధానముఁ జక్క నెఱింగియుంటచే
నెంతయు వేల్చెఁ దక్రియకు నించుకవిఘ్నము కల్గనట్టుల
[illegible]శాంతనయానయజ్ఞులగురాక్షసు లెల్లరు చూచుచుండగన్ 21

౮౩

రక్షోవరేశసుతు నద్వరణమునందు, బయలువెడలిన సంగ్రామభయదఘోష
[illegible] శ్రీరాముఁ డాక్షణంబె, జాంబవంతుని గని యిట్లు చక్కఁ బలికె 1

"సౌమ్య! హానువంతుఁ డొకఁడె దుష్కరపుక్రియఁ, జేయుచున్నట్లు తోఁచు మహాయుధరవ
మతిభయంకరమై వినవచ్చు నుండె, వినుము నీవు నేఁగుము వేగముగను 2

స్వబలమున సాయ మగుము తత్క్షణము హానుమ", కన్న [illegible] దలఁదాల్చి మహోజ్జ్వలాని
[illegible] నిజబలంబుతోఁ [illegible] పశ్చిమద్వారమున కేఁగెఁ ద్వరితగతిని 3

మార్గమధ్యమునన్ హానుమంతుఁ డరయ, తనకు తోడుగా [illegible]
[illegible] వెనుకకు మరలిచి వచ్చి వేగ 4

రాముని మహాయశస్విని భ్రాతృయుతుని, జూచి గురుఁడై హనుమంతుఁ డనియె
'సమరమును దీవ్రముగ మేము జరుపునపుడు, ముందుఁ జూచితి రావణనందనుండు 5

ఇంద్రజిత్తు రథంబున నింతి సీత, రోదనమొనర్చుచుండఁ గొనుచు వచ్చుటంబు
నఱకె నది చూచి నేను ననంతదుఃఖమునను వచ్చఁ జెప్ప నీకును ఇదియును" 6

అన్న హనుమంతుపలుకుల నన్నిఁట విని, శోకమూర్ఛితుఁ డయ్యె నశ్శోకినాగి నా
రాముఁ డంతటఁ బడెను భూమిమీఁద, ఛిన్నమూలవృక్షంబట్లు చేష్ట లుడిగి 7

దేవసన్నిభుఁడై నయాభావగుణుఁడు, రాముఁ డిటు నేలఁబడ నేత్రంబులఁ గని
వచ్చి యెల్లకపివరుల్ పరుగుపరుగున, రయంబున దుఃఖమనస్కు లగుచు 8

అనుపమజ్వాలలన్ మండునగ్ని భంగి, మహిత తేజస్వియైన రాముఁ బుడమిఁ గని
శాంతిపఱుపంగ నుత్పలపరిమళముల, బొప్పుదీసుగంధిజలముల బోయటఁ గురిసి 9

లక్ష్మణుండు మహాబాహువులఁ జాఁచి, యన్న గిరంబులం బట్టి గాఢముగను
కౌఁగిటం జేర్చుకొని యిట్లు వచించె, నెంతయు ప్రేమ మెసఁగ నెచ్చెలుఁడు 10

"శుభపథంబున వర్తించుచున్నవాఁడవు, ఆర్య! జితేంద్రియుండవు శౌర్యనిధివి
ధర్మము నిరర్థకంబయి తగినకష్ట, వేళ నిన్నుఁ గావదయ్యె నిర్వీర్యమగుచు 11

మఱి యధర్మము పరమదురాత్ములకును, కష్టముల నీయకుండ సౌఖ్యములె యిచ్చు
చలము లచలంబులౌ భూతచయములట్లు, కానరాదయ్యె ధర్మము కలదొకో యది! 12

కలుగ నందు ధర్మాధర్మములె ప్రకృతిని, కలిగినం గానఁబడవలెఁగాదె! స్థావ
రంబులందైన లేదా జంగమంబులందు, కానఁబడ దవ్వి యేగతిఁ గనుల కిలను 13

ధర్మమే యున్నయెడల నుత్తముఁడవైన, నీకుఁ గష్టము లెందులకై కలిగెను?
మఱి యధర్మ మున్నది యన్నమాట నిజమె, యైన రావణుఁ డతిదుఃఖ మందఁ డేల! 14

వాని కేమాత్రకష్టంబు లేనలేదు, నీకు సుఖమున్న దేమియున్ లేనలేదు
వరుసఁ జూడంగ ధర్మాధర్మఫలంబులవి పరస్పరవిరోధములు గాఁగ రామ! ధరణి 15

ధర్మగుణులకు శుభములు తనరి మఱి యధర్మరతులకు గష్టముల్ తనరునేని
ధర్మము శుభంబు మఱియు నధర్మ మశుభదాయకం బని చెప్పఁ దగు ప్రత్యక్షంబు 16

కాని లోకంబునం జూడఁగా నధర్మ, ఫలము ధర్మాత్ములకు ధర్మఫల మధర్మ
రతుల కగుచుండఁ గొందు మీ ధర్మములకు నెట్టి, లదె సిద్ధాంతమో చెప్ప నవరితరము! 17

కను నధర్మప్రవర్తులు జనులకెల్ల, అర్థవృద్ధియు సుఖవృద్ధి యగుచు నుండ
ధర్మశీలాత్ములకుఁ గష్టతతులె కలుగెఁ, గావున నిరర్థకము ధర్మగౌరవంబు 18

పాపకర్ములధర్మతత్పరులు కాన, దాన వారలు కీడు చెందంగవలదె!
కీడు చెందినప్పటి కది మూఁడు క్షణము, లుండి యవ్వల సుఖమునే యొసఁగుచుండు 19

ఇక జాబాలి యది భావింపఁ గాథ తలంచు ననుటయుఁ గానే కాదు
ధర్మము నధర్మ మన్నవి తనరి తుదము, విదప నశియించునవె వీనిభీతి లేదు 20

హితము ధర్మము సుఖముంబాలి యధర్మ, మిట్లగుట మేలుగీల్లు కావింపఁ జాల
వివి జగంబున [illegible] గాధ [illegible]ందుటయు నంద్రఁ జేయుట యన్యులకును 21

ఇసికృతము కాని కర్మలవిధము కాద? ధకృతి మైన సుఖదుఃఖవితతి చూడ
దైవమును గాంచవలయును దక్కు ఎలకుఁ, గర్తకానిజీవుల నేల కలఁప నిలను! 22

ధర్మ ముండుట యెవిధంబునను గాన, రాదు గుర్తులచేనైన రాదె యింగ
నత్తు గాక యుగ్ర నాపసత్యధర్మ వలలము నున్న యది భ్రాంతి కలుగననుట 23

ధర్మము యున్న యెడలను త్యాద్రుతులు మహాత్మ్య లందుదురే కీడు అనుభవించు
చున్నవాఁడవు కష్టమ్ము లిన్ని యిట్లు కాన సత్యము ధర్మము లేనియట్లె 24

ధర్మ మనుదాని కరయ స్వతంత్రశక్తి లేదు పౌరుషము ను గొని మేదిని ఫల
మిచ్చు నన్న స్వతంత్రతాహీనధర్మ, సేవనంబున ఫలమేమి ? యెవిధమున 25

దుర్బలము క్లీబమగుదానిఁ దోడరిపట్ట, వచ్చుఁ ఫల మేమి! అట్టి దుర్బలమును మఱి
నియతిహీనము నగుధర్మనిరతి విడుచు, టుత్తమంబని నే నుడి నూహచేతు 26

ధర్మ మాధారవడును నిత్యమ్ముఁ బౌరుషంబుపయి నన్న విడిచి ధర్మంబు పూర్తి
గాఁగ పౌరుషమునె పూని కడు నడవఁగ, నగును, పౌరుషమే ధర్మమగును నీకు 27

సత్యమునె ధర్మమందురు జనులు సత్య, వాక్యమును దప్పి తండ్రి రాజ్యమును నీ కొ
సంగలే దపుడు నిజరాజ్యంబును గొని, సత్యబద్ధుఁ బితన్ జేయఁజాలవైతి 28

ధర్మమే యాచరించి యధర్మము నిల, నాచరింపంగరా దన్నయదుపు లేదు
నృపుఁడు కావింపన్ రెండు నివి యథేచ్ఛ, ధర్మము నధర్మము నొకటి ధరణిపతికి 29

మునిని విశ్వరూపుని జంపి మొదట నింద్రుఁ డాచరించెను యజ్ఞంబు నవల నట్లె
ధర్మము నధర్మమును గూడఁ దడివి బట్టి, రా జొనర్పంగనౌ ననర్థంబు లేదు 30

అట్లు కాదని యొకదాని నాశ్రయించి, యున్నవాఁడు చెడున్ రామ! ఉర్వియందు
కాలదేశానుకూలంబుగా నృపుండు, చేసిన నధర్మ మేమియుఁ జెడ లేదు 31

ఇది యుగును నామతము ధర్మ మిదియె యగును, రాజ్యము పరిత్యజించుట రామ! నీవు
ధర్మమూలము ఛేదించి తప్పుచేయుటయ్యె నర్థమూలంబున నగును క్రియలు 32

అర్థము వివృద్ధమగును రాజ్యాదికమున, నన్నిపనులును నర్థంబుఁ గన్న నగును
పర్వతజలంబులన్ నదీవరములట్లు, రాజ్యసంత్యాగ మొనర్చ నన్నరానితప్పు 33

అర్థహానవృథాలుబ్ధ నల్పతేజుఁడగును నర్థవిహీనత నన్నిపనులు
చెడును గ్రీష్మంబునన్ పెద్దచెఱువులు నదు లెండిపోయెడునట్టులు నృపుఁడు నుండు 34

అర్థసంత్యాగ మొనరింప నఖిలసుఖము, లెంతయును దప్పులగును బై నెంతయేని
పాపకృతులకుఁ దలపడ వచ్చిపను మిగులశోకము నృపులకు నగణితముగ. 35

అర్థయుతునకె మిత్రాళి యులరుచుండు, నర్థయుతునకె చుట్టము లరుచుండు
నర్థయుతుఁడె లోకఁడె పురుషుఁ డవనియందు, నర్థయుతుఁడె మహాపండితాగ్రణి యగు 36

అర్థవంతుఁడె బహువిక్రమాధికుఁ డగు నర్థవంతుఁడె బుద్ధి బృహస్పతి యగు
నర్థవంతుండె సుగుణి యగు నర్థవంతుఁడగు మహాభాగుఁ డర్థమా నంతమనము 37

అర్థము త్యజించినాతని కగు ననేక, దోషములు, రాజ్యమును విడఁ జూడ జని
యించు బుద్ధిదోషము లవి యెన్నొ మిగుల, అర్థమున్నని ధర్మకామార్థములగు 38

సర్వమును, నర్థహీను లెచ్చటనుగూడ, నర్థకామము లందనే యంత ధర్మ
కార్య కామాదులున్ మఱి యట్లె దర్ప, ధర్మశమదమనిచయంబు తవరు నెపుడు 39

అర్థవంతునికే, యర్థమంద లేక, ధర్మముని పట్టుకొని నిరంతరము ప్రాఁకు
లాడువానికిఁ గల్గ వెయ్యవి సుఖములు, నిహమునఁ బరంబునన్ మది నెంచిచూడ 40

దుర్దినంబున మింట నెందున గ్రహోదికంబు కనరానియట్లు ధర్మంబుఁ బట్టి
తిరుగువానికిఁ గల్గవు స్థిరముగ సకలార్థములు, తంత్రియాజ్ఞ మహాత్మ! నిపు 41

అయితి పీగతి వనవాసి వంతె కాదు, ప్రాణతుల్యాభవత్సతిన్ రావణాసు
రుం డపహరించె, నేఁడే డిదే ఖండనమున, నింద్రజిత్తు దు ఖాంబుధి నిటులు ముంచె 42

ఐన నీదు క మిపుగా నే నపనయింతుఁ, గ్రాతికృతిని లెమ్ము శ్రీరామభద్ర! లెమ్ము
దీర్ఘబాహు! దృఢవ్రత! దీనజనశరణ్య! నరవరశార్దూల! రామ! రామ! 43

అనుపమానమాహాత్మ్యంబు నందినట్టి, నిపు నీదగుమాహాత్మ్యనిచయము నిపు
డాత్మయందొకసారి రామా! తలంపు, ఎర్వాకు ఖంబు లంతలో సమసిపోవు 44

అవని జనించివాఁడను ప్రియంబొనరించుటకే మహాత్మ! నీ
కపుట వినంగనంగనినయంతన సీతవధంబు నేను క్రో
ధవశుఁడనైతి నింకఁ జని తత్క్షణ మాత్మ బరావణాసురున్
భువి నిడ కూల్చువాఁడఁ బురమున్ బరివారము సేన నుగ్రగన్ ” 45

౧౪

క్రూరతృవర్గులుఁ దతిభవ్యవర్తనుండు, ధర్మ్ములు లన్నఁ గొలుచు నచ్చుచుండ
వచ్చెను విభీషణుఁడు మంత్రివరులు నల్వు, రెంతయును గొల్చుచుండ నయోధ్యకు రయుము 1

నారు నీలాంజనాకారు లారయ బహు, సునిశితాయుధధరులయి వెనుక రాఁగ
మత్తను తంగయూథపమహితునిగతి, వచ్చినవిభీషణుఁడు రఘువరుని గాంచె 2

[illegible] నుండక డయ్యా, బాష్పపర్యాకులేక్షణ గాక వానరులుగ
లక్ష్మణాంకతలంబున లాలించెదయి, మహితుం డిక్ష్వాకుసద్వంశమండనుండు 3
మోహితుండయి యుండుట నూహచేసి, శోకసంతప్తు ద్రీగతు వ్యాకులేంద్రి
యుని రఘూత్తము గని దుఃఖమును మనమున నణంచి ధీరుండై యట నందఱం గని 4
'ఇదియేమి' యని యంచు బ్రశ్నింప నంతయేని, బాష్పనేత్రుండు లక్ష్మణస్వామి యావి
భవ మెఱుఁగు సుగ్రీవవీరముఖము, కపులముఖ్యులు గనుఁగొని గద్గదముగ 5
గరళమ్ము మండాద్దిసంకలితవాక్య, చయమునన్ బల్కె 'రావణి నావని వ
ంచె'నని యాంజనేయుండు తెలిపినంత రామభద్రుండు మోహవిభ్రాంతుఁ డయ్యె" 6
అనుచు నింతను చెప్ప బోయిన విని యంత, పలికెను విభీషణుండు రామభద్రునితోడ
"నిది అయుక్తము, వ రాశి నెండఁగొట్టు, టంతెవ ధ్యము యాపని యంతియొసగు 7
రావణుడు రాత్ము దానభిప్రాయమే నెఱుంగుదును వాఁడు చంపింపఁ దంగిన నెటు
సీత వినువుమటంచును జెప్పినాఁడ, పెన్నో సారులు బతిమాలి యున్నవాఁడ 8
నిజమవ్వఁ [illegible] సీతఁడు మడియఁజేయఁగలఁడె! అది యసంభవము తత్కారణంబున
సామదానభేదంబుల సాధ్యపడని, వానిఁ గోరిక దండంబుచే నెటులఁ గ! 9
వానరుల నిట్లు మోహపరవశులను జేసియు నికుంభిలాచైత్యసీమ కేఁగి
హోమంబు చేసెడు నాతండు హోమపూర్తి యైనచో వాసవసమేతు లమరులైన 10
ఆతని గెల్వంగ లేరు మాయను బన్నెను, పన్నియిటు మోసగింపంగ నున్నవాఁడు
కాన వాని నికుంభిలానూనహోమ, విఘ్నమును జేయవలయును వేగముగను
అనవరతేచ్ఛ లిప్పుడు సర్వోగ్ర మహాపరాక్రమముఁ జూప నటకుఁ జేరంగవలయు
విఘ్న మొనరింపవలయును వీఁడు హోమ, పూర్తి చేసెడిలోననే పూర్తి గాఁగ 12
లేనిపోనట్టి వియనుమానములను, పరితపింపఁగ రాదుగా, పరితపింప
సీని సైన్యము పరితాపనిర్భరి మగును, దైన్యసంతాపముల్ ప్రమాదములు కరము 13
ధైర్యము వహించి నీవు స్వస్థతి నిచటనె, యుండుమిా మమ్ము నీదగుదండుతోడ
లక్ష్మణుని బంపుమిా శుభలక్ష్మణుఁ డతఁ, డింద్రజిద్ధోమవిఘ్నంబు లెల్లఁ జేయు 14
అనికి వానినిఁ గొని మొల్లిన నతని,నని వధించును సందేహ మందు లేదు
పత్రిషత్రాంగ వాజలభంగి నితని, నిశితశరములు బ్రాపును నేత్రు రిపుది 15
మహితవజ్రాయుధుం [illegible] మఘవునిగతి, తీవ్రశరముల సౌమిత్రి తీఱఁజేయు
[illegible] సందేహ మించుకలేదు కానఁ బంపు లక్ష్మణునిఁ దత్క్షణము రామ! 16

మనుజవరేణ్య! యొక్కక్షణమాత్ర విలంబము సేయరాదు చే
 సిన నగుఁ గార్యహాని కడు శీఘ్రమె పంపుము లక్ష్మణున్ మహా
 త్ముని వధియింప రావణిని దొడ్డ మహేంద్రుఁడు పోయి యాతఁడుం
 విడయటు శక్రుఁ జంపి యతివేగమునన్ జనుదెంచు నిశ్చయం 17

హోమవిధిన్ సమాప్తము నొప్పఁగ వాఁడు సేయఁగాంచినన్
 లే మతనిన్ జయింపఁగ ననిన్ మన మాయు దేవేంద్రుఁడున్ సుర
 స్తోమము గూడివచ్చినను నొందరగాఁ జని విఘ్నరాజిచే
 హోమవినాశనంబు కడునొప్పుగఁ జేయనగున్ సహాప్రధా" 18

[illegible]

శోకకర్శితరాముసుశ్లోకుఁ డపుడు, విని విభీషణువాక్యముల్ వినని వాఁగె
 యయ్యె నవి వ్యక్తములు గావి నయ్యవస్థఁ, బరపురంజయరాముఁ డాపయి నొకింత 1
ధైర్యమును గాంచి కపిసన్నిధానమునను, గలవిభీషణుఁ గాంచి "నీపలికినపలు
 కిపుడు పలుకుము మరలను విపులభంగి, నర్థమొనరించుకొందు నే నవి క్రమముగ" 2
అన్న రామునిపలుకుల నాలకించి, సముచితాలాపబహుళవిశారదుండు
 పలికెను విభీషణుం డిట్లు పలికియున్న, వాక్యసారమునే కడు స్పష్టముగను 3
"వెంటనె త్వదాజ్ఞ గుల్మనివేశనంబు, నే నొనర్చితి సైన్యము నిఖిల మిపుడ
 విభజన మొనర్చితిన్ యూథవిభులఁగూడ, నేర్పఱించితి న్యాయంబు నేర్పఁ బట్టి 4
ఒక్కవిన్నప మొనరింతు నొవర వినుము, నీ వకారణసంతాప మీవిధమున
 నంది మే మందఱముకూడ నందినాము, విగువు మది నీవు మేమును విడుతు మింక 5
శత్రుహర్షవివర్ధని శతవిధముల, దైన్యసంతాపమును వీడి యతిశయోద్య
 మంబు గావింపవలయు హర్షంబు వెనంగఁ, జంపి దైత్యుల సీతఁ బొందన్ దలఁచిన 6
ఎనవలయు నీవు నామాట నేగకొని రఘునందనా! ఇంద్రజిత్తును ద్రుంచఁ జేయ
 లక్ష్మణుఁడు సైన్యసహితుఁడై లక్షణముగ, వరుగుఁగాక! నికుంభిల కుంజవముఁ 7
కడు మహేష్వాసుఁ డైనలక్ష్మణుఁడు వేగ, నిజధనుర్ముక్తనారాచనివహములను
 రావణి వధించుఁగాక! యారావణిసమితింజయుండు వీరుండును దీవ్రభంగి 8
తపము గావించి బ్రహ్మచేతన్ వరంబు, లందె బ్రహ్మశిరోనామకాస్త్రవరము
 కామగతురంగమంబులు గలరథంబు, నాతఁ డిపుడు ససైన్యుఁడై యరిగియుండ 9
హోమమునకై నికుంభిల కొనర నతఁడు, హోమపరిపూర్తిఁ గ ఎంచ యుద్ధమునకు
 వచ్చినన్ దప్ప దేమాత్ర చచ్చుట మన, మందఱము వానిచేతుల నందువలన 10

నా ప్రాభవంబున వెఁగుచోన, నేఁగి హోమము పూర్తిగా నెసఁగి చేయు
కాన నాతని వధియింపఁ దగు వనుజాగ్రజు, లక్ష్మణుం డొకఁడె పెట్టుగ లక్షణముగ 11
తపశ్శక్తి రహస్యంబు గలదు వినుము రావణి నికుంభిలకును జేరనిసమయము
హోమపూర్తి చేయకుండనె యున్నతఱిని, వచ్చి నెదిరించునాతఁడే యితనిఁ జంపు 12
ఈవిధంబుగ నితనికి యిచ్చె వరము, నింద్రజిత్తున కంగువే సీతణంబె
యెన్ని మాలోన నొకనిని నీపనికిని, ద్వర నియోగింపు మాగడే వరబలమున. 13
సంగరంబున నింద్రజిత్తును జావ వాఁడు, రావణుఁడు చచ్చినటు బంధురాజమిత్ర
కోటితోఁ గూడ సంగరంబునకుఁ జనఁ బూనినావు, రాముఁడు విభీషణుని గాంచి రమణఁ బలికె 14
"ఆతనికాద్రతి కుటిలయు మాయాబలంబు, నే నెఱుంగుదు బ్రహ్మాస్త్రనిరుపముండు గాని
ప్రాజ్ఞుఁడు మహాబలుండు నపారమాయ గెలువఁగవాఁ డని యోజింపఁగలఁ డని యని 15
వరుణసముపేతదేవతావరులనైన, మూర్ఛముంచు నటంచు నే మున్నె వింటి
వాఁడు రథంబు నడపుచు నంతరిక్షమందు విహరించువేళ మేఘావృతుఁడగు 16
సూర్యగమనంబుఁ గనలేని చొప్పున నరులతనిగమనంబుఁ గనఁజాల రని యెఱుఁగుదు"
నని దురాత్ముని నిచమాయాబలంబు, సర్వ మెఱిఁగి రాముఁ డవ లక్ష్మణుని జూచి, 17
'కీర్తిసంపన్న! లక్ష్మణా! క్షేమముగను, వానరేంద్రబలంబు సర్వంబును గొని
మహితకపియూధపుల్ హనుమంతుఁడాది, వీరు లరుదేర సాహాయ్యకారు లగుచు 18
ఋక్షసైన్యసమేతుండు ఋక్షపతియు, సైన్యజాంబవంతుఁడు తోడ నరుగుదేరఁ
జని నిశాంతమాయాబలచతురుఁడైన, యింద్రజిత్తును జంపి నీ విటకు రమ్ము 19
సచివసహిత విభీషణ చతురమతియుఁ, దత్ప్రదేశజ్ఞుఁ డాత్మమిత్రంబు నిన్నుఁ
గూడి వెన్క వచ్చునుఁ గూరిమి "నన, రామచంద్రునాజ్ఞానుసారంబుగాఁగ 20
క్షణములో లక్ష్మణుఁడు విభీషణుని గూడి కార్ముకశ్రేష్ఠముం గొని కటుపరాక్ర
మాన్వితుండయి కవచఖడ్గాదుల సశరాళి హేమచాపంబును వపుడు దాల్చి 21
రామపాదాబ్జముల భక్తి వ్రాలి లేచి, హర్షపులకాంకితుండయి యనియె నిట్లు
"రామ! మత్కార్ముకోన్ముక్తరమ్యబాణచయము రావణిఁ జీల్చి తత్క్షణము పోయి 22
లంకఁ బడఁగల విధి దశకంఠహంస, గణము పుష్కరిణిం బడఁగనినయట్లు
శింజినీరావమున విడిచినశరములు, తూట్లుపడఁ జీయుతన్ జగతునితనువును" 2
అని వచించి యాలక్ష్మణుఁ డమితవేగవంతుఁడై యున్నకడనుండి బహుళకాంతి
మంతుఁడై శత్రుమారణస్వాంతుఁ డరిగె, వరివధాతీవ్రకాంక్షియై యశమెసంగ 24
సప్రదక్షిణసాష్టాంగచయ మొనర్చి, యన్నయభివాదములఁ గాంచి యరిగె నతఁడు
పావనని కుంభిలాచైత్యవరమునకును, ప్రియవిభీషణసహితుఁడై శీఘ్రముగ 25

అన్నయాశీస్సులం గొని యరుగ నట్లు, లక్ష్మణుండు వానరవరుల్ హనుమ వాని
   వెంబడించిరి వేలకువేలు గాఁగ, ఋక్షరాజసైన్యం బటు లేఁగె వెంట 26

నల్వురుసుమంత్రులంగూడి చెల్వమర విభీషణుం డేఁగె లక్ష్మణు వెంటఁ బ్రీతిఁ
   జాలమార దిరారీతిని జన్నపిదప, మిత్రనందనుఁడై నసౌమిత్రి కాంచె 27

దూరమున నున్న రాక్షసవీరసైన్య,మతిశయవ్యూహనిపుణత నలరియుంట
   నయి ధనుష్పాణి యెఱిఁగి మాయావిషయము, జయవిధానము తెలుపక సర్వ మపుడు 28

ఇంద్రజిత్తును జంపఁగా నెంచి యుండె, వీరులు విభీషణాంగదుల్ వెంటనుండ
   నాంజనేయు మహావీరు లల్లె యుండ, మిక్కిలిప్రకాశమసహిలసౌమిత్రి యపుడు 29

వివిధమహాస్త్రశస్త్రములవెల్లు దిశల్ కడు నింపుచుండఁగా
   నవిరళకేతనవ్రజమహాగవానంబు భయంకరంబుగా
   మిన్నుల మహారథంబులును మిక్కిలిచీకట యాక్రమింపఁగా
   బిప రిపుసైన్యసంతమసమం గనుఁజొచ్చెనా సూర్యునట్టులన్ 30

౮౭

అట్టసమయంబునన్ రఘువంశానుజుండు, శత్రునాశనకర మర్థసాధకమ్ము
   నైనవాక్యచయమ్మును మానవనియు, లక్ష్మణునితోఁ బలుక సంతోషముగ 1

'అదిగో చూడవె లక్ష్మణా! అసురసైన్యమంబుదశ్యామమై కనఁగుచున్న
   దరసి భేదింపుమీ వాని వరికపులును, పాదప యుద్ధులై శాఖవలయు వేగ 2

సేన యెల్ల భిన్నంబైన శీఘ్రము వెలువడునుగద యింద్రజిత్తు చంపంగవచ్చు
   నగునిప్పుడు కావున నశనితుల్యశరపరంపరపరగించి సత్వరంబె 3

భేదింపుమీ రాక్షసవీరసేన,పూర్తి కాకుండఁగా వానిపుణ్యహోమ
   కార్య మోలక్ష్మణా! వాఁడు కటికివాఁడు, దుర్మతి యధార్మికుఁడు కను దూషితుండు 4

అతిశయక్రూరకర్మి మాయాంపరుండు, సర్వలోకభయావహశౌర్యశాలి"
   అన్న వెంటనె శుభలక్షణాతిశయుఁడు, బాణవర్షము కురిపించె బహువిధముల 5

లక్ష్మణుం డింద్రజిత్తుపై లక్ష్యముంచి, ఋక్షవానరసైన్య మొంతేని వృక్ష
   పర్వతనఖాయుధంబులఁ బరుగులెత్తి, రరులపయికి మహారణపరత నంత 6

శక్తితోమరములతోడ శరవరములతోడ సునిశితశరములతోడ రాక్ష
   సావళియు సిద్ధమయ్యె భయంకరముగ, వానరవివాశనజఘోరాంస వర్ధిలంగ 7

దైత్యవానరసైన్యవిస్తారధ్యాద, సంగరమహారవంబు దిశావలయము
   లందు మాఁగ్రోగి లంక, అయ్యవసరమున, బహువిధాగార శస్త్రాలిఁ బాదపముల 8

తోరణము సాధ్వ నిరుపమగిరి, శృంగముల భీకరంబయి నింగి యుండె
వికృతముఖముల బాహుల వివిధరాక్షసులు కపులఁ జంపి భీతిఁ గలుగఁజేయ 9
ఆకపి వృక్షాళి గిరులను నతిశయమ్ముగ, కపులు ఋక్షములున్ వైచి గండడఁపఁగ
రాక్షసుల పెందజీనోఁ బరంబు గాఁగ, నతిభయంకరమయ్యెఁ దదాహవంబు 10
మహోత్సాహులు వసటీయును మహితబలులు, ఋక్షవానరముఖ్యు లెంతేని జంపు
చుండ రాక్షసవీరుల సుగ్రముగన, కరము భయమయ్యె రక్షోనికాయమునకు 11
క్రమ్మఱ నిజసైన్యసముదయమును సైన్యదైన్యముఁ గనుఁగొని సైఁపలేక
శత్రుదుర్ధర్షణుఁడు రాక్షసపతికొడుకు చేయక స్వకర్మ లేచివచ్చెను రణంబు 12
ఘటివృతాంధకారంబునందునుండి, తీవ్రకోపంబుతోడ నేతెంచి బయటి
కచట సిద్ధంబుగా నున్నయురద మెక్కి, భీమకార్ముకధరుఁ డయి భీకరుఁ డయి 13
కాలమేఘాభుఁడై రక్తకలితనేత్రుఁ, డగుచు రక్తాననుండయి యఖిలలోక
నాశకుండగు యముండు కనంగ నీతఁ, డనుకొనఁగ శత్రు లతఁ డెక్కె వరద మంత 14
తని వెంటనె విమవేగాతివేగు, లై నరక్కసుల్ లక్ష్మణాహవమునఁ
జంపఁదలఁచినవా రతిశౌర్యమునను, వెడలిరి, దురాసదుండు గంభీరమూర్తి 15
వ్యాతంబంటి దేహుండు పరగువాఁడు, హనుమ చేతను గొనియె మహావనజము
దానితో రాక్షసులను వంతం బొనర్చెఁ, గాలవహ్నివిధంబునఁ గాల్చె సేవ 16
యపుడు వేలాదిరాక్షసు లంది యతని, వృక్షప్రహతిములన్ మూర్ఛ నిల మునంగ
ధ్వంసమగుచుండి రిదిఁ గని తత్క్షణంబు, చుట్టుముట్టిరి హనుమంతు సురలరిపులు 17
శూలపాణులు కయికొని శూలములను, ఖడ్గపాణులు కైకొని ఖడ్గములను
శక్తిహస్తులు కైకొని శక్తిసమితి, పట్టసాయుధుల్ కైకొని పట్టసముల 18
పరిఘగదలను జక్రాదిబహువిధాయుధములను శతఘ్నులన్ ముద్గరములను గొని
మఱి పరశ్వధముల్ గొని మహితభిండి, వాలములఁ బూని రాక్షసుల్ బహుగతులను 19
వజ్రకల్పముష్టులఁ గొని భయదములగు, నశనిసన్నిభతలముల నరులఁగొట్టి
రతిశయంబుగ, హనుమంతుఁ డతిశయముగ, విక్రమించి దైత్యులఁ జంపఁ జిక్కురఁగను 20
పర్వతోపముఁడై ఘోరువాయుసుతుని, శత్రుసూదనుఁ గనుఁగొని సంగరమున
సారథిని జూచి పలికెను "జంపకున్న,నితనిఁ జంపును మనలనే యింతచేత 21
రథము పోనిమ్ము వానిపై రయ"మనంగ, సారథియు వెళ్లి కావించె సరభసముగ
నింద్రజిత్తు మహోద్వృత్తి సేపరేగి, పరమదుర్ధర్షణుం డయి పరరథమున 22
అలరి హనుమంతు శిరముపై నతిశయశరములను గత్తులఁ బట్టసంబులను మఱియు
ఎహా పరశ్వధవర్షంబుఁ బరిపరివిధములను గురిపించెఁ గ్రోధం బ్ర ముల్లసింప 23

వాని నన్నింటి నైంద్రి చేపట్టి మిగుల, రోషమున నిట్లు పలికె 'దుర్ముఖ దురాత్మ!
శూరుఁడవె యైన నిలఁబడు మోరి! ముందు, వాయుపుత్త్రుండ నాతోడి భండనమున — 24
ప్రాణములతోడ మరలినవాఁడు లేఁడు, నీవు నంతియ కాచుకోరా! విరోధి!
బాహుయుద్ధంబుఁ గావింపవత్తువేని రార! మద్భుజబలము చూరా! ..." — 25
అన్న హనుమంతుఁ జంపంగ యమునివీటి, కింద్రజిత్తు శరాసన మెంతయుఁ గొని
చేత బాణాళి సంధించి సిద్ధముగను, నుండఁగ విభీషణుఁడు చూచి "ఉత్తమనృప! — 26
లక్ష్మణా! వీఁడు మహితకల్మషగుణుండు, రావణసుతుండు హనుమంతు రాముబంటు
రథమునందుండి హింసింప రగులు చూచు, నీవె వెంటనే శరముల నిరుపమముల — 27
జీవితాంతకముల వైచి శీఘ్ర మింద్రజిత్తును వధింపు" మన్నను 'శీఘ్ర మట్టి
చేయుదు' నటంచు సౌమిత్రి సిద్ధపడియె, ఘోర బాణాళిఁ దెను గొన నసురను — 28

లరిజనభీషణుండును మహాత్ముఁడు నైనవిభీషణుండు తొం
దర వడిఁ జంపు మన్న విని తత్క్షణమే కని లక్ష్మణుండు పే
ర్కరు గిరిసన్నిభున్ రథవికాసి భయంకరనాదపూరితున్
నిరుపము నింద్రజిత్తును ననేకమహారణవీరవికటున్ — 29

[illegible]

పిమ్మటన్ జితహర్షి విభీషణుండు, త్వరితగతి లక్ష్మణున్ ధనుష్పాణిఁ గొనుచు
నరిగె నొకకొంతదవ్వు తత్పరిసరమున, నొక మహావని ముండ నం దొకవనజము — 1
మహితవటవృక్షముం జూపి మఱియును నది, నీలమేఘంబుగతిఁ దోఁప నిస్తుల మయి
శీకరంబయి యొసఁగుట విదితపఱచి, యనియె లక్ష్మణుతో విభీషణుఁ డిటులను
'ఇచట భూతోపహారంబు నొసఁగఁజేసి, హోమపూర్తి యొనర్చి మహోత్సుకుఁడయి
వచ్చు సంగ్రామమునకు రావణి రయంబు, కిర మదృశ్యుండునై భూతగణపితతీక్ష్ణ
శరములన్ శత్రుసంతతిఁ జంపఁగలఁడు, లేద బంధింపఁగలఁ డందు లేదు సంశ
యంబు కావున మహితవృక్షంబు వీఁడు, చేగులోఎల వీనిని సారథియుతు — 4
రథయుతుక్ దీవ్రశరముల రయము మీఱ, నాశన మొనర్పుమయ్య" యన్నన్ విని కదు
మిత్రనంగచుఁ డైనసౌమిత్రి ధనువు, సజ్య మొనరించుకొనియుండె సాధ్వవముగ
అగ్నివర్ణపరిఛదంబునందు నింద్రజిత్తు కవచియు ధన్వియై శ్రేష్ఠరథము
నందు సన్నద్ధుఁడై తోఁచె నాసుమిత్ర, ఎట్టికిన్ లక్ష్మణుం డిట్లు పలికెను గని
"రమ్ము రయముగ సంగ్రామ మిమ్ము నాకు, రావణీ!"యన్న నాతండు రావణాను
జుని విభీషణుఁ గనుఁగొని కినుకఁ బరుష, వాక్యముల నిట్లు పలికె సుస్పష్టభంగి — 7

"ఇచటనే పుట్టి పెంగితి వింతదానిక, నంతే కాదు సాహోత్తు నీ వస్మదీయ
జనకునకుఁ దమ్ముఁడవు నాకుఁ గనుఁగొనఁ బిన,తండ్రి వగుటను నిఁక నేఁ దనయుఁడఁగద 8

నన్నుఁ జంపించుయత్నమ్మున న్నిపుకున్నఁ,దవయి యిటులుంట న్యాయమా ! యవినయముగఁ
దండ్రి తనయుని నెటనైన ఘాతిపయిని, నకట! చంపింప యత్నించునా? యటులనె 9

జాతివాఁ డని మఱి మనజ్ఞాతి యనియు,లేదు సౌహార్ద మిసుమంత యోదురాత్మ!
ఏప్రమాణము వేగు తే దేవిధమగు, పరమసౌందర్యభావంబు పాపచిత్త! 10

ధర్మదూషకా! నీ కేది ధర్మ మింక ?, శోచనీయము దుర్బుద్ధి నీచ! నీది
సాధుపురుషులు చీయంద్రు సంతత మును, సిగ్గ లేదు స్వజనమును జేరఁబోక 11

విడిచి పరభృత్యతిన్ సిగ్గువిడిచి యిట్లు, వచ్చినాఁడవు దుర్బుద్ధివలన నీవు
నంతరంబు గ్రహింప లే వార! స్వజన, పరజనంబులమధ్య నిర్భాగ్య! లవము 12

స్వీయజను లుత్తములు వారి విడువనేల ? నీమలైనపరులకడన్ జేరనేల ?
సగుణి యైనను బరజనుం డగుణియె యగు, అగుణియైనను స్వజనుండు సుగుణియె యగు 13

పరుఁడు పరుఁడె నిజం బెంతవాఁడు ధరణి, వాఁడు కీడె యొనర్చును స్వజనుఁడు నిల
నెంత నిర్గుణుఁడైనను గొంతకొంత, శ్రేయమును గూర్పఁ దప్పక చిత్తమందు 14

విడిచిపైచి స్వపక్షము కడువడిఁ బర,పక్షమును జేరినన్ దవపక్షము క్షయ
మగును దానితోఁ బోవ తంత్యంబునందు, సంహరించును శత్రుపక్షమ్ము తన్ను 15

కనికరము లేక నీ వింతకరినవుఁబని, చేసినాఁడ వన్యు లెవరుఁ జేయ రింత
నీతి లేని విభీషణ నీచ!" యన్న, ననియెను విభీషణుం డన్నతనయుతోడ 16

"తెలిసి వాళిలముగ్ నీవు తెలియనిగతిఁ, బరుషవాక్యము లాడంగఁ బాడియగునె
విడిచి పరుషత గౌరవవిధ మెఱింగి, వినయభాషణ మొనరింపఁగనుము దనుజ! 17

క్రూరకర్ములు రాక్షసుల్ వారియింటఁ, బుట్టినాఁడను గాని నేఁ బొందలేదు
వారిగుణములు కడుశీలవంతుఁడనయి, గణనకెక్కితి నుత్తమగుణులలోన 18

నేనరాక్షసశీలంబునె గినుటను, దారుణంబుగఁ గాని యధర్మముగను
గాని చరియింపనోప నీకారణమున, విడచితిని మిమ్ము భేదిమానవవరేణ్యను 19

దానసే రావణుఁడు నన్నుఁ దత్క్షణంబు, మిగుల నిందించి పొమ్మనె,వగను గవక
యందులకుఁ బాపనిశ్చయుఁ డన్నయగుట, ధర్మవిచ్యుతుఁ డగుట నాతని విడిచితి 20

చేతనున్న భయంకరాశీవిషమ్ము, విడిచి సుఖపడుసజ్జనువడువునఁ ద్వర
మఱియు హింసయుఁ బరధనహరణము పర,దారహరణము కడు దురాచారము అగు 21

ఆదురాచారలంపటుఁ డైనవానిఁ, దత్క్షణంబు విడుచుట కర్తవ్యము కదఁ
బ్రజ్వలితవహ్నిలో నున్న భవనమునటు, విడిచిసుఖపడుచే ప్రాజ్ఞవిధము కాన 22

అన్యవిత్తాపహరణంబు నంతకంటె, నన్యదారాభిమర్శన మంతకంటె
సుహృదయనిరంతరాశంక చూడ సర్వ, నాశనకరంబు మూఁడు వినాశమునకె 23

ఘోరభంగి మహర్షులఁ గోరి చంపు, టఖిలదేవతావిగ్రహ మందుటయును
దురభిమానదుష్కృత్యముల్ పరుల మొగల, నిత్యవైరము ప్రతికూలనిశ్చయము 24

ఈమహాదోషములు చూడ నెంతవాని,కైన జీవితైశ్వర్యకీర్త్యపహారణవి
నాశకంబులు రాక్షసనాథున కివి, పూర్తిగాఁ బట్టియున్నవి మొదటినుండి 25

పర్వతంబుల జలదముల్ బహువిధములఁ, గప్పినవై చెలువ ట్లివి కప్పినవై చె
డీజనకు నాదుభ్రాతను నింకుగ నట్టులోట విడిచితి నాతని నపుడె నేను 26

అరయ లంకాపురము నీవు నటులె నిదు, తండ్రి యుండరు నాపల్కు తథ్యము విను
దురభిమానివి దుర్నీతిపరుఁడవు కడు, బాలకుండవు ఘనకాలపాశమునను 27

గట్టిగాఁ గట్టఁబడియుంటఁ గాఁబోలిట్లు, కూయుదువు కూయుమీ నోటికొలఁది స్వేచ్ఛ
మృత్యుమగ్నుఁడ వేమన్న నేమి నాకు? రాక్షసా! నీకు నింకఁ జిరంబు కాదు 28

చేరుటకునైన నీమట్టిచెట్టుదరికి, పరమకాకుత్స్థవంశరంవర్ధకులకు
హాని కలిగించి బ్రతుకంగనగునె నీకు?, వీరు నరదేవ లక్ష్మణధీరుతోడ 29

చచ్చి యమమందిరము చేరి సకలకార్యముల నొనస్తువు యమకింకరులమహాజ్ఞ
నెవరు తప్పింపఁజాలుదు రింక నిన్ను, పరమదుర్భరనరకంబుఁ గొరయుకుండ! 30

చూపుమహోద్యమంబునను శూరుఁడవైన సమస్తహాబలా
చేపగిదిన్ దలంచెదవో యింక రయంబు, వ్యయం బొనర్పుమీ
దాఁపక ప్రాణసంపదను దప్పక లక్ష్మణబాణగోచర
త్వాపద ద్రుగ్గి త్వద్బలసమావృతిఁ జచ్చెదు చెచ్చెరన్ ఖలా!" 31

ఆవిభీషణుపలుకుల నాలకించి, క్రోధమూర్ఛితుఁడై దైత్యకోటరా
తనయుఁడై యుద్యతాయుధుఁ డనుపమసము,లంకృతంబై వినీలాశ్వలక్షితమయి 1

వెలయువరదంబుపై నుండి విలయకాల, భీకరుండయి పరువముల్ వేయి పలికె
విపులము మహాప్రమాణము వేగవంత,మతిదృఢంబును భీమంబునైనవిల్లు 2

ఎత్తి మొనసించి సంధించి శరవితతిని, గాఁబులం గూ యువానిని గని సుమిత్ర
కొడుకు హనుమంతు నుదయార్కవపువు నతి, కాంతిసంయుతుఁడై యెక్కెఁ గడుజవమున 3

ఎక్కి సంగ్రామసంరంభుఁ డెంతయు నగు, లక్ష్మణు విభీషణున్ గనులన్ గనుఁగొని
యింద్రజిత్తు గంభీరుఁడై యిట్లు పలికె, వినఁగ వానరవరు లెల్ల విశదభంగి 4

'కాంచెదరుగాక మాత్రరాత్రమవిశేష, మిపుడు మత్కార్ముకోత్సృష్టవిపులబాణ
  వర్షమెంతయు నిల్వంగ వలనుకాదు, నింపుడు వధంబు నెల్ల వారింపఁగలరె! 5
మామకశరప్రవృష్టి యేమాత్రమైన, నిల్వఁడే నిల్వఁజాలిన,నిశితబాణ
  వహ్ని మి మ్మెల్లరిని గాల్చివైచు నిపుడె, తూలరాశిని దహియించులీల నగ్ని 6
నిశితబాణంబులన్ సాలనిచయములను, యస్త్రితోమరశక్తుల నందటి మిము
  యమునివీటికిఁ బంపుదు నరుగఁగలరు, హస్తలాఘవమును జూపి యనిని నేను 7
కురియఁజేయుచు శరవర్షకోటి విలయ, కాలమేఘమురీతిని గర్జిలంగ
  నతిభయంకరభంగి నే నతిశయముగ, నెవ్వఁడోపును నిలువఁగా నెదుట నాకు! 8
మహాశివజ్రాశనిసమానమార్గణముల, రాత్రియుద్ధంబునన్ మిమ్ము ధాత్రిపయిని
  మూర్ఛిలిపడంగఁ జేసినపూర్వవిమయు, మిపుడు మఱచిరె యింతలో నిట్లు రాఁగ 9
మఱచిపోవుటయో లేక మరణసమయ,మగుటయో యయి యుండు మహావిషభుజ
  గమ్మువడువున మిగులఁ గ్రోధమ్ముఁ గన్న, నాపయిం బూని వచ్చుట యాపగిదిని" 10
అనుచు గర్జిల్లు రావణుతనయు పల్కులకు రవంతియుఁ గలఁగక ప్రకటితముగఁ
  దీవ్రకోపము సౌమిత్రి తేఱిచూచి పలికె నిట్లని దుష్టరావణికి "ఓరి! 11
"కార్యదుర్గమపారంబుఁ గాంచినావు, రాక్షసా! నీవు వట్టివాగ్ప్రల్లదములఁ
  గార్యపారంబుఁ గ్రియచేతఁగానివట్టి, ప్రల్లదంబులఁ జేరరు ప్రాజ్ఞు లెపుడు 12
హీను లెప్పుడు తలఁపఁగా నెంతమాత్ర, చేయనే లేనిపనులను జేయుదుమను
  వట్టిమాటలనే తుదముట్టినట్టి, వారిగాఁ దమ్ముఁ దలఁతు రప్రాజ్ఞు లగుట 13
రాత్రియుద్ధమ్ముఁ గూర్చి గర్వంబుగ నటు, పలుకుకొనుచుంటి వోరి! నిపని యదియొక
  విరకృత్యమెకో! కాదు చోరకృత్య,మగును దాఁగుట యుద్ధంబునందు మూర్ఖ! 14
పలుపలుకు లేల నీబాణపథములుందు, నిలిచితిని జూపుమీ నీదునేర్పు వట్టి
  ప్రల్లదంబులతో నింకఁ బని యదేమి!", అన్న విని యింద్రజిత్తు కాఁ గ్రన్నన గొని 15
ధనువు నతిభీకరంబును దత్తిణంబె, తీసికొనివైచె నాసమితింజయుండు
  తీవ్రబాణాళి నవి చని తీవ్రవిషభు, జగములట్టులు బుసబుసస్వనము లొప్ప 16
గాఁకి సౌమిత్రితనువును దక్షిణంబు, నేలఁబడియెను, ఘనబలాన్వితుఁడు వేగ
  వంతుఁడగునింద్రజిత్తు దుర్భరశరముల, లక్ష్మణుని నొవ్వఁజేసెఁ బలంబు మీఱ 17
లక్ష్మణుం డెంతయున్ శుభలక్షణుండు, రిపుమహాబాణవిద్ధాంగుఁ డపుడయి కడు
  రక్తసిక్తతనుండయ్యె! రమ్యకాంతి, ధూమరహితమహాగ్నిహోత్రుఁడుగ నొప్పె 18
తా నొవర్చినపనికి నెంతయును దాన, మెచ్చుకొని యింద్రజిత్తు తన్ మిగులమూర్ఖుఁ
  డగుట నొనరించి హర్షమహారవంబు, పలికె నిట్లని లక్ష్మణస్వామితోడ 19

'ఎత్రిణంబులు శిలిధార వజలునవియు, మామకశరాసనోన్ముక్తమహిత బాణ
    ములు కదన్ జీవితాంతకములు నిజంబు, ప్రాణములుతీయు లక్ష్మణా! వడిగ నీవి   20

ప్రాణములు వీడిపడిపోవ వసుధ నీవు, మచ్చరంబుల వచ్చి గోమాయువులును
    శ్యేనగృధ్రగణంబులు శీఘ్రము గను, వ్రాలఁగిలవ్ర నితిసువుపైఁ బట్టి తినఁగ   21

మామకశరంబులన్ నీవు మరణమంద, నిను సద నార్యుభ్రాతను నిరుపమాగ
    భక్తునిన్ క్షత్రిబంధుని బరమదుర్మ,దుఁడు కములారఁ గాంచు రాముండు రయము   22

ధరణిని విశస్తకవచుని ధ్వస్తకార్ముకుని హృతోత్తమాంగుని నిన్నుఁ గుందుచుఁ గడుఁ
    జూడ నోపు రాముంగు నీసోదరుండు, నే నిపుడె నిన్నుఁ జంపఁగా నీవు పడఁగ"   23

ఈగతిని గాఱుకూఁతల నెన్నొ మాయు, రావణాత్మజుఁ గనుఁగొని రామసోద
    రుండు లక్ష్మణుఁ డిట్లనె మెండుహేతు, సంయుతంబులు నగుపదజ లకులను   24

"వాగ్బలంబును దుర్బుద్ధి! త్వర విగువుము, క్రూరంగ్రము గావింపు మోా! చేత
    నైనఁ బలికినపలుకు చేయంగవలయు, వట్టిప్రల్లదములను లాభం బదేమి!   25

నీవు పలికినపలుకులు నిక్కములని, నేను నమ్మెకునట్లుగా నీ వొనర్పు
    క్రూరకర్మము చాలింపు కాఱుకూఁత, లసుర! నీవలె నేఁ గాక యతిశయముగ   26

పరుష మొక్కటి పలుకక పరుల నింత, నిందచేయక నను నేను నిరతమును స్తు
    తించుకొనక దుర్మార్గ! వధింతు నిన్నుఁ, గాచుకొను"మని పంచనారాచములను.   27

వింట సంధించి వారిని పీనులవఱ, కెంతయును లాగి యేమఱ కెంతమాత్ర
    రాక్షసునురంబుఁ గాఁడంగ రయమెసంగ నేసినన్ బన్నగంబులవాసిఁ గాంచి   28

జ్వలితములు నౌచు రిపునివక్షస్స్థలంబు,నందు భాసించెఁ గాంతు లాయుర్కువంగు
    వలె, శరమ్ములు తాఁకి రావణి కరంబు, మండిపడి మూఁడుబాణముల్ నిండ లాగి   29

లక్ష్మణునిమీఁద నైచిన లక్ష్మణుంగు, నాఱకుండక నైచిన నొగి శరములు
    మనుజరాక్షససింహులమహితరణము, భీకరం బయ్యె జయకాంక్ష పెల్లుబుకఁగ   30

ఎంతయున్ బలవంతన్ను లిర్వురు కడు, నిర్వు రత్యంతవిక్రము లిర్వురు కన
    సర్వశస్త్రాస్త్రకోవిదుల్ సంగరములఁ బరమదుర్జేయు లిరువురు భండనముల   31

సాటిలేనిపరాక్రమశాలు లిరువు, రిరువురున్ దుల్యతేజస్వు లెవ్విధమున
    వారిపోరు కనంగ నభంబున గ్రహ,యుగము పోరెడునట్లు భీతోద్ధతంబు   32

దుష్ప్రధర్షణు లిరువురు దురమునందు, నింద్రవృత్రులపో రన నెసకమెసఁగె
    అతిభయంకరసింహద్వయంబు కరము, పోరునటు లందొఁ జూడ నవ్వీరయుగము   33

రాజసింహము రాక్షసరాజతనయ, సింహ మెఱుఁగక భీతి నిశితశరములఁ
    బోరుచున్ హర్షమెసఁగంగఁ బోరుచుండఁ, దుల్యవిక్రమలన్ బోరు తుములమయ్యె   34

సంద్రైతోర్వృత్తులు లిర్వురక్ మిగుల నానంతంబునన్ బోరఁగా
శరకోదండబలాఢ్యహస్తములతో సమ్యగ్జయాకాంక్షతో
వరమేఘంబులు వర్షధారలఁ గడున్ వర్షించిన ట్లెంతయున్
శరవర్షంబులు ఘోరనం గురిసె నాసంగ్రామరంగంబునన్ 35

సెరిగెన్ పోరది యంతకంతకుఁ గడున్ బ్రఖ్యాతభంగిన్ రణో
ద్ధురులున్ యుద్ధవిశారదుల్ తలఁప నందున్ దీవ్రబాణాసి ము
ద్గరశస్త్రాస్త్రకరుల్ బలాన్వితులు నత్యంతంబునై మించ శం
బరదేవేంద్రమహాహవంబులు దివ్యంబై మహాభీమమై 36

రాగ

క్రుద్ధసర్పంబు బుసబుసల్ కొట్టురీతి శ్వాస విడుచుచు వీరలక్ష్మణుఁడు వైచె
వింటి సంధించి నిశితమౌవిశిఖ మొకటి, రావణాత్మజుపైని ఘోరంబు గాఁగ 1

లక్ష్మణజ్యారవమ్ము విలక్షణముగఁ జెవులఁ బడినంతనే యింద్రజిత్తు గాంచి
దీనవదనంబు లక్ష్మణుపైని దృష్టి, పఱపెను విభీషణుం డది సరగునఁ గని 2

రణసముద్యుక్తుఁ డైనలక్ష్మణునితోడ, నిట్టు లనె "లక్ష్మణా! తోఁచు నెన్నిరయి శుభ
చిహ్నములు సందియము లేదు శీఘ్రమె యిఁక, నింద్రజిత్తు నీచేతిలో మృతిని గాంచు" 3

అగ్నిశిఖలను బోలినయంబకములఁ, గ్రూరసర్పభయంకరాకారము గల
వాని నెన్నిటినో శత్రుపైన పఱపె, లక్ష్మణుండు మహోత్సాహలక్షణుండు 4

నిశితలక్ష్మణబాణమున్ నిరుపమాన, వజ్రసమములునై సోఁక బహువిధముల
సర్వసుక్షుభితేంద్రియస్వాంతుఁ డగుచు, మూర్ఛ మున్గెను రావణి పోలుపుదఱిఁగి 5

క్షణములోపలఁ దేఱి మూర్ఛను గరంబు, వశములుగ నింద్రియంబులు పఱపి చూపు
వీరలక్ష్మణుపైఁ దాను వీరుఁడయ్యె, బరుషములు పల్కఁ దొడఁగెను మరల నతఁడు 6

'ప్రథమయుద్ధప్రదర్శితభవ్యమత్ప, రాక్రమంబున నీవును రాముఁ డవనిఁ
బడరె మూర్ఛను మున్ని దేవంగఁ గదల, మెదలఁజాలక పొరలాడి మేదినిపయి 7

మఱచితో యది లేక యమప్రసిద్ధ, గృహముఁ జేరఁ గుతూహల మొదను గనిరొ
మరల వచ్చితి విట్లు లక్ష్మణ! రణార్థ, మిపుడు చూపెద మరల నోరీ! నిలువుము" 8

అనుచు సప్తశరంబుల నతని మఱియుఁ, బదిశరంబుల హనుమంతు బహువిధముల
నొవ్వఁగొట్టి విభీషణుఁ గ్రొవ్వుమాఱు, బాణములఁ గొట్టె నమితకోపము వహించి 9

లక్ష్యపెట్టక దానిని లక్ష్మణుండు, 'నీపరాక్రమ మిది యెంత నిచ' యనుచు
పరిహాసవం బొనరించి నిర్భయుఁ డనఁడు, క్రుద్ధుఁడయి ఘోరశరములఁ గ్రూరు నొంచె 10

"లఘువు లత్యల్పవీర్యవిలసితము లగు, నిట్టిబాణము లనిలోన నెవ్వఁ డేయుఁ
జివి రవంత నొంపక పయి నెంతయేని, సుఖకరంబులు మా కయ్యె, హారఁ గావఁను 11
విజయకాంక్షి యీమాదిరి వీర్యరహిత, శరము లేయునె యరిపైని సమరమందు"
ననుచు నిసితాస్త్రముల నేసె నతనిపైని, లక్ష్మణుండు తద్బాణజాలంబు తగిలి 12
హేమభూషితకవచ మయ్యింద్రజిత్తు, తొడిగికొన్నది ముక్కలై తోన రథము
నందుఁ బడియెఁ బెల్లాచెద రయి కరంబు, మింటితారలు పడునట్లు మేదినిపయి 13
భగ్నకవచుండునై మహాబాణములను, వ్రణము లేర్పడ నందు నారాచము లవి
నిలువఁగా నాతఁ డొప్పారె నిస్తులతరు, పంక్తితో నొప్పునుం గాంచుపర్వతమటు 14
రావణనిపుత్త్రుఁ డంతియుఁ గావరమునఁ, గ్రోధమున నొంచె లక్ష్మణున్ గ్రూరశరస
హస్రమున దానితో వాని దృఢకవచము, ముక్కలై నేలపైఁ బడె నక్కడ కడ 15
ఒకఁడు చేసినదాని కింకొకఁడు చేయుఁ, బ్రతికృతిని వార లిరువురు ఖండనంబు
చేసి రత్యంతజయకాంక్ష శీఘ్రమె యది, తుములముగ వారిసర్వాంగసముదయం బ 16
అయ్యె రుధిరోక్షితంబు, జయాభిలాష, నిశితశరములు వార లసం బెనఁగిరి
చాలసేపు మహాత్ములు శౌర్యనిధులు, రణవిశారదు లిరువురు రమ్యయశులు 17
ఆత్మవిజయాభిలాష మత్యంతముగను, ఘోరనారాచవర్షంబు కురిసికొనుచు
నొండొరులపైని కవచముల్ ఖండములుగ, శకలములు గాఁగ ధ్వజములు చాలసేపు 18
పోరు సల్పి రిర్వురు దేహములను గాఅ, నుష్ణరుధిరము వెలయేళ్ళనుండి కాలు
జలముచందాన ఘమనిస్వనము లెసఁగి, దెసఁ ఘుమంగ మిక్కిలి ధీరులగుచు 19
కాలమేఘంబు లాలయకాలమందుఁ, గురియువ స్థూలధారగఁ గుంభవృష్టి
కురిసి రొండొరుపై శరఘోరవృష్టి, చాలసేపిట్లు జరిగెను సమరమందు 20
ఉభయులందును బొడకట్ట దొక్కయించుకైన సమరవైముఖ్యము దీనలయును
సంగరశ్రమ మిగుల నాశ్చర్యకరము, ఉభయులు మహాస్త్రవిదులౌట నభయులౌట 21
బాణవర్షముఁ గురిసి రంబరము నింపి, రణమహాశాస్త్ర మందొకయనుపమాన
దోషకును జూప రిరువురు తుములచిత్ర, భీకరరణం బవార్యమై పెంపెసంగె 22
ఉభయు లొనరించుజ్యానాద ముభయుల దగు, సింహనాదంబు బెదరఁగాఁ జేసె జనుల
దారుణంబయి నిర్ఘాతతతినిపాత, భైరవస్వన మది యయి పరగుచుతిన 23
ప్రళయకాలమహాంబుదద్వయము మింటఁ, జేయుభీకరరవమట్లు చేయు చిర్వు
రమితనాదంబు వైచి రత్యంతభయద, హేమపుంఖశరావళి నిస్స్వరమయి 24
బాణపాతకృతవ్రణవ్రజమునుండి, రక్తధరలు కాఱఁగ రాజిలి రతి
కీర్తిమంతులు ధృతియుతుల్ కేవలజయకాంక్షులగుటను మహితవిక్రములగుటను 25

ఘములెరంబు లౌకొన్ని యుజ్జ్వలములు, తాఁకి యుభయుల మిక్కిలిఁ దడిసి రక్త
ధారలను వెంటనే వొచ్చె ధరణీతలము, కొన్ని పైకేఁగి ఘూర్ణిలం బొందంగ 26

కొన్ని బాణము లన్యులఘోరబాణ,శతములన్ ద్రుంచివైచెను సమరమట్లు
ఘోరబాణమయంబయ్యె వారివారి, శరచయంబులు దీప్తాగ్నిచందమునను 27

అలరుచున్ స్రుతయోగంబునందు మంటు, గుశసహస్రమహాకాంతిఁ గొమరుమిగిలె
దేహములు రక్తదీధితిఁ దేజరిల్ల, వ్రణము వ్రణమునుండియు రక్తవారి పాఱ 28

ఆకునే లేక పుష్పంబు లతిశయముగఁ, బూచియున్నట్టిశాల్మలీ భూరుహములు
కింశుకమహీజము లనంగఁ గేవలంబుఁ, దోఁచి రుభయులు రణమునఁ దుములముగను. 29

ఇంద్రజిత్తును లక్ష్మణుం డిట్లు కరము, నొండొరులఁ జంపునాకాంక్ష యుజ్జ్వలముగ
దారుణశరవ్రజంబు నెంతయును వైవ,శ్రమమును రవంత పొంద రాశ్చర్యకరము 30

ఉభయులనిశాతబాణంబు లుభయులశ,రీరములఁ గ్రుచ్చుకొన్నను వారుభయులు
వగుటచేత మహావీరు లాహవమున, వఱలిరి ప్రరూఢమహితపర్వతములట్లు 31

అమితశరసంవృతంబులు నమితరుధిర, సిక్తములు వారియుభయుల శ్రేష్ఠతనువు
లొప్పె దీప్తాగ్నులవిధాన నుజ్జ్వలముగఁ, జాలకాలము వారిట్లు సమరమందు 32

మగ్నులై యున్నఁగాని యేమాత్ర మందరించుక రణవైముఖ్యము నించుక శ్రమ
మొక్కరైన మహాశ్చర్య ముభయులబల,సంపదయు ధైర్యసంపద శౌర్యపటిమ 33

సమరమునన్ బరాజయమునంగతి యెన్నఁ డెఱుంగనట్టివీ
ర్యమహితలక్ష్మణుం డిటు మహాహవమున్ దుడుగా రవంతయేన్
శ్రమమును బొప నాతనికి సంతతసుప్రియమున్ ఘటింపఁగాఁ
దమిని విభీషణుండు మహితంబుగ లక్ష్మణుముందు నిల్చెఁ దాన్ 34

౯౦

లక్ష్మణేంద్రజిత్తులు మహాలక్షణు లటు మత్తమాతంగయుగ మన మారుకొనుచు
మగిలమరలఁ బరస్పరమరణవిజయ,కాంక్షులయి యుండఁ దీవ్రసంఘర్షణమున 1

కని విభీషణుఁ డెంతయుఁ గౌతుకమునఁ, దానుసైతము సంగ్రామతత్పరుఁడయి
కొని భయంకరధనువు నారిని గదల్చి, నిశితశరముల రాక్షసనిచయముపయి 2

కడుఁ బ్రయోగింప నయ్యవి కానఁబడుచు, మండెడిమహాగ్నిచయ మన మహితరాక్ష
సాళిని విదారణమొనర్చె ననుపమాన,గిరుల వజ్రాయుధంబట్లు కరము రయము 3

అవిభీషణు ననుయాయులైన మంత్రు,లసమశూలాసిపట్టసవిసరమునను
వీరరాక్షసు లంతట వీరరాక్షసులను ఖండించి రాపాలికలనునందు 4

రాక్షసపరివృతుండయి రావణానుజుఁడగు విభీషణుఁ డొంటిగున్ సొంపుగ నిమె
మదగజంబులమధ్యను మహితమత్తగజముభంగిని, రాక్షసగణముతోడ 5

ఏకదీక్షను వారెడియాకపులను, బ్రోత్సహింపఁగ రాక్షసపుంగవుండు
మహితకాలోచితంబులౌమాటల నిటు, పలికెఁ గాలజ్ఞుఁడయి తాను వఱలుకతన 6

'ఇంద్రజిచ్ఛేషమై రాక్షసేంద్రుబలము, తనరు వీఁడొక్కఁడే యుంగా మున కనికిని
జాల మొనరింపఁగా నేల స్రైఁచి వీని, వేగఁ జాపిని జంపుఁడు వీరకపులు! 7

రావణుఁడుతక్క నితరవీరప్రకరము, మున్నె చచ్చెఁ, బ్రహస్తుఁడు పోయె వీరుఁ
డమితబలుఁడు నికుంభుండు నవనిఁ బడియె, కుంభకర్ణుండు కుంభుండు కూలిరిగద! 8

జంబుమాలి మహామాలి చచ్చినారు, నీల్గె ధూమ్రాక్షుఁ డటు లశనిప్రభుండు
తీక్ష్ణవేగుఁడు సుప్తఘ్న దేవరిపుఁడు, మరణమందిరి పంప్రోది మరణముఁగనె 9

వజ్రదంష్ట్రుఁడు యజ్ఞకోపప్రథితుఁడు వికటవిఘ్నులు తపనుండుఁ బృథ్విఁబడిరి
దముఁడు ప్రఘసుఁడు మఱి మహాదైత్యుఁ డా ప్రమాసుఁ డంతమొందె,నాకరణిఁ [illegible] 10

జంఘుఁడు ప్రజంఘుఁడున్, రాక్షసప్రవరులు, అగ్నికేతు దుర్ధర్షులు నస్తై రశ్మి
కేతువును నీల్గి రవ్వల క్షితిని బడిరి, అద్విజిహ్వావిద్యుజ్జిహ్వులంతివారు 11

సూర్యశత్రు వకంపనసూరకంప, నాఖ్యులు సుపార్శ్వుఁడున్ మృతినందినారు
క్రూరదేవాంతకనరాంతకులు మడిసిరి, చచ్చి రత్యంతబలులు రాక్షసకులమున 12

ఇంతమేర మహావార్ధి నిట్లు దాఁటి, యున్నమీ కిందఱిజిత్తును నుర్విఁగూల్చు
టన్నది తలంప గోష్పాదమంతమాత్ర, శీఘ్రమే పూర్తిచేయుఁడీ శేషము నిఁక 13

చేరినసమస్తరాక్షసశ్రేణిఁ జంపి, నారు మీ కది యొకలెక్కయా రయంబు
శేషరణమును బూర్తిచేసినఘనతను, గనుఁడు నేఁ జేయఁగందు నీ పనిని, గాని 14

భ్రాతృనందనుఁ జంపుట పాడిగాదు, తనయుఁ డగుఁగాన నాకును దండ్రి పుత్త్రుఁ
జంపు టత్యంతపాపము చంపఁదలఁప, నాకుఁ గాఱును గన్నీరు నయనములను 15

కాన లక్ష్మణుఁడే చంపనౌ వతనిని, జంపు ముమ్మాటికతని లక్ష్మణుఁడు మీరు
సాయపడుఁ డాతనికిఁ జంపి సరసనున్న, భృత్యవర్గము రాక్షసవీరభటుల" 16

అని యశస్వి విభీషణుఁ డపుడు ప్రోత్స, హింపఁగా వానరేంద్రు లహీనముదము
నంది లాంగూలములఁ ద్రిప్పి యతిశయముగ, మాటిమాటికిఁ జేసిరి మహితరవము 17

మేఘములఁ జూచినంతనే మేదురముగు, హర్షమును గాంచునెమిలియావిధమున
లక్ష్మణవిభీషణులఁ జూచి లావుమెఱయ, నమితసంతోషమును గపు లపుడు గనిరి 18

అంతటన్ జాంబవంతుండు నాత్మయుక్త, సైన్యమునుగూడి మిక్కిలి శౌర్యమలర
నశ్మదంతనఖాదుల నరిభటులను, గలఁచె మిక్కిలి యాశ్చర్యకరము గాఁగ 19

అట్టు లరిసైన్యముఁ గలంచు నతనిఁ బట్టి, ముట్టి రాక్షసబలములు గట్టి రాయి
వాఁడి పరశువులన్ బట్టిసాలి యష్టి, తోమరంబుల నొంచిరి భీమభంగి 20

వానరులరాక్షసులయుద్ధభంగి పూర్వ, దైత్యదానవఘోరయుద్ధంబురీతిఁ
దోఁచెను భయంకరా రావతుందిలమయి, అపుడు హనుమంతుఁ డాశోకసాలమంత పెఱికి 21

కదనమొనరించి బహుళసంఖ్యాకరాక్షసుల వధించెఁ గనుంగొని సౌరు నతఁ
డింద్రజిత్తు విభీషణు నేసె బాణ, మతని లక్ష్మణు నెదిరించెఁ గుతుకమెసఁగ 22

మరల భీకరమయ్యె లక్ష్మణమహాసు,రేంద్రసూనురణంబు,మహీయసముగ
బాణవర్ష మొండొరులపైఁ బడె నితాంత, ముభయులున్ గురియింపఁగా నొండొరువయి 23

మేఘములతోడఁ నిండినమింట సూర్య, చంద్రు లెంతయుఁ గనరాని చందమునను
శరపరంపర భువి దివి సాంద్రముగను, గప్పివేయఁగ నిరువురుఁ గానరారు 24

బహుళశరాదానసంధానవరంధను ప, రిగ్రహంబులు విప్రమోక్షోగ్రతలును
విగ్రహావికర్షణంబులు వివిధలక్ష్య, శుద్ధులున్ బ్రతిపాదనల్ చూడరావు 25

ముష్టిసంధానముల్ ప్రతిముష్టిసంవి,ధానముల్ కరలాఘవలిజ్ఞులగుట
నుభయులవి కాన బడకుండ నుభయులు తమ, చాపములనుండి విడువంగ శరతతులను 26

సకలభూమ్యంతరాళముల్ శరవితతిని, నిండిపోవుట రూపమొక్కండుకూడఁ
గానఁబడదయ్యె బాణాంధకార మెల్ల, యెడల వ్యాపించియుండుట నెంతయేని 27

లక్ష్మణుఁడె రావణి నని గెల్వంగలండో, లక్ష్మణుని రావణి యని గెల్వంగలండో
యెవరెవరిఁ దాఁకుచున్నారో యేవిధమునఁ, దెలియనిమహావ్యవస్థ మిక్కిలి జనించె 28

వారలు పరస్పరజిగీష నైచుబాణ, కోటు లాకాశమును గప్పి కొంతకూడ
సందులేనట్టు చేసె నిశాతశరశ, తంబులు సహస్రములయి వ్యాప్తంబుగాఁగ 29

దిశలు విదిశలు భీకరతిమిరమయము, లగుటఁ దోఁచెను భాస్కరుఁ డస్తమింపఁ
గటికిచీకట్లు దెసలను గప్పినట్లు, సర్వమును భీమతరమయ్యె నుర్విపైని 30

రక్తధారల నదులు నేర్పడియె వేలు, మాంసముల్ తినుమృగములు పక్షియుఁ జేరి
ఘోరరవంబు లొనరించి పెంచె భయము, భయము భయమే ప్రవర్తిల్లె గయముగ నట 31

భీతికతమున వాయువు వీవ మానె, అగ్ని వెలుఁగఁగ మానె భయంబు హెచ్చి
"లోకజాలంబునకు శుభానీక మగుత!", అని మహర్షులు స్వస్తివాక్యముల ననిరి 32

అచటఁ జేరినగంధర్వ లఖిలచారణులు భయంబున వేఱొక్కనెలవు చేరఁ
గనిరి,లక్ష్మణుఁ డంతటఁ గరమునఁ గొని, ధనువు నాలుగుబాణముల్ ఘనతఁ దొడిగి 33

కనకభూషణయుతములు వినుతనీల, వర్ణసంయుతముల్ రథవాహవములఁ
దక్షణము నొవ్వఁజేసి యంతట రయమున, నతనిశితభల్లమం గొని చేవ మీఱ 34

అలరఁగ సుపత్రములతోడ నమితకాంతి, నొప్పుదానిని సంధించి యొనర లాగి
 యింద్రవజ్రసమానమై యెసఁగ దాని, విడిచి వధియించె సూతుని వీరవరుఁడు 35

తలమహాశబ్దమును మించి ధ్వని యొనర్చు, తచ్ఛరాళిని పరమచిత్రమ్ముగాఁగ
 ప్రథితసౌమిత్రికరలాఘవమునను జని, రథముఁ జక్కఁగఁ ద్రోలుసారథిని జంపె 36

అపుడు మందోదరీసుతుఁ డంతఁబోక, భీతి నొకవంక సారథ్య మాతతముగఁ
 దాన వహియించి యొకవంక ధనువునుగొని, రణము నొనరించుచుండె ధైర్యంబెసంగ 37

అతులము నపూర్వ మద్భుతం బని బొగడిరి, రావణి యొనర్చుతత్పరాక్రమకృతికిని
 జూచువారెల్లరున్, వానిసూరహస్తములు రథంబును నడపుటం బూని యుండ 38

నొంచె నాతనిన్ సౌమిత్రి మించుసాయకంబులను నొంచె వాజుల గుఱ్ఱంబులఁ గడు
 శీఘ్రవిక్రమసౌమిత్రి ఛిద్రములను గని రిపునియందు నొంచె వగ్గలము గాఁగ 39

సారథి హతుండు గాఁగ నశ్వముల నొంచి, తన్నుఁ గొట్టుచులక్ష్మణు నెన్ని యింద్ర
 జిత్తు సమరహర్షంబును గొత్తిగఁగన,లేక సవిషణ్ణచిత్తుఁడై శోకముఁ గనె 40

రాక్షసవిషణ్ణముఖము పరాజయంబుఁ,గని మహానంద మందిరి కపులు పిదప
 సంస్తుతించిరి సౌమిత్రి శతవిధముల, అప్పుడు ప్రమాథి శరభుండు ననగివారు 41

గంధమాదనరభసులన్ గపులు నల్వు,రింద్రజిద్రథ్యముల నెక్కి రేపుమీఱ
 భీమవిక్రము లత్యంతవీరకపులు, నల్వురటు మీఁద నెక్కి దైన్యంబు గాంచె 42

గుఱ్ఱములు స్వీయశక్తిని గోలుపోయె, రక్తము ముఖమ్మునుండి కాఱంగ బరువు
 మోయఁజాలక చనఁ బ్రాణవాయువులవి, నేలఁబడెఁ జచ్చి హయములు నిమిషమందె 43

రథ్యముల నిట్లు చంపియు రథము విఱుగఁ,గొట్టి పడవైచియున్ గపుల్ గోమరుమిగుల
 మిగుల లంఘించి వచ్చి పొల్పుగ నితాంతి, మోదమున లక్ష్మణునిపార్శ్వమున నిలిచిరి 44

హతము లశ్వంబులైన మహారథంబు, భగ్నమైనను సారథి పడినఁ జచ్చి
 ధరణిపయి నిల్చి రావణి ధైర్యమునను, శరమహావర్షమునను లక్ష్మణుని ముంచె 45

తపరి మహేంద్రతుల్యుఁడయి తత్క్షణమప్పుడు లక్ష్మణుండు భూ
 మిని దగ నిల్చి దారుణము మిక్కిలి నౌశరవర్ష మూగతిన్
 దనపయి నింపుచున్నరిపు ధైర్యముతో నెదిరించి త్రిప్పెఁ త
 త్సునిశితబాణవర్షమును గొందరగాఁ దనబాణరాజిచేన్ 46

౯౧

ఎంతయైన మహాతేజుఁ డాంజనేయుండు, నింద్రజిత్తు మహాక్రుద్ధుఁ డెంతయునయి
జ్వాలలను గ్రక్కుచుండెఁ దేజస్సుచేత, విడచుచుండెను బాణముల్ విజయముఁ గొన 1

వీరలక్ష్మణుఁ డిటులనే విడచుచుండె, శరపరంపర నటు పరిస్ఫురణగిన
వనగజవృషంబులట్టులు వారు మరల, ఘోరయుద్ధ మొనర్చిరి కుంటుపడక 2

రాక్షసవనౌకసులు మహారణమునందు, సంచరించుచు నిటునటు శత్రుపక్ష
విదళనము సేయుచున్ వచ్చి వేగఁ జేరు, చుండ్రి తమతమనాయకశూరవరుల 3

ఇంద్రజిత్తు రాక్షససైన్య మెంతయుఁ గని, స్తోత్రమొనరించి హర్షవిస్ఫూర్తిఁ గొలుకు
ఎలికె నిట్లని వారితో "స్థిరతవీరులార! నింగాను దిక్కటుల్ దారుణముగ 4

వీరు మనవారు వెఱవాఁడు వీర లనుచుఁ నేర్పుగతింపఁగ రాకున్న దెంతమాత్ర
మందఱును గూడి మీరు పోరాడుచుండుఁ, డేను పోయి యరద మెక్కి యిపుడె వత్తు 5

రణము విడిచి నే నేఁగి పురంబునకును, దిరిగివచ్చుట వారికిఁ దెలియరాని
గతిని బోరాడుచుండుఁ డీపుణ మటంచు, రావణి రణంబు విడిచి పురంబుఁ జేరె 6

వంచన మొనర్చి యందఱిన్ వానరులను, హేమభూషణభూషితమై మహోత్త
మాయుధంబులచే నిండి యట్లె యుక్తపరమవాజులచే లాగఁబడు రథంబు 7

మహితసద్ధ్వజోపేతమై సమస్తమాయవి, శేషవిజ్ఞుఁడు సారథి శ్రేష్ఠుఁ డున్న
రథము నధిరోహణంబుం జేసి రయమెసంగ, రాక్షసపరివృతుండయి రణమొనర్ప 8

విడిచివచ్చెను నగరంబు వెంటనే కృ,తాంతబలచోదితుండయి హర్షమెసఁగ
లక్ష్మణవిభీషణుల్ కపిలాఘవవిధ విజ్ఞుఁ డున్నట్టి కోటికి వేగిరంబె 9

రథముపయి నెక్కి వచ్చినరావణిఁ గని, వీరలక్ష్మణుఁ డట్లె విభీషణుండు
వానరులు చాల నాశ్చర్యపడిరి వీఁడు, పురికి నెపు జేఁగి వచ్చె నీవరరథమున 10

మనల నిందఱి నేఁడు కినుమాపి యనుచు, నింతలో నింద్రజిత్తు వహించి తీవ్ర
కోపమును నూఱు వేలును జాపముగొని, శరములన్ మండలీకృతసరణి వైచి 11

నూఱులకొలంది వేలుగ నీరవాన,రుల వధించెను వానరుల్ కలఁగిపోయి
తద్విజృంభణమునకు విధాతను బ్రజ,శరణు చొచ్చినటుల్ మహాశౌర్యనిధిని 12

శరణు చొచ్చిరి లక్ష్మణున్ సరగున నతఁ,డరిభయంకరసమరకోపాన్వితుఁడయి
జ్వాలలం గ్రక్కుచున్నయగ్నిచందమునను, పాణిలాఘవమును జూపి వైరిధనువు 13

ముక్క లొనరించె నాతండు గ్రక్కున నిఁక, నొక్క ధనువును గ్రహియించి యెదుటఁ జూపు
లోన దానిని ఖండించె మానవుఁడు, బాణములు మూఁడు వైచి దుర్భరముగునటు 14

లక్ష్మణుండు పిమ్మట మహాలక్ష్యమునను, బాణపంచకమేసి బన్నఁబఱుప
  భీమమగుదాని నింద్రజిద్విపులవక్షమునను నాఱైదుబాణముల్ చని చని 15
అతనిదేహము భేదించి యద్భుతముగ, ధరణిఁ జొచ్చెను నెఱ్ఱటిత్రాచుపాము
  లవనిఁ జొచ్చెడునట్లు భయంకరముగ, భిన్నవర్ముండు రావణి భీకరముగ 16
నోట రక్తము స్రవియింప నొగులుచుఁగనక, దృఢము శ్రేష్ఠము నగువిల్లు తెగఁగొని
  బాణవర్షము లక్ష్మణస్వామిమీఁదఁ, గురియఁ జేసె నింద్రుఁడు వానగురియునట్లు 17
భీమకాలాంతసంభ్రాంతి చెంది రిపుడు, కడు దురాసదతద్బాణఘనసువృష్టి
  స్వీయబాణవితానంబుచేత నిలిపి, యద్భుతపరాక్రమముఁ జూపె నలరఁ గపులు 18
అచట నున్నట్టిరాక్షసు లందఱపయి, ప్రతియొకనిమీఁద మూఁడేసిబాణములను
  వైచి పెట్టఁగఁ దఁజేసి రావణసుతుపయి, బాణముల నేసి వాని నొవ్వంగఁజేసె 19
లక్ష్మణమహాపరాక్రమలక్షణుండు, రాక్షసేంద్రసుతుండు నారాచచయము
  విడిచె లక్ష్మణుపై బాణవితతిని గను, దారినే వాని సౌమిత్రి త్రుంగఁ దఱిమె 20
మఱియు రఘునందనుండు లక్ష్మణుఁడు ధర్మమూర్తి యానతపర్వమై మొనసియున్న
  భల్లమును వైచి యింద్రజిద్వరరథమున, సారథిశిరంబు ఖండించె సత్వరంబు 21
సారథివిహీనమైనను స్యందనంబు, శిక్షణము గన్నయశ్వముల్ చెలఁగఁ గతిన
  మండలగతిన్ గడున్ ద్రిప్పె మహితముగను, అద్భుత మటంచుఁ జూచువా రనఁగ రణంబు 22
దృఢమహావిక్రముండగు సుదీర్ఘసత్త్వుఁ, డైనసౌమిత్రి కోపించి యతిసునిశిత
  బాణములఁ గొట్టి యశ్వాళిబహువిధములఁ, ద్రస్తములఁ జేసె భయదయుద్ధంబునందు 23
రావణసుతుండు బలవంతుఁ డీవిధంబు, సైఁపఁజాలక కొట్టె లక్ష్మణుదళిత
  రంబులన్ వజ్రతుల్యబాణంబు లవ్వి సర్పవిషసన్నిభంబులు సత్వరంబె 24
కాంచనప్రకాశము గలకవచముఁ గడుఁ, దాఁకి భేదింపలేక యాధరణిఁ బడియె
  విఱిగి లక్ష్మణవీరుఁ డభేద్యకవచి, యని గ్రహించినరావణునాత్మజుండు 25
మంచిపుంఖంబులం గన్న మహితబాణ,ములను మూఁడింటి నతివేగముగను వైచి
  లక్ష్మణులలాటముం గొట్టె లక్ష్యముగను, శరము లయ్యవి మూఁడు తద్ఘనలమునందు 26
నిటలమును గ్రుచ్చి నిలిచిన నిశితబాణ,ములను మూఁడింట నవ్వీరపుంగవుండు
  మూఁడుశిఖరముల్ కలిగినభూరిపర్వ,తంబురీతిని దోఁచె యుద్ధంబునందు 27
సమరసుశ్లాఘుఁ డైనలక్ష్మణుఁడు తన్ను, శత్రుఁడటు కొట్టఁ గోపించి క్షణములోన
  బాణపంచక మేసి తద్వక్త్రమునను,గడుఁ బ్రదర్శించె నిజపరాక్రమము నంత 28
వీరులు మహాశరాసనధారు లుభయు, లమితభీమవిక్రములయి యాహవమునఁ
  బ్రబలబాణంబులన్ బరస్పరముఁ గొట్టి,కొనఁగ మిక్కిలి జయకాంక్ష కొమరుమిగుల 29

యిరువురును బుష్పితంబులై యొసఁగుకింశుకంబుల బోల్పి రధిక మ్రసంబు తడిసి
యున్నతనువుల, నుభయులు నుభయులవయి, విశిఖముల సేయఁగాఁ గోరి విజయముఁ గడు 30

రావణి విభీషణునిది వక్త్రంబుఁ గొట్టె, మూఁడుబాణంబులన్ గడు వాఁడియైన
వానిచేఁ బ్రతివానరు వాఁడియైన, యొక్కవిశిఖంబుతోఁ గొట్టె నుక్కుమిగిలి 31

చాలఁ గోపంబునన్ విభీషణుఁడు కొట్టె, నింద్రజిత్స్యందనహయాళి నెంతయు నవి
తద్గదాహతిఁ జచ్చె భేదమున మున్నె, సారథియుఁ గూల నిప్పుడు స్యందన మఱి 32

క్రింది కుతికి రదంబునయందుఁ గలుగు, శక్తిఁ గొనివైచె నట విభీషణుని జంప
రయమునన్ వచ్చుశక్తి మార్గమునఁ జూచి, వరసుమిత్రామహానందవర్ధనుండు 33

లక్ష్మణుఁడు త్రుంచె దశశకలములుగ నది, దృఢధనువు నంతఁ గైకొని తీవ్రకోప
మున విభీషణుఁ డంతట మొనసి యైదు, వజ్రసమబాణములను రావణిని గొట్టె 34

అవి కనకపుంఖములగూడినవి రయంబె, యతని దేహము భేదించి యప్రమునను
దడిసి పడకట్టె మహితరక్తప్రవర్ణ, సర్పములరీతిఁ గడువిభీషణునిపైని 35

ఇంద్రజిత్తు మహాకోప మెంతయుఁ గని కొనియె మయదత్తవిశిఖంబు కోమరుగ నది
వింట సంధింపఁజూచిన వెంటనె కని, లక్ష్మణుండును గొనెఁ బ్రబలంబు శరము 36

స్వప్నమందుఁ గుబేరుండు స్వయముగఁ జనుదెంచి యిచ్చినశరమును దీప్రశక్తి
యుక్తమును వింట సంధించె నుద్ధురుఁడయి, దుర్నివార్యము నత్యంతదుర్జయంబు 37

సురపతిం గూర్చి వచ్చినసురలకైన, నట్టియస్త్రము సంధించి యాసుమిత్రి
పట్టె నిలిచెను, నుభయులుఁ బరిఘసమములైనబాహువులన్ నారి నతిశయముగ 38

కర్ణమూలయంతములదాఁకఁ గసఁగ లాగి, నంత బలవంతముగ మ్రోఁగె నవి నితాంత
రవమునన్ గ్రౌంచరిపమట్లు విపులధనువు, లలరెఁ దేజంబులను సముజ్జ్వల మగుచును 39

ఉభయులధనుస్సులను వీడి ఉభయబాణములును నాకాశమును గాంతి వెలుఁగఁ జేసి
మింటను ముఖాముఖిం దాఁకె మేదురమగు, భయము గలిగించుచున్ బరస్పరజిగీష 40

ఘోరరూపశరంబు లెక్కుడుగ విస్ఫు, లింగములఁ గ్రక్కుచున్ భూరి సంగరమునఁ
జూడఁగ గ్రహద్వయంబు పోరాడువట్లు, తుదకు శకలంబులై ధర తోన పడియె 41

తనకునప్రతిహతములౌ తమశరములు, ప్రతిహతము లౌచు ధరపయిఁ బడుటఁ గాంచి
రోష మొకవంక సిగ్గు వేఱుగ మఱొక్క, వంక కలుగఁగ నావీరవరు లుభయులు 42

పుంఖపడి కొండొకలపైని మహితవారు, ణాస్త్రమును దీసి సౌమిత్రి యాతిఱంచె
వింట సంధింప రావణి వింట నిలిపె, నంత రౌద్రాస్త్రమును నాతఁ డది విడువఁగ 43

విడిచె నది యింద్రజిత్తు నెవ్వడి భయంకరంబుగా వచ్చునస్త్రవరంబు నదియుఁ
దున్మిచివైచెను నడుమ నద్భుతముగాఁగ, నంత నాగ్నేయబాణంబు నపుడు దీసి 44

తివ్రిగ ముఖన్ సమితింబయుంబు, గ... లంతంబు గొందింగ గా ...
శాత్మజుఁగు పిడ లక్ష్మణుఁ ...ఁటంబె, నిశిత సౌరాస్త్రముల్ ఁగిగ్రి ర... 45

ఇది యడంచెను దాని మధ్యంబునఁ దె, తనమహాస్త్రము వ్యర్థమాటను గనుఁగొని
క్రోధమూర్చ్ఛితరావణకూరిణుమఁగు, రయమునన్ బైచె నాసురాస్త్రం బగిండు 46

అసురాస్త్రంబు విడిచినయంతలోన, వాలమునసుండి మిగుల భాస్వరము లగుచు
కూటముద్గరశూలముల్ ఘోరగదలు, ఖడ్గములు పరశ్వధములు కడువడిగను 47

బయులు వెడలెను సౌమిత్రి వానిఁ జూచి, సర్వశత్రువినాశనశక్తి గలది
సర్వభూతాళి నిల్పఁగాఁ జాలనియది, యడఁచె మాహేశ్వరశరంబు విడిచి వేగ 48

అద్భుతంబును భీకర మయ్యెవార, లుభయు లొనరించుపోరు తిన్నభమునఁగల
భూతజాలము లక్ష్మణుపొంతఁ జేరె, వనచరుల్ రాక్షసుల్ చేయుఘనరణంబు 49

భీకరంబుగ నాకాశవీధిఁ జేరి, భూతజాలము విస్మయభూతమగుచుఁ
జూచుచుండెను, ఋషులును సురవరులును, పితరులును గరుడోరగుల్ ప్రీతిమీఱ 50

మఱియు గంధర్వు లందఱు మనువుఁగూడి, జయము కల్గునుగాక లక్ష్మణునికె యని
కోరుచున్ జూచుచుండిరి ఘోరరణము, వేఱొకశరంబు సౌమిత్రి వింటఁ గూర్చె 51

అది వాలుతాళనసంస్పర్శ మలరునదియు, రావణాత్మజతనువిదారణకరంబు
అతిసుపత్రసుపర్వరాజితము సుస్థితమ్మును సువర్ణవికృతమ్ము దారుణమ్ము 52

చఱు దురావారమై దుర్విషహ్యమగుచు, సకలరాక్షససంహారశక్తిగలది
మఱియు నాశీవిషవిషసమానమైన, దసురసంఘసమర్చిత మద్భుతంబు 53

పూర్వము సురాసురులకైనపోరిలోన, నింద్రుఁ డీశరముని వాడి సాంద్రకీర్తి
కరము విజయమ్ముఁ గాంచెఁ దద్ఘనశరమిది, యైంద్రబాణ మెఱుంగ దేయపజయంబు, 54

ఆశరశ్రేష్ఠమున్ గొని యాసుమిత్ర, శ్రేష్ఠపుత్త్రుఁడు మానవశ్రేష్ఠుఁ డంత
నిజధనుశ్శ్రేష్ఠమునఁ గూర్చె నిరుపమముగ, సజ్య మొనరించి మిగుల శ్రేష్ఠంబు గాఁగ 55

నారి లాగి కర్ణము దాఁక ఘోరరవ మెసంగ లయకాలమునను నాశంబుచేయు
యమునిభంగిని బాణమ్ము సరసి యర్థసాధకమ్ముగ సౌమిత్రి చక్కఁ బలికె 56

"సత్యసంధుఁడు శ్రీరామచంద్రుఁ డైన, పరమ ధర్మాత్ముఁ డౌ రామభద్రుఁడైన
అప్రతిద్వంద్వపౌరుషుఁ డాతఁడైన, శీఘ్రమే చంపుమా యింద్రజిత్తు శరమ !" 57

అని సమరవీరలక్ష్మణుఁ డాడెనంబె, పైచె శరమును నింద్రజిద్వైరిమీఁద
శక్తియుతమైన యామహాస్త్రంబు పోయి, వేగమే క్షణములోననే వేడ్కమీఱ 58

శ్రీకరసువర్ణకుండలశీలతోడ, ఘనశిరస్త్రాణయుతమయి వినుతమైన
యింద్రజిత్తుశిరంబు విక్రుతమొనర్చి, ఖండనమొనర్చి త్రోసెను గాలిపవని 59

భిన్నమయి రక్తమయమయి యున్నరావణాత్మజశిరంబు స్వర్ణవర్ణాత్మకంబు
కానఁబడెను ధరణిపైఁ గుపడి పడి, కాంతిహీనంబునై యొక్కక్షణమునందె 60

ఖండితంబుగఁ గవచంబు కాంతిహీనమై పడంగ శిరస్త్రాణ మట్లె విల్లు
భగ్నముగఁ జచ్చి నేలపైఁ బడియె నింద్రశత్రు శోకింప రాక్షసశ్రేణి మిగుల 61

వృత్రవధనాఁడు దేవతల్ పెంపును గని, హర్షనాదము లొనరించినట్లు నేఁడు
సర్వకపులు విభీషణసహితు లగుచుఁ, జేసి రానందరవములు శ్రేష్ఠభంగి 62

అంతరిక్షంబునందు సర్వామరులును, ఋషిమహాత్ములు గంధర్వు లెల్ల రవ్వ
రసము హర్షనినాదముల్ దెసలు నిండఁజేసి రింద్రజిన్మృతి విని చెంది తనివి 63

ఇంద్రజిత్తు మృతింగన నింకధైర్య, మంతయును వీడి దైత్యసైన్యంబు పాఱె
దెసలకుం బడి వానరుల్ తీవ్రముగను, జంపుచుండఁగ మీఁద శస్త్రములు విడిచి 64

అభిముఖులు లంక కేగుచు భయంబు హెచ్చ, నష్టసంజ్ఞులై గుంపులై నలుదెసలకు
వందలకొలందిమందియై వరుసపెట్టి, పాఱిపోయిరి రాక్షసుల్ భద్రతకయి, 65

విడిచి వైచి మహాయుధవితతి నచటి, దచటనే లంకఁ జొచ్చి రయ్యసురు లందు
కొందఱు చీఁకఁ గొందఱు సముద్రమందుఁ బడిరి, పర్వతాశ్రయమందిరి పలువు రందు 66

వేలకునువేలు రాక్షసవీరసంఖ్య, యందిపుడు రావణి ధరిత్రి నటుపడంగఁ
జచ్చి యొక్కండుకూడ నేచక్కి నెందుఁ, గానఁబడఁడయ్యె నాశ్చర్యకరము గాఁగ 67

సూర్యుఁ డస్తంగతుఁడు కాఁగ సూర్యరశ్మ, లెచటఁ గనరానియట్లు మహేంద్రజిత్తు
క్షితిఁ బడంగనె రాక్షసుల్ చెదరి బెదరి, పాఱిపోయిరి దెసలకుఁ బ్రాణభీతి 68

శాంతకిరణుండు నైనభాస్కరునిభంగి, నాఱిపోయినపావకునట్లగింగు
ప్రాణములఁబోఁ దేహంబు పాఱిపోవ, జచ్చిపడియుండె నేలపై శవ మగుచును 69

మిక్కిలిప్రతాపవంతుండు మేటిశత్రు, వంతరింపఁగఁ బ్రజల కత్యంతపీడ
తొలఁగి శాంతంబు కలిగె నింద్రుండు సురలతోడ హర్షించె మిక్కిలి పీడ తొలఁగ 70

మునులు మిక్కిలి సంతోషమున మునిఁగిరి, దుందుభిస్వనములు మ్రోయఁదొడఁగె మింట
నప్సరసలగానంబు రయంబెసంగె, గానమొనరింప గంధర్వగాయకాళి 71

పుష్పవర్షంబుఁ గురిసె నపూర్వభంగి, లక్ష్మణు నుతించి రట్లు సలక్షణముగ
క్రూరకర్ము రాక్షసు బలిగొన్నకతన, జలములన్ దిశలెల్లఁ బ్రసన్నమయ్యె 72

దైత్యదానవకోటి సంత్రస్తమయ్యె, సర్వలోకభయావహాసర్వభూత
భీకరుం డిట్లు చావంగ వివిధదేవ,దానవులతోడ మహితగంధర్వు లనిరి 73

"శాంతమానసమగుచు విజ్వర మగుచును, బ్రాహ్మణసమాజ మానందపడునుగాక!"
వానరాధిపు లానందపరవశులయి, మిగులఁ గొనియాడి రంత సౌమిత్రిఁ బ్రీతి 74

సాటిలేనిబలము చూపి శత్రువు నని, గూల్చె నని లక్ష్మణున్ రఘుకులవతంసు
సంస్తుతించిరి హనుమయు జాంబవంతుఁ, డావిభీషణుఁ డితరులు నతిశయముగ   75
విజయలబ్ధిని సంతోషవివశు లగుచు, సింహనాదంబులన్ మహోత్క్రోశములగు
విజయగర్జనలన్ బహువిధములఁ గపులంత లక్ష్మణు సేవించి రతులభక్తి   76
వాలముల నెత్తి ధరణిపై వైచి కొట్టి, కరములం దట్టుకొనుచు నందఱుకపులును
"విజయుఁడై లక్ష్మణుం డిదె వెలయుఁ గరము, సపరివారముగా" నని చాటి రవుల   77
బండరులఁ గౌఁగిటం గూర్చుచుండి మిగుల, సంతసంబున మహితలక్ష్మణపరాక్ర
మాతిశయగాథలన్ వీనులార వినఁగఁ, జెప్పుకొనుచుండ్రి శోభారఁ జెలఁగుచుఁ గపు   78
పరమభయంకరం బయినభండనమం దెటు గూల్చె లక్ష్మణుం
డరుదుగ నింద్రజిత్తు నని యచ్చెరువందుచు దేవతల్ మహా
తరమున యుద్ధభూమిఁ గని దాశరథిన్ విజయిన్ రిపుఘ్ను ఖలున్
మరణముగన్న రావణి నమందముదంబునఁ జూచి రింపుగన్   79

ద్విపద

లలితశుభలక్షణుం డగులక్ష్మణుండు, రుధిరసంక్లిన్న దేహుఁడై యధికవిజయ
మంది రణమున నానందమందె మిగుల, నింద్రజిత్తును జక్కొనరించుకతన   1
జాంబవంతుని హనుమంతు సకలకపులఁ, గూడి యంత విభీషణుతోడ నేఁగి
రామసుగ్రీవు లున్నట్టిరమ్యదిశకుఁ, జేరి రాము నమస్కృతిచేసి భక్తి   2
అమరపతిసన్నిధానబృహస్పతిగతి, సన్నిధిని నిల్చి రావణిన్ సమరమందుఁ
గూల్చి వచ్చినవిషయంబుఁ గొమరుమిగుల, నన్న కెఱిఁగించె లక్ష్మణుఁ డతిరయంబె   3
లక్ష్మణమహాత్ముఁ డత్యంతలక్ష్య మెసఁగ, రావణి శిరంబు ఖండించి రణమునందు
జయము గొన్నట్టిశుభవార్త సంతసమున, రావణానుజుఁ డెఱిఁగించె రామునకును   4
లక్ష్మణుండు జయించె బలంబుకతన, నింద్రజిత్తును నని నని యెఱిఁగినంత
రాముఁ డానందతన్మయుండై మహితుని, తమ్ముని౦ జూచి యిట్లనెఁ దగువిధమున   ౫
"సాధు లక్ష్మణ! మిక్కిలిసంతసంబు, మంచిపని చేసితివి నే సమంచితముగు
తుష్టినందితి నింద్రజిత్తును వధించు, టెల్లరి వధించుటే యగు నిది నిజంబు"   ౬
లక్ష్మివర్ధను లక్ష్మణు లక్షణముగ, లజ్జమానుని స్నేహబలంబులఁ గదుఁ
గౌఁగిటం జేర్చి తనదువంకంబుపైని, బ్రీతిఁ గూర్చుండఁజేసెను బ్రేమ మెసఁగ   ౭
స్నిగ్ధవీక్షణనికరంబు చెలువొసంగఁ, బలుపె తమ్మునిపైని నిశ్వాసములను
వలఁగు విడువఁగ శల్యపీడితుఁ డగుటను, దానుకూడను విడచుచు వానివలెనె,   ౮

మఱల మూర్ఛ మున్ర్మాణించి మహాతప [illegible] నలరెను మేను లక్ష్మణుని దెల్ల
దాన నుపశమనంబునఁ దవరునతని [illegible] రాముండు పలికె సంతోషమునను 9

“అతులదుష్కరకర్మంబు నాచరించి, లక్ష్మణా! నీవు పరమకల్యాణ మరయ
నాకుఁ గూర్చినవాఁడవై నావు సుమ్ము, కొడుకు చచ్చినఁ దండ్రియు మడిసినట్లు 10

సంతసంబున నెలుఁగెత్తి చాటఁగలను నింక విజయంబుఁ గాంచినట్లే రణమున
నేను రావణుపై వత్స! నీవు చంప, నింద్రజిత్తు క గుడిబుజ మితఁ డతనికి 11

తనకుఁ గుడిబుజ మని దురాత్ముఁడు రావణుఁడు సమాశ్రయించెను వీనిఁ గరువడి నని
నింద్రజిత్తును నీ విప్పు డిట్లు చంపి, వానికుడిచేయి ఖండించివైచినావు 12

విరహానుమంతుఁ డట్లె విభీషణుండు, దుష్కరకృతంబె చేసిరి దురమునందు
ఎంతయాశ్చర్యకర మో యింద్రజిత్తు, చచ్చుట త్రిరాత్రమాత్రలో సంగరమున! 13

నీవు చేసినపనిచేత నిశ్చయముగ, నన్ను నిరమిత్రునే చేసియున్నవాఁడ
వాత్మజుని నీవు విని రాక్షసనాథుఁ [illegible] వచ్చు యుద్ధం బనకు సైన్యవాహినిఁ గొని 14

[illegible] గెలువఁగలను
సులభముగ నేను మిక్కిలి [illegible] యింద్రజిత్తును నీవు వధించుకతన 15

సీతయున్ రాజ్యమున్ నన్నుఁ జేరి [illegible] భంబగు [illegible] రాముఁ
డా సుషేణుని బిలిచి “మహాత్మ! నీవు, మతిని ఘనుఁడవు శల్యచికిత్సలోన 16

అనుజుఁ డగులక్ష్మణుండు శల్యములు గ్రుచ్చుకొనుటచే బాధ మిక్కిలి కనియెఁ గాన
నీవు చికిత్సను వాని నిమిషమునకె, స్వస్థచిత్తును జేయుమీ సంతసముగ 17

మఱియును విభీషణుం డట్లె మారణములు, గ్రుచ్చుకొని బాధనందును గూర్మి నతని
స్వస్థు నొనరింపు మట్టులే వానరులను, ఋక్షగణముల నున్న వారిని రయంబు 18

స్వస్థుల నొనరుపుమీ నీవు శల్యవైద్య,మునను” నన్నంతనే తీసె ఘనమగునొక
యోషధిని లక్ష్మణునిముక్కునొద్ద నునిచె, నా సుషేణుఁడు తద్గంధ మది తగులఁగ 19

[illegible]డిపోయెను శల్యమ్ము లుగిగిపోయె వ్రణములన్నియుఁ దొలఁగెను బాధ యెల్ల
రాముననాజ్ఞ సుషేణుండు రావణాను, జన్ముననా వానరుల కట్లె సముచితగతి 20

ఘనచికిత్స నొనర్చిన క్షణములోన, నందఱును గూడఁ దొలఁగంగ నఖిలబాధ
లంది రెంతయు స్వస్థత, అపుడు లక్ష్మణుండు విగతజ్వరుండయి యుండె సుఖత 21

రాముఁడు సంతసించెను నిరామయుఁడై తవతమ్ముఁ [illegible]
ట్లె మహితుండు వాయుజుఁడు చెంతయు [illegible] జాంబవంతుఁగున్
శ్రీమహితుఁడు నర్కజుఁడు [illegible] మెల్లఁ [illegible]
క్షేమము నంద లక్ష్మణుఁడు శ్రీఘనమౌ [illegible] స్వస్థ తెంతయున్ 22

శరమును దుష్ప్రయోగమయినట్లు మిన్నుల నచ్చి యందు దా
శరథి ముదంబు గాంచి యని శ్రీ ప్రుంగ సరగి సంగ దు
ర్భరరణము సడుమున విన కిరంబును లక్ష్మణు యూధినాథులన్
మతిమతి దిగంబు బ్రోచు ఉమా అభినందనచే దస్పగన్ 2

ఉ త

రావణాసురసచివులు రావణివధ, నాసితాంతఖేదంబున వెడలి యలకి
రసురవల్లభునితోడ "మహాసురపతి! అనిని లక్ష్మణహాలుచు నీయాత్మజుండు
అతఁడు విభీషణసహాయుఁ డయి వధించె, నింద్రజిత్తును, శూరలోకేంద్రుఁడైన
సీతనూభవుఁ డెపు గని నిర్జితుండె, యయ్యో నిల్లైను లక్ష్మణు హస్తమునను 1
సంతపింపఁగఁజేసి లక్ష్మణు శరముల, శూరు డేఁగెడిలోకంబుఁ జేరె నీసు
తుండు మహీశ" యనంగనే దుర్భరమును, దారుణంబు వార్త కెంతయును వంత 3
మునిఁగి రావణుఁ డప్పుడు మూర్ఛమునిఁగి, కొంతవడికిని దెలివంది కొడుకుఁదూర్చి
దీనచిత్తుఁడు నాకులేంద్రియుఁడు నగుచు, నిట్లు విలపించెఁ దలపోసి యింద్రజిత్తు 4
"హా కుమార! రాక్షససైన్యమందు ముఖ్యుఁడవు సుతుఁడవు నాకు నీ వవుదు వతిర
థుండవు మహారథుండవు ఖండనమున, నింద్రు గెల్చి లక్ష్మణు చేతి నీల్గితి వెటు? 5
భంగనంబున నీకుఁ గోపంబు కలుగ, సులభముగ యముసైనను గెలువఁగలవు
మందరమహీధ్రశృంగముల్ క్రందణంగి, మాసిపోవును నకట లక్ష్మణునిచేత 6
మరణమందితి వేమందు! నరయ నిపుడు, మిగుల వైవస్వతుఁడు నిన్ను మెచ్చుకొనును
వీరమృతికి యుక్తం బెట్టివారికైన, వీరమరణము యోధులు కోరుదు రిది 7
స్వామికార్యనిమగ్నతఁ జచ్చినయెడ, స్వర్గమందును బురుషుఁ డొవ్వంగు కాని
లోకపాలురు ఋషులును నాకవాసు, లందఱును సుఖనిద్రనే యుండఁగలరు 8
నీవు మరణించినకతాన నిశ్చయముగ, ననవరతము సింహాస్వప్న మగుటచేత
వారికెల్లరికిన్ నీవు,ధారుణి వని, త్రిభువనంబులు శూన్యమై యెల్లమగును 9
నీవు లేకున్కిఁ దోఁచు నాకేవిధమున, రాక్షసాంగన లంత పురంబునందు
శోకమందంగ మిక్కిలిచూడఁగలను, గిరుల నాఁగొన్న తీర్చెడు... 10
యౌవరాజ్యము లంక మహాసురులను, నన్నుఁ దల్లిని భార్యను ని... గి
యెచటి కేఁగితివి కుమార! యిచట నేను, మృతిగనన్ గర్మ... చేయు! 11
ప్రేతకృత్యము లన్నియుఁ బితకు నీవు, చేయవలసినవాఁడవు చేయ వలసి
వచ్చెఁగద! నేను నీకె యీవ్యత్యయంబు, తలఁప విపరీత మగుఁగాదె! తనయ నేఁడు 12

రామలక్ష్మణ సుగ్రీవ ముఖ్యులను బహు శల్యములు నాకుఁ దోఁచె శాల్యబాధ
మరణమందితివే? పెక్కు మాటలు ఏమిను, నట్టిశల్యముల్ పెక్కు పోఁగొట్టియుండి" 13

అని మహార్తిని విలపించుచున్నట్టి రావణాసురుఁడు రాక్షసాధిపుఁ డంతలోన
భ్రాతృమరణసంభవ మగు భూరిశోకమంది సహజంబుగాఁ గోపి యౌటఁ జేసి 14

మాసంబున నెసఁగు భాస్కరుని కాంతి దీప్తిమంతము నిదాఘ సందీప్తరశ్మి
లీల నొప్పారుచున్నట్టి నిచ్చలును గోపి,యైన రావణు ముంగోపి యార్తి చేసె 15

అతని లలాటభాగంబులందు భ్రుకుటు, లెంతయున్ ముడివడి భీతి నెసఁగఁజేసెఁ
ప్రళయకాలమున నోదధిన్ వఱలు నక్ర, సంగతి నెసంగు నూర్ముల చందమునను. 16

అట్టి ... చేత క్రోధియౌ నతఁడు వెలయ, వృత్రివదనంబునుండి మున్ వెలువడినయ
ట్టగ్నిచందమునన్ ధూమ మతిశయమగు, నగ్నికీలలు వెలువడె నతనినోట 17

సారుఁడయ్యును క్రోధవశుం డగుటను, బుత్త్రివధతప్తుఁడై చంపఁ బుద్ధిఁ జాత
సీత నెంచెను గను లవి చెంది మిగుల, నెఱువు సహజంబుగా నవి యెఱుపె యైన 18

రాక్షసునిచూపు ఘోరమ్ము మిగుల, సహజముగఁ దీవ్రకోపనిశ్వాసములను
ఘోరరూపముగా వానిరూప మతిభయంకరంబయ్యెఁ జూడంగ నలవికాక. 19

... తక్కువం బతఁడు నున్నయతని కనుల,నుండి నిప్పులు గ్రక్కుచు నుర్విఁ బడియె
నగ్నిబంధువు లెన్నియో యతిశయముగ, మండుదీపము సలసల మహితముగను 20

గ్రాఁగుసూనెబిందువులను గ్రక్కినట్టులు, పండ్లు పటపట కొఱుకంగ వాఁడు వెడలె
భీకరరవంబు దానవవీరు లదరఁ, జంపఁ బ్రిదిపడుచు ఘటయంత్రచయరవ మటు 21

పరిపరి ... గ్నిరీతిఁ గోపమున నున్న, యతనిచూపులు పడ నిట నట నట నిటఁ
గలుగు రాక్షసు లెంతయుఁ దొలఁగి రతిభయంబుచేత దవ్వులకు రయంబు మిగుల 22

ప్రళయకాల మహాయముభంగిఁ గ్రుద్ధుఁడయి చరాచరలోకముల్ పయి దహించు
నట్టులున్నయాతని బ్రోల కరుగ భీతులయి యసురు లెవ్వరునుకూడ నరుగ రైరి 23

... గమసంక్రుద్ధుఁ డైన రావణుఁడు రాక్షసాధిపుఁడు రాక్షసులమధ్య కరిగి యిట్లు
పలికె వారిని బ్రోత్సహింపంగ రణసముద్యములఁ జేయఁ జేయ సముద్ధతులను 24

"నేను వర్షసహస్రముల్ నెగడఁజేసి, దుష్కరతపంబు నడుమ నేదో రవంత
మాత్ర చాలించి తపమును మహితశక్తి, నుండ నను మెచ్చెను స్వయంభువుండు మిగుల 25

నాతపశ్శక్తిచేతను నలువ దయను, భయమునంద సురామరవరులవలన
నెన్నఁడున్ సూర్యసమకాంతి నెసఁగుకవచ,మిచ్చెను సరోజభవుఁ డద మెచ్చి నన్ను 26

అతుల దేవాసురరణంబునందుఁగూడ వజ్రశక్తికి నైతము వంగదు లవ
మైన భిన్నంబు కాదు నే నది ధరించి రథము పయి నేఁగిదన్ రణరంగమునకు 27

నన్నెదిరి నిల్వఁగలధీరుఁ డున్నె యెందు, నా పురందరుఁడైన మహాహవమున
సశరకార్ముక మిచ్చె నబ్జజుఁడు మున్ను, దేవదానవసంగ్రామతీవ్రవేళ 28
తూర్యశతములతో నేగి తొందరగను, ఆ మహాకార్ముకము గొండు రామలక్ష్మ
ణులను పరమాహవంబున నిందు గూల్తు" ననుచును కుమారమరణదుఃఖాతిశయత 29
క్రోధవశుఁడయి సీతను ఘోరముగను జంపఁదలపోసెఁ దలపోసి క్షణములోనఁ
దామ్రనేత్రుండు నతిఘోరదర్శనుండు, దీనుఁడై రావణుండును దీనరవుల 30
రాక్షసులఁ జూచి యిట్లను "రమణి సీతఁ, గపుల వంచింపఁదలపోసి కాదె సుతుఁడు
మాయ చేసి చంపినయట్లు మాయవస్తు, కొకటి చూపెను వానరనికరములకు 31
క్షత్రియప్రియరామానుపాశ యగు, జనకజాతను నిజముగాఁ జంపివైచి
చూపుదును నాకు మఱి రాక్షసులకు నిదియె, కరము ప్రియమగు" నంచును గరమునఁ గొని 32
గుణసమేతము కాంతిసంకులము విమల, వజ్రనిహితము నగుఖడ్గవరమును గొని
పుత్రశోకవివశుఁడయి భూరికోప, చలితుఁడయి స్వీయభార్యలు సచివులు కడు 33
వెంటవెంటఁగ సీతకై వెదకుచుఁ జన, నెత్తి జడిపించుచున్ గత్తి నేఁగ రావ
ణుండు రాక్షసులున్ జేసి రెండు జయని, నాదముల్ సింహనాదముల్ మేదురముగ 34
ఒకరినొకరు కౌఁగిటఁ జేర్చి వికలమతులు, "కుండిపడుచున్న మనరావణుండు నేఁడు
రామలక్ష్మణులన్ జంపి రయము జయము, గాంచఁగను లోకపాలురగం డడంచి, 35
మహితశత్రువులన్ బెక్కుమార్లు గెలిచె, మూఁడులోకంబులందలిముఖ్యరత్న
వరములం దెచ్చుకొని యనుభవమువంది, విక్రమబలంబులన్ సాటి వీరుఁ గనఁడు" 36
అనుకొనుచునుండ రావణుఁ డరిగె వేగఁ, బరుగుపరుగునఁ గ్రోధాతిపరవశుఁడయి
సుందరాశోకవనికిని సుహృదులు హిత,బుద్ధు లెంతగ వలదన్నఁ బోలదన్న 37
వినక రోహిణి బాధింపఁ జనెడియాకు,జగ్రహాముభంగి, రాక్షసీజనము తన్ను
రక్షణార్థము వేష్టింప రమణి సీత, కడు ననిందితి వచ్చురాక్షసుని గాంచి 38
కలఁడు వలదనువలుపురపలుకులు విని, సీత విలపించుచున్ దుఃఖచేతస యయి
యేడ్చె నిట్లని "క్రుద్ధుఁడై యాఖలుండు, పరుగుపరుగున నిచటికే వచ్చుచుండె 39
నను సనాథ ననాథరీతిని వధింపఁ, దలఁచెఁగాఁబోలు దుర్మతి, ధన్యతకయి
పతి కనువ్రత నగునన్ను బహువిధముల, 'భార్యవై యుండుమూ భోగభాగ్యము' లని 40
కోరికోరి నిరాకృతిఁ గొన్నవాఁడు, క్రోధమోహావశుండయి ఘోరు నన్నుఁ
జంపఁగ సముద్యతుండయి పహజలైన, రామలక్ష్మణులం జంపుకో నుదించి 41
కటకటా! మన్నిమిత్తంబుగా మరణము, కనుగడ! రామలక్ష్మణు లిపకులజులు
పుత్రశోకమునన్ రాజపుత్రయుగముఁ, జంపలేక యబల నన్నుఁ జంపునేమొ 4

పనిశ్చయబహుశాస్త్రప్రవర్తనుండు, [illegible] యున్నది చేయునైన

నకట! హనుమంతుడన్నట్టు లతనిబుద్ధి, నెక్కు చెంత శ్రీరాము నీగతి నిటు 43

కుందవలసిన దెద్ది లేకుండు గాదె, [illegible] పైననిగడ మును

రాముననుం గీడుకల్గినరణమునందు, [illegible] తేదృనోక్కద! 44

[illegible] న్నము బాల్యము రాముయౌవనపు [illegible] మహాత్మ్యము నిరతమ్ము ధర్మ

కార్యరూపమ్ము ను స్మరించి [illegible], పుత్రమరణంబువలనను బొంది మిగుల 45

[illegible] తిలాంజలి సుదతి యగ్ని [illegible] లేక జలమున [illegible] కట

చచ్చిపోవుట నిజము కుబ్జయు నసతియు, మంథరయె హేతు వింతకు మాటలేల!!! 46

[illegible] దుంగను దుఃఖంబు నందు సీత, నతితపస్విని గని చంద్రు నకట! పాసి

[illegible] బాధ మిక్కిలి కుందునట్టి, రోహిణివిధాన నున్నస[illegible]. 47

[illegible] రదృష్టియు శుచి యమాత్యులను మిగుల బుద్ధిమంతుడు మేధావి పొంది జాలి

సచివు లేగకు మనుచు హెచ్చరిక చేసినను గణింపక పలికె రావణున కిట్లు 48

[illegible] సుగ్రీవ! సాత్త్వికోదరుడవు, [illegible] నకు క్రోధవివశుడ వగుచు

ధర్మమును గాలదాచి కాంతను వధింపు, గడగుదువె నీవు నిత్యస్వకర్మరతియు 49

[illegible] విద్యా[illegible]తప్పడుయశుడ[illegible], రాక్షసేశ్వర! చంప నీరాము నేటులు

బుద్ధిపుట్టెను నీకు? గొబ్బున వధింపు, రా[illegible] గలవేని రాముం గాకు 50

[illegible]సంపన్న మైథిలి యాపడతిని, [illegible] నెటువచ్చు చేకురు? సంగరమున

[illegible] విజయంబు సాధింపుమీ రయంబు, కృష్ణపక్ష[illegible] యాదినంబు 51

[illegible] బయలుదేరినరణమున కెంతయును మంచిదగు గెల్వుమీ బలమున

[illegible] బుద్ధిమంతుడవై [illegible] మరణంబునై ఖడ్గ మంది చేత 52

[illegible] చూసి రణమున విజయ మంది [illegible] జయింపుమీ నీవు లేమ నీకు

[illegible] వరించగాత్మ[illegible] తలచ, [illegible] రణంబున కేగు"మన్న 53

[illegible] దురాత్ముడయ్యు సుహృదనిరోధమ్మ[illegible] నెంతయున్

మతిం దలపోసి [illegible] రయంబున [illegible] నింటికిన్

[illegible]

[illegible] 54

[illegible]

మదు [illegible] దైన్యపడి కరంబు, సభం బ్రవేశించి రాక్షసేశ్వరుడు క్రుద్ధ

[illegible]మట్లు సింహాసనాసీనుం డయ్యె, బుచ్చుచున్ వేడినిట్టూరుపులు [illegible]. 1

దుర్భరతమోజమ్మృతిగాంచితుం డగుచును, రావణుండు మహాబలరాక్షసుండు
సైన్యముఖ్యులయెదుట నంజలిఘటించి, పలికె నిట్టని "గజహయబలములఁ గూడ 2

సర్వరథముల సంఘాతికాయు లగుచు, రణమునకు నేఁగి యొక్కని రాముఁ బట్టి
ముట్ట శరవర్షమున్ గాంచు మమ్మరముగఁ, గురియుఁడీ వర్షమేఘంబుకరణి వేగ 3

చంపుఁడీ యట్లు కాదని సంగరమున, కేను యేఁగి మహాశరాసనహతుని
జేసి రాముని నిహతుని జేయువాఁడ, సర్వలోకముల్ కనఁగ నాశ్చర్య మొంద" 4

అన్న వెంటనే రాక్షసుల్ హయగజచయ రథబలసమేతులై మహాయుధములైన
పరిఘపట్టసఖడ్గాదిబహుళములఁ గొని, కపిబలంబుల మార్కొనఁగలిగి రంత 5

వానరులుకూడ వృక్షముల్ బండఱాళ్లు, పుష్కలంబుగఁ గొని శరములుగ నవిరు
పోరొనర్చిరి వారితో ఘోరభయద,మయ్యె నంతట సంగ్రామ మచ్చెరువుగ 6

అటులు సూర్యోదయాదిగా నాహవంబు, వనచరాసురమధ్య బీభత్సమయ్యె
గదలఁ బ్రాసల గొడ్డళ్ళ ఖడ్గములను, చెట్టులను ఱాళ్ళ నుభయులుఁ గొట్టుకొనిరి 7

అపుడు రేఁగినపెద్దూళి యటుల నిటుల, వ్యాప్తమై యణంగెను రక్తవాహినులను,
కూలములు గాఁగ స్యందనకుంజరములు, హయములే మత్స్యములు గాఁగ నతిశయముగ 8

భ్రమములుగఁ గేతనంబులు సుమహితములు, దేహములు కనఁబడఁగను దెప్పలట్లు
పాఱె నచ్చట రక్తప్రవాహచయము, వానరులు నస్త్రములఁ దడుపంగఁబడిరి 9

పైకి గ్రిందికి మీఁదికి బహువిధముల, దూఁకుచున్ వానరుల్ మహోద్ధురత శత్రు
కేతనంబులు రథములు చేతములను, గలఁచివైచిరి ధ్వంసంబు గాఁగఁ జొక్క 10

అసురుల లలాటనాసికావిసరములను, కేశకర్ణంబులన్ గడు నాశముగను
దశనములఁ దీక్ష్ణనఖముల దారుణముగఁ, జేసివైచిరి కపులు విజృంభణమున 11

ఒక్కరాక్షసయోధుని బొక్కరుకపు, లొక్కపెట్టుగఁ బైఁబడి యక్కజముగఁ
జంపఁదొడఁగిరి ఫలపుష్పచయముతోడి, వృక్షమును నాశమొనరించుపక్షులట్లు 12

గదల భీకరప్రాసల ఖడ్గములను, బహుపరశ్వధములఁ దాల్చి పర్వతంబు
లట్టులున్న మహాసురుల్ బిట్టు రేఁచి, వానరులఁ బ్రహరించి రమానుషంగ 13

వానరమహాబాహుల్ వారిఁ జిక్కి, దశరథాత్మజు రాముని దగు శరణ్యు
శరణు సొచ్చెను, శ్రీరామచంద్రుఁ డపుడు, మహిత తేజస్వి బలవీర్యమండితుండు 14

కరమునందుఁ గోదండముఁ గయికొని రయ,మసురసైన్యముమధ్యకు నరిగి బిట్టు
శరమహావర్షమంతటఁ గురియఁజేసి, మహితధారాప్రవర్షమ్ము మాదిరిగను 15

అంబుదనికాయమును జొచ్చునర్కునిగతిఁ, జొచ్చె రాక్షససైన్యము శౌర్యవరుఁడు
రామచంద్రుఁడు శరవహ్ని రయమొసంగ, దగ్ధమొనరించె క్షణములో దైత్యసేన. 16

అతినిదాఘమహాసూర్యసంతికమున, కేఁగ ధీతిలు మేఘశ్రీ నాఁగి నట్లు
    శరమహాగ్నిని గుదియు దాశరథిప్రశాల, కరుగ గడగడలాడి రాయసురవరులు 17

మఱియు రాముం డొనర్చు భీకరము లతుల, దారుణంబులు నై కృత్యములు పగ
    రను వఁ గావింప రాక్షసు లమితభీతి,నందుచుండిరి, దైత్యసైన్యంబు నెల్ల 18

త్రోలు టాతఁడు మేఘలఁ ద్రోలినట్లు, రథవినాశనము ద్వంద్వమై రజనికరులను
    గాంచి రసురులు రాముని గానరైరి, వనవినాశనవ తమ్ముఁ గాసికరణ 19

ఛిన్నమై భిన్నమై విశేషించి బాణ,దగ్ధమై భగ్నమై మహాదారుణముగ
    శస్త్రపీడితమై సేన స్తబ్ధమగుట, గాంచి రసురులు రాముని గాంచరైరి 20

రఘుకార్యనిర్వహణవిశిష్టుఁడైన, రాముబాణము లవి శరీరములు సోఁక
    ప్రాణములుతోడు ఊటిఁగిరి రాముఁ గానఁ, జాలరై రసురులు మహాశ్చర్యభంగి 21

స్వభూతేంద్రియార్థతిష్ఠన్ సమస్త, కార్యసంప్రేరకాత్మను గనులచేతఁ
    గాంచఁజాలనిప్రజరీతిఁ గాంచఁజాల,రైరి దైత్యులు రాముఁ ప్రత్యక్షముగను 22

ఇతఁడు చంపు గజ నీక మితఁడె చంపు, మహితరథికులఁ దీక్ష్ణ మహామార్గణములఁ
    గాల్బలంబును హయరాశిఁ గవిసంగఁ, జేయు నితఁడే యటంచు విశేషముగను 23

అసురు లెల్లరు మోహితులై పరస్పరంబు రామసదృశ్యతఁ గరంబు గాంచి
    చంపుకొని రొండొరుల రామశస్త్రమహిమ, నతులగాంధర్వబాణంబు నాతఁ డేయ 24

పావ గాంధర్వబాణప్రభావమునను, నసురు లరసిరి రామసహస్రములను
    సంగరంబున శ్రీరామచంద్రు నపుడె, యొక్కఁడని చూడఁగాంచిరి యుద్ధమందు 25

కాంచనమయంబులై మనోజ్ఞంబులైన, కోటికార్ముకములె మహాఘోరరణము
    నందు నెల్లెడఁ దిరుగుట యపుడు తోఁచె, ననదృశాలాతచక్రంబునటు లొకటిగ 26

రాముఁ డవ్వేళ గానరాక యుండెఁ,, దను వె నాభిగ జ్వాల సత్త్వంబు గాఁగ
    శరములె శిలాకలుగఁ జుట్టుఁ గిరుకువిల్లు, నేమిగను జ్యారవంబుగా ప్రేమవదను 27

అస్త్రతేజప్రాకమం బది రా తపము గను, తనుమహాకాంతి ప్రభగ నుత్తమశరములె
    వారిగా రామచంద్రుఁ డతని మహిత, కాలచక్రముగాఁ జూడఁగా నసురల 28

కాంచి రెల్లరు నాశ్చర్యకలితు లగుచు, వాయువేగమనోవేగవంతము లగు
    రథము లవి యేడుకోట్లు నిర్వదియుఁ దొమ్మి, దైనలక్షలు పదునెన్మిదై నవేలు 29

ఏనుఁగులు పదుమూఁడుకోట్లైనవెనుక, లక్షలొను పత్రెండు తలంపఁ బైని
    వేలు నిర్వది,రాక్షసుల మీలిహాయము, లగును బదికోట్లు లక్షలు నగు నిరువది 30

ఎనిమి నర్వదివేలు నీ పగిదిఁ గూలె రావణబలంబు మొత్త మారయుఁగ నూట
    కలుగుదై దుకోట్లు నెన్పదియు లక్ష, లొక్కడిప సాష్టమాంశలో నుర్విపయిని 31

కాముఁ గొల్వఁ జొచ్చి చనిన విభీషణ వహ్ని, శిఖ లోలిసిమిసి తవిశిఖ యున్న
గామరూపులు రాక్షసుల్ కనిరి మృతిని, మహితలోకోత్తరంబు రామాస్త్రశక్తి 32

హతరథులు హతాశ్వులు విరథితనులును, కీలితులు గతిగర్వులై కేవలమును
మిగిలియున్న జీవచ్ఛవు లగు నసురులు, చనిరి లంకకు మిగుల విషాదమున 33

గజపదాత్యశ్వయుల్ చావఁగాఁ బడి దరి రామవిక్రమమున రణభూమి తోఁచె
క్రుద్ధరుద్రుండు మిక్కిలి ఘోరముగను కేళిసల్పెడు లయవేళ క్షితి యనంగ 34

దేవగంధర్వసిద్ధులు భావితాత్ము,లై పరమర్షులున్ రాము నతిశయముగ
మెచ్చి రానందులై తదమేయకృతిని, సన్నుతించిరి శ్రీరాము సముచితముగ 35

సన్నిధిం గల సుగ్రీవు జాంబవంతు, మఱి విభీషణు ఘను హనుమంతు ద్వివిదు
మైందుఁ గని పల్కె రాముఁ "దమంద మతుల, మస్త్రబలము నాకు శివుని కది యొసంగు" 36

కర మవలీల రాక్షసనికాయముఁ జంపి క్షణంబులోన దా
శరథి మహేంద్రతుల్యుఁగు ప్రశస్తమహాత్ముఁగు రాముఁ డొప్పఁగా
మఱి నుతి సంస్తుతించి రతిమాన్యుని దివ్యమహాస్త్రశస్త్రభృ
దు రఘురాము దేవతలు గాంచి నితాంతముదంబు నందఁగన్ 37

౫౫

కోట్లకొలఁది కుంభంబులు వేలకొలఁది, కోతులు సవర్ణ విరాజమాన
రథములున్ గేతనసమేతరమ్యములును, వేలకొలఁది మహాయోధవీర మిూల్గె 1

బహువిధాయుధహస్తవిభ్రాజమాన, పరయుఁగ సహస్రసంఖ్యాక మత లచిత్ర
కాంచనధ్వజరథములఁ గ్రాలు వేల, కొలఁదిరథికులు, పడె నశ్వకుంజరములు 2

తప్తకాంచనభూషణతతి నెసంగు, రామబాణములన్ రణరంగమందు
కామరూపులు రాక్షసుల్ భీమబలులు, నాశనము గాంచి రొక్కక్షణంబునందె 3

రామభీమవిక్రమమున రావణబల,మటు వినాశము నందుట నరసి వినియు
మహితసంభ్రాంతులై కొద్దిమందిమాత్ర, మింక మిగిలినవా రేఁగి లంక కపుడు 4

ఉన్నవారలతోఁ జెప్ప విన్నయంత రాక్షసు రాక్షసస్త్రీలు రయము శోక
మగ్నలై చేరి రొక్కచోట మగలు సుతులు, బాంధవులు చచ్చుటన్ విని బాధపడుచు 5

పలుకుకొని రొండొరుల్ దుఃఖపరవశలయి, అరయ వృద్ధకరాళయు నంతకాదు
నిర్ణతోదరి వికృతాంగి నెలఁత శూర్పణఖ కటా! యేల కనియెనో నరవరుఁ గుసు. 6

మన్మథునికంటె మిక్కిలి మహితరూప, సంపదకలట్టియత్యంతసత్త్వవంతుఁ
బరమసుకుమారుని నితాంతకరుణ సకల, భూతములయందుఁ గలవానిఁ బురుషవృషభు 7

లోకనింద్యయుఁ జూచిన దోకవచ్చు, నిమె చూచుట కాదు మోహించె నెట్లు!
  మోహమున కెందు నుండ దీమోహలవంబు, ఱితియు మనచుప్పనాతి కామం బగు నటు — 8

సకలగుణహీన యీమె మెంచంగ నతఁడు, సకలగుణవంతుఁ డధికుఁ డోజస్సున నిటి
  దుర్మనము స్వభావములఁ దోయుజవదనుం డ ఁ గీమె యెట్లు కనుంగొని వని! — 9

ఇది మహారాక్షసి యటండొ యినకులశశ, నరవరేణ్యుఁడ కామించునా యని యిటు
  కొల్లవెండ్రుకలే కరమెల్ల పైఁగ, ముడుతలే యొడలెల్ల నీముంగ కకట! — 10

శూర్పణఖ యకార్యమే చేసె నీమె, సర్వలోకవిగర్హితసకలసజ్జ
  నాపహాస్యకృతంబున నవనిఁ దెచ్చి, పెట్టె రాక్షసనాశము వీరవరులు — 11

ఖరుఁగు దూషణుఁ దీర్లఁగాఁ గారణంబు, చుప్పనాతియె యత్యంతఘోరరామ
  వైరమున కీమె హేతువు దారుణమగు, రావణాసురుపగకుఁ గారణ మిదె యగు. — 12

వచ్చినను గాని రావణుసరస సీత, చేరనే చేర దతిబద్ధవీరవైర
  హేతు విమెయే, కోరెను సీతను మును, పావిరాధుఁడు వానిని హతమొనర్చె. — 13

రాముఁ డొక్కఁడె యన్నవార్తయె నిదర్శనంబు రామునమంతశౌర్యంబున కిల,
  అగ్నిశిఖలను బోలినయాతనిశరములు జనస్థానరాక్షసకులజ లీల్గ — 14

కరము పదునాల్గువేల రక్కసులు కాదె, మఱియొకనిదర్శనము రామమహిమ శరయ
  భానుసంకాశసునిశితబాణములను, త్రిశిరఖరదూషణాదు లందఱి మృతి యన — 15

రామమహిమకు మఱి నిదర్శనము కాదె, యోజనంబులమేర బాహువు లెసంగ
  మిగుల రుధిరాశనుండయి మెలఁగుకబంధు, కబంధు నత్యంతరోదనస్వను వధంబు — 16

రామమహిమకు మఱి నిదర్శనము కాదె, మేరుసంకాసుఁడైన యమేయబలుఁగు
  వాలి నొక్కబాణంబునఁ గూలుచుటది, రామమహిమకు మఱి నిదర్శనము కాదె! — 17

  ఋష్యమూకాద్రిపై దీనుఁ డెంతయు నగు, సర్వధర్మమహోత్కంఠిన్వాంతుఁ డర్క
  తనయు సుగ్రీవురాజ్యసంస్థాపనంబు రామమహిమకు మఱి నిదర్శనము కాదె! — 18

వచనధర్మార్థసహితము భవ్యరాక్షసకులహితకరమును విభీషణునివాక్య
  మీ క్రమంబిగ మున్ వినఁడయ్యె రావణుండు మోహాపహతుఁ డై యుండె కరము — 19

విదితమె యున్న విభీషణు విజ్ఞవాక్య, పరమశోభాయమాన మీపురవరంబు
  కాకయుండెడి దిట్లు దుఃఖప్రమగ్న, మవ్వేల శ్మశానతుల్యము నక్కటకట! — 20

కుంభకర్ణుని గూల్చుట ఘోరముగను, రామబల, మతికాయదర్ధర్షణులను
  నింద్రజిత్తును రణమున నీల్గఁ జేసి, యున్నలక్ష్మణుబలము,- యో[illegible] యెఱుఁగఁడు — 21

[illegible] డిప్పటికిఁగూడ రణమునందుఁ, 'జచ్చె నాపుత్త్రుఁడు గతించె సంగరమున
  నాగపాశబద్ధుఁ డీల్గె నానాథుఁ' డనుచు, నేడ్చె రెందఱో యెంతయో యేగిన నట — 22

ఇట్టి యవసరము లింటింట నందు, వినఁబడెను రామసంగ్రామ వివరము నిటు
వేలవేలు రథములు విఱిగి పడియె, చచ్చె వేలకు వేలు గజములు హయములు 23
రాక్షసపదాతు లక్కట లక్షలుగను, నేలఁగూలిరి రామశరాళిఁ గాన
నితఁడు మనపాలి యముఁడో దేవేంద్రుఁడో యెు, రుద్రుఁడో విష్ణువో యీ నరుండు కాఁడు 24
రామరూపమునన్ వచ్చి రణమునందుఁ, జంపుచున్నాఁడు రాక్షసుల క్షణములోన
జీవితనరాశ పెరుగు విశేషముగను, అంతమే లేకయుండె భయంబున కిఁక 25
అలమటించుచు నున్నార మహారథ మిటు, ఇప్పటికికూడ వరగర్వ కొంతయు నయి
రామహస్తభయంబు నారావణుండు, తెలియనే చాలకున్నాఁడు తెలివిలేమి 26
సురలు గంధర్వులున్ పిశాచులు నసురులు, కూడివచ్చినఁగాని శక్తులె రణమున
రాము బారిని బడినయీరావణుఁ బరి, రక్షచేయఁగ నెవరితరంబు కాదు 27
రణము రణమున నుత్పాతగణము తోఁచుఁ, దోఁచుఁ దోఁచించు రాముచేతులను రావ
ణుండు హతుఁడగుట పితామహుండుకూడ, దేవరాక్షసదానవుల్ దివిని భువిని 28
రావణుని జంపలేమి వరంబొసంగె, నరులు తను జంపలేరందు వరము నతఁడు
కోరనే లేదు బ్రహ్మయుఁ గోరనివర, మీయనేలేదు కావున నితని కిపుడు 29
మానుషోపద్రవం బనుమాన మేల, సంభవించెను సర్వరాక్షసులకు నది
యతనికే కా దుపద్రవ మందఱికిని, వఱలి వరగర్వమునను రావణుఁ డసురులు 30
పీడఁ గలిగింప దేవతల్ భీతిని గదుఁ, దగినయట్లు విరించిని దనిపిన నతఁ
"డిది మొదలు వారు మీ రన్న నెదల భయము" నంది వర్తిల్లుదురు చిర "మన్న వారు 31
ఇంద్రు ముందుంచుకొని యంద రేకముగను, జని మహేశ్వరుఁ ద్రిపురనాశకు వృషధ్వ
జుని మహాదేవుఁ జేసి తుష్టుని నుతులను, నతులఁ బ్రార్థించిన నతండు కుతుకమునను 32
పలికె నిట్లు ప్రసన్నుఁడై వారలఁ గని, "సర్వరాక్షసపూర్ణనాశనముకొఱకు
సర్వదేవతావితతిరక్షణముకొఱకు, పుట్టు నొకనారి" యనెనట పుట్టె నామె 33
రాక్షసులపుట్టి మునుఁగంగ రామభార్య, సీతగా, దేవతలు మున్ను చెంది పీడ
క్షుత్తుఁ బుట్టించి పంపి రక్షోజనంబు, నాశనము చేసి రట్టు లీనారి సీత 34
రావణాసురుతోఁ బాటు రాక్షసులను, శీఘ్రమే పూర్తిగాఁగ భక్షింపఁగలదు
దుర్మతియు దుర్వినీతుఁడు దుష్టుఁడైన, రావణునివల్ల దురవస్థ ప్రాప్తమయ్యె 35
ఘోరనాశనశోకాభిఘూర్ణులమగు, మనకు శరణం బొసంగెడిమహితనాథుఁ
డెవ్వఁడును లేఁడు ప్రళయము సృష్టి కరుగు, దేర రక్షింప నెవ్వఁడున్ నేరనట్లు 36
అడవిఁ గార్చిచ్చు వ్యాపించినప్పు డందుఁ, గలకరేణుయూథంబును గావ రక్ష
కుండు కనఁబడనటు రక్షకుండు మనకు, ఈమహాపదవేళ లేఁ డెందు నెవఁడు, 37

మహాతపాలస్త్యుఁడున్ మహామహుఁడు నౌ విభీషణుఁడు దూరదర్శులైన వెనుకనె తన
కెవనివలన భయంబగు నెవనివలన, భయవిముక్తియు నగు వానిఁ బట్టె సుమతి.” 38

అనుకొనుచున్ సమస్తదనుజాంగన లప్పుడు చాఁచి చేతులన్
ముసుఁగి దురంతదుఃఖమున భూరిభయంబున నొండొరుల్ కనుం
గొనుచును గాఁగిలించుకొని గోడున మిక్కిలి గొల్లుమంచు నా
ర్తినిబిడ యేడ్చి రెంతగనొ తీఱనివేదన మాటిమాటికిన్ 39

౯౬

ప్రతిగృహంబున లంకలోఁ బడఁతులకను, రోదనధ్వని కరము విషాదరవము
రావణాసురరాజు కర్ణములఁ బడ్డ, దీర్ఘనిశ్వాసములఁ బుచ్చి దీనతఁ గని 1

కనులుమూసికొవంగని క్షణములోన, భీమదర్శనుఁ డయ్యె వివేకహీనుఁ
డతిభయంకర మత్యంతమైనయట్టి, క్రోధమును గాంచి పటపటకొఱికి పండ్లు 2

పెదవు లదరఁగ లయవహ్నివిధము గాంచి, రాక్షసులకైన నయ్యె దుర్దర్శనుండు
సన్నిధిం గలరాక్షసచయముఁ గాంచి, భయముచేతి నవ్యక్తమౌ పలుకుల నసె 3

నేత్రవహ్నిని సర్వము నిర్దహించు, వానివలె మహోదరుమహాపార్శ్వ మఱియు
నావిరూపాక్షుఁ గనుచు “సైన్యంబు లెల్ల, అనికి నేఁగఁగ వలయు నాయాజ్ఞ” యనిన 4

వడవడవడంకి భయమున వారలల్లె, శీఘ్రమున సర్వసైన్యమున్ సిద్ధపఱచి
రామహాసురునాజ్ఞ సైన్యంబువారు, ఘోరదర్శను లప్పుడే కోరి జయము 5

స్వస్త్యయనకృత్యముల్ తీర్చి సరగునఁ జన,నని సంసిద్ధులైనయంతనె యతండు
వారి కొనరించి ప్రతిపూజ వెలుసంప్ర,దాయవిధమున వారు ముందటను నిలిచి 6

తమకరంబులు జోడించి దైత్యపతికి జయమె కోరంగ నంత రాక్షసపతియును
క్రోధమూర్ఛితుఁడై నఁ బక్కున నవ్వి, పలికె నిట్లని “లయకాలభానునిగతి 7

మద్ధనుర్ముక్తబాణముల్ మహిమ నేఁగి, రామలక్ష్మణు లిర్వుర రయమె పంపు
యమునిపీటికి శత్రుసంహారమునను, ఖరుఁ బ్రహస్తుని మఱి కుంభకర్ణు సుతుని, 8

ఇంద్రజిత్తును జంపినయీఖలులను, జేయువాఁడఁ బ్రతీకార మీయనువున
ననుపమమదీయశరజలదావృతమయి, కాంతిగోల్పోవుఁగాక యాకాశదిశలు 9

నదులు సాగరములు పంపె నాశరములు, సకలవానరసైన్యమున్ క్షణములోనఁ
జీల్చి చెండాడుదున్,గదు శీఘ్రముగను, రథపవనహతిఁ గార్ముకరమ్యవార్ధి 10

సంతతం బగు శరవీచినిచయమునను, నిఖిలవానరసైన్యమ్ము నీల్గఁజేతు,
పద్మకేసరవర్చసుల్ పద్మకోశ, వక్త్రు లగుప్లవానరవరుల నిపుడె 11

కలఁచినై చెదఁ బద్మముల్ విలసిల్లుచెఱు, వంతఁ జొచ్చి మహాగజ మతిశయముగఁ
గలఁచినై చెడునట్లు మత్సనశరములఁ, గపులను ఖపద్మములఁ గ్రుచ్చఁగా నవి పడ 12
ధరణి సర్వము నిండెడుకరణిఁ బడిన, బాణయుక్తముఖంబులు వసుధ యెల్ల
నాళియుతపద్మములభంగి నలుగడలను వ్యాప్తిగని భూమి శోభిల్లఁ బరుఁ గనుండు 13
కపులు ద్రుమయోధు లనిపేరు గన్నవారు, వారిని బ్రచండయుద్ధబీభత్సుల నొన
రింతు నొక్కశరంబునఁ, బంతమునను, శతముశతముగఁ బంపుదు స్వర్గమునకు 14
'భర్త చచ్చెను' 'చచ్చెను భ్రాత'యనుచుఁ, 'జచ్చె సుతుఁ'డని యేడ్చురాక్షసవనితల
కనులనీరేను తుడిచెద క్షణములోన, వానరసమస్తసైన్యదుర్వ్యధ యొనర్చి 15
మహితమద్బాణనిర్భిద్యమానతనుల, గతమహాచేతనులఁ బ్రాణగణవిహీన
దేహుల నొనర్తుఁ గపుల సందేహమేమి, లేక యిప్పుడె చూడంగ మీకుఁ దగును 16
శరములకు శత్రుకపుల మాంసములు చీల్చి, విందుచేసెద పక్కులు పెద్దగ్రద్ద
లమితతృప్తిని భుజియింప గుములుకట్టి, ధను వొసంగుఁడు రథము సిద్ధంబు చేసి 17
శేషరాక్షసు లెల్లరు శీఘ్రముగను, నా వెనుక రావలయును రణంబునకును"
అన్నయంత మహాపార్శ్వుఁ డనియె నిట్లు, ప్రక్క నున్న బలాధ్యక్షవరుల కంత 18
"మీరు మీరు మీమీబలవారముఁ గొని, రత్తి ణమె రం" డనుచు నాజ్ఞఁ దా నొసంగ
వారు చని యింటియింటికి బ్రతికియున్న, భటులనెల్లరిఁ బిలిచి చెప్పంగ నాజ్ఞ 19
లంకయందున్నయట్టిబలంబు లెల్ల, క్షణములో వచ్చి చేరె, రాక్షసభటవరు
లందఁ జూడ భయంకరు లయి యొసంగి భుజములం గొని యాయుధంబులు వివిధము 20
పలురకములై ననాదముల్ పరగఁ జేసి, నిల్చిరట, పట్టసంబులును వివిధఖడ్గ
శూలగదలు ముసలములు మీలిగదలు, కూటముద్గరములు మహాఘోరములగు 21
గండ్రగొడ్డళ్ళు తీక్ష్ణమౌ కడలుగల్లు, భిండివాలముల్ శాత్రవభీకరములు
బహుశతఘ్నులు పాశములు పరగఁ జేతులందు నడచెను సైన్య మాహవమునకును. 22
సత్వరంబుగ రావణాజ్ఞను గరంబు, సిద్ధమొనరించి యటకుఁ దెచ్చెను రథంబు
వేగవంతము రిపుసైన్యభీకరంబు, అష్టహయయుక్తమున్ బలాధ్యక్షుఁ డంత 23
స్వీయతేజంబుచేత విశేషముగను దీప్యమాన మారథమును దెగువ నెక్కె
రావణుం డెల్లలోకవిద్రావణుండు, బహుళరాక్షసపరివారపరివృతుఁడయి 24
సత్త్వగాంభీర్యయుతుఁడగు రాక్షసవిభుండు, బ్రద్దలొనరింపకో ధరావలయమెల్ల
నన బయల్దేఱె నాతనియాజ్ఞ నల్లి, బయలు దేఱె మహాపార్శ్వభటవిభుండు 25
మఱి మహోదయుఁ డంత నామాదిరిగనె, అనిని దుర్ధర్షణుఁడు విరూపాక్షుఁడు
లమితమరథంబు లెక్కి యుద్ధతి జయధ్వనులనొనర్చుచు నేఁగిరి బలమెసంగ 26

వారు ఎవ్వరు నుండఁగా ధారుణి కదు, బ్రద్దలగునట్లు ఘోరరారవం బెసంగ,
రణమహోన్నతతేజస్వి రావణుండు, రాక్షసావృతుఁడై చన రమ్యముగను 27

ఎత్తిపట్టినధనువుతో నెంతయు నతఁ, డనుపమానకాలాంతకునట్లు తోఁచె
జవము కల్గిన బహుళాశ్వసహితుఁడు రథ,మందున మహారథుండయి యరిగి యరిగి. 28

రామలక్ష్మణు లేయుత్తరంపుదిశకు, గలుగ యచ్చటి కేఁగె రాక్షసవిభుండు
కాంతి దఱిగెను రవి దిశల్ కిడుఁ దమసము, క్రమ్ముకొనఁ బక్షులఱచె నుగ్రధ్వనులను, 29

వడవడవడంగినట్లుండె వసుధ యెల్ల, మేఘములు రక్తవర్షంబు మిగులఁ గురిసెఁ
దడఁబడియె రథాశ్వము లేయునడుగులు కదు, మార్గమధ్యంబునందె అమాంతముగను 30

స్యందనపుకేతనాగ్రంబునందు వ్రాలె, గ్రద్ద లశుభంబుగాఁగ నక్కలును గూసె
రావణాసురు వామనేత్రంబు వామ,భుజము నదరెను ముఖకాంతి పోయెఁ గొంత 31

కంఠరవ మది మాఱె నీగతి ఎవాలుస్మృతి, సూచకంబులు నశుభాదిసూచకములు
తోఁచె దివి నుండి యుల్కలు దుర్భరముగ, భీకరధ్వనితోడఁ బృథ్విం బడియెను 32

గ్రద్ద లఱచెను గాకు లుగ్రముగఁ గూసె, దుర్నిమిత్తము లిన్నిన్ని తోఁచుచున్న
జయసమాకాంక్ష నరిగెను సమరమునకు, మోహి యయి కాలచోదిత మూర్ఖుఁడగుట 33

రాక్షసానీకభీకరరథరవంబు, విన్న కపివీరు లెల్లరు వేగమె రణ
మునకు నుద్యుక్తులైరి కావున రయంబె, వానరాసురయుద్ధంబు భయదమయ్యె 34

కోపమున నొండొరులు పల్కుకొనుచు దూష,ణముల నఱచి పిల్చుకొనుచు వైరమున విజయ
కాంక్షఁ బోర నరించిరి కపులు రక్క,సులు, దశగ్రీవుఁ డవుడు విచ్చలవిడిఁ గదు 35

కాంచనశిలీముఖంబు లుగ్రముగఁ బఱపి, ఘోరయుద్ధంబునందు నకుంఠశక్తిఁ
జూపె వానరవరులపై శూరులను ని,కృత్తశిరసులఁ గొందఱి నెదిరి చేసె 36

చేసెఁ గొందఱిఁ గరము విచ్ఛిన్నహృగులఁ, గొందఱి నొనర్చెఁ జెవులను గోలుపోయి
నట్టివారిని గొందఱి యుసువు లూడ్చెఁ, గొందఱిని బ్రక్కలూడంగఁగొట్టెఁ గడిమి 37

శరములన్ గపులకొందఱి శిరములఁ గదుఁ, దఱిఁగి శకలంబు లొనరించె దశవదనుఁడు
కనులు పోఁగొట్టెఁ గొందఱి కపుల కపుఁడు పరమభీకర మైనయాజవరమందు 38

కోపవివృత్తనేత్రుఁడయి క్రూరదశాననుఁ డేగు నేదికన్
పాపము వానరుల్ రణమునన్ గదు నాశి విల్వలేకయున్
చేఁడిపోవ నొల్లమని శీఘ్రమె దవ్వుగఁ బాఱుచుండఁగా
పాపపురావణాసురుఁడు వారిపయిం బరగించె బాణముల్ 39

సీసము

కృత్తగాత్రులునై దశగ్రీవబాణ, వితతి వానరు లెందఱు పృథ్విని బడి
యసువులం గోలుపోయిరి వసుధ నిండె, వారితో నన్యవానరు లార్తి నాసున. 1

ఉత్స్ఫురితజ్వాలలన్ గ్రక్కుచున్నవహ్ని, నోర్వఁజాలక శలభంబు లొక్కమొగిని
పాఱునట్లు పాఱిపోయిరి బహుదిశలకుఁ, జేయు హాహాక్రోశరవములు శీఘ్రముగను 2

దావదహనార్చుల కొకింత తాళలేక, వనగజవ్రజ మెంతయుఁ బాఱునట్లు
ప్రబలవాయుహతిన్ మేఘపంక్తి నిల్వలేక వాతెఱుంగటు పాఱి రంపు లట 3

రావణుం డిట్లు భీకరరణమునందుఁ, బాఱఁద్రోలుచుఁ గపులను బహువిధములఁ
జనుచు నుండఁగ శ్రీరామసన్నిధికిని, నంతయుం గాంచి సుగ్రీవుఁ డాక్షణమున 4

గుల్మసంరక్షణంబునకున్ సుషేణు, నుంచి తనయంతవీరుఁడై యుండెఁ దలఁచు
శత్రునభిముఖుఁడై చని శౌర్యమునను, నమ్ముతాహావమొనరింప నతిబలుండు. 5

అన్నివైపుల నాతని కిటు నిటు నెటు, వివిధయూథాధిపులు ద్రుమాయుధు లగుచును
గండశిఖరంబులం గొన్ని గొని కరముల, బయలువెడలిరి తత్పరివారముగను 6

అంగబలములు తన్నిటు లనుసరింప, సింహరవము లొనర్చు చశేషశత్రు
భకరంబుగ సుగ్రీవవీరవరుఁడు, కూల్చు చసురులఁ దద్వీరకుంజరులను 7

మారుకొని నేలఁగూల్చెను దారుణముగఁ, బ్రళయసమయభయంకరవాయు వెట్లు
పృథులవృక్షంబులం గూల్చుఁ బెర్మి నట్లు, శైలవర్షంబుఁ గురిసె రాక్షసులపైని 8

కాననంబున బహుపక్షిగణములపయి, మేఘుఁ డెంతయు నలిగి యచేయమైన
ఘనమగు శిలావర్షము పఱపునట్లు, పటుబలంబున సుగ్రీవవానర 9

శైలవర్షంబు పడన రాక్షసులతలలు, వ్రక్కలయ్యెను మిక్కిలి వజ్రధార
గొండలవి పిండిపిండైయి కూలునట్లు, ధరఁబడియె నవ్వి పరగ నా రథ్వను లవి 10

గాంచి యెల్ల విరూపాక్షుఁ డసురుఁడు, ధన్వియై సింహనాదంబుఁ దనరఁజేసి
రథముపయి నుండి సూటిఁ ధర్షుఁ డగుచుఁ, జెప్పుకొనుచును దనపేరు శీఘ్రముగను 11

ఎక్కె యొక్క గజస్కంధ మక్కజముగ, సింహరావ మొనర్చుచుఁ జేరి వాన
రవ్రజము నిలిపెను రాక్షసులును, పాఱిపోవక నిలిచిరి భండనమున 12

కపిమహాసైన్యముఖమునఁ గానరైన, వీరసుగ్రీవు నపుఁడు తీవ్రవిశిఖములను
నిలిపి ధైర్యము నిజసైన్యములకుఁ గొలిపి, పావి వారలదైన్యము బహువిధముల 13

అవిరూపాక్షబాణాభిహతుల నొంది, క్రోధపరవశుఁడై రిపు ఘోరముగను
జంపఁదలఁచి సుగ్రీవుండు శౌర్యమెసఁగ, నొకమహావృక్షముం గొని యుద్ధతుఁడయి 14

మోఁదెను విరూపాక్షుఁడు భూరిగజము, క్రమముగాఁ దుండాగ్రజాలక యొడిసి గజ
మొక్క వింటిదూరంబున కక్కడ నొఱఁగఁ, బడియెను నార్తిదుస్స్వరముతోడ 15

ఆగజంబును డిగి విరూపాక్షుఁ డంత, నార్షభంబగుచర్మంబు నను మెసంగఁ
జేతులన్ దాఁకె సుగ్రీవు శీఘ్రముగ యమ,సదనమున కంప నతఁడును చదునగుశిల 16

మేఘసన్నిభమును గొని మిక్కిలిపగ,వైచె రాక్షసుఁడయిన తద్వైరియు నది
చూచి తప్పించుకొని ప్రక్కకేఁగి తొలఁగి, ఖడ్గమునఁ దాఁకె సుగ్రీవు తనువు నొవర్చె 17

అంత సుగ్రీవుఁ డొకక్షణ మందె మూర్ఛ, నంటనే లేచి సంధించి పిడికిలి రిపు
వక్షమునఁ గొట్టె నట విరూపాక్షుఁ డంత, ఖడ్గమున వీరసుగ్రీవుకవచమునను 18

కొట్ట నయ్యది ముక్కలై క్షోణిఁ బడియెఁ, బడియె సుగ్రీవుఁడున్ నేలపయి క్షణంబు
వెంటనే లేచి తనదగు విక్రమంబు మెఱయఁ బొడిచె విరూపాక్షుఁ గరతలమున 19

అశనిపాతసమాన మహానాతనికర, తిభయంకరహతి నెల్ల తప్పఁజేసి
కొని విరూపాక్షుఁ డంతట వనచరపతి, వక్షమున్ బిడికిటఁ బొడువంగఁ గలిగె 20

దానినెల్ల సుగ్రీవుండు ధైర్యమున స, అత్యుత్కట శత్రులలాటమునను
గట్టిపిడికిటఁ గొట్టె నెబ్బెట్టు కాఁగ, నది మహేంద్రాశనివిధాన నతనిఁ గూల్చె 21

రక్తమును గ్రక్కుకొనుచు సంరక్తసకల, గాత్రుఁడయి ప్రస్రవణగిరిఁ గాఱుజలము
పగిది స్రవియింప రక్తము పలువిధములఁ, దనువునుండి పడెన్ వాఁడు ధరణిపయిని 22

తిరుగుకన్నులఁ గోపంబు తెలుపుమొగము, ఫేనసంయుక్తరుధిరము వెడలుతనువు
నను విరూపాక్షుఁ డత్యంతమును విరూపుఁ డగుటఁ గాంచిరి వానరు లసురు లపుడు 23

దొర్లు చిటునటు తిరుగుడు కరము పడుచు, పరగ రుధిరము కాల్వలై కరుణపుట్ట
నమితబాధను గనుమూల్గునట్టివాని, రిపు విరూపాక్షుఁ గాంచిరి కపులు ప్రీతి 24

వానరరాక్షసప్రబలభాసురసైన్యము లాహవంబునన్
దేని కదే జయంబుగొనఁ దీవ్రముగా నొనరించి యత్నముల్
మానుగఁ దాఁకి పోరు నెడలన్ గనుపట్టె నితాంతవార్నిధుల్
ప్రాణికిఁ బెద్దఘోష యెలఁ బోరుచు వేలను మీఱెనో యనన్ 25

అని సుగ్రీవమహాబలుం డటు విరూపాక్షున్ మహాభీకరున్
మననాశంబు నొనర్పఁగాఁ గనిన రక్షశ్శ్రేణి దుఃఖంబునన్
గని హర్షించుచు వానరప్రకరమున్ గంగాప్రవాహాంబురీ
తిని పొంగారుచు యుద్ధమున్ జలపి రెంతే ఘోరమై యొప్పఁగన్ 26

౯౦

అతిభయంకరమౌ సమరాంగణమునఁ, నొంపుకొనుచుండ నొండొరుల్ సైనికులను
క్రమముగా సైన్యసంఖ్య తగ్గంగఁ బోవంగ, మండువేసవి సరసిని దనుజులు 1
స్వీయబలము వినాశంబు చెందుచుంట, మృతి విరూపాక్షుఁ డందుట మిగుల హెచ్చి
రెండురెట్లయి కోపము మండిపడియె, రాక్షసాధీశదశకంఠరావణుఁడు 2
ఆవలిముఖసైనికహస్తములను, స్వీయబల మది క్రమముగా క్షీణమగుట
నెంచె దైవవిపర్యయమే రణమునఁ, దన కగుట రావణుండు పెద్దయుఁ గనుఁగొని 3
ప్రక్కనె మహోదరుండుంట వాసిగని య, రిందముం డన నిట్లనెఁ గుందుచుఁ గను
"ఓమహావీరవర్య! నా యన్న దిప్పు, డొక్కఁడీవయిని జయాశ నిక్కముగను 4
శత్రుసైన్యము నెల్ల నాశనమొనర్చి, జూపుము పరాక్రమంబు ప్రస్తుతము చూపి
స్వామి ఋణమును దీర్చుకొన్నసమయ మిదియె, లెమ్ము యుద్ధమ్మొనర్పుము ముమ్మరముగ" 5
అన్న రావణుపలుకు విన్నంత నతఁడు, చొచ్చె వానరసైన్యము చూడఁ గడు
ముందువెన్కలు మఱచు దుర్మదముగను, జ్వాలలం గ్రక్కువహ్నిని శలభమట్లు 6
అధిపువాక్యము స్వీయవీర్యంబు త్రోల, ముందుకు మహోదరుండు రిపుబృందముం జొచ్చి
యుద్ధమొనరించె కపులతో నుద్ధతిమెయి, బలపరాక్రమతేజముల్ ప్రథవిల్ల 7
వానరులు మహాబలశౌర్యవంతు లగుచు విపులశిలలను గైకొని వేగముగను
రక్కసులనుక్కడంచిరి యుక్కటముగ, గాంచి దీని మహోదరక్రౌర్యమూర్తి 8
కాంచనవిభూషణాంచితకాండములను, బఱపి వేగమే రణమున వానరచయ
పాశపాదోరువులఁ గొట్టి పాఱవైచె, గుట్టలుగ వానరుల్ భయాక్రోశములను 9
పాఱిపోయిరి కొందఱు బహుదిశలకు, కొందఱేఁగి సుగ్రీవునిముందు ఏడుచు
శరణు చొచ్చిరి కని వారి పరిభవంబు, నురికె సుగ్రీవుఁ డరిపయి నుద్ధతిమెయి 10
మహితపర్వతసమశిలాఖండ మొకఁ డయి, వైచె దానిని వానిపై వచ్చులోన
మీఁదికది త్రుంచె నంత మహోదరుండు, కడు నసంభ్రాంతుఁడై బాణగణము నేసి 11
నిర్భేదదురాసదనిరుపమాన, శిల సహస్రవిధంబులఁ జెక్కుముక్క
లయ్యె నయి నేలఁ బడియె వియత్తునుండి, నేలవ్రాలెడుగృధ్రాళి లీల వడిగ 12
అది కనుంగొని సుగ్రీవుఁ డతిశయముగు, కోపమున నొక్కవృక్షంబు నేపయినది
పెఱికి వైచెను రాక్షసవీరుపైని, వాఁడు శరములఁ జేసె నివారితమును 13
పరిఘమొక్కటి నేలపైఁ బడుటఁ గాంచి, హస్తలాఘవమొప్పార నది గ్రహించి
యంత సుగ్రీవుఁ డద్దాని యగ్రిమునను, జంపె నాతనిరథహయసముదయమును 14

అంతట మహోదరుండును స్యందనంబు, డిగ్గి [illegible] యుగ్గలుండై
కోపమునఁ దాఁకె సుగ్రీవు ఘోరభంగిఁ, [illegible] గదాఘాతఘోరముగ నంత 15

గోవృషంబులరీతి నిర్ఘోషములను, మెఱుపుఁదీఁగలతోఁ గూడ మేఘములనఁ,
గిరగిరం ద్రిప్పి గదను భీరమహోద, రుఁడు సుగ్రీవుపై వైచె వాంఛ మీఱ 16

మీఁదికిన్ వచ్చుగదఁ గని మేదురరవి, కాంతిఁ బోలినకాంతితో ఘనబలుండు
రోషతామ్రాక్షుఁడగుచును భీషణకర, నిహితపరిఘంబు విడిచె దానిన్ మరల్ప 17

రెంటను బరస్పరంబు నుద్దండగతిని, దాఁకి శకలంబులై యవి ధరణిపయిని,
ఇంతలో హేమభూషిత మెంతయు నయి, ఘోరమయి యున్న ముసలంబు గోచరించె, 18

నేలమీఁదను సుగ్రీవుఁ డాలుగునకు, దాని గ్రహియించి రాక్షసుపైని విడిచె
వాఁడు మఱియొక గదఁ గొని వైచె దాని, పయిని రెండును ముక్కలై పడె ధరిత్రి 19

ఆయుధంబులు భగ్నంబు లగుటఁ గాంచి, యిరువురును ముష్టులం గూర్చి దుర మొనర్ప
నమిత తేజోబలంబుల నమలదీప్త, వహ్నులం బోలి యిరువురు బహువిధముల 20

వారలొండొరు లెంతయు దారుణముగఁ, దన్నుకొనుచును లేచుచు ధరణిఁ బడుచుఁ
గొట్టుకొనుచును బలములఁ గోలఁది నొకరి, నొకరు విసరుచు డీకొను చొకని నొకరు 21

ఉభయు లపరాజితులు కాన యుద్ధగముగ, బాహుయుద్ధ మొనర్చి రపారవిజయ
కాంక్షులయి యంతఁ గరము దగ్గఱగిలట్టి, ఖడ్గమును జర్మమును జేతఁ గడు మెలఁకువ 22

గని మహావేగమున మహాక్రూరరాక్ష, సుండగు మహోదరుండు సుద్దండశక్తి
పడిసె సుగ్రీవుపైఁ గపివరుఁడు నంత, కంటె వేగముగాఁ జర్మఖడ్గములను 23

నేలఁ బడియున్న యట్టివానిని గ్రహించి, యమితకోపపరీతాంగుఁ డగుచు నెదిరి
నా మహోదరు నిరువురు భీమయుద్ధ, శస్త్రజలవిశారదుల్ చాలఁ గాన 24

పోరుచున్ పోరుచున్ గడు నేరిమిమెయి, బహుళసవ్యాపసవ్యవిభాసురతను
దిరుగుచున్ దిరుగుచుఁ గడుఁ దీవ్రమైన, విజయకాంక్షను గ్రుద్ధులై పెక్కుగతుల 25

ఉండ ఘోరమహావేగి యుద్ధతుఁగు మ, హోదరుఁడు వీర్యవిశ్లాఘి హుమ్మనుచును
ఖడ్గమును వైచె నరిపైని గడు జవమున, నది తగులొకటి రిపుచర్మమందు దాని 26

తాను విడిపించుకొనుచుఁ దొందర మహోద, రుండు మగ్నుఁడుగా నర్కజుండు చూచి
క్షణములోన శిరస్త్రాణకలితకుండ, లోపహితశక్రుశిరము మిక్కిలియనంగ 27

గరిచేతను ఖండించె ఖండనమ్ముగ గన్న శిరమది పడెవామె ధరాతలమున
సైన్యనాథమహోదరుచావు చూచి, పాఱె రాక్షససైన్యము పలుదెసలకు 28

విజయులక్ష్మి మహానంద విరుఁడగఁ జేసి, కపిసైన్య మెల్లను గుభ మెసఁగ
సింహనాదమొనర్చిరి ప్రేక్షకులు, నాట్యమాడిరి ప్రవిమలానందమునను 29

రాముఁ డానందముఁ బొందఁగా రవసుతుఁ, డెంతయు శోభించె మఱియు రాక్షసులు భీతి
వడి నవ్వైరి భీషణంబున వెదరి చెదరి, పాఱిపోయిరి తమతమవారిఁ గూడి 31

పరమభయంకరం బయినపర్వతముం బడఁగొట్టినట్లు భీ
కరుని మహోదరున్ గెలిచి క్ష్మాస్థలిఁ బచ్చిపగంగఁ జేసి యా
వానరవరుఁ డర్కజుండు ముదమంది వెలింగెను స్వీయకాంతిచే
బరగెడు నప్రధృష్యుఁడయి భాసిలుసూర్యునిభంగి నెంతయున్

సమరముఖంబునన్ జయముఁ జక్కఁగఁ గాంచినవానరేంద్రు న
య్యమరులు యక్షసిద్ధులును నంబరవీధిని భూమి భూతసం
ఘములును సంతసించుచును గాంచి స్తుతింపఁగ వేయినోళ్ల వా
దముఁ గనె నామహాత్ముఁ గను దా నొనరించినశత్రుహానికిన్ 32

౯౮

కని మహోదరు సుగ్రీవఘాతుఁ గా నేలఁ, గూలుపుట మహాబలుండును క్రూరదృష్టిఁ
డైనయసుర మహాపార్శ్వుఁ డాగ్రహించి, క్రోధసంరక్తనయనుఁడై ఘోరములగు 1

బాణముల నేసి యంగదుభయదసైన్య, ములను క్షోభింపఁ జేసెను ఫలచయమును
వృంతములతోడ వాయువు వృక్షచయము, నుండి రాల్చినట్టు లాదండిమగలు 2

వానరులనుండి శిరములు వరుసఁ దెగి ప, డంగఁ జేసె మహాపార్శ్వుఁ డంగదుభట
వర్గములవారి నిశితముల్ బాణములను, కపులభుజములు ఖండించెఁ గడుఁ జెలంగి 3

ఖండితస్కంధభుజపంక్తిఁ గపులు మిగుల, దీనులయి దేహబాధలు తీవ్రము లుగ
విహ్వలవిషాదముల యుద్ధవిముఖు లగుచుఁ, జేష్ట లుడిగి ధరాస్థలిఁ జేరి పడిరి 4

రాక్షసార్దితబలము శరంబు లోధ, యందుటం గని యంగదుఁ డాక్షణంబునఁ
బర్వకాలమహావార్ధిభంగి స్వీయ, బలముచేత విజృంభించి బహువిధముల 5

సూర్యరశ్మిసమప్రభ సుందరమును, నాయసమయంబు భీకర మైనపరిఘ
మొకటి దా నిగ్రహించి పేరుక్కుమిగుల, నామహాపార్శ్వుపై నేసె హతుఁ డగు నని 6

తత్ప్రహారమునన్ గడుఁ దక్కి చేష్ట, లెల్ల సంత మహాపార్శ్వుఁ డిలను బడియె
సూతుతోఁ గూడ నత్యంతసుందరమగు, రథమునుండి, కనుంగొని రయమెసంగ 7

ఋక్షరాజు తేజస్వి యహీనబలుఁడు, మహితనీలాంజనచయోపమానుఁ డమిత
విక్రముఁడు జాంబవంతుండు వివిధ మేఘ, తుల్యసైన్యము స్వీయయోధులను విడిచి 8

చేత గిరిశృంగసన్నిభ మాతతమగు, నొకమహాశిలఁ గైకొని యొక్కవడిని
వచ్చి యారాక్షసుని మహాశ్వములు రథము, ధ్వంసమగునట్లు వైచె సద్గతి వహించి 9

క్షణములోన మహాబలోపేతుఁడైన, యామహాపార్శ్వుఁడు కెరలించి లేచి
యంగదుని నొంచె వివిధమహాస్త్రములను, జాంబవంతుని గని మూఁడుశరము లేసి 10

నొవ్వఁ జేసి గవాక్షుని నొవ్వఁజేసెఁ, జెక్కుశరముల నిది చూచి వీరగుటను
మిగుల శరీపడితులు జాల నోగిలి యెదను, అంగదుఁడు క్రోధమూర్ఛితుఁడయి కరంబు 11

ఘోర మగు నొక్కపరిఘంబుఁ గొనియెఁ జేత, రాక్షసుఁడు దూరమందుంట రయ మెసంగ
సూర్యరశ్మిసమప్రభ సుందరమగు, పరిఘమును రెండుచేతులఁ బట్టి త్రిప్పి 12

సూటిగా వేసె వజ్రాలిపూనుఁ డపుడు, చంపఁగోరి మహాపార్శ్వ సత్వరంబె
యుతనిపై వేగి మదిగును నసురవరుని, ధనువు శరములు నతని హస్తముననుండి 13

డుల్పడఁగ శిరస్త్రాణ మూడిపడఁగఁ జేసె నతివేగమున సుప్రసిద్ధవిక్ర
మంబు మెఱయఁగ నంగదమహితుఁ డంతఁ, జఱచె నతఁ జేతఁ గుండలసంయుతమగు 14

కర్ణమూలమునన్, కోపకలితుఁ డగుచు, ఆమహాపార్శ్వుఁ డంత మహాద్యుతియుతుఁ
డయి మహావేగవంతుఁడు హస్తమునను, గండ్రగొడ్డలి నొకదానిఁ గయికొనియెను 15

తైలధౌతము విపులము శైలసార, మయము దృఢమును నంగఘుపయి వయిచెను
చటులవామాంసఫలకంబు పాయమునను, వేగి నంగదుఁ డద్ది తప్పించుకొనియె 16

దానిఁ దప్పించుకొని వజ్రధారవంటి, పిడికిలి బిగించి త్రిప్పి యవ్వీరవరుఁడు
తండ్రియంతటి విక్రమధైర్యయుతుఁగు, సకలమర్మజ్ఞుఁ డత్యంతసాహసుంకు 17

పొడిచె నంత మహాసురభూరివక్ష, మున మహాశనిపోటును బోలుపోటు,
ఒక్కపోటునఁ బగులుట ముక్కలయ్యె వాఁగుండె ధరంబగా వాఁడు చచ్చి 18

వాఁడు ధరఁ బడినంతనే వానిసేన, పాఱెఁ జెల్లాచెదరు గాఁగఁ బరమకోప
మందె రావణుఁ డది విని యఖిలకపులు, సంతసిలి సింహనాదముల్ సలిపిరి కడు 19

లంక సాట్టాలగోపురాలంకృతమును, పగులఁగొట్టెడునో యనుభంగి భూరి
సింహనాదజయస్వనశ్రేణిఁ గపులు, చేయ వ్యాపించె దిశలఁ బ్రసిద్ధభంగి 20

ఆమహాధ్వని దిశలందు నలముకొనఁగ, దేవతలు దేవపతితోడఁ బావనముగ
హర్షనాదము లొనరించినటులు తోఁచె, నతిశయం బగువిజయంబు నందుకతన 21

అసురులు వానరుల్ కనుట నత్యధికంబగుమోద మీప్రకా
రము విజయధ్వనుల్ సలుప రావణుఁ డంతకు నంత వింతఁ గ్రో
ధము వహియించి వీని విని తత్పరుఁడయ్యెను నేమిదైన యు
ద్ధము నొనరింపఁగాఁ మది మొదల్ కవరాని నితాంతమూర్తిన్ 22

౧౮౦

అతిభయంకరసంగ్రామమం దటులు మ, హోదరుండు మహాపార్శ్వుఁడు గూల్చి బడఁ

దగు విరూపాక్షుఁడు మృతులైనఁగాని, రావణుండు మహాక్రోధమే వహించె 1

"సూతశ్రేష్ఠులు రథ మరిసూదనం బగు సేనకుఁ దర్చెద" నని మఱి వాని కనియె

"స్మృతినిగన్న మహామాత్యబృందమునకు, రుద్ధలంకాపురంబున నుద్ధతిమెయి 2

పాఱఁద్రోలుదు దాశరథుల ఖండనమున, రామలక్ష్మణులన్ గెల్చి భూమిఁ గూల్చి,

జానకీ పుష్పఫలదప్రశస్తమగుచు, ధన్యసుగ్రీవుఁడున్ జాంబవంతుఁడు మఱి 3

కుముదమైందద్వివిదనలసముదయంబు, గంధమాదనుఁ డంగదకపివరుండు

హనుమయు సుషేణుఁ డాదిగ వానరవులును, శాఖ లగుచును శాఖోపశాఖ లగుచు 4

సంచరించెడు రామవృక్షమ్ముఁ గూల్తు, ననుచు రథరవ మిడెఁ బ్రతిధ్వనుల దిశల

నామహారథి రావణుఁ డరిగె వేగ, రాము నెదిరింప ఘోరసంగ్రామమందు 5

రావణమహారథనినాదాంతరవము నిండె, నదనదీగిరికాననవిదితవసుధ

ద్వీపమృగవరావాసహితపృథ్వీప్రపంచ, మతిభయంబున జలనంబు నందె దిగుల 6

దారుణంబును నత్యంతఘోరమైన, తామసాస్త్రంబు సంధించి ధనువునకును

రావణుం డేయఁ గపులపై రయ మది చని, కపిమహాసైన్యముం గాల్చె నపుడు కపులు 7

బ్రహ్మనిర్మితతామసాస్త్రంబు నేమి, చేయఁజాలక పగుగులుతీయ ఘోర

రజము వెలువడె వారు విభ్రాంతులైరి, శతవిఘ్నంబులఁ జావ నుత్సాహ మెల్ల 8

రావణశరోత్తమంబున రాఁ దక్కి, కపులు భగ్నమనస్కులై గతి మెఱుఁగక

పాఱుచుండుటఁ గని రామభద్రుఁ డనికి, సిద్ధమయ్యె మహాశౌర్యసిద్ధుఁ డగుచు 9

పాఱఁద్రోలి వానరసేన ప్రభుత మెఱయు, రావణుఁడు సర్వరాక్షసరాజు కనియె

రాము నపరాజితుని సోదరసముపేతుఁ, గన నుపేంద్రునితోడియింద్రుని గనినటు 10

అంబరంబును దాఁకుచున్నట్టు లున్న, మహితకోదండమును బూని మధురమృగుల

పద్మపత్రవిశాలాక్షభాసురుఁడయి, కాంచి యాజానుబాహువుల్ ఘనబలుఁడయి 11

అగులతేజుఁ డరిందమఖ్యాతుఁ డగుచు, వీరసౌమిత్రితోడను వెలయువాఁడు

రామచంద్రుఁడు కాంచెను రావణు నటఁ, గపుల భంగించి పైఁబడఁ గడఁగువాని, 12

చూచి రావణు శ్రీరామశూరవరుఁడు, కార్ముకముమధ్యమును బట్టి కరనరమున

జ్యానినాదంబు గావించె సరభసమున, సంతసిలి యంత నాథనుష్టంకృతికిని 13

మేదిని సమస్తమున్ గడు భేదిలంగఁ, జేసెడిమహారవం బతిశీఘ్రముగను

బయలు వెడలెను, రావణబాణవితతి, రామవిస్ఫారితధనుస్స్వన రవ మొనర్ప 14

పగిలి గుండెలు ఱెక్కలు వ్రాలఁ బడుచు, నాఱుబొట్లుగ వెరంకి ధాటి నయి
 రామలక్ష్మణశుభపథప్రవృత్తుఁడైన రావణుం గనుఁగొనఁ బోవుచుండు 15

వారు శశిసూర్యులవిధాన భాసిలంగ, ప్రథమయుద్ధంబుఁ దా నొనర్పంగఁ గోరి
 లక్ష్మణుం డగ్నిశిఖలఁ బోలంగఁ గనిన, బాణములు నేసె రావణుపై రయంబు 16

రావణుండును లక్ష్మణుబాణమునకు, బాణమేసి యాకాశము వైపు త్రిప్పి
 వానినెల్లను మార్చెంచెఁ బ్రిగ్గిరభంగి మఱియు రావణుఁ డేయ లక్ష్మణునకు శరము 17

శరమునఁ మరల్చి వతేఁగు ద్విశరములేయఁ, ద్విశిరముల రావణుఁడు వానిఁ దిరుగఁగొట్టు
 వతేఁగు దశశరముల నేయ నితఁడును దశి, శరముల మరల్చు వానిని సత్వరంబు 18

వానిలాఘవ మీరీతిఁ బ్రకట మవి, ఏశ సౌమిత్రి రాక్షసవిభుఁను శైల
 భంగి నిశ్చలుఁడై యున్న భానునలుఁడు, రాముతోడఁ గావింపంగ రణము చనియె 19

రయము సమితింజయుండైన రావణుండు క్రోధసంరక్తలోచనక్రూరత కినఁ
 బహు మహాబాణవర్షంబుఁ బఱపె వేగ, రామచంద్రునిపైని గర్కశము గాఁగ 20

రావణధనుశ్చ్యుతంబులై రయమెసంగ, మహితశరధార లరుదేర మఱునిమిషమె
 తనశరౌఘం బను డి శాంతంబులైన భల్లములఁ దీసి వైచి రావణశరముల 21

ముక్కముక్కలొనర్చె రాముని శరములు, శుద్ధములు దీప్యమానములు ఘోరములును
 మఱియు నాశీవిషం బలమారిరి పయి, సర్వతానణబాణనాశన మొనర్చె 22

రాఘవునిమీఁద నంతట రావణుండు, రావణునిమీఁద నట్టులే రాఘవుండు
 బహుళతీవ్రమహాశరవర్షమును ప, రస్పరంబు కురియఁజేయ రణమొసంగ 23

ఉభయు లపరాజితులు కాన నొండొరులకు రంగు గొండొరులు నిలిపి రమ్యచిత్ర
 సవ్యదక్షిణమండల సంచరణము, చేయు చెంతయుఁ గోరిరి గాయపడక 24

అని యముమాంతక రణసామ్యమంది రౌద్ర, సాయకంబులతో నిండ సకలభూత
 గణము లెంగియు భయమందెఁ గర మెసంగె రామరావణయుద్ధము భీమమగుచు 25

మెఱపుఁదీఁగలతో నిండు మేఘచయము, క్రమ్ముకొన్న యాకాశంబుకరణి నొప్పె
 రామరావణకోదండవిముక్త, బాణజాలసమావృతఖండనంబు 26

శరవితానమునన్ మధ్య సంకులుగ నవి గవాక్షము లట్లు గృహంబులకును
 దోఁచె,సూర్యాస్తమయమైనతోడనె బహు, మేఘములు లేచి వర్షంబు మిగులఁ గురియ 27

అంధకారబంగుర మెల్ల యానటులను తీక్ష్ణములు వేగవంతముల్ దివ్యములును
 గృధ్రపత్రతతి త్రిపంకీర్ణములును, శరముల శరాంధకారంబు సంజనించె 28

ఇట్టి రావణు లన్యోన్యరణజయంబుఁ, గాంక్షచేసి యచింత్య రాగితిని మఱియు
 నుపమాన మనాసాద్య రాఘవిధమునఁ, మాములయుగ ఘోరఁ బోరును దుమములమెయి 29

వృత్రవాసవరణమట్లు భీమమయ్యె, నుభయులు మహాబలాన్వితు లుభయులు నుభయ
దాస్త్రశస్త్రవిశారదు లగుటఁ బోరు, దాని కీడె నాటిసైనదై తనరె నంత 30

ఉభయు లెచ్చట నెచ్చట నుండిరో యట, పెరమహావీచికలు లేచె సంక్షుభితమగ
సాగరంబున వాయుభీషణహతులను, భీకరతరంగపంక్తులు వెల్వడఁగ 31

రావణుం డంత లోకవిద్రావణుండు, రమ్యసంప్రయుక్త నారాచమాల
రామచంద్రులలాటవరమ్ముఁ గప్పె, నంతట నూరుకుంటక యసురవిభుఁడు 32

రౌద్రిచాపప్రయుక్తనారాచమాల, నరమనీలోత్పలనవప్రభం దనరఁగ
శిరమున ధరించి యించుక చెందఁడయ్యె, వ్యథను శ్రీరామచంద్రుఁ డాఖండవమున 33

వహ్నిరౌద్రాస్త్రముం దీసి మంత్రజపము, చేసి వింటను సంధించి శీఘ్రముగను
క్రోధసంయుతుఁడై రఘుకుంజరుండు, పెక్కుబాణము లవి కాఁగ నుక్కుమిగిలి 34

వైచె రావణుపై నవి వరుస నేఁగి, యంబుదసమానతత్కవచంబు నూడ్చి
నంతెకాని యవధ్యుఁడౌనాతని కిసు, మంతవంతను గల్పింపవయ్యె నంత 35

మరల రాముఁడు కని రథమాఁగకుండఁగ, రావణులలాటముల భీకరంబులైన
యస్త్రములఁ గొట్టె నాటుపలాస్త్రవిదుఁడు, నవియు వ్యర్థంబులై రావణాసురునెడ, 36

పంచశీర్షోరగంబులఁగిది మిగులఁ, జొచ్చెఁ బృథ్విని, రావణఘోరదైత్యుఁ
డాగ్రహంబున నాసుర మనెడి ఘోర, శరవరంబును సంధించి సత్వరంబె 37

వైచె రామునిపై దానివలనఁ బుట్టె, వ్యాఘ్రసింహాదిజంతువుల్ బహుళకాక
కంకములు శ్యేనగృధ్రముల్ కడుభయంక, రంబు లీహామృగంబులు జంబుకములు 38

ఖరవరాహంబులును సర్పగములు శ్వాన, కుక్కుటంబులు నిట్టివి కోటి క్రూర
జంతువులు తాల్చు మొగముల శరవితతులు, వాని నన్నిటి రామునిపైని విడుప 39

పరమమాయావి రావణాసురుఁడు వేగ, నవి కడుంగడుఁ దనపైకి నరుగుదెంచ
సమయమున రామచంద్రుండు సరగునఁగాని, విశ్రుతాగ్నేయబాణమున్ వేడ్కఁ జేసె 40

పావకోపముఁడౌ రామభద్రుఁ డిట్లు, భీకరాగ్నేయబాణంబు విడిచినంత
దానినుండి జనించె నత్యధికముగను అగ్నిముఖసూర్యవక్త్రచంద్రాననముల 41

అర్ధచంద్రాననంబుల నట్టులె గ్రహ, తారకాముఖముల ననంతమ్ములైన
ఉల్కాలముఖంబులన్ గను నుద్ధతములు, ధూమకేతుముఖంబులఁ దోడుతోడ 42

మెఱుఁగుఁదీఁగెలమొగము లమేయముఁ గని, బాణములు పెక్కు లవి చని బహుళరావ
ణాస్త్రములు శకలంబులైనంత వానిఁ గల్పుకొనియెను దమలో నవల్పముగను 43

ఘోరరావణశరములు కుప్పగూలి, నంత రామశరంబులయొందె యవియు
విలయమందంగఁ గని కపివీరసైన్య, మద్భుతమైనయానందంబు నందె నంత 44

కవచములఁ గనిరి ప్రీతి, ముఖ్యగా సుగ్రీవ ముఖ్యులు మహిలవాము
రి యానంది మతుల్కతఁ జూపి స్తోత్రములఁ గన్ని రతిని వర్ణమాగను 45
పరిస్ఫుత మరాతిభయంకరతివ్ర బాణమున్
రైన రాముఁడిటు పొల్పగ వ్యక్తమొనర్చి యాత్మకా
ంగుపట్టునను నెంతయు సంతసమందె వాసరుల్
మరంద్రు గరుఁ బ్రస్తుతిచేసిరి సంతసంబునన్ 46

౧౨౧

స్త్రీడు రావణరాక్షసుండు, పొంది ద్విగుణీకృతము కోపమునను దీసె
హాతరౌద్రనామకమార్గణమ్ము పరమభయదము రామునిపైఁ బఱపఁ
శాణ మాధారముగను, శూలగులు పెక్కుముద్గరసోమములును
ముసలంబు లెన్నియో కార్ముకములు, కూటపాశము లశనులు ఘోరములయి, 2
లయి తోఁచె ఎయుఁ వెడలె, నివ్వియును రాము మార్గణ నన్ని యా
రుతముల భంగిఁ గజవమున, నంతటన్ రామచంద్రుండు సంతతంబు 3
విమలహోన సత్తముండు, శ్రీమహితుఁడాట కాంతిసుశ్రీ నెసంగు
గంధర్వనామక బాణముఁ గొని విడిచె రావణురౌద్రాస్త్రవీథిని వెస 4
ప నిద్ది సత్వరము యుణఁగె, రావణాస్త్రము, క్రోధతామ్రనేత్రుఁడగుచు
ం జేసె సౌరాస్త్రవరము వంత, ద్యుతిమయంబులు చక్రముల్ తోఁచెఁ బెక్కు 5
స్సునుండి నిర్గతము లగుచు, నవ్వి వ్యాపించె దిశలందు నంబరమునఁ
గార్యగ్రహాంబులచందమునను, జంద్రసూర్యగ్రహాంబులు తుమఁ బడునటు 6
సి వివిధశరంబులఁ గడు, వాని నన్నిటి ఖండించివైచె నేర్మి
సేనాముఖంబున నచ్చెలుఁడయి, సౌరబాణము వ్యర్థమై చనినఁ జూచి 7
సె రామమర్మములఁ గొట్టఁ, బదిశరంబులు, అవి తనపైఁ బడినను
నేత మహాతేజుఁ డారఘువరుఁ, డించుకంతయుఁ దాఁ జలియింపఁ డయ్యె 8
రాముఁ డంతటఁ గ్రూరరావణాసురుశరీర మెల్ల బాణాళి నింపె,
లక్ష్మణుండు క్రోధాత్ముఁడగుచు, బలయుతుఁడు తాన బాణసప్తకము నేసి 9
రథముపై రాజలెడిమనుష్యశీర్ష ధ్వజమ్మును నొగులఁజేసి
బాణమ్ము నేసి మహోద్ధురతను, సారథిశిరంబు కుండలసంయుతంబు 10
నర్చె మఱియు నఖండబాణ, పంచకము నేసి గజకరభంగి నున్న
ధనుష్ఖండించె రణములందు మింగలనపరాజితుండు సౌమిత్రి కవలి 11

నీలమేఘనిభంబులు నిరుపమములు, పర్వతోపమములు రథాశ్వములఁ గ్రొత్త
మీఁది కుతికిఁ గదంగొన మేదురముగ, నావిభీషణుఁ డాదెబ్బ కవి మృతి గన 12

రావణుండు మహారోష భావితమున, నశ్వరహితుఁడు గాఁగ రయంబు మీఱ
రథమునుండి ధరిత్రిఁ, రణమునఁ దన, కల్గు హాని యొనర్చిన యనుజుఁ గని 13

తీవ్ర కోపముతోఁ జూచి దివ్యశక్తి, యుసుఁగు దివ్వెనివిధాన నొప్పుమీఱు
నొకమహాశక్తి నతని నుగ్రడంపఁ, బంక్తిముఖుఁ డేసెను బ్రబల ఎవంతుఁ డంత 14

ఆమహాశక్తి పైఁబడ నంతలోన, దాని ఖండించివైచె సుద్ధతిని మీఱఁడు
బాణముల నేల లక్ష్మణప్రధితవీరుఁ, డపుడు వానరజయరావ మతిశయించ 15

ఆమహాశక్తి సుందరం బైనస్వర్ణమాలల నెసంగుచున్ త్రిథామహితబాణ
ఖండితంబయి కాంతులఁ గ్రక్కుచు ధరఁ, బడియెను మహోల్క లిలపయిఁ బడినయట్లు 16

అంత నన్యమహాశక్తి యముని కైనఁ, గడుదురాసద మైనది కరమునఁ గొని
స్వీయతేజముచే నది చెలఁగి వెలుఁగ, రావణుండు దేవేంద్రువజ్రంబురీతి 17

బలయుతదురాసదంబు సుజ్వలనయుతము, నైన దీని పొదవుఁ బతిమాన్ప వాంఛచేయు
నంతలోఁ బ్రాణసంశయ మగుసమయము, తన కని విభీషణుం గాంచుతరుణమందు 18

లక్ష్మణుం డప్పుడు ధైర్యలక్షణుండు శక్తిహస్తుఁడు నైనరాక్షసపతిపయిఁ
గురియఁ జేసెను శరచయకుంభవృష్టి, దానితో నాటకట్టెను దనుజపతికి 19

లక్ష్మణ మహాత్మ బాణవిలక్షణుండగు, రావణునకు తిమ్మదరికిని బోవలేక
వేగ విముఖీకృతనితాంతవిక్రముఁడయి, పలికె లక్ష్మణుతోడ నీవగిది నంత 20

“కనుబలశ్లాఘి వగునీవు వడి విభీషణుని విమోచనము గావించి తవరినావు
దీన నీవయి వచ్చితను నేను నీదు, హృదయమును జీల్చివైచు నిదే రయంబు 21

లక్ష్మణా! చూడు లోహితలక్షణములు, కలది నాశక్తి మద్బాహుఘనపరిఘుల
నుండి యిపుడె విముక్తమై గిందుమిగిలి, వచ్చి నీప్రాణములు తీసివచ్చుఁ దిరిగి ” 22

అనుచు రావణుఁ డత్యంత మాగ్రహంబు, తోడ నెనిమిదిగంటలతోడ నొప్పి
యతులనిస్వన మొనరించునదియును నయి, మయమహామాయ నిర్మితమయినయదియు 23

అత్యమోఘము మిక్కిలి యరివిఘాతు, కంబు వగుదాని మిగులఁ దేజంబుచేత
వెలుఁగుదానిని లక్ష్మణవీరుపయిని, వైచె నదియు మహారవ మాచరించి 24

భీమవేగంబుతోడ నుద్ధామశక్తి, భీకరాశనిసమమయి వెడలివచ్చి
సంగరాంగణమందు లక్ష్మణునిఁ దాఁకఁ, బోవువేళం గనుచు రఘుపుంగవుండు 25

“స్వస్తియగుఁగాక! మహితలక్ష్మణుని కెపుడు, నీని హానకోద్యమం బవ్యర్థీకృతంబు
మోఘమగుఁగాక!”యని మనమ్మునఁ దలంచె, నంత రావణనిర్ముక్త మైనశక్తి 26

వచ్చి నిర్భయుండై శూరవరుండు నగుచు, నిల్చియున్న లక్ష్మణునెదుట నిలిచి మునిఁగె
లక్ష్మణుమహోరమునను విలక్షణముగ, నురగరాజజిహ్వం బోలి యడిగెను బ 27
దిప్యమౌ నమహాశక్తిఁ దెగువ వచ్చి, హృదయమునం జొచ్చి భేదింప నిలపయిఁ బడె
లక్ష్మణుండు మూర్ఛ నతనివిలక్షణమగు స్థితిఁ గనుంగొని రాముండు చెందెఁ గుందు 28
అరయఁ దాను మహాతేజుఁ డయ్యు రాముఁ, డతిశయభ్రాతృసుస్నేహుఁ డగుటకతన
మిక్కిలి విషణ్ణహృదయుఁడై గ్రక్కున నిది, "సమయ మేమాత్రి కాదు విషాదమునకు 29
అనుకొనుచు బాష్పపర్యాకులాక్షుఁడయ్యు, అయ్యె సంరబ్ధతరుఁడు యుగాంతసమయ
పావకనిభంగి నంత రావణు వధింపఁ, దాములయుద్ధ మొనర్చె ధైర్యమున బలిమి 30
మహితరణరంగమున శక్తిమహిమవలనఁ బడినలక్ష్మణుఁ డంతట బహుళరక్త
సిక్తగాత్రుండు పన్నగశ్రేష్ఠసహిత, పర్వతము భంగి నుండెను వసుధపైని 31
అచటఁ జేరినకపివరు లందఱు శర, లాఘవంబున రావణామోఘవీరుఁ
డేసి బాణములన్ ద్రోల నిటు నటు కడు, మహితశక్తికి వారేమి మాఱుసేత 32
చేయఁజాలక యుండిరి శీఘ్ర మదియు, లక్ష్మణుని మూర్ఛపుచ్చి బలంబున ధరఁ
జొచ్చునైనను శ్రీరామశూరవరుఁడు, దాని నూడంగఁ బెఱికి హస్తమున రయము 33
విఱిచివైచెను రాముండు విఱుచుచుండ, రావణుండును నిశితశరవ్రజంబు
చేతఁ గొట్టెను రామవిఖ్యాతదేహ, మెల్ల మర్మఘాతుక బాణబృందమునను 34
సరకుగొనక కేమియున్ రామచంద్రుఁ డపుడు, కౌఁగిటం జేర్చి మహితలక్ష్మణశరీర
మచట నున్న సుగ్రీవుని హనుమను గని, పలికె నిట్లని శ్రీరామభద్రుఁ డంత 35
"వానరోత్తములార! మద్భ్రాత చుట్టు, చేరి యుండుఁడు రక్షణచేయుచుఁ గడు
చిరమునుండియు నేఁ బ్రతీక్షించుచున్న, వరపరాక్రమకాలంబు వచ్చె నేఁడు 36
పాపనిశ్చయ పాపాత్మ పాపకార్యు, నీదశగ్రీవు నీక వధియింపవలయు
మండువేసవిపిపాసిత మహితమేఘు, దర్శనార్థము వేచు చాతకముభంగి 37
నేను జిరకాలమునుండి యీనికొఱకె, వేచియున్నాను, నాకు లభించె నిపుడు
వీరవిక్రమకాలంబు విధివశమున, నీముహూర్తముకోసమె యెదురుచూతు 38
పలుకుచున్నాను సత్యంబు నలరి వినుఁడు, జగ మరావణమై తీరనగును గాక
అగు నరామము వేఱుగా నగుట కల్ల, ఇరువురనుగూడ నుండుట యిఁక జరుగదు 39
రాజ్యనాశము మఱియు ఘోరంబునైన, వననివాసము దండకావనగమనము
మహితసీతాసతీపరామర్శము నహహ, రాక్షససమాగమము సమరంబుసేత 40
ఘోరదుఃఖము లెన్నియో కూడి యిట్లు, పడఁబడితి నిప్పుడో మహాబాధ వచ్చె
నిరయసమ మిది రావణునిన్ వధించి, సమరమున వీడివైతును సంగరంబు 41

ఎవనికోసమై కపిసైన్య మిందుఁ దెచ్చి, గాంచి సుగ్రీవునిన్ సఖునిఁ జేసి
వాలి మథియించి సాగరబంధనంబు, చేసి సేతువుపై నిటఁ జేరినాఁడొ 42

ఆమహాపాపి రావణుఁ డక్షయుగము, ముందు పడె నాదుకన్నులయందు నడిన
పాపి బ్రదుకంగ లేఁ డింక వాఁడు చచ్చుఁ, దీవ్రసర్పదృష్టిని జీవి తెగిపడునటు 43

జీవముల కోడ నుండఁడు రావణుఁ డిఁక, వినుఁడు దుర్ధర్ష వానరవీరులార!
పర్వతాగ్రంబులందున భద్రముగను, గూరుచుండి కనుంగొనుఁ డీ రణంబు 44

అప్రతిమరామరావణాహవము దీనిఁ, ద్రిభువనంబులఁ గలసర్వదేవతలును
మఱియు గంధర్వులున్ మహామహులు ఋషులు, సిద్ధచారణు లెల్లరుఁ జేరి ప్రతి 45

రాము రామత్వ మెంత విరాజితంబొ, కానఁగం గురుగాపుత! కన్నులార
ఇపుడు నేనొనరించెడికృత్యముఁ గని, ఈచరాచరలోకులు నీసురలును 46

చెప్పుకొనుచుండ్రుగాపుత! గొప్పగఁ గడు, పృథ్వి గలయంతకాలము విశదముగను
రామరావణసహితసంగ్రామ మెందుఁ, జూడనేలేదు మహినింకఁ జూడ మనుచు 47

౧౦౨

రుధిరసంయుతుఁ డగుచు ధారుణిపయిఁ బడి యున్నలక్ష్మణుఁ గనుఁగొనుచుఁ గన్నుఁగవను
తుములయుద్ధమువన్ దురాత్మునిపయి శర, వర్షము లేయుచునే రఘువరుఁడు గాంచి 1

పలికెను సుషేణుతో నిట్లు ప్రస్ఫుటముగ, 'తమ్ముఁ డిట్లు రావణునిబలమ్ముకతన
క్షితిపయిం బడి సర్పంబుగతిఁ జలింప, శోకసంవృద్ధి యగుచుండె నాకుఁ గనఁగ 2

ప్రాణములకంటె నిష్టుఁ డీభ్రాత నాకు, నాతఁ డిటులుండ మిగులరక్తార్తుఁ డగుచు
మనసు మనసున లేమి నేమాడఁగ నేను, యుద్ధ మొనరింప నోపుదునే శౌర్యమున 3

సమరసంశ్లాఘ్యుఁడున్ శుభాస్పదగుణుండు, లక్ష్మణుఁడు మరణింప నేలా యిఁక బ్రతు
కేమి సుఖము లోకమ్మున నింకఁ గందు! సిగ్గుచేటు మద్వీర్యవిశిష్టత కిది 4

కరమునుండి జాఱుచు నుండె వరధనుస్సు, సారహీనముగాఁ దోఁచు శరచయంబు
కనులు బాష్పమయమ్ములై కనవు దృష్టి, స్వప్నయానమనుష్యునిచరణములటు 5

తడఁబడుచునుండె నడుగులు తనువు వణఁకె, తీవ్రమగుచుండెఁ జింత యెంతేని నాకుఁ
గలుగుచుండె ముమూర్ష నిక్కముగఁ గరము' రావణదురాత్ముచేతిఘోరరణమునందు 6

కూలిపోవుట లక్ష్మణకుంజరంబు, నాకు మర్మస్థలంబుల సునిశితశర
వితతి దుఃఖార్తుఁడై కడు విడుచుచుండె వేఁడినిట్టూర్పుగము లతిప్రియుఁ డనుజుఁడు." 7

తనబహిఃప్రాణ మైనసోదరుండు పడుటఁ, జూచి పరమవిషాదవశుండు రాముఁ
డగుచు ధ్యాన మన్యము లేక యతిశయముగ, నాకులేంద్రియుఁడై సుఖమొందఁ జొచ్చె 8

'ఇఁ ఋతోడను నాకుఁ గార్యంబు లేదు, ప్రాణములతోడఁ బనిలేదు పడఁతిసీత
గోడకూడదను నంతియే తోఁచునీడ, తమ్ముఁ డీల రణపాంసుల ధరణి బడుట ,

రాజ్య మింకేల? ఏలొకో ప్రాణములును? యుద్ధమొనరించి సాధింపనోపు టేది?
ఈవిధంబుగ రణమున నీధరిత్రి, ప్రియసహోదరుఁ డుండఁగ వేయునేల? 10

దేశదేశంబులం దెల్లఁ దీవఁబోఁణు, లగు కళత్రములన్ బొందఁగను మఱియు
దేశదేశములందు నెందేని బహుళ, బంధుజనములఁ గాంచంగవచ్చుఁ గాని 11

ఏప్రదేశంబునందును నెంతగ వెద, కిన సహోదరు భ్రాతను ననుపమాన
లక్ష్మణసమాను మహనీయులక్షణుఁ గనఁ, గర మనాథ్య" మటంచు దుఃఖంబు గాంచె 12

శోకవిహ్వలితాంగుఁడై చూచువారి, కెల్లరికి జాలిపుట్టఁగా నెంతయు వడి
నిశ్వసించుచు మఱిమఱి నీరసించు, రామునిం గని మిగుల సూఱట కలుగఁగ 13

పలికె నిట్లు సుషేణుండు ప్రస్ఫుటముగ, 'లక్ష్మివర్ధనుఁడైన యీలక్ష్మణుండు
మృతుఁడు కాలేదు మొగము వికృతము కాదు, కాంతి చెడలేదు మఱియు లక్ష్మణముఖంబు 14

సుప్రసన్నము మఱియును సుప్రభంబు పద్మరక్తతలంబులు బాహువులును
లోచనములు ప్రసన్నముల్ లోకమందు, మృతిగనినవార లుండ రీరీతి నెందు 15

ఎవరు దీర్ఘాయువంబున నెసఁగఁగంద్రో, వారలముఖంబె యీరీతి వఱలుచుండు
నెంతమాత్రము ప్రేతత్వ మీతఁ డంద, లేదు సుషేణుఁ డితఁడునూ వెదమేల! 16

భూతలప్రస్తగాత్రుఁడై భూరినిద్ర, మునిఁగియున్నట్లు కనఁబడుఁ గనుము శ్వాస
కలదు కొట్టుకొను నవె గుండెలు కనుఁగొను," మని వచించి రామునితోడ నాతఁ డంబె 17

ఘనమహాసామంతు హనుమంతుఁ గనుచు 'సౌమ్య, శీఘ్రముగ నేఁగి యోషధిశ్రేష్ఠనిలయ
మోషధిగిరీంద్రమున కేఁగి యొప్పుగ మును, జాంబవంతుండు చెప్పినచారుగిరికి 18

దానదక్షిణశిఖరానఁ దనరు నోష, ధులు కడుఁగడు వానిలోఁ గలవు కనఁగఁ
జెంగు విశల్యకరణి నా విశ్రుతము వి, శల్యకరణమ్మనన్ శుభాస్పద మగుగతి 19

చెలువగు సవర్ణకరణి సంజీవని మఱి, మహితసంధానకరణి యన్ మంచియోష
ధులు రయంబునఁ గొనిరమ్ము తోలఁకు వాని, చేత లక్ష్మణుమూర్ఛను శీఘ్రముగను" 20

అనినవెంటనే హనుమంతుఁ డరిగి కాంచి, ఉత్తమౌషధిగిరి కందు నొప్పుచున్న
యోషధులలోనఁ దలఁప నేయోషధి యగు, నాసుషేణుఁడు తెమ్మన్న దరయలేక 21

మంచిబుద్ధి యొక్కటి పుట్టె నంచితముగ, మారుతికి వెంటనే కడుమహితగిరిని
ఖరిమ నం దన్ని యోషధుల్ కలవుకావ, దీనినే కొనిపోయిన నౌను మేలు, 22

ఎయ్యది విశల్యకరణియో యెఱుఁగ కేను, దీనిఁ గొనిపోవకుండిన నౌను గాల
యాపనము దానితో నేమియౌనొ లక్ష్మ, ణునకు"నని యెంచి హనుమంతుఁ డనునఁ డపుడు 23

పర్వతశ్రేష్ఠమును నెక్కి బాహుయుగము, తోడ గిరిశిఖరంబు నెంతో బలమున
నూఁపి ముమ్మారు దనిఁ దానూడఁబెఱికి, ఫుల్లనానాతరుగణసంపూర్ణముగను 24

ఎత్తి కరముల నింటిక నిగసి తాను, తోయపూర్ణజీమూతంబుతో సముఁడయి
రయమునం గొని వచ్చి శ్రీరాముకడకుఁ, గపులమధ్యమునం బెట్టి కగుఁ జతురత 25

ఒక్కనిముసము విశ్రాంతి నొంది పలికె, నాసుషేణునితోఁ జూపి యద్రిశిఖరి
"నీవు చెప్పినయోషధిన్ నే వివరము, గానెఱుంగమిఁ దెచ్చితి ఘనశిఖరమె" 26

అన్నహనుమంతు శ్లాఘించి యాసుషేణుఁ, డెక్కి గిరిశిఖరమ్మును గ్రక్కునఁ గని
కావలయు నోషధిం దీసెఁ గడుజవమున, రణమునం దున్న వానరరాక్షసులును 27

అతిసుదుష్కరకార్య మీహనుమ యెట్లు, చేసినాఁడో యటంచు నచ్చెరువడి కగుఁ
దలఁప సురలకు నిది యసాధ్యంబె యనిరి, అంతట సుషేణు డోషధి నలర నలిపి. 28

దానిపసరును లక్ష్మణధైర్యశాలి, నాసికారంధ్రమునఁ బిండినన్ క్షణమున
దానివాసన తగిలినంతనె విశల్యుఁ, డగుచు విరుజుఁడునై లేచె నవనినుండి 29

అప్పు డానందమునఁ గపు లందఱు సుషేణుఁ బూజించి రంతట నున్ శ్రేష్ఠవైద్యుఁ
(డంచు నాతనియాజ్ఞ నాయద్రి శిఖర, మును యథాస్థానమున నుంచి హనుమ వచ్చె) 30

"ఏఁడి యేఁడి లక్ష్మణు డంచు నెంతయేని, బాష్పపర్యాకులేక్షణవదనుఁ డగుచుఁ
దమ్ము లక్ష్మణు నాలింగన మ్మొనర్చి, కొని రఘూత్తముఁ డానందమున వనె నిటు 31

"శూరలక్ష్మణ! కనులారఁ జూడఁగంటిఁ, బ్రతికి వచ్చితి వన్నిట సంతసంబు
నీవు లేనియాజానకి నీవు లేని, యసువులు జయంబు నన్నియు వ్యర్థములగు 32

నీవు పంచత్వమందిన నేవిజయము, నాకు నావంత రుచియించునా? యనుజ!"
అన్నరామునివాక్యమ్ము లాలకించి, ఖిన్నుఁడై పల్కె లక్ష్మణుఁ డన్నఁ జూచి 33

"నంతసము జ్ఞప్తికిం దెత్తు సమరమందు, రావణుం జంపి లోక మరావణంబుఁ
జేయుదు నటంచు శపథముఁ జేసి యుంటి, వధిక సత్యపరాక్రమా! అది యొనర్పు 34

అదను కాదిది దైన్యగుణాదులకును, సాధుపురుషులు తమప్రతిజ్ఞను వృథా యొ
నర్పఁజాలరు సాధుజనప్రతతికి, వరకృతము ప్రతిజ్ఞాపరిపాలన విధి 35

అస్మదాదిసామాన్యులయందుఁ గల్గు, మమత నైరాశ్య మింతమాత్రము తగ దిఁక
రావణుని జంప ఘోరసంగ్రామమందు, త్వరగ నిలుపు ప్రతిజ్ఞ, నీపాలఁ బడిన 36

శత్రు వెవ్వండు బ్రతుకును జావకుండఁ, బరమభీకరదంష్ట్రిలు వరగుసింహ
రాజము నెదిర్చి యేగజరాజు బ్రతుకు? చంపుమీ రామ! దుష్టరాక్షసు దశముఖు 37

అలసింపకు మిఁక రవి యస్తమించు, లోపలనె రావణుని జంపనోపుము మహా
నీయ! ఇది వాంఛిత మ్మగునోయి! నాకుఁ, దీర్పు మద్వాంఛ యటే నీప్రతిజ్ఞ రామ! 38

రణమున రావణాసురుని రమ్యపరాక్రమ మొప్ప నెంతయున్
క్షణమునఁ జంపివేయఁగదె సంతసమారఁగ నీ ప్రతిజ్ఞఁ దీ
ర్పని తలపోయుచేఁ మఱి వర్తిలునేని కిరీటి నీపైఁ
బ్రణయము నాపయిన్ బరమవత్సలభావము రాఘవేశ్వరా!" 93

౧౦౩

లక్ష్మణుండు వచింప సలక్షణముగు, వాక్యమట్టులు రాముండు వైరివీర
నివహనాశక ధనువును నిమిషమునను, సజ్యమొనరించి విడిచెను శరవరముల 1

రావణునిమీఁద నంతట రావణుఁడును, నన్యరథ మెక్కి రాముపై పడరె నలుక
దివిని రాహువు మిగుల దేదీప్యమాన, సూర్యభగవాను గ్రసింపఁగాఁ జొచ్చునట్లు 2

ఆదశగ్రీవుఁడు రథంబునందు నిలిచి వజ్రతుల్యశరంబు లవ్వారిగాఁగ
ఘోరముగ వైచె రాముపై భూరివర్ష, ధారలను గురియు నవాంబుదంబురీతి 3

దీప్తపావకసంకాశదివ్యశరము, లతులకాంచనభూషాయుతము లఁగొని
వైచెను సమాహితుండయి వైరిమీఁద, రణమునం దవి భేదింప రావణుఁ గడు 4

భూమిపై నిల్చి రాముండు ఘోరరథము, పైని రావణుఁ డుండియు భండనంబు
చేయుటన్యాయ మసమాన మేయనువున, ననిరి సురలు గంధర్వులు దనుజవరులు 5

అపుడు కాంచన చిత్రాంగమయి నితాంత, కింకిణీశతయుతమయి కేవలంబు
తరుణభానుసంకాశమై నిరుపమాన, వజ్రవైడూర్యమయము కూబరము గాఁగ 6

స్వర్ణమయభూషణంబుల సొరుగాంచి, శ్వేతచామరయుతమయి శ్రీరవిసమ
కాంతి నొప్పుచు సురపతి కాంచనరథ, మరుగ దెంచె మాతలితోడ నప్పు డటకు 7

స్వర్ణవేణుధ్వజంబుల చారుకాంతి, వెలయురథమును మాతలి వేగఁ ద్రోలు
కొనుచు నేతెంచె నాహవమున నిలుపుచు, "రామ! యింద్రుండు నీకయి రథవరంబు 8

పంపె స్వర్గంబునుండి రావణవిజయము, కాంక్ష చేసి యీయింద్రుని కార్ముకంబు
అగ్నిసన్నిభకవచము నర్కతుల్య, శరములు నిశాతశక్తి నొసంగు మనియె 9

నీకు నను గానఁ గైకొను శీఘ్రముగ, నెక్కుము రథంబు రావణు నుక్కడంపు
నేను సారథినై యుండ నిమిషమందె రక్కసుల మున్ను జంపె నింద్రప్రముఖుఁడు 10

అటులె నీవును సారథినయి చెలంగి, నేను జాపుదు రావణు నిమిషమందె"
అన్న మాతలివాక్యంబు లాలకించి, రాముఁడు ప్రదక్షిణించి యారథమునకును 11

ఎక్కి తాఁ గప్పెఁ దన కాంతి నెక్కుడుగను, లోకజాలము వెలిఁగింప శీఘ్రముగ
యుద్ధ మద్భుతమును భయవృద్ధికరము, తుములమును రోమహర్షణ విపులమయ్యె 12

అసురుఁ డేయ గంధర్వాస్త్ర మారఘువరుఁ, డేసి యట్టి గంధర్వాస్త్రమే యా
అసురుఁ డేయ దైవాస్త్రంబు రాఘువరుఁ, డేసి దైవాస్త్రమును దాని నిల్పె మ
రాక్షసాస్త్రము నేయంగ రాక్షసపతి, సర్వవిన్నాస్త్రవిదుఁ డగు జానకిపతి
వెయి మహోక్రుద్ధుఁడై యది భయదసర్ప, రూపములు దాల్చి ముఖముల నిప్పు — 11
జ్వాలలను గ్రక్కుచున్ బోయి సర్వారంబె, దిశల విదిశల నిండుచు దీప్తమగుచు
రామచంద్రునిపైఁ జన భీమముగను, క్షణములోన నతం డెల్ల సర్పములను 12
గాంచి కలఁగక కడుభయంకరములైన, మహితగారుత్మతాస్త్రము మహిమ మెఱయ
నేసె రాముఁడు, క్షణములో నది యనేక, గరుడపక్షులరూపముల్ గని చెలంగి
దశదిశలవ్యాప్తి చెంది యంతకు మును పట, నున్న సర్పముఖంబుల నొప్పు శావ
శాస్త్రవితతులఁ జెండాడి యవి నశింపఁ, జేసె నది గని క్రోధంబుఁ జెంది యుగ్రుల 17
రావణుండు మహోశరరాజి ఘోర, వర్షధారల గురిసె నావైరిపైని
పెక్కుబాణంబులను వైచి భీకరముల, మాతలిన్ గొట్టఁజూచెను మఱియు నతఁడు 18
ఒక్కబాణము వైచి మహోన్నతముగ, నెగురుధ్వజమును ఖండించె నింద్ర గవయు
పైది మఱియును బహుళశరపంక్తి గురిసి హయంబులఁ గొట్టెను రావణుండు
రావణుఁ డారామున్ కీల్లు పీడనము గాంచి, సర్వాశ్రిత మొనరించుసమయమున
దేవగంధర్వయక్షులు దివ్యులితరు, లెంతయును ఖేదమందిరి వింత గాఁగ
సిద్ధులున్ పరమర్షులు చెందిరి కడు, ఖేదమును వానరేంద్రుండు నాదితిజవి
భీషణుండును వ్యథితులై వెంగగొనిరి, రాముఁడే యోడిపోవునా రణమున నని 21
రావణాంగ బధీశరరాహుకలన, రాముఁ డను చంద్రుఁడే డీగతి గ్రస్తుఁడగుట
బ్రహ్మదేవతాకమ్ము చంద్రప్రియమ్ము, రోహిణీతార నెక్కి కూర్చుండె బుధుఁడు 22
అశుభదాయక మెంతయు నగునటు ప్రజ, కంబుధియు భీకరం బగునలలసుగల
బడబాగ్నియ లెడమవహాగల భగ్గుమనెకిమంట లన రవియంబెదుమాడ్కి లేచె 23
పరుషమయినట్టి బాణాళివర్షముఁ గని, ఎవి కనంబడెఁ గడుమందరశ్మి గోలె
కవిరపబంధాంకమ్ముం గొని మండుధూమా, కేతుసంసక్తుఁ డన రవి ఉషితిఁ బోఁచె 24
అలరు చంద్రాగ్నిదైవతి మనఁగ సకల, కోసలాధిపులకు ననుకూలమైన
యాక విశాఖనక్షత్రమ్మ నాక్రమించి, యుండె నంగారకుఁడు భీతి మెండు కాఁగ 25
ఆననమ్ములు పది యిర్వదగుబుజములు, వజల వింటిని దాల్చి రావణుఁడు తోఁచె
బరమభీకరమై నాకపర్వతమటు, శరపరంపర నాతఁడు వరపుచుండ
ఎడ మగక రామచంద్రుపై సీతని కిఁక, భీకరరణాంగణంబున పిరుఁ డయ్యు
శరము సంధింప విడువంగ సందులేక, పోయె నైనను రాముండు ఘోరిబలుఁడు

క్రోధపరవశుఁడై రిపుక్రూరుఁ గాంచి, భ్రుకుటిముడివడ లోచనంబులు కెంపు
నిప్పులం గ్రక్కఁ గొప్పున నెగడఁ గనుల, భస్మమొనరించు రిపు ననుంగిది దోఁచె 26

౧౦౪

అతిశయక్రోధమున నిట్టులైన రామ, భయదవదనముఁ గనుఁగొని బహువిధములఁ
త్రాసమందెను మిగులభూతప్రపంచ, మధికముగ సంచలింపంగ నవనియెల్ల 1

సింహశార్దూలవన్యవిశేషయుక్త, పాదపంబులు కదలంగ మేదినీధ
రచయము కంపించె వాహినీపతిపతియుఁ, వార్ధి మిక్కిలి క్షోభించె భయపడి కడు 2

గగనతలమునఁ బలులు కఠినభయద ఘోషఁ గావించె మేఘముల్ ఖరము వీడి
సంచరించెను గడుఁ బరుషంబుగాఁగ, భీకరోత్పాతచిహ్నముల్ పెక్కు దోఁచె 3

అతిశయక్రుద్ధభయదరామాననంబు, దారుణోత్పాతచయ మతిదారుణముగ
సర్వభూతముల్ భయపడె సకలరాక్ష, సాధిపతి రావణుండును నందె భయము 4

సుందరవిమానరాజంబులందుఁ గల్గు, దేవగంధర్వు లురగులు దితిజగరుడ
ఖేచరులు ఋషుల్ మిక్కిలి చూచుచుండ్రి, రామరావణభయదసంగ్రామ మపుడు 5

పరమవీరులు భీకరపరికరయుతు, లాచరించెడియుద్ధము లోచనముల
కు నగోచరమును చెవులకు మును విన, నైనదియుఁ గాదు వచ్చినయట్టివాగు 6

సురలు నసురులు తమలోనఁ గర మిటు లను, కొనఁదొడంగిరి హర్షముఁ గనుచు నెదఁ
అసురులో రావణజయార్థు లా సుర లిఁక, రామవిజయార్థులైరి పరస్పరంబు 7

ఇంతలో రావణాసురుఁ డెంతయేని రామువధమును గాంక్షించి ప్రహరణమున
కిది శ్రేష్ఠమౌ యని తన మదిఁ దలంచి, నిర్ణయంబునకును వచ్చి నిమిషమందె 8

వజ్రసారమహానాదవైరివీర, శీఘ్రమారకశైలవిశేషశిఖర
నిభభయావహకూటసన్నిభనిశాత, దృష్టి భీకరశూలముఁ దెగువ నెంచె 9

ధూమసన్నిభతీక్ష్ణాగ్రధూసరితము, ప్రళయకాలాగ్నిసమము రౌద్రము కరంబు
కన ననాసాద్య మెంతయుఁ గాలకాల, సంతతదురాసదంబు సంత్రాసకరము 10

దారకాధికభేదనాదారుణంబు దీప్తశూలంబుఁ గైకొని దితిజనాథుఁ
డతిశయక్రోధమున మధ్యమందు గట్టి, పట్టుకొని రణవీరులు చుట్టునుండ 11

ఉద్యమించి మహాకాయుఁ డుద్ధతంబు, భైరవంబును నగుమహాధ్వని యొనర్చి
రోషసంరక్తనయనుఁడై రూక్షభంగి, స్వీయసైన్యము మిగుల హర్షించుచుండ 12

ఆమహాధ్వని కత్యంత మంతరిక్ష, మవని దశదిశలున్ మఱి యటు విదిశలు
గడగడవడంక దారుణగతిఁ గరంబు, భయముకంపఁగ భూతసర్వస్వ మప్పుడు 13

ఘోరవార్ధిఘ లన్నియు ఘోషమిడఁగ, భీషణంబుగ క్షోభించి వీరరావ
ణాసురుండు శూలముఁ జూప యారవంబు, పరుషముగ రాముతో నిట్లు పలికె నంత 14

"ఈమహాశూలమున్ జూడు రామ! వజ్ర, సార మియ్యది యెత్తితి క్షణములోన
ప్రాణములు తీయు నీవి సభ్రాతవైన, ప్రాణములతోడ నింతటివఱకు నీవు 15

మహితయుద్ధసుశ్లాఘివి మఱి యిఁక గనఁ, బచ్చిపడియున్న వివిధరాక్షసపముండ
వగదువు రయంబు పాఱక యాఁగు మోరి! చత్తు వీశూలమున రామచంద్ర!" యనుచు 16

విసరివైచెను రాక్షసవిభుఁడు స్వేయు, శూలమును రామచంద్రుని గూలఁజేయ
రావణకరంబునుండియె యావలికిటు, శూల మురుదెంచి మెఱుపులఁబోలె వెలిఁగి 17

గంట లెనిమిది మ్రోయఁగా గణగణమని, భీమరావంబు నిండఁగా వివిధదిశల
శూలమాకాశమున కేఁగి లీల నిలిచె, జ్వలలన్ గ్రక్కుచున్ మహోజ్జ్వలము గాఁగ 18

ఘోరమై కనుపట్టుచు భూరిభయద, కాంతులం జిమ్ముచున్ నిల్వఁగిన్నశూల
మరసి రాముండు మింట వీర్యంబు మెఱయ, విడిచె విశిఖంబులన్ దానిపెంట వరుస 19

మీఁదఁ బడవచ్చుశూలంబు మింట నాఁపె, రాఘవుఁడు వైచి శరనికరంబు నిట్లు
కాలవహ్నిని మఘవుండు కని నితాంత, వారిధారల నాపెడి పగిదిఁ గడు 20

రామకార్ముకనిస్సృత రమ్యశరప, రంపరను గాల్చివైచెను రావణఖలు
శూలరాజము పావకశూరుఁడు కడు, పతగసంఘముఁ గాల్చెడివడువు మీఱ 21

తనశరంబులు శూలమున్ దాఁకి తత్క్ష, ణంబు చూర్ణంబులై ధరణిం బడుటను
గన్నరాముండు క్రోధసంకలితుఁ డగుచు, వాసవవినిర్మితంబు సంభావ్యమగుచు 22

మాతలి స్వయంబు కొనివచ్చి మహిమ మెఱయఁ, దనకు నొసఁగినశక్తిని దత్క్షణంబు
స్వాయుధముగా నెత్తి త్రిప్పిన శక్తిగంట, లంత మ్రోసెను వినువీధి కాంతి నెసఁగ 23

ప్రళయవేళ నుల్కామయప్రథితగగన, కాంతి నాఁగను, రాముఁ డుగ్రముగ దాని
శూలమున నేయఁ దత్కాంతి పేలవమయి, ధరణిఁ బడిపోయె నది కొన్నిపరియలగుచు 24

మఱియు రాముండు బాణముల్ పఱపి చంపె
మహితజవయుతహయముల మఱి యనేక
శరపరంపర నిశితమున్ బఱపి రావ
ణాసురు నురంబు భిన్నంబుఁ జేసె నంత 25

రావణు లలాటదేశంబు రాముఁ డరసి, మూఁడుబాణంబులం గొట్టె, వాఁడు సర్వ
దేహము విభిన్నమై యెడతెగనినల్ల, ఫుల్లపుష్పితాశోకము బోలె నుండె 63

శ్రీరఘురాముశరీరము చెచ్చెరఁ గాఁడఁగ దేహ మెల్ల వి
స్తారము రక్తధారలచె తన్పుగ వెల్వడుచుండ నా గిరీ
శారి విషాదముం గనియుఁ జాల రవన్ హరియించఁ గాని దో
స్సారము వ్యర్థమంచు మనసారఁ దలంపఁడు దుర్విగాఢుఁడై 27

౧౦౭

క్రోధమున నిట్లు కాకుత్స్థనరుండగుండు, తన్ను నొంచఁగ రణమున సన్నిగతుల
సమరసుశ్లాఘ్యు రాక్షసాగ్రణిరాముఁ, గాంచె నంత మహాక్రోధ మచ్చెరువు 1

రోషసంప్రాప్తనయనుఁడై యాతఁడిట్టు, లపయుం గాని మిగుల నిశాతశరచ
యంబునన్ నొంచె శ్రీరాము నాహవాన రు, బాణధారానహస్ర సంపాతమునను 2

రాముని వెల్ల నింపెను ఘనమునను, అంబరంబున నుండి మహాంబుదంబు
సరయధారాప్రపాతవర్షంబుఁ బరపి, భువిఁ గలతటాకమును నింపుపోలువు తోఁచ 3

రిపుఘనుద ప్రస్తశరజాల మవుడు తన్ను, సంగరంబున ముంచి లేశంబుకూడ
గంపమందఁగ రాముండు గ్రస్తదొడ్డ, పర్వతేంద్రంబుఁబగిది సంభ్రమము గనఁడు 4

తనశరంబులఁ బఱపి దైత్యునిశరములు, రామచంద్రుండు గ్రహియించె రవిసహస్ర
కిరణములచేత నవ్య దాకిరణములను, గోఁగొనినయట్టు లెంతయు నాఁగక యుఁడ 5

శాతశరవర్షమున రామచంద్రునురము, రావణుఁడు గాఁడనేసెను రాము డస్ర
పూరితశరీరమునఁ దోఁచె ఫుల్లకింశు, కపుష్పరాజితమ్మైన యుహామహీజ 6

[illegible]
మంది నాయకములఁ గొని రుమిత వేగ, మునఁ బ్రయోగించి నగిపైని మున్నరుగుగ 7

రామరావణసంగ్రామరమ్యశరప, రంపరాప్రాప్తతిమనము రయముమాదెసల
నలుగడలు జ్ఞాననంబడనైరి తను జెత్తులును గంగక్షీప్తి గన్పోవయుండ 8

దశరథసుతుండు రాముఁడు దుత్తమానుగురుమఁ, బరుషముగ నిట్టు పలికె రావణునితోడఁ
బలికె "జనస్థానవనమునందు, రాక్షసాధమ! నాదు భార్య యగు రాత్మ! 9

వంతరైతేను వివశను నోరి నీచ! అపహరించితి వధికమాయాప్రవృత్తిఁ
బౌరుషమ్మ యన్నదే లేక భూగ శరు, లేనియుప గు రదుగి గరూ[illegible] 10

గొంగచాటుగఁ గొనిపోయి మావ్యభంగి శూరుఁడవు గా గఁ గీర్తిని జాటగొంటి
వోరి నిర్భాగ్య! పరదారఁ గోరి యింత, నీచకృత్య మొనర్చినసీచ! నీవు 11

శూరుఁడవే? లజ్జయే లేని పిఱికివాఁడ! మంచి మర్యాద లేని దుర్మార్గ! శీల
హీన! దర్పమునం జావు నిడె కరముల, స్వయముగాఁ దెచ్చుకొంటివి పాపమతి! 12

వాయుఁడవు గాఁగ నిను సీతఁ గాంచుకొంచుఁ, గోరుకున్మతి! భ్రాత పాలించెడు
    బలయుతుండవు నీ విట్టిపోగుపనిని జారు భృత్యుని గా నెన్ను గాంచుకొందు? 13
లోకగర్హితకృత్యము నీకె తగియె, అహితకృత్యఫలంబిపు డనుభవింపఁ
    గలవు సిగ్గనలేక లోకమున నీవు, దుష్టకృత్యము మిక్కిలి దొంగ నిని 14
చేసి పారుఁడ వనుకొంట సిగ్గుచేటు, కాక దోరుఁడ వగుదువు కానసమున
    నీన యవు డున్న నిను నీయనుజఖరుని, కడ కవుడె పంపి యుందును క్షణములోన 15
కంటఁబడితి విన్నాళ్లకుఁ గండకావ, రం బడంగింతుఁ దీక్ష్ణ బాణంబు లేసి
    నిన్ను యమునింటి కతిథిగా నే నొసత్తు, ఇపుడె మచ్ఛరచ్ఛిన్నమై విపులమై ని 16
వారిత వరశిరము సుజ్వలితమగుండ, లములతో బూది పొరలి కనుములుగట్టి
    వచ్చి క్రవ్యాదములు లాగి వసుధపైని, గ్రివ్వఁగావుత! నిజవాటు తప్పకుండ 17
పడినసీదగువక్షంబుపయిని గూరు, చుండి గృధ్రంబు లెన్నియో మొండుకొని పి
    శాణశల్యాంతరోత్థితపరమరక్త, పానమునఁ దృప్తినందుత! బహువిధముల 18
అసయు మద్బాణభిన్న దేహంబు నీది, నేలఁబడఁ గ్రౌంచములు విని నిబ ఖగుండ్ర
    పక్షులలరుచు నిరంతరపటలి లాగి, చీల్చఁగా బహులను బక్షి తెగురునుఁ" 19
అనుచు శత్రునబ్బరి యుఁడైన రాముఁ డప్పుడు సమీపసంస్థితుఁడైనయట్టి
    రావణాసురుపైని దీవ్రశరవృష్టిఁ, గురిసె, బలము నుత్సాహము త్వరితగతిని 20
ద్విగుణితంబయ్యె జనకీవిభుని కంత, రిపునిధనకాంక్ష కతనికి విపులబాణ
    సంపదియు వృద్ధినందె నస్త్రప్రపంచ, మొనటఁ గన్పట్టె మహితాత్మవిదుని కపుడు 21
లమిత తేజస్వి యత్యంతహర్షయుతుఁడు, రాముఁ డపరూపలాఘవ ధాముఁ డయ్యెఁ
    గరకెరంబుల నిగతిఁ గాంచి పెక్కు శుభనిమిత్తంబులన్ నూత్నశోభఁ గాంచి 22
రావణవధోద్యుక్తుండయి రామభద్రుఁ డేసె బహుశాస్త్రముల నొవ్వఁజేసె రిపుని
    రిపులతాస్త్రవర్షమ్ము రాఘవశరచయము, వర్ష మొకపారిగా దనపయిఁ గురియఁగ 23
హన్యమానదశగ్రీవుఁ డంత నగుచుఁ, గడు విఘూర్ణితహృదయుండు కరమునందుఁ
    గొనఁగ శస్త్ర మస్త్రముఁ దనదువింటి, నారి సంధింపఁ జేయఁడు తేరి చూచు 24
అంతరాత్మను వైక్లబ్య మాక్రమింప, స్వీయవిక్రమప్రదర్శన మాయెఁడు వెవ్వ
    రావణాసురుఁ డాకతేరేఁ బ్రబలబాణ, చయము నేసనఁగాని యాంరచ కుం 25
ఛేదనంబును మరియు భేదనంబుఁ జేయఁజాలకయుండెను జ్రెతుగను
    దఱ్పురించుటచేత నాతనికి వంత్య, కాల మిన్నాళ్లె కిరీటగాఁ దలంప 26
రావణావస్థ గుఱుతించి యావరేణ్య, సారథియుఁ గాంచ కించుక సంభ్రమంబు
    మెల్లమెల్లగ నొరలకుఁ దెల్లముగను, దోలెవాటు రథ మవలికిఁ ద్రోలె నంత 27

౧౦౬

శాలివోదయిం గొ౦ రాక్షసవిభుండు, మోహమునం గ్రో మంది నిప్పులు గురియంగం
    గనులు సూతునిం గనుంగొని యనె నిట్లను, "సూత! ఇది యేమి ఎవ్వానమాతుకుండవ! 1

ర్యహీను వళె క్లునివిధముగ నను, నెందినాండవ! పౌరుష మానుండనో
    బలము తేజము లేనట్టివానిగ నను, బింకపందగ నెంచి వే శివశివ! 2

చూయు నెఱుంగనివాండవా? మఱి సమస్త, లెంజగత్తు లేవా నాకు? సమయమునకు
    నన్ను నమగక నాచిత్త మెన్నక యిట్టు, స్వేచ్ఛ వర్తింప నేమి వచ్చినది సెకు? 3

గర్వశత్రునివుం బిల్లుగా ఋతంబుం, గొలంగ ద్రోలంగ నీదుచేతులవి యెట్టు
    వచ్చె? నక్కట! యీచెడ్డపని యొనరిచి, చిరసమార్జితయశము మాసినది కాదె? 4

యశము వీర్యము తేజము నందియున్న, నాకుం జేసితి విన్ని వినాశనంబు,
    తనరు విఖ్యాతవీర్యశాత్రవుని ముందు, విక్రమవిశేషమున మహావీర్యమునను 5

మిగుల రంజింపంజేయంగాం దగినవాండను, నేనో యుద్ధలుబ్ధుండను నిమిషమునను
    చేసినావు కాపురుషుని వల్గచేయు, రదముం దొలంగించి యుద్ధమార్గంబునుండి 6

ప్రక్కకుం ద్రోలివేయుటవలన నీవు, సత్యముగం దోంచుచున్నది శాత్రవుంగు
    నిన్ను వస్కృతుం జేయుట నీచముగను, సుహృదులును హితకాంక్షులు నూగిజనులు 7

చేయు రెన్నండు నింతటిహేయకృత్య, మరులె యొనరింతు రీ వరిస్థితి నిందు
    వలనం గాదందు వేని యీవరరథంబు, నెంటనే త్రిప్పు ... తు పీవేళ మీంద 8

వచ్చిపనులోన నీ కింతవఱకు నేను, చేసినయుపకృతుల నెన్ని చెందియున్న
    ఋగణ మేదైన నున్న నిచ్చో రథంబు, వెంటనే త్రిప్పి రిపునైని వెడలనిమ్ము" 9

బుద్ధిమాలి రావణుం డిట్టు పౌలుపుకాని, పరుషవచనంబు లాడ బల్కంగ గరముగ హిత
    బుద్ధి యైనసారథి ఎల్కె బొల్పువిరాజు, సానునయహితవచన ములస్పష్టముగను 10

"భీతుండను గాను చిత్త మేవిధమున మఱి, మూఢుడను గాను మనశత్రుపురుషులధన
    మాసపడలేదు కాంచ నావంతయైన, యేశ్రుతఘ్నుతి నేమఱి యించుకైన 11

నీమొదల స్నేహహీనత నే నెఱుంగను, మిగులహితబుద్ధినై కడుమేదురముగు
    నియాశెస్సును నిల్పంగి నేను నిజము, కరము స్నేహావసన్న తాకారవముల 12

అప్రతుంబుగం దోంచినయీప్రియమగు, కార్య మొనరించితిని వేఱుగాం దలంపకు
    తావకప్రియహితరతి తనరువాండ, వయనాశ్యుని భంగిగో యెంచకు నను 13

వినుము చెప్పెద నేరదంమును మరలిచి యిచట నిల్పితాతుపప్పయునది తన
    మారమును దప్పి పాతెగుమాదిరి రణ, రంగమునవుం తొలంగించి రథము రయము 14

క్షేమము గోరియే యిటుఁ జేర్చి రాఁగ మహారాజ కృత్యమంతయు నిమగ్నుఁడవయి
చాల యలసినవాఁడవు సలలితముగ, ముఖము నుత్సాహము గన్న వదలుటఁ గని 15

స్యందనహయంబు లమితవిశ్రాంతిఁ గోరి యూర్చి తెచ్చిన పీరథ మిచ్చటికిని
వేసటలం గ్రక్కుకొనుచు వర్షమువలె దశ్శిసి, గజబృంహితం గాంచుగోపులఁ గతిఁ దలంచ 16

దుర్నిమిత్తము లెన్నియో తోఁచె మఱియు, వాయువులు మోహజాలకి స్యందనమున
నీర్లుగారు మనుంగఁ బెల్లంతి వంత, యిక్కగుట యాచవయుఁ బోఁప బంతి నవుగు 17

దేశకాలపరిస్థితుల్ దెలిపి కొనుము, లక్షణంబు లెఱింగి బలాబలములఁ
దెలిసి దైన్యహర్షంబులఁ దెగువ వార్ష, యింగితు లెఱింగి భూస్థలి సమవిషమత 18

చక్కఁ గనిపెట్టి నిముపుటో స్యందనంబు ప్రక్కకు మరల్చుటో నొక్కవైపునకును
ద్రిప్పుటో యేది తగుఁగా రథికునికిఁ గడు క్షేమమో యుద్ధమేరీతిఁ జెలఁగునో యిఁక 19

సర్వ మెఱిఁగి వర్తించుట సారథి దగు, ప్రథమకర్తవ్య మన్నియుఁ బలుగతులను
నరసి విశ్రాంతి నీయ హయంబులకును, నీకు మంచి దటంచునే నేను బలఁచి 20

ఇట్లు లొనరించితిని గాని యేమి యెఱుఁగ, నట్టివాఁడను గాను స్వేచ్ఛానువృత్తి
రథము నడపెడుకుమతినే ప్రభువరేణ్య, భక్తిభరితుఁడఁ గాని నే వైరిఁ గాను 21

ఆజ్ఞ యిమ్మిప్పు డెపని యైనఁ జేసి ప్రభుఋణంబును గరముఁ దీర్పం దలంతుఁ
ప్రభుమహాస్నేహపరివృతవర్తనంబుఁ, గన్న నన్ననుమానింపఁ గనకు" మన్న 22

రావణుఁడు హృష్టుఁ డగుచు సారథిని గరము, ప్రస్తుతించి సమరలుబ్ధభావనఁ గని
'రాఘవాభిముఖంబుగా రథముఁ ద్రోలు, రావణుం డెన్నఁడైన సంగ్రామమందు 23

సంహరింపక శత్రువున్ సాహసమున, విముఖుఁడగుచు రాఁడు పోనిమ్ము వేగ" మనుచుఁ
దీసి హస్తాభరణ మిచ్చెఁ దీయనైన, స్నేహమున సారథికి వాఁడు చెంద ముదము 24

విని యా రావణవాక్యమున్ ముదమునన్ వెన్వెంటనే స్యందనం
బును సూతుండు రయంబునం దటిమితోఁ బోనిచ్చె శ్రీరామచం
ద్రుని మున్ముందుకు సంగరాంగణమునన్ తోడన్ రథం బల్లని
ల్చెను సన్నద్ధమునై రణంబునకు న శ్రీరాము మున్ముందటన్ 25

౧౦౮ ఆదిత్యహృదయము

రణయుద్ధపరిశ్రాంతుఁడయ్యు మరల, యుద్ధసన్నద్ధుఁడై నిల్చియున్న రావ
ణాసురుం గని సురలతో నచటి కేఁగు, దెంచియున్న యగస్త్యుండు తెగువ వీని 1

వీణ ...యించు పెట్టని రాముక ...ంచు, ...యు న ... చేరి ఎంయున్న భగ
 వానుఁ డిట్లని శ్రీరామభద్రుఁ గని, "రామ! రామ మహాబాహూ! రమ్యచరిత! 2
హృదయము పురాతనము మహాఘోరంబుమరి, విజయ ... కము వృద్ధ్యాయుర్వృద్ధికరము
 వై ప్రశువినాశన శాంతికరంబు నిత్యవిజయావహంబు సంస్తుత్యము కదు 3
శ్రీఆదిత్యహృదయంబు చక్షయఫల, దాయకము సర్వశుభసంవిధాయకంబు
 సర్వమంగళనివహప్రశస్తముంగ, శావహంబు సర్వపాపక్షయాపహంబు 4
వ్యచింతామహాదుఃఖశమనికరము, ఉత్తమంబు నిరంతరాయుష్యదాయ
 కంబు వినిఎంకు విని నీవు క్షణములోన, జపము గావించి పొందుము జయము రామ! 5
...ల దేవాసురనమస్కృతాతిశయుఁడు, రశ్మిమంతుండు నత్యవిరాజమానుఁ
 ...డు వివస్వంతుఁ డఖిలభువన నాథుఁ డగు భానుఁ గొల్వు మనంతభక్తి 6
...దేవాత్మకుండు తేజస్వి మిగుల, రశ్మిభావను డఖిలసర్వప్రపంచ
 దైత్యలోకసంరక్షణదక్షుఁ డౌగ, భక్తిని గొల్వుము ... సభక్తికముగ 7
బ్రహ్మవిష్ణుమహేశ్వర ప్రథితుఁ డితఁడు, స్కందుఁ డే ప్రజాపతి మహేంద్రుఁ డిందుఁ డితఁడె
 ధనదుఁ డితఁడె కాలంబు నితండె యముఁడు, వరుణుఁ డితండె పితరులు వసువు లితఁడె 8
ధ్య లాశ్వినులితండె సకలమనువు, లితఁడె మరుత్తు లితండె యితఁడె వాయు
 వహ్నులున్ ఋతుకర్తయు భాస్కరుండె, భాసిలుఁ ప్రభాకరుఁడు ప్రజాప్రాణుఁ డగుచు 9
...నుపమాదిత్య! సవిత! సూర్యా! ఖగచయ! పూషుఁడ! గభస్తిమంతుఁడ! భూరికనక
 సదృశ! భానూ! హిరణ్య ప్రశస్తరేతసా! దివాకర! హరిదశ్వ! సప్తసప్తి! 10
...సహస్రార్చిషుండవు బహుమరీచి, మాలికాజాల యుతుఁడవు మహితతిమిర
 జాలసంహర్త! శంభు! త్వష్టా! సహస్ర, కిరణ! మార్తాండ! యివె నమస్కృతులు నీకు 11
... హిరణ్యగర్భుండ వఖిలశిశిర, కారణుండవు తపన భాస్కర రవులనఁ
 ...వాఁడవు దితిపుత్ర! వహ్నిగర్భ! శంఖ! శిశిరనాశ! నమస్కారము లివె 12
వ్యోమనాథ! తమోభేది! సామవేద, ఋగ్యజుర్వేదపారగ! వృష్టిమేఘ!
 వరుణమిత్రమ! వింధ్యపర్వతనితాంత, దివ్యవీథీప్లవంగమ! దేవదేవ! 13
...పి తపనంగ మండలి వనఁగ మృత్యు, వనఁగఁ పింగళుఁడు వనఁగ సర్వ
 తాపనుండ వనంగ సుత్తమకవి వన, విశ్వ ... కిదే వేయినతులు 14
...హాలు తేజస్వి! సంరక్తవర్ణ! దేవ! సుహితసర్వభవోద్భవా! మా వినతులు
 అఖిలనక్షత్రతతికి గ్రహాంబులకును, తారలకు విశ్వభావనా! తగినదౌరవు 15
...తేజంబులందు సుదీర్ఘమైన తేజమవు నీవె ద్వాదశదివ్యమం
 లానువర్తివి ద్వాదశాఖ్యలను కొప్పు, సూర్యదేవ! మహానమస్సు లివె నీకు 16

ప్రాగ్దిశాద్రిని బొడచు వి భవ్యముగను [illegible]
మా [illegible] గనుపట్టు నీకు నమశ్శతములు [illegible] 17

జయము ఁ జనంగిన జయాభ్యుదయము [illegible], [illegible] సౌఖ్య మహాత్మ! నీకు
బహుసహస్రాంశు ఁ దివ్యభవ్యనాముఁ, [illegible] 18

ఉగ్రవీరసారంగాఖ్య లొప్పునట్టి, నీకు మార్తాండునకు ఁ [illegible] పద్మ
దివ్యసుందరులను ప్రబోధించునట్టి, సూర్యభగ[illegible] నమస్సుల [illegible] 19

బ్రహ్మవిష్ణుమహేశ్వరప్రధితులకును, నీవు ఁ [illegible]
లంకు సర్వ [illegible] మగు [illegible] 20

తమము హిమమును మఱియు [illegible] నమోనమః [illegible]
దేహుఁడై కృతఘ్నకుజనదాహకుఁడగు, [illegible] 21

మేల్మిబంగారు మిసమిస [illegible], అగ్నిరూపయు విశ్వ [illegible]
సంతమసనాశకుండ స్వచ్ఛప్రశస్త, కాంతిదాయకునకు నమస్కృతి [illegible] 22

లోకసాక్షికి వందనానికి మిదయె, భూతనాశ [illegible] సృష్టి
భూతసంవృద్ధి గావించు భూరికాంతి, వృష్టి [illegible] 23

సర్వజీవులు మిగుల నైసర్గికముగ, సుప్తిగాంచెడి [illegible]
మేలుకొని ప్రోచురవి కిరే వేలునతులు, అగ్ని హ [illegible] యనవరతము 24

అగ్నిహోత్రము గావించునట్టివారి, కఖిలఫలముల [illegible]
వేదయజ్ఞ ఫల ప్రాప్తి వివిధము లుగ, నిచ్చునాతఁ [illegible] కృప [illegible] 25

జగములందు న జరగి సర్వకార్య, సమితి [illegible] సర్వకార్య
ఫలవిధాతయు నితండ పరిగణింప, కార్యము లితండె యాతఁ [illegible] 26

కష్టవేళ జయవేళఁ గానమముల, నున్న వేళల నెవఁడైన నుత్తమముగు
భక్తి దీనిని బఠియింపఁ [illegible] సర్వ, బాధలు జయంబు సమకూగు బహువిధముల 27

దేవదేవుని నేకాగ్రదివ్యభక్తి, మానసంబునఁ బూజింపుమా రఘువర!
విజయసిద్ధికి ముమ్మారు వెంటనే వ, ధింపఁగలవు రావణుని సందియము లేదు," 28

అని వచించి మహాముని యూ అగస్త్యుఁ, డరిగెను యథేచ్ఛ రాముఁడు నపగతంబు
గాఁగ శోకము దానిఁ జక్కగ గ్రహించి, ధారణం బొనరించి సంతోసముతోడ 29

ఆచమించి ముమ్మారు లత్యంతశౌచ, మునను ముమ్మారు జపియించి యనఘుడైన
పావనాదిత్యహృదయంబు బడసి భూరి, బలము ధైర్యము జయమును బడయ నుం[illegible] 30

[illegible] వ [illegible] [illegible] నిం [illegible] సింబగా
[illegible] [illegible] నెగ [illegible] టింగి వ [illegible] లి
[illegible] నిం కని వచ్చి [illegible] ఉమడి నుం [illegible]
[illegible] [illegible] రావ [illegible] బంప నేగినా 31

[illegible]

[illegible] యరదము [illegible], సైన్యధ్వ [illegible] నివుణము ముదిత [illegible]
[illegible] వుతంబు [illegible], మహితగంధర్వవరంబు [illegible] 1
[illegible] మహాయుచయ మెప్ప హేసు, మాలి [illegible] రాజిల్లి మహితయుద్ధ
[illegible] ధ్వజశిలాన, మా లినంబయి యాకాశమార్గమునను 2
[illegible] [illegible] [illegible]
[illegible] [illegible] వాద్రి [illegible] దా ని న పె రా [illegible] ముగ 3
[illegible] ముక [illegible] వచ్చు రావణరథవరింబుఁ, గృష్ణవాజయు [illegible] ంబు భరిం రాని
[illegible] [illegible] మెసంగ, వచ్చుదానిని (శ్రీ)రామభద్ర [illegible] 4
[illegible] థం ని [illegible] యుచుండె, గాఁ బలాకలు [illegible] మహేంద్ర
[illegible] విధాయుధములు, నిశిత [illegible] విసుచుచుండె 5
అం [illegible] ఘనవృష్టి [illegible] గురియు చండిమున వచ్చు రావణస్యందనమును
[illegible] మిక్కుటముగ, కాలచంద్రవలె [illegible] ధనువర [illegible] గొని 6
[illegible] పస్వ [illegible] [illegible] వునట్లు బయిలు వెడల
[illegible] గానింవి సంతసమున, నింద్రసూ [illegible] మాతలి కిట్టు లనియె 7
[illegible] [illegible] మునిరాజ వచ్చు రావణుస్యందనవరముఁ గనుము
[illegible] [illegible] [illegible] మరిల సపసవ్య మైవట్టిమార్గము గొని 8
యు [illegible] [illegible] వచ్చెని, గన్న [illegible] సీగతిని రాఁగ
[illegible] యురదము [illegible], [illegible] యుందంబునీరదికి బహువిధముల
[illegible] [illegible] పదిమ [illegible] ఘన, మేఘముచు ద్రోలుచు పీని [illegible] 9
[illegible] [illegible] [illegible] నకువుము సీవు దైన్యంబుఁ గనక 10
[illegible] సవ్య [illegible] వ్యాదయావృష్టని రజ్జువు [illegible]
[illegible] [illegible] ప్రమాదము కలుగనియా ప్రసిద్ధి 11
[illegible] [illegible] ద్రోలు బహు [illegible] నీకు నేల తెలుప?
[illegible] [illegible] బలికినాఁ ను [illegible] దలఁచి కాదు 12

అన్న రాముని వాక్యంబు లాలకించి, సంతసంబున సారథి స్యందనమును
  జక్కగాఁ ద్రోలెఁ గడు నపసవ్యముగను, వచ్చి రిపురథమునకు సవ్యముగ నంత 13

రమ్యరథచక్రనిర్గతరజము లేచి, రామరావణసహిత దివ్యప్రసిద్ధ
  యుగళమున కడమై యుండె నుగ్రకోప, తామ్రమవిస్ఫారితాక్షుఁడై దశవదనుఁడు 14

లనకు నభిముఖుఁడై వచ్చు దాశరథిని, వివిధసాయకనామకవృష్టి ముంచె
  దర్పితామర్షణంబున ధైర్యమునను, నైంద్రమగు శరాసనంబు నతిం ద్రుతిఁ గొని 15

సూర్యరశ్మి సమప్రభ సొంపుగన్న, బాణజాలంబు నేసెను వైరిపైని
  అంతి నన్యోన్య వధకాంక్షు లైనవారి మధ్యఁ జెలరేఁగె ఘోరరణము వేగ 16

ఉభయు లభిముఖులయి నిల్చి యొండొరులను, సింహసదృశులై మిగుల గర్జించుచుఁ గడుఁ
  గోగఁదాఁకఁగిరి, చేరిరి వ్యోమపథము, దేవగంధర్వసిద్ధు లుద్ధురబుధులు 17

రణకుతుకాంక్షులై రామవిజయ, కాంక్షులై యుద్ధమును జూడఁ గౌతుకమున
  రావణవధాభిరమ్యవిజయ, కరము దారుణోత్పాతనికరము తోఁచె 18

రావణాగ్నోపరిని మహారణమునందు, దేవతలు రక్తవర్షము మేఘులని గురిసి
  రనిలమండలి యపసవ్య మైనరీతి, పెచె మిక్కిలి రాక్షసభీకరముయి 19

భీకరంబుగ గృధ్రముల్ పింగుగట్టి, వ్యోమపథమున నెగురుచునుండి యుండి
  రావణరథంబు నడచు మార్గమున గ్రమ్మి పోవు రావణరథ మెటు పోవునో యటు 20

సాధ్యరాగంబు వ్యాపించె సర్వలంక, సంతతజపాకుసుమరాశిచందమునను
  సంధ్యాగ్నిలగం బెల్ల బిట్టుమండు, చున్నటులు తోఁచెఁ దక్కాంతి యుర్వి నిండ 21

అతిభయంకరమ్ము చేయు చాకసంబు, నుండి యుల్కలు పిడుగులరొప్పఁ బడియె
  తవ్వుయుంకరదనము దైత్యప్రపంచ, నాధునకు భీతిగొల్ప గసంబులఁ గను 22

రావణుం డున్న భూమి సర్వంబు మిగుల, సంచలించెను, దైత్యుల శాస్త్రవులను
  జంపఁదలఁచగి వారిహస్తముల నెవరో, వచ్చి పట్టె వ్యధలఁగలుగఁ గొనఁగ 23

తామ్రపతసితాసితదారుణబహు వర్ణముల సూర్యకాంతి రావణుండుయి
  రావణశరీర మెల్ల పర్విలము గాఁగఁ, గాంచు లవి ధాతువులకాంతిఁ గావఁబడియె 24

గృధ్రములు ఘోరంబులు కేవలంబు, మంటలన్ గ్రక్కు చున్ నోళ్ల వెంటఁ జూచి
  రావణముఖోర్ధ్వ దెసఫుస్వరంబుల నశుభంబుగాఁ గూయఁగొండఁగను భయపడుగాఁగ 25

వాయు వెంత యు ఁ బ్రతికూలమై యనంత, ధూళి రేపుచు వీచి తత్సూచి చేసెఁ
  గన్నులంధ ము రాక్షసపతికని దృష్టిలోపము కావించెఁ దీవ్రముగను 26

జలదములు లేక గర్జనలను లేవు, కాని యతిభీకరధ్వనుల్ కలుగఁ బడియె
  నుల్కలంతలు రాక్షసు లుండుచోట నెంతమాత్ర మోర్వఁగ లేని వింత భీతి 27

దొలు విడిచియు గర్వముఁ దిమిరమయ్యెను, లంక్య గమ్మ వర్షి ప్పగా నలముకొనఁగ
నెల్లదిక్కుల నాకాశ మెంతయు ద్రెంచ, జా [illegible] 28
శారికలు వెలుకను నేలు జగడమాడ, వోయుచున్ వచ్చి మిక్కిలి దారుణమగు
రుతము గావించుచున్ దైత్యపతిరథమునఁ, గుప్పకుప్పలు గాఁగను గూలఁద్రోడఁగె 29
రావణారి ఘాశ్వచయము గారాయుచేత, జఘనములనుండి మఱియును జటి సమితి
నుండి విస్ఫులింగాశ్రువుల్ మెండువిడుచు, నగ్ని యుదిరఁబు నమమగునను తోఁప 30
బహువిరోత్పాతములు కల్గి బహువిధముల, రావణవినాశనంబు ఘోరంబుగ నగు
ననియె సూచించెఁ గాని రామునికిఁ దోఁచె, సౌమ్యశుభజయచిహ్నముల్ చాల నపుడు 31
సౌమ్య శుభజయచిహ్నముల్ చాలఁ గాంచి, రాముఁ డపుడు తెలిసె రావణుండు
మృతుఁడు గాఁగను సందేహ మేమి లేక, పరమసంతుష్టహృదయుఁడై వఱలెను గడు 32
నిరమనిమిత్తకోవిదుఁడు బంధుర మాశుభసన్నిమిత్తముల్
కర మొగుటన్ గ్రహించి యధికంబుగ సంతసమంది నెమ్మదిన్
వరరమురాముఁ డంతట రణంబున మిక్కిలి విక్రమంబు దు
స్తర మగుభంగిఁ జూపి నిజశత్రు వధింపఁ దలంచె నెంతయున్ 33

౧౦౯

అనుపమాకరదంటుల నధివసించి, రామరావణు లొరించురిడాయు సకల
లోకభీకరమయ్యె నాలోకనమున, గిపులు దైత్యులు రణమును గట్టిపెట్టి 1
కరము నిశ్చేష్టులైరి భీకరమహాయు, ధములం చేతుల నున్నను దామ యుద్ధ
విషయమున వృత్తిగాఁ గడు విస్మరించి, మిగుల వ్యాక్షిప్తహృదయులై పగను మఱచి 2
రామరావణయుద్ధసంగ్రామదర్శ, నాతిశయకాంతు నందరి, ప్రేతమిాఱ
రక్కసులు రావణున్ గపుల్ రాము విస్మ, యాకులం జూచుచుండిరి చిత్రాకృతులయి 3
రామరావణు లిరువు రుద్దామబలులు, మంగళామంగళనిమిత్తమండలిఁ గని
గాఢసంఘర్షపూర్ణులగుట, సరకుచేయక చేరి సంగరంబు 4
జయము తెస కగు నని రామజనవిభుండు, చావు తప్ప దింక ననిరాక్షసవిభుండు
హృదయముల నెంచి యుండుట నెంతయేని, ఎఱ్ఱ్యసర్వస్వ మపుడు చూపిరి రణమున 5
రాఘవరంగోదిం గల రమ్యకేతనంబుఁ గూల్పఁగ క్రోధంబుఁ గాంచి
రావణుండు సె బహుళశరంబుల నతి, వీర్యమున దీసి తొడిగియు వింట ద్రుతిని 6
ఆశరంబులు దేవేంద్రవిస్ఫురితరథ, కేతనంబును జేరకె కేతనమహీ
మాతిశయతరదంబుమహాత్మ్యమునను, ధరణిఁ బడిపోయె మిగుల వ్యర్థంబు లగుచు 7

రాముఁడును గ్రుద్ధుఁడై క్రూరరావణుకృతి, కవుడె ప్రతికృతిఁ గావింప నభిలషించి
  నిశిత శరమును వింట సంధించి వైచి, రావణరథధ్వజంబు ధరణిని గూల్చ 8

అది మహాసర్పమట్లు భయంకరముగ, మాటలం గ్రక్కుచున్ గాంతిమండితమయి
  పోయి రావణు కేతనం బను క్షణమునఁ, జించివైవఁగ నది పా క్షితిపయిఁ గను 9

స్వీయరథకేతనంబు సంభిన్నమగుటఁ, గాంచి రావణుఁ డుత్క్రోధకలితుఁ డగుచుఁ
  గ్రోధవందగ్ధమనశరీరుం డగుచు శ, రప్రవర్షముఁ గురిసెను రాముపయిని 10

రామరథహయచయమును రావణుండు, దీప్తశరములఁ గొట్టంగఁ దెగువమీఱ
  నవి చలింపక స్థలనంబు నందక పవ,నాహతసరోజబృందంబునవువునఁ గదు 11

స్వస్థచిత్తములై యుండె, సరగున నిది, గాంచి రావణుఁ డింకను గని క్రుద్ధుఁ డగుచు
  రామచంద్రునిమీఁద శరప్రవర్ష, మవుగు కురిపించె సుక్రోధ మతిశయింప 12

గదలు పరిఘంబులున్ జెక్కగతులచక్ర, ములను వలసలంబులన్ వృక్షములను మఱియు
  బహుళగిరిశృంగములఁ బరశ్వధముల బహు, శూలముల మాయచే బాణజాలమునను 13

రావణుఁడు వఁజేసెను రామునిపయి, భీమభీమప్రతిస్వనవిస్తృతంబు
  త్రాసజననంబునై నశరప్రవర్ష, మది సమస్తము రామునిస్యందనమ్ము 14

దాఁటి కపిసైన్యమునఁ బడె దానివలన, రామునకుఁ గీడు కల్గదు రావణుండు
  వేలకును వేలు బాణముల్ విడిచి కప్పె సందులేనట్టు లంతరిక్షమును భువిని 15

అపుడు నిస్సంగమానాంతరాత్మతోడ, నేకలక్ష్యంబుతో దైత్యుఁ డేయఁ జెక్క
  వేలబాణంబులన్ రామవిభుఁడు నవ్వి, లక్షలకు లక్ష లేసి జెంగి శరము 16

రావణుంగను నేసె శరప్రతతుల, లక్షలకు లక్ష లిన్నియా లక్షల శర
  ములు నభంబున వ్యాపించి కలుగఁజేసి, శరచయనభంబు వేఱొక్క టరయ మింట 17

రావణు వధించు టొక్కటే రామలక్ష్య, మటులె రాముని వధియించు టసురరాజ
  లక్ష్యమగుటను గను నిష్ఫలంబు గాఁగ, హేతువే లేక వారేయ రేశరంబు 18

అన్యబాణంబు భేదింపనట్టిశరము, నేయరై రిర్వురందును నెవరు కూడ
  నొండొరులబాణముల్ దాఁకకొండొరుల శ, రంబులున్ బడు ధరణి భిన్నంబు లగుచు 19

చనుచు వారలు సవ్యాపసవ్యగతుల, విడుచుచున్ బాణసంతతుల్ వివిధములను
  ఊర్పు విడుచుట కేనియు నొక్కక్షణము, కూడఁ దీఱిక లేక పోరాడ వారు 20

రావణహయంబులం గొట్ట రామచంద్రుఁ, డతనిహయములఁ గసిఁ గొట్టు నితఁడు వేగ
  మిటు కృతానుకృతకరులై యెంతయు నుభ, యులును జేసిరి దారుణయుద్ధ మపుడు 21

ఉభయులును జాలఁ గ్రుద్ధులై యున్నవారె, ఉభయులును జాల జవసత్త్వ మొప్పువారె
  అద్భుతంబును దుములంబు నయ్యె నందు, చేతను ముహూర్తకాల ముద్యాతమగను 22

శితశరయుద్ధ మెంతయును శ్రీరఘురాముఁడు ల వ ఖఁకుని
శ్చితమతుఁడై యొనర్పఁగను జెంది మహోగ్రుఁడు రావణుండు నం
చితరథకేతనంబుఁ గను భిన్నమొనర్చను రాముఁ డంచుఁ ద
త్ప్రతికృతిఁ జాను సేయఁదలఁపుంగనియుఁ గొనసరింప లేమిచే 23

౧౧౦

ఆ రఘురావణు లతిభీకరంబు గాఁగ, సమర మొనరించుచుండంగ సర్వభూత
తతి తిలకించె మిక్కిలి కుతుకమునను, ననుపమైశ్చర్యభరితహృదంతరయి 1
ఖండోరులపైని రోషమే యొండొరులకుఁ, గలుగుచుండఁగ వృద్ధిని గాంచుచుండె
నరదములపైని నిటునటు నరుగుచుఁ గడు, ఘోరయుద్ధ మొనర్చిరి వీరు లపుడు 2
రణముచేసిరి వారు పరస్పరంబు విజయకాంక్షను మిక్కిలి భీకరముగ
ఉభయవీరులరథసూతు లొప్పుగఁ దమ, రథము లను నడపంగ నేర్పరితనమున 3
మండలనితాంతవీథీసుమహితగతుల, ముందువెనుకలఁ గడు మందముగను
మందముగ, రావణున్ బహుమార్గణముల, రాముఁ డీతని నేఁడు నర్దన మొనర్చె 4
అతులగతివిశేషంబున నా యిరువురు, నడపఁగఁ బ్రవర్తననివర్తనముల వేగ
శరమహావర్ష ముభయులస్యందనములుఁ, గురిసి ముంచెత్తె సర్వధరణి నపుడు 5
ఉభయు లుభయులరథముల నుజ్జ్వలముగ, నుంచి శరధారలన్ నింపుచుండఁ జూచె
వారిధారామహాస్రవద్వారిదయుగ, భంగి భీషణంబుగా నట వర్తిలుచును 6
రథికవరు లాజ్ఞ యిడఁగ సారథులు మరల, రథము లభిముఖముగఁ ద్రోల రండవెఁ గను
ధురము ధురముతోఁ దురగముల్ తురగములను, ధ్వజము ధ్వజముతో నున్న చందము వహించె 7
ధనువునం గూర్చి రాముఁడు సునిశితశర, ములను నాల్గింటిఁ గడుఁ బ్రకాశిలెడువానిఁ
జతురముగ వైచె రావణాశ్వముల నవి, రథము ప్రక్కకు లాగెడివిధము గాఁగ 8
అది కనుంగొని రావణుఁ డాగ్రహించి, రామునిం గొట్టె నిశితశరవ్రజము న
బలముగా రావణవిముక్తబాణము లవి, తగిలినన్ వ్యథ వికృతి యాతఁడు గనఁడు 9
మాతలిం గూర్చి వజ్రసమానము లగు, ధ్వని కలుగుబాణముల నేయ దశవదనుఁడు
చని యవి మహేంద్రునారథితనువుఁ జొరంగ, నాతఁ డందుకు లవమూర్ఛ వ్యథ యొందఁడె 10
తనపయి శరంబు లేయంగ దశవదనుఁడు, రాముఁ డాగ్రహ మందఁ డారావణుండు
ఏ ఘనపునారసిఁ గొట్టినమాత్ర మింగుల, నాగ్రహించి రావణునయి నమ్ము లేసె 11
గసె రణవిముఖునిఁ గాఁగఁ జేసె నతని, మఱియు రాముండు వింశతిమార్గణములఁ
త్రింశతిని షష్టిశతమును దెగువ వేల, గొలఁది వర్షించె రావణక్రూరుపైని 12

ముంచె నాతనిరథమును సంచితంబ, వారిధారల నాతండు పరమకోప
మొంది రథమున నలరుచు నతినికృతిగఁ, బ్రతిక్రియగ గదాముసలవర్షంబుఁ గురిసె 13

తుములమును రోమహర్షణదుర్భరంబు, గాఁగ యుద్ధము చెలరేఁగె క్షణములోన
గదలు పరిఘలు ముసలముల్ గదుసనిశిత, శరము లొనరించురవము భీషణము గాఁగ 14

సప్తసాగరములుకూడ సంక్షుభితము, లయ్యె, పాతాళవాసులు నఖిలపన్న
గులను దానవులును గలఁ క్షోభఁ గనిరి, శైలకాననయుతభూమి సంచలించె, 15

సూర్యకాంతి సమస్తంబు సొంపు వాసె మారుతము వీవ మానె నమరగణంబు
సిద్ధగంధర్వకిన్నరశ్రేష్ఠు లెల్ల, సాధ్యులు మహర్షులున్ విశేషమ్ము రగులు 16

చింత మునిఁగిరి, జపముచేసిరి కడు నిటు "స్వస్తియగుఁగాక! సకలగోబ్రాహ్మణులకు
శాశ్వతంబుగ నిల్చుత! జగము లెల్ల, రాముఁడే గెల్చుఁగావుత! రావణు" నని 17

సర్షిగణయుతదేవతల్ జపముచేసి, యిటులు రామరావణసుఘోరాహవం ॥
రోమహర్షణకరమయి భీమమగుటఁ, జూడఁ జేరిరి నింగిపై సఖుతెంచుమున 18

అప్సరసలును గంధర్వు లతిశయించి, రామరావణఘోరసంగ్రామ మరసి
"సాగరము సాగరోపము మాగగనము, గగనసదృశ మేవిధంబుగను గన్న 19

రామరావణభీమసంగ్రామ మట్లె, రామరావణభీమసంగ్రామసదృశ"
మనుకొనిరి విస్మయంబును గనిరి మిగుల, చూచుచుండిరి తన్మహాశూరరణము 20

కని మహోత్సాహుఁడై నరాఘువకులఘన, కీర్తివర్ధనుఁడై నట్టికీర్తిపతిసుతుఁ
డరిని రాముండు ఘోరము భయంకరాహిఁ, బోలు శరమును విడిచె నద్భుతపుశక్తి 21

జ్వలితకుండలయుక్తశిరంబు రయము, త్రుంచె నది భూమిపైఁ బడఁ ద్రుళ్లి త్రుళ్లి
చూచి రందఱు రావణాసురునిశిరము, పడుటఁ గనులారఁ జూచి సంబరము గనిరి 22

కాని తత్సదృశంబయి ఘనత నన్య, శిరము మొలిచెను రావణాసురున కంత
క్షిప్రకారి రాముఁ డంత క్షిప్రహస్త, మునను క్షిప్రము దానిని దునిమెఁ గ[illegible] 23

రెండవశిరంబుఁ ద్రుంప నీరీతిని మఱి, యొంటుశిర మది మొలిచిన గండుమీఱి
దానిఁ ద్రుంచెను రాముండు తత్క్షణంబు, తత్క్షణంబును నన్యమస్తకము మొలిచె 24

అశనిసంకాశనిశితసాయకము నేసి, దానిపై తము త్రుంచిన దానియట్టి
దిన్య మింకొక మస్తక మట్లె మొలిచె మొలిచె నూటొక్కపర్యాయములు నటులె 25

తలలు నూటొక్కపర్యాయములు తునిమెను, రాముఁడైనను జావఁడు రావణుండు
శౌర్యపర్యాప్తవిగ్రహుఁ డు కౌసల్య కెప్పు డెమిలతానందవర్ధనుఁ డచ్చెరువడి 26

ఇటు లంపోసె మనమున నింపెను మును, శరపరం బద మారీచుఁ జంపినయదో
  ఖ యని పొావ ఖఁ జంపినశరవర మెకో, ప్రంచవటమందు విరాధుగం డడంచి, 27

దండకఁ గబంధుఁ గూల్చి యుద్దండమైన, శరం మెదో యది సర్వము సకలరణము
  లందు పలవంతిములు మున్న నెందుచేల, రావణునిపట్లఁ బనిచేయరానొ యెఱుఁగ 28

అను కొనుచు నేపరాకును గనం లవము, రావణు నురంబునందు శరప్రవర్ష
  ముఁ ను గురిసెను రాముండు చెలఁగి యతఁడు, క్రోధపరవశుఁడై కడు ఘోరముగను 29

ఎం బునందుండి పెక్కుశరంబు లెసి, గదలు ముసలముల్ పుట్టించి గండుమీఱి
  రాము నొంతయుఁ గొట్టెను రావణుండు, కురిసె శరవర్షమున్ మహాఘోరముగను 30

పోరొనర్చి రీగతి మహావీరు లంత రితుముగ భూమిఁ బర్వతశృంగమునను
  తీవ్రమయి రోమహర్ష ణదృశ్యమునయి, కడుఁ బ్రవర్తిల్లె ఘోరసంగ్రామ మపుడు 31

అరయుచున్ దేవద నవయక్షగణము, లాపిశాచగణంబులు నన్యగణము
  లురగగణములు వీక్షించె నుద్ధతరణ, మెడతెఱపి లేక యెపుడు జేయింబవల్లి 32

రామరావణఘోరసంగ్రామమందు, పగలు రాత్రి ముహూర్తము పరగ క్షణము
  నెవిరామము లవము లేఁ కెంతమాత్ర, భీకరంబుగ జరగెను వేయుగతుల 33

దశరథనందనుండు మఱి దైత్యవిభుండును బోరి నిగిగిన్
  విశదముగా జయంబు రఘువీరుని కింకను గల్గ దేమి యన్
  ప్రశమనబుద్ధివై భవవిరాజితమాతలి దివ్యసూతస
  ద్వ్యశమును గన్నరూపఁ డని నా రఘునందను కోడ వెంటనే 34

౧౧౧

జ్ఞప్తికిం దెచ్చునటు రహస్యంబు నొకటి, "తెలియనట్లుగ నీవు సుధీవరేణ్య!
  వీరవర! యిట్లు వర్తింపఁ గారణంబు, కలదె? నచ్చు రావణు నంత్యకాల మిపుడె 1

మనుపు దేవతల్ నిశ్చయించినది రాత్రి, సాధువినాశకాలంబు క్రోధ మూని
  వేసి బ్రహ్మాస్త్రమును వీని నిపుడె యంత, మొందఁజేయు" మటంచుఁ బ్రబోధ సేఁప 2

ఇంద్రసారథి మాతలి యిట్లు జ్ఞప్తి, చేయ బ్రహ్మాస్త్రమయము శీఘ్రముగను
  అందుకొని విల్లు బ్రహ్మాస్త్ర మందుకొనియె, రామచంద్రుఁడు కాంతి విరాజలంగ 3

అతిభయంకర సర్వరాజాధిరాజ, మట్టు లది నిశ్వసించుచున్నట్టు తోఁచె
  ఆమహాస్త్రము భగవానుఁ డౌమహర్షి, శ్రీయగస్త్యుని కిచ్చె విరించి మున్న 4

ఆయగస్త్యుఁడు రామున కది యొసంగె, నత్యమోఘము శత్రుసంహారక మని
  అమిత తేజోమయుం డగు నబ్జజుండు, త్రిభువనంబుల గెలిచి వర్ధిల్లుకొఱకు 5

తోలుత సృష్టించి యొసఁగె నింద్రునకుఁ బ్రీతి, దానికెక్కలఁ బవనుండు దాగియలుగు
నందుఁ బావకభాస్కరుల్ సుందరమగు, దానితనువున గగనంబు దానిబరుత 6

మేరుమందరగిరులు దుర్వారభంగి, నధివసింపఁగ నత్యంత మైనకాంతి
నది యొసంగును నద్భుత మైనపుంఖ, మొప్పఁగా హేమభూమ లింపొప్పుచుండ 7

సర్వభూతతేజస్సును సంగ్రహించి, భాస్కరునిభప్రకాశవిభాసిత మగు
ధూమసంభృత కాలాగ్ని దుస్సహమగు, క్రూరవిమసర్పసు విధాన ఘోర మదియు 8

శత్రునాగాశ్వబృందనాశకము శీఘ్ర, ఘనంబునఁ బరిఘులన్ వివిధములగు
ద్వారములఁ బర్వతంబుల బహుగతులను, మహితనాశము చేయ సమర్థము త్రుటి 9

అరినిషూందన రుధిరసిక్తాంగయుతము, భూరిశత్రుమేదోదిగ్ధ దారుణంబు
వజ్రసారమహానాదభాసురంబు, బహువిసమితివిదారణబలయుతంబు 10

సర్వవిత్రాసనకరంబు సకలవిధథ, యంకరభుజంగమమురీతి నహంరహంబు
ఘోరనిశ్వాసపవనవిమూర్ఛితంబు, అరివధం బద్భుతంబుగ నెలరఁజేసి 11

కంకగృధ్రవశాదికగణములకును, జంబుకంబులకుఁ బిశాచచయమునకును
మహాతృప్తిగ మేదస్సు మాంసములను, సంగరంబున నిచ్చెడిశక్తి కలది 12

రణములందున నతిభీకరప్రసిద్ధ, యమునిభంగిఁ గన్పట్టెడునది కపులకు
నందనకరంబు నవసాదనంబు రాక్ష, సాళి కొసఁగున దత్యద్భుతాకరంబు 13

బహువిశాజివిరాజివాజిరంబు, చారుచిత్రగరుత్మతాసంభృతంబు
లోకనిచయంబునందు సుశ్లోక మగుచు, భయవినాశక మిత్వాకువరుల కగుచు 14

శత్రుసంతతి కున్న శాశ్వతయశంబు, పూర్ణనాశన మొనరించి భూరిగార్వ
మొసఁగఁజాలుఁ బ్రయోగింప నోపురామ, చంద్రువకు సంతతంబు నిశ్చయము గాఁగ 15

అతిశయబలాన్వితంబయి యద్భుతమయి, యొప్పుబ్రహ్మాస్త్రవరము నేదోక్తవిధిని
రాముఁ డభిమంత్రణ మొనర్చి రయ మొసంగఁ, గార్ముకంబునఁ గూర్చె విక్రమ మొసంగ 16

సర్వభూతంబు లందెఁ ద్రాసంబు మిగుల, వడవడవడంకె సకలభూవలయ మంత
రావణునిమీఁదఁ గ్రోధవిరాజితుఁ డయి, విడిచె బ్రహ్మాస్త్రమును రాఘవ భుఁడు బల్మి 17

వజ్రిబాహువిసర్జిత వజ్రమట్లు, కడు నవార్యకృతాంతునివడువున నది
రయమొసంగఁగ వెడలి యారావణునిమ, హోరమును దాఁకె నత్యంతదారుణముగ 18

ఆగకరీరాంతకశరమ్ము త్వరితగతిని, సోఁకి మిక్కిలి రావణాసురునివక్ష
మతిశయంబుగఁ జీల్చియు నసువులఁగొని, యవనిఁ జొచ్చెను దనపని నైన పిదప 19

వచ్చి శ్రీరామముతూణీరవరముఁ జేరె, మరణమందెడిరావణాసురునిచేతి
లోనివిల్లును బాణముల్ భూమిఁ బడియెఁ, బడియె రావణుతనువును వసుధపైని 20

ఇంద్రహతుండైన వృత్రుండుంగు వసుధం బడ్డ, యట్లు బ్రహ్మాస్త్రహతుండయి యసురరాజు
ప్రాణములు గోలుపోవుచు రథమునుండి, భూమిపై వేగమే పడిపోయె నంత 21

అది గనుంగొని హతశేషులైన రాక్షసులు భయంబునం బారిరి కలంగి నలంగి
కపులు ప్రముదితోద్ధు లగుచు ముత్కలితు లగుచుం, ద్రోలివైచిరి శేషదైత్యుల నలుగడ 22

కని దశగ్రీవవధ రామఘనవిజయము, కపులబొబ్బలు పడిలేక కడ తెఱుంగంగ
కన్నులన్ నీరు గారంగం గనక దిక్కు, రాక్షసులు పాఱిపోయి రారాట మంది 23

వానరులు ఖ్యాతికాములు పరమహర్ష, భరితులై రామవిజయంబు గురిత రావణ
ఘోరపరాజయంబు మహామరణము, నుగ్గడించుచు ధ్వనిచేసి రుద్ధతముల 24

అంతరిక్షంబు నిండంగ నమరులు గడు దుందుభిరవంబు చేసి సంతోషమునను
నాట్యమాడిరి, నింపు చాలందిముగను, వీచె వాయువు సుమగంధవిసర మంత 25

ముమ్మరంబుగం గురిసెను బుష్పవృష్టి, అంతరిక్షము నుండి రామావనీశు
రథము నిండంగ దద్వృష్టి రమ్యభంగి, ధరణిపయినుండి వానరవరులె కాక 26

అంతరిక్షమునుండి మాయమువరులు రామచంద్రుని బొగడు చుద్దామభక్తి
బాగుబాగని యానందపరిమిగులు, సిద్ధచారణ లందఱ కేమముదము 27

లోకభీకరుండై సదు లోకనిత్య బాధకుండయి యున్నరావణువధ విని
అప్పుడు సకాముండై నసూయర్కసుతుండు, నంగదమహాబలుండు తన్నభినుతింప 28

వారి సంప్రీతుల నొనర్చి పరమహర్ష, మందె శ్రీరాముం డరాతిసాధివుండు
రావణాసురుం డట్లు మరణముం గనుట, సుప్రసన్నత నొప్పిరి సురు లధికము 29

కనె దిశల్ ప్రశాంతి నధికంబుగ వాయువు వీచెం జక్కగాం
గనుంగొన నిర్మలంబయి వికాసము గాంచెను నింగి యెల్ల మే
దిని యుడిగెన్ బ్రకంపనము దివ్యముగా వెదచల్లుచున్ మరీ
చిసకర మాదివాకరుండు శ్రేష్ఠముగా విలసిల్లె నెంతయున్ 30

ఘనసుగ్రీవవిభీషణాదులు హితకుల్ ఖ్యాతుండు సౌమిత్రి రా
ముని పూజించిరి వాక్ప్రసూనములను సమ్మోదంబునన్ మెచ్చి రా
తనిలోకోన్నతసజ్జయంబునకు నత్యంతంబు శ్రీరాముండన
మనె సంగ్రామమహాభిరాముండయి సమ్యక్స్వంబుగా నంతటన్ 31

అరివధ నద్వితీయమగు, నాహవరంగమునం దొనర్చి సు
స్థిర మగుకీర్తి గల్గంగం బ్రతిజ్ఞను జక్కగ నిర్వహించి భా
సుర బలసంవృతుండు రణసూరత నొప్పినరాముం డుండె నె
ల్లరు సురు లుండం జుట్టు సకలంక సురాధిపుం డున్నరీతిగన్. 32

౧౧౨

రామనిర్జితుఁడయి రణరంగమందు, బ్రాణములు గోలుపోయి ధరణిఁ బడియుండు
　　లున్నయన్నను గని చాల ఖిన్నుఁ డగుచు, దమ్ముఁడు విభీషణుండు రోదన మొనర్చె 1

"వీరవిక్రాంతవిఖ్యాత! వినయనయయుత, సద్గుణాన్విత! మహితశయ్యాప్రపత్తి' యిట్లు
　　కటికనేలను బడియుండఁగా వలనె, సురణమరణము వగునీకు మరణమేట! 2

కనకభూషణభూషితఘనభుజములు, మిలలదీర్ఘము లిట్టులు మేదినిపయిఁ
　　జాచి నిశ్చేష్టతన్ గాంతిజాల మెసఁగు, ముకుటము మస్తకమున నిట్లు మహిఁ బడితివి 3

ఇట్టిదుర్గతి యగు నని యెప్పుడో నేను, జెప్పియే యుంటిఁ గద వికచవిని బెట్టి
　　నాఁడ వప్పుడు మంచిదా నావచనము, గామమోహంబులన్ బుద్ధి కలుషితముగ 4

అప్రహస్తుఁడు మొదలగునసుర లింద్ర, జిత్తు కుంభకర్ణుండు విశిష్టులయ్యు
　　నల్లి యతికాయుఁ డవల నరాంతకుండు, నెఱుఁగరైరి దుష్కృతఫల మింతయైన 5

వారిమాట యటుంచి సర్వప్రసిద్ధ, బుద్ధిమంతుఁడ వగుచివి పొరపడితివి
　　నీవు చేసినదుష్కృతనిచయఫలము, కట్టి కుడిపిన దిప్పుడు దట్టముగను 6

కటకట! సునీతిసేతు వీకరణిఁ బడియెఁ, గదలిపడిపోయె ధర్మవిగ్రహము రవము
　　బహుళసత్త్వసంశ్లేషరూపము నశించె, మఱియు స్తోత్రైకపాత్రము మాయమయ్యె 7

అక్కటా! సహస్రరశ్మియే యవనిఁ బడియెఁ, గటికచీఁకట్లఁ జంద్రుండు కసిమసంగెఁ
　　జల్లఁబడిపోయె ననలంబు శాశ్వతముగఁ, దీవ్రయత్న మనుద్యమదీనతఁ గనె 8

సకలశస్త్రాస్త్రవిదులఁ బ్రశస్తుఁడు కదు, వీరుఁ డగు రావణుం డిట్లు పృథ్విని బడి
　　ధూళిధూసరితాంగుఁడై తోఁచుచుండ, దీర్ఘనిద్ర మునింగినతీరువఁ గట! 9

ఏగు కల దిక్కు లోకంబు లెల్ల నెంత, వెదకినను గాని యింతటి వీరవరుఁడు
　　నిహతుఁడై పోవ నిటు మరణింప సకల, రాక్షసుల కెవ్వఁ డింక రక్షకుఁడు తలఁప 10

ధృతియె ప్రవాళమై యెసఁగ దివ్యమునౌ సహనంబ పువ్వుగా
　　వితతతపస్సు సత్త్వముగ విశ్రుతశౌర్యమె తల్లి వేరుగా
　　నతిశయరావణాసురమహావనిజంబును రామబాణమా
　　రుతము సమూలనాశము నిరుద్ధముగా నొనరించె నెంతయున్ 11

నమునిగిత తేజ మంతయు విషాణముగాఁగను నక్కలంబె వం
　　శముగను గోపమున్ మఱి ప్రసాదగుణం బపరంబునై నదె
　　హామును గరంబు గాఁగ నరయంగ రఘూత్తమసింహభగ్నదే
　　హము గలరావణద్విప మహా! ధరఁ గాంచెను దీర్ఘనిద్రనే 12

అమితోత్సాహపరాక్రమంబులె నితాంతాగ్నిచ్ఛటాజ్వాలలై
సముదీర్ణంబులు నైన నిశ్వసనముల్ సంభావ్యధూమంబులై
యమితంబైన బలంబె యుష్ణమును నై యారాక్షసాధీశవ
హ్ని మహారామపయోధరంబు శరసంవృష్టిన్ నశించెన్ గడున్ 13

ఘనలాంగూలకకుద్విషాణములు రక్షశ్శ్రేణియే గాఁగ శ
క్రునిశాయంబును బాహుదోర్లఁ గలశక్తుల్ గల్గుగంధద్విపం
బన నొప్పారుచు నేత్రముల్ చెవులుగా నత్యంతకామంబె తేఁ
జ నరక్షోవృష మీల్గె రామనృపశక్తివ్యాఘ్రరాజంబుచే 14

హేతుయుతములు బహువాక్యజాతములను, నిరుపమము పరిస్ఫుటార్థనిశ్చయమ్ము
లను వచించుచు శోకించుచనము నవ్విభీషణుం జూచి శ్రీరామవిభుఁడు పలికె 15

'సమరమునఁ జండవిక్రమసంప్రదర్శ, నమునఁ గూలెను గాని మంచమును బట్టి
రోగమునఁ జావలేదు శూరుం డితండు, చూపె నత్యున్నతమ్మునుత్సుకత ననిని 16

క్షత్రధర్మము ధరపయిఁ జక్క నిలిపి, శాస్త్రధర్మోచితంబుగా సంగరమున
నాత్మవృద్ధిని గాంక్షించి యమరపదముఁ, గొన్నవారినిగుఱియించి కుందరాదు 17

ఎవనిభీకరయుద్ధసంవృద్ధిఁ గన్న, శతమఖునితోడఁ గూడ మూఁడుజగము లడలు
నట్టియాతఁడు గతియింప నతనికొఱకు, తగదు దుఃఖింప నెంతమాత్రంబు మనకు 18

ఘోరసంగ్రామమందుఁ జేకూరు నొక్క విజయమే యని పల్క రేవిజ్ఞులైన
విజయమో వీరమరణమో విధి తలంప యుద్ధసన్నద్ధు లౌక్షత్రియోత్తములకు 19

పరుని జంపుటో చచ్చుటో పరునివలన, రణముఖంబున నదియె క్షత్రప్రసిద్ధ
ధర్మ మాకారణంబునఁ దగదు వగవ, రణనిహతుఁడైన మహితశౌర్యనిధికొఱకు 20

శాస్త్రనిశ్చయ మిది యని చక్క నెఱిఁగి, సత్యము గ్రహించి నీవు విజ్వరుఁడ వగుచు
ముందు కార్యంబు నూహింపుము త్వరితంబ," అన్న వినియె విభీషణుఁ డనియె నిట్లు 21

"సురలనుగూడి వాసవుఁడు శూరతఁ బోరియు కోడెగాని యీ
నిరుపమవిక్రమాన్వితుఁ డనిన్ మును నోడఁగలేఁ డెవారికిన్
కర మెదిరించి నిన్ను రణగౌరవముం గడుఁ జూపి యో భీ
కరమగువార్ధి వేల నధికంబుగఁ దాటినభగ్నమానటుల్ 22

అనుపమదానధర్మముల నాతఁ డొనర్చెను మున్ను పెద్దలన్
గని గౌరవించెఁ బూజలను గాంచెను భోగము లెన్నొ యన్నిటిన్
దనదగుభృత్యసంతతి నుదారముగాఁ గని ప్రోచె నన్నియో
ధనము లొసంగె మిత్రులకు దర్పమడంచెను శత్రురాజికిన్ 23

అలరె మహోహితాగ్నిగ మహాతప సొంతము నాచరించె ని
  శ్చల మగుజ్ఞానముం గవియెఁ జక్కఁగఁ గర్మములన్ సమస్తమున్
  విలసితనిష్ఠఁ జేసి విలపింపఁగ నేపని లేదు వినికై
  సెల విడు మెట్టికృత్యములు చేసిన మేలగుఁ బ్రేతవిధుల్' 24

అరయ విభీషణుండు కరుణార్ద్రమతులన్ వచియింప సాధువై
  వరరఘురాముఁ డిట్లనియె వానికి "స్వర్గవిధాయకంబులై
  పరగెడు ప్రేతకృత్యములు వానికిఁ జేయఁగఁ జేయు మన్నియున్
  గరమును శ్రద్ధ" నంచు నొసగన్ గని యాజ్ఞను మెచ్చె నిట్టులన్ 25

"వైరములు మరణాంతముల్ వసుధయందుఁ
  దెగినపిమ్మట రిపుఁ డెట్టివగకుఁ దావు
  లేదు ప్రియమునఁ గావింపఁగాఁ దగుఁ గృతు
  లవఁడు నీకేమగునో నాకు నదియె యగును" 26

౧౧౩

రాఘవమహోగ్రుచేతిలో రావణుండు
  మరణముం గన నసువార్త త్వరఁ దెలియఁగ
  రావణాంత పురంబు దుర్వారదుఃఖ
  లోదధి మునింగె రాక్షసస్త్రీ యువతులు 1

పెద్దవా రెంత చెప్పిన వినక నేల
  పయిఁ బడంగని దొర్లుచుఁ బొంమల
  మగ్నలై జాఱుముగు లవి భగ్నవలయ
  వక్షఘాతనొవులటు దుఃఖవనధిఁ బడి 2

ఉత్తరద్వారమున నుండి తత్తరిలుచు
  రాక్షసులఁ గూడి వెల్వడి రాణివాస
  మని మోవం జొచ్చి పతికయి యుగాంత నిచట
  వెదకఁ జొచ్చిరి కడుదుఃఖవిహ్వలతను 3

"అఖిలరాక్షసరాజ! హా హా" యనుటంచు, నమితశోకత ద్రమసమాకులమయి
  బహుకబంధాంకమయమగు పగుయుద్ధ భూమి నెల్లను వెదకిరి స్వామికొఱకు 4

బాష్పపరిపూర్ణలోచనల్ భర్తృమరణ, శోకమగ్నలునై మహాఘోరయూథ
నాథమరణంబునకు నేడ్చునాథరహిత, కరిణు లటు లుండె రక్కసీగణము లచట ౫

అరసి రంత మహావీర్యు నతి మహోగ్రు, తియాకునిన్ మహాదేహు ధాత్రిపయిని బడి
యున్నరావణు నీలాంజనోపమాను, పాంసుదిగ్ధశరీరు నపాస్తజీవు ౬

చూచి చూచినయంతనే సుదతు లార్తి, నతనికాయంబుపై వ్రాలి రమిత వనల
తెలు ఎగుల భిన్నమున్ ధరాతలమునఁ బడు, నట్లు రోదించె నొక్క తె యతనిగనుచు ౭

కౌఁగిటం జేర్చుకొని యొక్క కాంత యతని
కంఠమును బట్టుకొని యొక్క కాంత యొకతె
యతనిభుజముల నెత్తుచు నార్తి నేడ్చె
నొకతె మూర్ఛిలెఁ బలువిలాపము ప్రకటితముగ ౮

ఒకతె తనతొడ నాతనియుత్తమాంగ, మును వహించి ముఖంబును గనుచు నేడ్చె
బాష్పవారిని దడుపుచుఁ బతివదనము, మంచుతుంపరి పద్మమున్ ముంచుమాడ్కి 9

ఈగతిని రాక్షసస్త్రీలు మృతిఁగని పడి, యున్నభర్తను జూచి యొయ్యో యటంచు
నతిశయార్తిని రోదన మాచరించి, రరులగుండెలు కూడ నీరగునటు కడు 10

ఎవఁడు శక్రు భయగ్రస్తు నెంతయు నొన
రించెనో మున్ను యముని గలంచెనో యెవఁ
డెవ్వఁడు కుబేరు నోడించి యెంతయు బలి
మిని గ్రహించె నో పుష్పకమ్మును నెవండు 1

మహితగంధర్వఋషికులామరవరులకు, నెపుడు నయ్యె సింహస్వప్న మింతయేని
అతఁ డిప్పుడు దిక్కులేక యవనిపయిని, వచ్చి పడియున్నవాఁడు విషాదముగను 12

అసరిసురపన్నగాదుల నణఁచి వారి
వలన నించుక భయము బడకయునతఁ
డిపుడు నరమాత్రుచేఁ గూలె నిలపయిఁ గట!
ఎవ్వ డవధ్యుఁడు దేవతాధిపులకు మఱి 13

దానవాధిపులకును గంధర్వపతుల, కైనఁ గటకట! యిప్పు డయవనిఁ గూలె
నొకపదాతి నరానవమాత్రుచే కరవునను, సురలు చంపఁగ లేరైరి కరము గలచి 14

అసురయక్షులు చంపలేరైరి పగను, త్రిభువనంబుల నెవనిని చేతి [illegible]
జూడ భయమంది రీతనిఁ జోద్యముగను, ఒక్క నరమాత్రుఁ డీతని నుక్కడంచె! 15

వెక్కువిధముల నీరీతిఁ బేరెలుఁగున, గద్గదించుచు దుఃఖించి యువిదలు కడు
మరలమరలను శోకించి మరలమరలఁ, బలుకఁదొడఁగిరి తమదనుజపతినిఁగూర్చి 16

“అనవరతమును హితవాదు లైనసుహృదు, లెంత చెప్పిన వినవైతి వింతకును
నయ్యె సీతాపహరణకృత్యంబు సర్వ, నాశనంబునకే నీకు నాశనంబు 17

దనుజులకు నాశనంబు తత్ఫలమగు, మాకు నెల్లరికిని గూడ మరణదాయ
కంబె యయ్యెనుగదా! నీహితంబె కోరి, మంచి చెప్ప విభీషణుఁ డంచితముగ 18

పరుషముగఁ ద్రోలివైచితి వరికడకును, నాత్మవధకాంక్షివై యాతఁ డన్నయట్లు
సీతనే యిచ్చివేసిన శ్రీరఘుపతి, కిటు ఘటిల్లకయుండెడిదే కదా! కట! 19

తమ్ముఁడు విభీషణుండు సంతసముఁ గాంచి, యుండువాఁడు మిత్రుండయి యుండువాఁడు
రామచంద్రుండు నీవు మరణ మెఱుఁగక, మేము వైధవ్య మెఱుఁగక మేదినిపయి 20

సుఖముగా నుండి యుందుము నిఖిలరక్షో, గణము కోరిక యీడేఱకయె యిటులను
నుండెడిదియట్లు చేయక యుంటవలన, నీకు మాకు రక్కసులకుఁ జేకుఱె మృతి 21

ఒక్కసారిగా ముగ్గుర కొసరె నింత, నాశనం బది తత్కారణంబు నీవె
యనఁగ రాదు యథేచ్ఛ నీవై యిటులను, జేసినది కాదు నీ వేమి చేయఁగలవు? 22

దైవచేష్టయె సర్వంబు తథ్యముగను, అరయ దైవోపహతుఁడు సంహతుఁడు కాని
వాఁడు కాఁడు రణంబున వానరజయ, మసురనాశము దైవేచ్ఛ యయ్యె నిజము 23

దైవయోగంబుచేతనే తనరె నిట్లు, దైవయోగముఁ దప్పింపఁ దరముకాదు
సుమహితార్థకాములవిక్రమము వలన, సర్వశక్తి సంపన్నమహాజ్ఞను రవంత 24

దైవగతి మార్ప నెవ్వానితరము కాదు, మంత ముమ్మాటి” కని చాల వంతగనిరి
రాక్షసస్త్రీలు బాష్పపర్యాకులలయి, నలయి కురరీగతిని నేడ్చి రిలపయిఁ బడి 25

౧౧౪

చాల విలపించురాక్షసస్త్రీలయందు, జ్యేష్ఠపత్ని మహాప్రియ చేరి భర్త
మరణమందుట శ్రీరాము మహితశక్తి, దీనయైనమందోదరి తెలిసి యేడ్చె 1

“అతిమహాభాగ! వైశ్రవణానుజ! కడుఁ, గ్రోధమును గన్న నీముందు కొంచెమైన
నిలువ భయమందు దేవతానిచయపతియు, యుద్ధ మొనరించుమాట యట్లుంచి మిగుల 2

సురలు భూసురు లతులయశోవిలసితు, లైన గంధర్వులున్ ఋషుల్ మాననీయ
చారణులు విన్నమాత్ర నీపేరు భీతి, పారిపోయిరిగాదె నల్ప్రక్కలకును 3

అట్టినీవు భయంకర మైనయుద్ధమునను రామునిచే నొక్కమనుజమాత్రు
చేత నిట్లోడితివా కడు సిగ్గుచేటు, రాక్షసర్షభ! నీకును రాక్షసులకు 4

గెలిచి ముల్లోకముల్ గాంచి సలలితముగఁ బెక్కుసిరిసంపదలు మహావీర్యమునను
    చివరి కొక్కనరునిచేత నవిరళవన, చారిచేతులఁ గూలితివా రణమున ! 5

మనుజు లెవ్వరుఁ జొరలేనిమహితలంక, నుండియును గామరూపవై యుండియును ని
    శాంతవిరుద్యుఁడ వయ్యును నకట! మనుజు, వలనఁ బడుట నూహింపఁగాఁగలనె నేను 6

సర్వయుద్ధోపకరణప్రశస్తుఁడవగు, నీవు రాముని చేతిలో నీల్గుటన్న
    చెన్నఁగును నమ్మఁజాలను! మనుజుఁడు, ఖరుజనస్థానమందు రాక్షసపరివృతుఁ 7

మున్ను పంపినమాట నేవిన్నయపుడె, ఈతఁడు మనుష్యమాత్రుఁడో! యెన్నఁటికిని
    కాఁ డనియె నమ్మినాను, లంకాపురంబు, సురలకైనను జొరరాని దరయఁగ నెలు 8

అట్టిపురము హనుమంతుఁ డన్నవాఁడు, చొచ్చినప్పుడె కంటిని చెచ్చు భయము
    అతిభయంకరవార్ధికి నద్దుకట్ట గపులు కట్టినయప్పుడే కంట నెడఁద 9

మర్త్యమాత్రుఁడు కాఁడు రామప్రథితుఁడు, యముఁడొ శ్రీకామరూపంబు నంది నిన్నుఁ
    జంపవచ్చె నటంచు నూహింపఁగంటి, నవనిజ నపూర్వఘోరమాయఁగ నెడందఁ 10

వాసవుండొ మహాబలవంతుఁ డగుచు, వచ్చెనేమొ యనంగను వలనుపడదు
    వాసవుండు నినుం గన్న వడవడవణఁ, కనుగదా సంగరం బీయఁగను నెనుపుడు! 11

వ్యక్తమాయెను రాముఁడే పరమయోగి, పుంగవుఁడు పరమాత్ముఁడు పుష్టుఁడును స
    నాతనుండు ననాదిమధ్యాంతశాంత, నిధనుఁడు మహాత్ముఁ డానందనిత్యరూపి 12

పరముఁడు తమస్సులకును నవ్వలియతండు, ధృత శంఖచక్రగదాసదాధరణుఁడు
    మఱియు శ్రీవత్సవక్షుండు మాధవుండు, సంతతశ్రీయుతుండు నజయుఁడు ధ్రువుఁడు 13

శాశ్వతుండు నిరంతరసత్యవిక్ర, ముండు విష్ణువు మనుజరూపుండు గాఁగ
    మాయ చేఁ దోఁచు నమరాళిమానుచేత, కపిచయంబయి యతనితోఁ గలిసియుండ 14

సర్వలోకేశ్వరుండు సాక్షాత్పరముఁడు, లోకహితకాంక్షుఁడై వచ్చి యీకరణిని
    దుష్టరాక్షసచయసహితుని నిను వధి, యించె సందేహ మేమాత్ర మిందు లేదు 15

ఇంద్రియజయంబుఁ గాంచి మహేంద్రయుతము, త్రిభువనంబుల గెలిచి కీర్తిని గడించి
    యిప్పు డింద్రియవశుఁడవై యీవిధముగ, వని నిను జయించెనో గాన నేను కరము 16

నాశనముఁ గాంచినాఁడవు, లేశమైన, లక్ష్య పెట్టితివా మును లక్షణముగ
    వలదు రామవిరోధంబు వలదటంచు, నేను జెప్పినదానిని! నేఁ డగి యిట్లు 17

పరిణమించిన దేమందు! వరపతివ్రత, శాశిలోఁ శీలయైనసీతను మహాగ్ని
    కల్పను సహేతుకంబుగఁ గాంక్ష చేసి, స్వజనమును నిను సిరులఁ గోల్పడితివకట 18

సెగ యున్న నరుంధతిశ్రేష్ఠ ంతికి, రోహిణీసతికిని మిన్న యావాచేయ
    నట్టిసీతను గామించుటసదృశమగు, పాపకృత్యము దానికి ఫల మిది కట! 19

ఓర్మియందున భూదేవి యుత్తమగుణ, ములను శ్రీదేవి భర్తృవత్సల కెంబ
 వసుధ వసుధకు శ్రీ శ్రీకిఁ బడఁతి సీత, మహితసర్వాంగసుందరి మాన్య మగుల 0

ఆమె యొంటరిగా నున్నయప్పు డగుచు, మోసమున బట్టిఁ దెచ్చితి మూర్ఖతమెయి
 నిన్ను నొల్లనిపతిని వనిం దపమున మెలఁగు నామెను గామించి కలయఁ గోరి 21

భామిని పతివ్రతామహత్త్వంబుచలనఁ, దపముకతమున నీ వామెఁ దాఁకులోనఁ
 దుచ్ఛకామేచ్ఛ యాపడంతుకయె కలను, దీర్చుకోనకుండ నిటు చచ్చితివి రణమున 22

ఉత్తమపతివ్రతామణియొద్ద కేఁగి, బలిమిఁ దెచ్చినక్షణమందె భస్మమగుట
 నీకుఁ దప్పెను దానవే నీవటన్న, నింద్రవహ్నిసురల్ గను టింతభయము 23

కట్టికుడుపును తప్పక కాలమునను, పాప కృత్యఫలం బెంతవానికైన
 సంశయము, లేదు, శుభకృతి సమయమునను శుభమొసంగుఁ బాపకృతి యశుభమొయిచ్చు 24

శుభకృతిఫలంబు మిక్కిలి సుఖముఁ గాంచె, నిప్పుడు విభీషణుండు దుష్కృతిఫలంబు
 గాంచితివి నీవు, జనకకంటె నంద, గర్త లెందఱో కలరు రక్కసులలోన 25

కామవశుఁడవు పరమమూర్ఖత నెఱుంగఁ, జాలవైతివి, రూపవంశప్రథిత గు
 ణాళి దాక్షిణ్యమున సీత యధిక కాదు, సరిసమానము కాదు నా కరయె నెందు 26

మోహితుండవు కావున ముఖ్యవిషయ మెఱుఁగకుంటివి, భూతంబు లెందుకూడి
 నిర్నిమిత్తము మృతిగాంచునే తలంప! సీతఁ దెచ్చుట నీమృత్యుహేతువయ్యె 27

దూరమున నున్న మృత్యువున్ గోరి తెచ్చి, కొన్నయటు నీవు సీతను గోరి తెచ్చి
 కొంటి విటు చావ నీవు నేఁ గుందుచుండ, సీత సంతోషమున రాముఁ జేరి కులుకు 28

అల్పపుణ్యాత్మురాల నే నగుటకతన, ఘోరదుఃఖార్ణవంబునఁ గూలిపోతి,
 మిగులఁ గైలాసమందరమేరుగిరులఁ, జైత్రరథనందనోద్యానసమితియందు 29

నిన్ను గవగూడి విహరించియున్నదాన, నెక్కుసిరిసంపదల విఱ్ఱవీఁగి తదను
 రూపదివ్యవిమానాగ్రిరోహణమునఁ, జూచితిని యెక్కుదేశముల్ సుందరములు, 80

చిత్రచిత్రమాల్యంబులఁ జిత్రచిత్ర, వస్త్రములఁ దాల్చి మున్ను చావంగ నీవు
 కామభోగవిభ్రంశంబుఁ గాంచితి నిటు, దీనదుస్థితినుంటి నీలిరునఁ గట! 81

అట్టిభోగంబు లందనియట్టినాకు, నిట్టిగతి కలిగెనదిసీ! మహీతలమున
 క్షణికచంచలముల్ రాజసంపదలు, కలిగినట్టులె కలిగి యట్టులె నశించు 82

రాక్షసేశ్వర! కడుసుందరములు నీదు, కనుబొమలు చర్మ మెంతమెత్తనయొ ముక్కు
 మఱియుఁ జందము కీర్తిరమాద్యుతులవి, ఇందుపద్మదివాకరవందితములు 83

నీ కిరీటము తలపోయ నిస్తులమగు, నచలితాద్రికూటసమానవిలసితంబు
 తామ్రవర్ణాననము ప్రదీప్తప్రశస్త, కుండలంబులు నీ కెంతగొప్పవో కద! 34

అమితమద్యపానాకుల మత్తీయుగము, కానగుచుండెడిది కదా పానశాలఁ
జక్కనగుపూలమాలికల్ పెక్కులొప్ప, సుస్మితము సుందరమ్మును శుభకరమ్ము 35

నాథ! నీమోము మున్ను నేఁడో ధవ! యది, రామసాయకనిర్భిన్నరక్తసిక్త
మక్కట! విశీర్ణమేదోమయంబు మాంస, శిథిలమున్ రూక్షమున్ రథశ్రేణిధూళి 36

తరుణి కక్కట! వైధవ్యదశను మించు, దుర్దశయె లేదు కలగ నాదుర్దశ యిపు
డయ్యెరో నాకు నే నెప్డు నరయనైతి, నింతదుర్దశపాలౌదు నింతగ నని 37

కన్నతండ్రి దానవరాజు కట్టుకొన్న, భర్తయో సర్వరాక్షసేశ్వరుఁడు సుతుఁడొ
శక్రనిర్జేత నా కేరి సాటి యనుచు, మంచిగర్వముతో నుంటి మందమతిని 38

నాకు భయ మన్నదే లేదు లోకములను, నంత తండ్రి యింకముగఁడు నంతసుతుఁడు
శూరరాక్షసయోధు లున్నారటంచు, నెంచుచుండెడి దాన నే నింతవఱకు 39

కాని యెఱుఁగను నీవొక్క మానవుకర, మందు మరణంబుఁ గందువన్నది రవంత
అకట! స్నిగ్ధంగనీలంబు లట్టినీల, తనువు నీది మహాశైల మనఁగనొప్పు 40

అనుపమానకేయూరాంగదాదుల నలు, వజ్రవైడూర్యమణిమయాభరణములను
మఱియు ముత్యాలహారముల్ మంజులసుమ, దామములు కాంతియుతములై తనరుచుండ 41

"కేళివనముల విహరించి క్రీడలాడఁ, గన్నులకుఁ బండువుగ నీవు కానఁబడెడి
వాఁడ, వనిలోననైతము బహువిధాభరణసుకాంతిని మిక్కిలి రమ్యమైన 42

మెఱుపుఁదీగలతోఁ గూడు మేఘమట్లు మెఱయువాఁడవు కట! నిదుమే నది యిపు
డస్త్రతతి నాటుటన్ రక్తమతిశయముగ, సిక్తమొనరించుటన్ నేను జేతతోడ 43

ప్రణయమునఁ దాఁకఁ గౌఁగిలింపంగ నెంత, మాత్రమర్హము గాకుండె మాకు మఱియు
సందొకింతయు లేనటు శరవితతులు, గ్రుచ్చుకొని మర్మముల్ కడు వ్రచ్చియుంట 44

స్నాయుబంధనములు నాశనంబు గనుట, రక్తవర్ణము మారి ధరం బడుటను
వజ్రహతి శైలపైఁ బడి పాడగుగిరి, రీతి నున్న నీమేని నేరితిఁ గందు? 45

నిజమొ? స్వప్నమొ? నీ విటు నిహతుఁడవయి, రాముచేతను బడుట ధరాతలమున?
స్వప్నమే సందియము లేదు స్వప్నమె ని, తాంత మంతకాంతకుఁడవు వింత కాదె? 46

అంతమందుట నీవె యేమందు నకట! నీవు త్రైలోక్యవసుభోక్తవై వఱలుచుఁ
ద్రిభువనంబుల ముందు చుద్వేగమునను లోకపాలురనే యనిలోన గెలిచి 47

శంకరుని జేసి భీతివశంకరునిగ, పరమగర్వలసిత గర్వం బడంచి
ప్రకటపఱిచితి వధికపరాక్రమంబు, కరము సంక్షోభపఱచి జగత్త్రయంబు 48

రావణుఁ డఖిలభూతవిరావణుండ, నంగఁ జేసెదివాఁడవు నాదములను
నరకుగొనవైతి వెంతటిశత్రునైన, వీరగర్వముతో నుండి వివిధగతుల 9

భీమకర్ముల యోధుల భృత్యవరుల, సంతతంబును గాపాడఁ గలిగావు
దానవేంద్రుల యక్షసహస్రములను, జంపితివి సాటిలేని యశంబుగన్న 50
వారిని నివాతకవచులఁ బట్టి నీవు, వశ్యుల నొనర్చుకొంటివి ప్రభుఁడవగుచు
మునులయజ్ఞంబులను ధ్వంసములుగఁ జేసి, మఱియు ధర్మవ్యవస్థఁ దార్మాఱుచేసి 51
స్వజనముల నెల్లరిని బ్రోచి సంతసమున మాయ లెన్నియో సృష్టించి మహితరణము
లందు గెల్చి యమర్త్యమర్త్యప్రసిద్ధ, రమణులగుకన్యకలఁ దెచ్చి సుమహితముగ 52
శత్రుకాంతల కెల్లవిషాదముగను, గూర్చి స్వజనములకుఁ దృప్తి గూర్చి మిగుల
గుప్తముగ నుంచి లంక సంకోచ ముడిగి, భీమకృత్యుల నెచేసి నిర్భీతిఁ బెక్కు 53
సకల కామోపభోగముల్ చక్క నొసఁగి, మాకు నతిరథులంగన మాన్యుఁడన్న
ఖ్యాతిగనినట్టిభర్త యీరీతి రామ, బాణహతుఁడయి ధరణిపైఁ బడుట చూచి 54
ప్రాణములు వీడ కేనుంటి బండఱాయి, నీమొ హంసతూలికలచే నెంతయు మృదు
వయినశయ్యఁ బరుండెడియట్టినీవు, కటికినేల ధూళిబరుండఁగాఁ దగునొకో! 55
ఇంద్రుని జయించి విఖ్యాతి నొసఁగినసుతుఁ, డింద్రజిత్తు లక్ష్మణుచేత నీల్గినపుడె
సగము చచ్చితి నిపుడు నీసంహతిఁ గని, పూర్తిగా నాకుఁ బ్రాణముల్ పోయినట్లె 56
బంధుజనహీననై నను బ్రతుకఁగలను, నీవు గల్గినఁ బోవఁగా నీవు నేను
క్షణముకూడను బ్రతుకంగఁజాలనుగద! మరణమే నాకు శరణము పరమపురుష! 57
కామభోగవిహీననై కని నితాంత, దుఃఖజాలము బ్రతుక నెంతు నె చిరంబు
దీర్ఘమును దుర్గమంబగు తెరువుఁ బట్టి, పోవునీవు ననుం గొనిపొమ్మ తోడ 58
నీవు లేకాడె జీవింపనేరను నను, విడిచిపోవుట ధర్మమే విలపిత వతి
దీన మందను నను నోరుతెఱచి మాట, లాడ వేమిది నీప్రియురాలఁ గానొ! 59
మేలిముసుఁగును వీడి యీలీల నేను, వెలువడి పురంబు ద్వారంబు వేగమునను
గాలినడకను వచ్చినఁ గని యిదేమి, యనుచుఁ గోపింపవేమి నాథా! ననుఁ గడు 60
నేనె కాదు నీయిష్టదారలు మానినులిటు, భ్రష్టలజ్జావగుంఠితల్ పాదచారి
ణులు కనంబడ నిటువచ్చిల లనఁ గని, కోపముం జూపవేమి! ఆలాప మేది! 61
వీరు క్రీడాసహాయులు పెక్కుగత్కుల, నీకు దారలు దుఃఖంప నీవు వారి
మాఱడిలఁజేయ వేమి! ఈయువిదలపయి, మన్ననం జూపవేమి! ధర్మంబ నీకు! 62
పెక్కుమంది కులస్త్రీల నిక్కమాప, తివ్రతల ధర్మరతల సతీమణులను
గురుజననితాంతశుశ్రూషఁ గోవిదలను, భర్తృహీనులఁ జేసితి పాపివగుచు 63
ఘోరశాపంబు వారిచ్చినారో యేమొ, నీకు మఱియును గాంతలు నీవుపతులఁ
జంపువేళల నవమానసంభగతలు శాప మేమిచ్చిరో నీకు సంతపించి 64

దాని ల మీద కానోపు, ధర్మచరిత, లఘుపతివ్రతాజనముల యశ్రుకణము
లవనిబడ నూఱకె పోవు పోనిచేదు, కనుప్రవాదము నీపట్ల నయ్యె నిజము 65

బలము చేతను తేజమ్మువలన నీవు, త్రిభువనంబుల నటు గెల్చితివి యశంబు
నింపితివి చాల సంతటినీవు మిగుల, హేయమైననారీచౌర్య మిల నొనర్ప 66

ఆశ్రమమునుండి రాము మాయామృగంబు, వంకఁ దొలఁగించి సీతను బలిమి నపహ
రించినావు కాతర్యము నెంచినావె? నీవు గెల్చినబహుయుద్ధనిచయమునను 67

నమ్మనకుఁగూడ నింతటిపాయ యింత నీచకృత్యమ్ము నొక్కటి నే నెఱుంగఁ
బఱికె నేమది కాదె యప్రియకృతి యదె చేసి యీరీతి నాశముఁ జెందినావు 68

ఆసకి యరసి యతీత మనాగతంబు, వర్తమానముఁ దెలిసినప్రాజ్ఞవరుఁ గు
సత్యవాది మహాత్మలక్షణయుతుండు, పుణ్యుఁడు విభీషణుండు నీవు మదమెక్కి 69

పగఁ దెచ్చిననాఁడె యిసీ యటంచు, విడిచి పెద్దనిట్టూర్పును విదితముగ న
డెందఁ గాఁబోవుకాని నన్నుం దగఁ గని, పల్కినట్టులె నేఁడయ్యెఁ బలుకులేల! 70

నీవు గన్నకామక్రోధనిచతలను, సర్వరాక్షసనాశము సంభవించె
నీదు ఘనసర్థకృత్యముల్ నిఖ మాకు, మూలనాశనమును జేసె మమ్మరము 71

సర్వరాక్షసకులమును స్వయముగఁ గట! నీ వనాథము చేసితి వీవిధమున
ఇది స్వయంకృతమగుట నీ వెంతయు బల, కీర్తిశాలివగుట వల దార్తి కాని 72

స్త్రీస్వభావముచే బుద్ధి చెంది వంత, కనుచునుంటి విషాదంబు గా ప్రమగను
నీ సుకృతదుష్కృతతతిని నీవుకూడఁ, గొనుచుఁ బోతివి పాపముల్ కుడుపఁ గట్టి 73

నీవిరోధంబు నా కిచ్చె నిరుపమార్తి, సుహృద్గులపలుకు హితకాము సుజనులవచ
నమ్ము వినవైతి వనుజులు నమ్మతముగఁ, జెప్ప వినవైతి నేమందు నిప్పు డకట! 74

యుక్తయుక్తము శ్రేయస్కరోచితంబు, శుభకరమ్ము విభీషణశుద్ధహృదయ
బోధ వినవైతి మారీచుబోధ మఱియుఁ, గుంభకర్ణునిహితబోధఁ గోరి వినవు 75

కోరి చెప్పెను మాజనకుండు హితము, నీకు వినవైతి వదియును నిరుపమాన
వీర్యమత్తతచేఁ గటా! విధి! తదీయ, ఫలితమే నేఁటి కిట్లయ్యె వగవ నేల! 76

నీలజీమూతసంకాశనిరుపమాన, దేహ! పీతాంబరశుభాంగదా! హతవిధి
రక్తసిక్తదేహుండవై యుక్తమ యిటు, పండియుండఁగ నేలపై భాగ్య మొగలి 77

నిద్రమునిఁ యున్నట్టులు నీవు కరుణఁ, బలుకవేమి నాతో వీరవరుఁడవు మఱి
నాకొండవు వెనుకాడ వృద్ధతరణమున, యాతుధానదాహాతి న స్త్రీతిఁ గనుము 78

వెన్కవెమ్మ శత్రువుల శీఘ్రమ్ము గెలువ నింతవఱకును నిర్భయ మొంతయునయి
వజ్రలులంకారమును వచ్చెఁ బరిభవంబు, నేడు, భయమడి తనరక్షిసం బఱపని 79

సూర్యుఁ డెప్పుడు తనరశ్మి నొందఁబడునటు, లంకఁ జేయుఁ బాసుర్కాఁడు శంక లేక
సమరమున శత్రుసూదనశక్తియుతము, సూర్యకాంతిసముజ్జ్వలశోభితంబు 80

హేమజాలపరిష్కృత మెంతయు నయి, వజ్రసమమయి నిత్యసేవలఁ దనుపఁగ
నీవు రాజల్లుపరిఘము నేఁగు చూడ, రామబాణములన్ సహస్రశకలములు 81

అయి కటా! పడియున్న దీయవనిపయిని, సమరమేదిని నీప్రియసఖి యనుకొని
కౌఁగిటం జేర్చుకొంటివా కడుఁ బ్రియసఖి, నైన ననుఁ జూడ కేమైన కనక ప్రతి 82

వేయితునుకలు గాకున్న దేయినుముకో, నాదుహృదయము నీమరణంబును గని
వగఁ గృశించి రయంబున బ్రద్దలగుచు," ననుచు దుఃఖించి యామె మూర్ఛను మునింగె 83

కమ్మలాభిహతింబయి కడుసవిలాప, భూమిఁ బడియున్న రావణుభూరివక్ష
మందుఁ బడియుండె నామె సంధ్యానురక్త, జలదదీప్తవిద్యుల్లతసరణి నచట. 84

ఆమె నరసి సపత్న్యు లత్యంతరోద, నంబు గావించుచున్ జేరి కంబుకంఠి
నంతయును లేవఁదీసి "దేవి! యెఱుఁగవె, అధ్రువం బని సకలలోకావస్థితి 85

ఎంతలెంతటిరాజులవింతిసిరులు, నరయఁగ దశావిభాగపర్యాయము లని
యెఱుఁగవా దేవి!" యని కడు నేడ్చుచుండ, నామెచనుఁగవ నశ్రువు లలమ నేడ్చె 86

అప్పుడు విభీషణుం గాంచి యనియె రాముఁ, "దవ్వలకు బంపి వనితల నాలసింప
కుత్తరక్రియ లొనరింప నొప్పు నన్న", కన్న రామునిమాటల నాలకించి 87

పలికెను విభీషణుం డిట్లు పరమధర్మ, యుక్తముగ మంచిచెడ్డల నొనరఁ దూచి
నట్లెఱిఁగి ధర్మజ్ఞుండు నాతఁ డగుట, రామవాక్యానుసారవర్తనుఁ డగుటను 88

"త్యక్తధర్మవ్రతుండు నిర్దయుఁడు క్రూర్య, ఘాతుకుం డనృతుం డన్యకాంతలయభి
మర్శనమ్మునఁ బాపియై మనె నితండు, భ్రాతృరూపమహాశత్రువరుఁడు నాకు 89

అహితమే నాకుఁ జేసినయతఁ డెపుడును, పూజ్యగురుగౌరవంబును బొందఁగ నితఁ
డెంతమాత్ర మర్హుఁడు కాఁడు సంతతము నృ, శంసుఁ డితఁడె ను నపరైనఁ జక్కఁగ విని 90

ఇతనిదుర్గుణముల నెల్ల నిలనిరుత్త, రక్రియలు చేయకుంటె ధర్మంబు కాన
మంచిదె విభీషణుం డొనరించె నంద్రు, కాని నను దప్పవట్ట రికార్యమున" 91

అన్న నత్యంతధర్మిష్ఠులందు శ్రేష్ఠుఁ, డైనరాముండు సకలవాక్యజ్ఞుఁడు ఘన
వాక్యకోవిదుఁ డంతయు పలికె నతని, కిఁ బరమప్రీతుఁడగుచును గేవలంబు 92

"నాకుఁ బ్రియ మొనరింపఁగా నీకె తగును, నీకతంబున జయముఁ గాంచితిని నేను
గానఁ దప్పక నీక్షేమకరములైన, వాక్యములఁ బల్కవలయు నెప్పటికి నేను 93

ఆ ధర్మి యసత్యవాక్యలితుఁడు పరి, కాముఁడప్రియుఁడైనను గాని మహిత
తేజము బలంబు శౌర్యము త్తేజము కల, వాఁడు రావణుఁడు కరంబు బవరమందు 94

ఇంద్ర ముఖ్యమర దేవేంద్రుల గెంటినై చె, నజుఁగఁడు పరాజయం బని యింతదాఁక
అతులబలవంతుఁ డఖిలలోకాళికిని వి, రావణుండు మహాత్ముండు రావణుండు 95

వైరములు మరణాంతములు గ వ్యర్థము లవి, యవ్వల, నొనర్పు మితనికి సంత్యక్రియలు
ఎట్టివాఁడగునో నీకు నీతఁ డంతయు నట్టివాఁడగు నాకును నది నిజంబు 96

నీవు నన్నుండి యథావిధిగను జరుపుమీ మ న కెల్లసంస్కారములను
నిందుల కతండు తగినవాఁ డౌతనైన, యశము కల్గును నీకు జేయంగ వటులు” 97

అనినరామునివాక్యంబు లాలకించి, త్వరితగతిని విభీషణధార్మికుండు
యజ్ఞయాగాదు లొనరించినట్టివారి, కర్హసంస్కారము లొనర్ప నాత్మఁ దలఁచ 98

పద్మకేశరసంవృతపరిమళయుత, చందనవిశేషకాష్ఠప్రశస్తచితిని
రాంకవాస్తరణమ్మున రాజలంగఁ, జేర్చి రసురులు రావణశేషశవము 99

వేదవిహితంబుగా జరపిరి నితాంత, పశ్చిమక్రియవును మహోబ్రాహ్మణు లటు
దైత్యనాథునికి పిత్ఱ్మేధంబు జరపి, రవల యాజకు లాచితి కగ్నిదిశను 100

వేదిఁ గావించి నిల్పిరి విధివిహితము, దక్షిణప్రాచ్యదిశలందుఁ దగినరీతిఁ
బాపకుని దధిఘృతపూర్ణభవ్యమైన, స్రువము వైచిరి చితియందు శుభకరముగ 101

పాదములయందు శకటంబుఁ బదిలపఱచి, తోలు నూర్వంతరంబునఁ జాల నిలిపి
దారుపాత్రల నన్నిటిఁ దగ నరణిని, నట్టులే ఉత్తరారణి నట ముసలము 102

ఇతరపాత్రల నుంచి యాయాస్థలముల, విధివిధానముగా వేదవిదులు ఋషులు
చెప్పినటు మేధ్యపశువును శీఘ్రముగ నసురస్త్రరణికను జంపి ప్రశస్తభంగి 103

హోమ మొనరించి బహుఘృతయుక్తమైన, దానిచర్మముఁ గప్పిరి దానవపతి
పైని పిమ్మట నత్యంతదీనమాన, సులు విభీషణాదులు రాక్షసులును జేరి 104

గంధమాల్యాదులన్ వైచి కడుమృదువులు, వివిధవస్త్రములన్ వైచి యక్కగతుల
లాజలం జల్లి కంట జలంబు పొంగి, నుండిరి విభీషణుఁడు విధియుక్తముగను 105

పావకు నొసంగె నాతరువాత నతఁడు, స్నాతుఁడయి యార్ద్రమైనవస్త్రములతోడ
దూర్వలం గూర్చి తిలలను తోయములను, విడిచె విధిపూర్వకంబుగాఁ బ్రీతి శ్రద్ధ 106

శిరము వంచి నమస్కృతి కర మొనర్చి, రావణస్త్రీలఁ బెక్కుపర్యాయములు వ
చించి సాంత్వనవాక్యముల్ జేరుఁ డింటి, కని క్రమంబుగ వారలు చనఁగఁ బురికి 107

రామునిసమీపదేశంబు రయము చొచ్చి, వినయమున నిల్చియుండె విభీషణుండు
రాముఁడున్ సహాసైన్యవిరాజితుండు, మఱియు లక్ష్మణసుగ్రీవసహితుఁ డగుచు 108
లోకకంటకరాక్షసానీకరావ, ణాసురమహావధక్రియాధాముఁ డయి
పరమసంతోషమున నుండెఁ బ్రథితకీర్తి, వృత్రవధచేసి యున్న దేవేంద్రుభంగి 109

౧౧౫

మహిత [illegible] వ[illegible]తిదై [illegible] వాలి, వధ రణంబున మైథిలివార్తఁ దెలియ
    వెదకుటయు వార్త [illegible] వివరముగను, వార్ధి దాఁటు టుపాంపతి వచ్చి కనుట 6

సేతువుంగట్టి రావణా[illegible] వధించి, బ్రహ్మ వరుణ మహేంద్రుల వరములఁ గొని
    యామహాదేవుకరుణచే నపుడు తండ్రి, దశరథుని గంటయును సమస్తంబుఁ దెలిపి 7

కొని విభీష[illegible] సుగ్రీవుఁ [illegible] నేను, వచ్చితా నని తెలుపుము వార్తను విని
    విని[illegible] యంతన [illegible]విక్రియలు లెట్టు, లున్నవో వచ్చి చెప్పుమీ యన్నియుఁ గని 8

శత్రుగణము సమస్తంబుఁ జంపి నిరుప, మానయశమున [illegible]లభ్యమాన[illegible]
    ధార్థసహామిత్రసహాయ[illegible] కృతార్థమున వచ్చినాఁ[illegible] రాము[illegible] గని [illegible] కనుము 9

[illegible] వానిమొగము వాని, చేష్ట లన్నియు, నెవ్వగు [illegible]గలరు
    సర్వకాలసమృద్ధమై సర్వవిధ[illegible], [illegible] రాజ[illegible] నెంత [illegible] గని 10

తత్ప్రకృతి వృద్ధిగఁ బిత్రుపైత[illegible], రాజ్యము [illegible]ఁ దలఁచునో రాజు గాఁగఁ
    దానె [illegible] దలఁచునో యది, యొకవాఁడ[illegible] వినుచునే యిలఁ బదవిని? 11

[illegible] రాజ్యంబు చేయఁగా [illegible]ఫలమించు, నేని యిచ్చేడ్లు చేలినహే[illegible]
    నతఁడా యె[illegible] [illegible]ఖ్యాత మైనవసుధ, బుద్ధిమంతుఁ [illegible] హనుమ! 12

అతనిబుద్ధి [illegible] యన్నె[illegible] నరసి నీవు, రాజ్యమందే యతని [illegible] రాజ[illegible]
    [illegible] [illegible] గని యది, [illegible]వుమీ లేక యిక్కడే నిలువుము కదు" 13

అనిన [illegible] దాటి[illegible] దాల్చి, మానుషంబగురూపంబు మతి చనె మహి
    తుఁడు గరుత్మంతుఁ [illegible] లుద్ధురత నేఁగుఁ, [illegible] బన్నగ యట్టిచవంబుఁ గాంచి 14

వాయుపథమును బట్టి పంభద్రదంబు, భుజగరాజగృహంబుగ నెలుచు గంగ
యమునఁ జేరెడి కోటు రయంబు గడచి, శృంగిబేరపురం బను జేరె హనుమ 15

చేరి గుహుఁ గని యందు సపారమోద, మున శుభంబును జెప్పి నిట్లని "త్వదీయ
సఖుఁడు కాకుత్స్థకులజుండు సత్యవీర్య విక్రముఁడు రామచంద్రుండు వినయముననను 16

సీతతో లక్ష్మణునితోడ క్షేమ మంటి, వని వచింపు మనెన్ నీకు మునివరుండు
దగు భరద్వాజునాశ్రమమందుఁ గడపి, నిశ మహాత్ముని పనుపున నిర్మలముగ 17

ఉదయమును యోగ మెంచుచు ముదమునఁ గనఁ, గలవు నీ వాతనిన్ రేపు సులువుగ నని
సంప్రహృష్టతనూరుహాకాంతుఁ డగుచు, పైకెగిరి వేగవంతుఁడు వడి నరుగుచు 18

రామతీర్థముఁ గాంచి సుమహామనోజ్ఞ, వాలుకినదిఁ జూచి యాపయిని గనియె
గోమతినదిఁ బిమ్మట భీమసాల, వనము నరసి పచ్చనిచేలఁ బావనమయి, 19

వేలకును వేలు ప్రజలతో వెలయు జనపదంబులు గల్గిన దేశంబు తసరి నేఁగి
త్వరితగతి ఫుల్లవృక్షసంభరితమైన యూరిఁ గనియె నందిగ్రామ మున్నతంబు 20

స్త్రీలు పిల్లలు వృద్ధులు చాల ముదము తోడఁ గ్రీడించుచుందురు కూడి యందు
నందిగ్రామంబు లన్నియు నమరపతికి నందనము చైత్రరథ మర్ధరాధునిదయి 21

వెలయు నుద్యానవనముల వెలయు వృక్షపంక్తి మించును సౌందర్యభాసురతను,
క్రోశమాత్రమందు నయోధ్య కొమరుమిగులు, నచట నొకయాశ్రమమునందు నలరుచుండి, 22

చీరకృష్ణాజినాంబరధారి యగుచు, దీనుఁడు కృశుండు నయి తోఁచె దృష్టికి భర
తుండు జడలు ధరించియు దుష్కృతము తోడ నిండిన రూపుతో దుఃఖితుఁడయి 23

భ్రాతృశోకము మూలంబులు ఫలములు తిని, దాంతుఁడై తాపసుండయి ధర్మచారి
వల్కలాజినధారియై వఱలుచు మహితయును జటాభారముం గని యనవరతము 24

నియతుఁడై భావితాత్ముఁడై నిరుపముఁడును, బ్రహ్మఋషితుల్య తేజస్సు వఱలుచుండఁ
బాదుకల నుంచుకొని ముందు పాలనంబు, వానియాజ్ఞ నొనర్చుచు వసుధయెల్ల 25

ప్రజల నలుకులముల వారి బహుభయముల నుండి కాపాడుచున్ దింపుచుండఁ దనయ
మాత్యులు విశుద్ధులై బహుమాన్యులుగను, వరపురోహితు లుండంగఁ బ్రకృతు లెపుడు 26

సైన్యపతు లట్టులె కూడి సంచరింపఁ, గట్టి కాషాయవస్త్రాంగుళ్యం బతని
వలెనె రాజును బట్టియే ప్రజ లనునట్లు, పౌరు లట్టులె కడుధర్మవత్సలులయి 27

భరతుఁ గొల్వఁగ వేఱొక్క పరమధర్మ, దేవత యనంగ భరతుండు దీప్తి నెసఁగఁ
జూచి సన్నిధికిం జని సొంపుమీఱ, హనుమ పలికెను భరతుతోఁ బ్రాంజలియయి 28

"జడలు ధరియించి నారవస్త్రములు కట్టి, దండకారణ్యమందునఁ దాపసి గుఱయి
వరలు నెవ్వనికొఱకయి పరితపించు, మంటి వారాముఁడే పాపె నొప్పుగ నను 29

క్షేమముం దెల్పి వినుము విశేషముగను, విని విషాదము విడువఁగాఁ దనుచు నీకు
క్షణములో నీవు రామునిసంగతిఁ గని, సంతసంబును మిగులఁ గాంచంగల వీఁక 30

రావణుం జంపి రణమున రామచంద్రుఁ, డతివ సీతను గైకొని యతిశయముగ
నాయశస్విని తేజస్వి యైనయనుజుఁ, గూడి సంపత్సమృద్ధితోఁ గొమరుమిగిలి 31

మిత్రసహితుఁడై సైన్యసమేతుఁ డగుచు, వచ్చుచున్నాఁడు దేవేంద్రు భర్తఁగూడి
యున్నశచివలె నున్న దా యుర్వితనయ, సీత రామసమగ్రయై శ్రేష్ఠభంగి" 32

అని వచింపఁగ హనుమంతుఁ డాక్షణంబె, భ్రాతృవత్సలుఁ డైనట్టిభరతుఁ డపుడు
హర్షపరవశుఁడై మూర్ఛనంది పడియె, నంత లేచె ముహూర్తమైనంత నతఁడు 33

లేచి హనుమంతు ప్రియవాదిఁ గ్లేశహరుని, శోకమును వీడి కౌఁగిట శుభకరముగఁ
గ్రుచ్చి విపులాశ్రుతతులను గూర్మిఁ దడిపి, పలికె నిట్లని యానందపరవశుఁడయి 34

"ఇంతశుభవార్తఁ దెలుపంగ నిట్లు వచ్చి, నట్టినీవు దేవుండవా? యరయ నెటు మ
నుష్యమాత్రుండ వగుదువు? నుతముగ నిటు, ప్రియము ప్రియతమవార్త చెప్పితివి కాన 35

శతసహస్రము గోవుల సర్వశుభద, ములను నూఱూళ్ళ నొసఁగుదు ముద్దులొలుకు
కన్యకల హేమవర్ణలఁ గడుశుభ్ర, వర్తనుల సునాసోరుల భవ్యమతుల 36

సర్వభూషణయుతలను సత్కులీన, లైనశశిముఖులను పదునార్గుర నిదె
నీకొసఁగుదున్ బహూకృతి నిశ్చయముగ, నంతశుభవార్తఁ దెచ్చితి వౌర! నాకు" 37

విని సుమానీయుఁ డైనరఘు వీరుఁడు రామునిరాక యద్భుతం
బనుకొని ధన్యచిత్తుఁడ నితాంతము నే నని పొంగిపోయెఁ బా
వనభరితుండు రాముఁ గన వర్ధిలునట్టియుత్సాహంబుతోఁ
గని ముద మంతకంత కధికంబుగ నిట్లనియెన్ ప్రియంబుగన్ 38

౧౨౬

"పెక్కుసంవత్సరము లయ్యె భీకరవని, కరిగి రాముఁడు నాతండ్రి యన్న గురుఁడు
దైవమును సర్వమున్ నేఁడు తనివితీఱ, వింటి నాతనికీర్తిని ప్రీతిమీఱ 1

విశ్రుతం బయి జగమున వెలయు నొక్క, నానుడి యథార్థమయ్యెను నాయెడ నది
'నరుఁడు నూఱేండ్లు బ్రతుకఁగన్నన్ ధరిత్రిఁ, బొందఁగాంచును దప్పక మోద మెదొ!' 2

రామచంద్రుని కెట కపిరాజితోడ, నేవిధంబుగ నెందుకై యింతమైత్రి
సంఘటిల్లెను చెప్పుమీ సత్యముగను", అని భరతుఁ డాసనంబు సమర్హభంగి 3

ఇచ్చినంతనె హనుమంతుఁ డిట్లు చెప్పె రామవనవాసచరిత సర్వంబు "భరత!
నీజనని కైక కోరినవిధుల వర, మునను శ్రీరాముఁ డరుగుట వనమునకును 4

పుత్రశోకంబుచేతను బావకుంప, దశరథుండు మృతింగనఁ దత్క్షణంబు
  రాజదూతలు నిన్ను నీభ్రాతనుగూని, వచ్చుట మయోధ్యకున్ నీవు వంతను గని 5
రాజ్యమొల్లక మరలుప రామవిభునిఁ, జిత్రకూటము చేరుట శ్రీరఘుపతి
  రాజ్య మొల్లక నిన్నె యారాజ్యమేలు, మనియు ధర్మంబు నిలుపు వత్సా'యనుటయు, 6
రామపాదుకలం గొని రామునాజ్ఞఁ, దిరిగివచ్చుటయును నీవు గొలిచినదియె
  నీకుఁ దెలుపుదుఁ దరువాతియాకథ విను, నిన్నుఁ బంపంచి యారీతి నిర్జనవని 7
సీతతో రామలక్ష్మణుల్ చేరుటయును, వారిఁ గని పక్షులున్ మృగవర్గము భయి
  మొంది పరుగెత్తుటయు వనమంత వనగ, జంబుకున్ సింహముల్ వ్యాఘ్రచయము మిగుల 8
అన్యమృగములు తిరుగుచాయుశవి పేరు, దండకారణ్య మందు రాముండు వొచ్చె
  నాలితో భ్రాతతోఁ జోవ నందు వారు, భీకరుంకు విరాధుండు మొగిరించి వెడలి వచ్చె 9
దీర్ఘ బాహువుల్ చాఁపు చుదీర్ణవృత్తి, దారికడ్డముగా వానిఁ దత్క్షణంబుఁ
  జంపి పూడ్చిరి గోతిలో స్వనమొనర్చు, పెద్దయేనుఁగుఁ బోలిన భీకరు ఖలు 10
దుష్కరం బగుపని చేసి తోడనె రఘు, రామలక్ష్మణు లిరువురు రమ్యమైన
  మహానిశరభంగుదివ్యాశ్రమంబుఁ జేరి యతఁకు భక్తి దివంబున కరిగినంత 11
సత్యవిక్రమరాముండు సన్మునిగణ, మునకు మ్రొక్కి జనస్థానమునకుఁ జనియె
  నచట శూర్పణఖానామ్ని యాసుచను, వెంచి సీతను మ్రింగఁ దలంచినంత 12
రామునాజ్ఞను లక్ష్మణస్వామి కత్తిఁ గైకొనుచు నాసముక్కును గర్ణయుగముఁ
  గోసివైచెను రాక్షసుల్ క్రూరచిత్తు, లరుగుదెంచిరి రాముతో వని యొనర్ప 13
అరయఁ బదునాల్గువేలసంఖ్యాధికులయి, రాముఁ డొక్కఁడె కూల్చె వారలను నచట
  నర్ధయామంబునందె వా రందఱు ముని, జనతపోవిఘ్నకారులే సవసి రట్లు 14
ఖరుఁడు దూషణత్రిశిరులు ఖలు లసురులు, వేలకునువేలు రాముచేఁ గూలిపోయి
  రంత శూర్పణఖాంగన అన్నయైన, రావణుం జేరి పగఁగొల్పె రాముపయిని 15
పిదప మారీచుఁ డనువాఁడు భీకరాసు, రుండు రావణువనుచరక్రూరుఁడు చని
  రత్నమయమృగరూపియై రమణ సీత, లోభపెట్టెను సీతయు లోలతఁ గని 16
"అతిమనోహరమృగ మిది కతుకమయ్యె. నాశమను సర్వమంద వహానదియె యున్నఁ
  బట్టి తెమ్మని బతిమాల బాణమొకట, విల్లు గొనియేఁగె మృగివెంట వేగముగను 17
రామచంద్రుండు మిగుల మూరంబుగఁ జనె, మృగము వింబడి లక్ష్మణుం డేఁగెఁ బిదప
  నపుడు రావణుఁ డాశ్రమమందుఁ జొచ్చి, యెత్తుకొనిపోయె సీత వియత్తలమున 18
రోహిణిశిం బట్టికొనిపోవుక్రూరమైన, గ్రహముఁరీతిని దారిలోఁ గడు నెదిర్చి
  పక్షిరాజు జటాయువు పాసెఁ దనువు, రావణుని ఖడ్గహతిని గుర్మార్గుఁ డసుర 19

సీతతో వేగముగఁ బోవఁ జేరి ఋశ్య మూకమున వానరుల్ గని యేకరిఁపఁ
    నేమి చేయఁగలేరైరి భీమబలుఁడు, రావణుం డేఁగి లంకలో రామనుంచె 20

శోకరావణుఁ డాతండు క్రూరకరముగు, స్వర్ణమయగేహమున నుంచి వాలఁ బలికె
    సాంత్వవంబుల నొకతృణసమునిగఁగనె, సీత వాని నశోక మన్ చెట్టుక్రింద 21

ఆమె నతఁ డుంచె,శ్రీరాముఁ డచట మాయ, లేడినిం జంపి వచ్చుచుఁ గూడి యనుజు
    నాశ్రమంబున సీతను నరయఁ గనక, దుఃఖమున నామె వెదకుచుఁ దోసతోడ 22

కని జటాయువుఁ దెలిసి సీతను హరించె, రావణుం డన్నవార్త నారామలక్ష్మ
    ణులు జటాయువు పితృసఖు నలఘుసుగుణు,మృతు దహించి ముందువ కేఁగి యిరువురు క 23

వెదకుచున్ సీతకొఱకయి వివిధపుష్ప, యుతలతలతోడ నొప్పుచు స్తుతమనోజ్ఞ
    మైనగోదావరీతీరకాననమునఁ, గని కబంధమహారాక్షసుని వధించి 24

ఆకబంధునిసూచన నరిగి ఋశ్య, మూకమున కందు సుగ్రీవుఁ బుణ్యవతుని
    మైత్రి నంది తద్వైరి యామహితబలుని, వాలిని వధించి రాజ్యంబు వాని కొసఁగ 25

రాముఁ డొసఁగినరాజ్యంబు రమణను గొని, ప్రీతి సుగ్రీవుఁ డంపెను వివిధకపుల
    నొక్కదశకోటి వెదకంగ నువిద సీత, వెదకుచున్ వానరుల్ వోయి వింధ్యదరిని 26

సీతఁగానక దుఃఖంబుఁ జెంది యుండఁ, గాల మరుగుచు నుండఁగాఁ గానవచ్చె
    మహితసంపాతి గృధ్రరాణ్మహితుఁడును జ, టాయువున కన్న యాతండు శ్రేయముగను 27

సీత యుండుట రావణుచేత లంకఁ, దెలిపె నేనును గపులును గలఁగి వంత
    కొంతసే పుంటి మాపయిఁ గొని నితాంత, ధైర్యమును నేను వార్ధిని దాఁట నగిరి 28

చూచి శతయోజనాయతసుందరమగు, వార్ధి దాఁటి రావణులంకఁ బరఁగఁ జొచ్చి
    కంటి సీత నశోక మన్ కాననమున, నొంటి నొకచెట్టుక్రిందను నున్నయామె 29

మలినకౌశేయవస్త్రను మహితరామ, మానసను దృఢవ్రతను నేమాత్రముదముఁ
    గననియామెను రామసంగతి వచించి, యానవాలుగ నంగుళీయక మొసంగి 30

ఆమె యొసఁగినరత్నము నానవాలు, గా రఘూత్తమునికిఁ గొని కని యనుజ్ఞ
    ననుఁ గృతార్థునిగా నెంచుకొని మరలితి, వచ్చి రాముని కానవా లిచ్చినంత 31

మహితరోగార్తుఁ డింక నీమహి బ్రతుకుట, దుర్లభం బని ప్రాణాశఁ దో విడువఁగ
    నమృత మబ్బి జీవించి యాహ్లాదమందు,నట్లు రాముండు సంతోషమందె మిగుల 32

సీత జీవించియున్నవిఖ్యాతివార్త, వినఁగనన్ రత్న మానవా లని ప్రియమున
    రావణు వధించి జానకీరమణిని గొను, యత్నమది తీవ్ర మొనరించి యపు డతండు 33

ప్రళయకాలంబునందుఁ బ్రపంచ మెల్ల, భస్మసాత్కృత మొనరింపంబయలు దేఱు
    నగ్నిహోత్రునివిధమున నఖిలబుధు, కపిమహాసైన్యముం గొని కడలిఁ జేరి 34

నలుఁడు సేతువు నిర్మింప సులభముగను, వార్ధి కివ్వలినుండి యవ్వలికి వేగ
సర్వసైన్యము దాఁటి స్వేచ్ఛగను వార్ధి, లంకఁ జొచ్చి యు రణమున అతిఘనముగ 35
నీలుఁడ ప్రహస్తుఁ జంపె నాఖీలకుంభకర్ణు జంపెను రాముండు ఘనుఁడు లక్ష్మ
ణుండు చంపెను రావణిన్ భండనమునఁ, జంపె రాముండు రావణున్ సరభసముగ 36
ఇంద్రయమవరుణులును మహేశ్వరుండు, బ్రహ్మ మున్నగు దేవతావరు లితరులు
దశరథుండును వచ్చిరి దాశరథికి, వరము లిచ్చిరి ఋషులును వరము లీయ 37
మృతు లయినవారు వానరుల్ బ్రతికి లేచి, రాఁగ దేవేంద్రువరమున రాముఁ డంత
గెండటిన్ గొని సీతతో సక్కివేదుఁ, బుష్పకవిమానమున్ రయంబునను వచ్చి, 38
చేరి కిష్కింధ సుగ్రీవవారిజాక్షిఁ, దారి నితరుల వానరదారలఁ గొని
వచ్చి గంగానదీతీరపరమరమ్య, మ నిభరద్వాజనాశ్రమంబునను దిగిరి 39
ఉన్నవాఁడు మునీశ్వరసన్నిధి నిఁక, రేపు పుష్యయోగమునం దరిందముండు
రాఁగ నిచటికిఁ జూతువు రామచంద్రు, సానుజున్ సహపత్నియుతానుకూలు 40
అనుపమ మైనసత్యమును నద్భుత మాశుభవర్తమానమున్
హనుమ ముదంబునన్ దెలుప నాభరతుండు మహాముదంబునన్
వినుచుఁ గృతాంజలిన్ దనయభీప్సిత మీఁగతినిన్ని నాళ్లకున్
గనియెఁ బ్రపూర్ణసిద్ధి నని కాంచెఁ బ్రహర్ష ము మాటిమాటికిన్ 41

౧౩౦

సత్యవిక్రమభరతప్రశస్తగుణుఁడు, ని మహానందమునను నాహనుమకథను
కాంచి శత్రుఘ్ను సంతృప్తికలితుఁ డగుచు, నాజ్ఞ నొసఁగె నీరీతిని బ్రాజ్ఞుఁ డగుట 1
"ప్రజ సమస్తము శౌచవిస్ఫారితమయి సర్వదేవాలయంబులఁ జైత్యములను
వివిధదేవతాపూజఁ గావింత్రుగాక! గంధమాల్యములను నలంకారములను 2
వాద్యనిపుణులు గాయకుల్ వందిమాగ, ధులును వారాణికులును సంస్తుతి నిపుణులు
మఱియు వైతాళికుల్ వారమహిళలబహు, సంఘములును వాదిత్రకౌశలయుతులును 3
అందఱునుగూడ విచ్చేయ నగు రయంబు, శశినిభానను శ్రీరామచంద్రుఁ గనఁగ
స్వాగత మొసంగ"నన్నయాజ్ఞను గయికొని రయము శత్రుఘ్నుఁ డానందమయతఁ బిలిచి, 4
విక్కు-వేల మందిని భృతివేతనముల, బ్రతుకువారిని దృఢశరీరములవారి
'రాజమార్గమ్ములవి కడురమ్యములుగ, సరిసమానము చేయుఁడు ధరణితలము 5
పూన్చి గోతుల మెట్టల నూడ్చి యూర్చి, స్థలము పరిశుభ్ర మొనరింపవలయు మీరు
మొదలుపెట్టి నందిగ్రామము మవరాజ, ధానియైనమహాయోధ్యదాఁక నెల్ల 6

చల్లనిసుగంధజలములు చల్లుఁడు భువి, బాగుగఁ దడియునట్లుగాఁ బైని పువ్వు
  లాజవర్షముఁ గురియుఁ డిలాతలంబు, నిండ ధ్వజముల నెత్తుఁడు పండువుగను 7

పురవరమువీదులం దలంకరణములను జక్కఁ జేయుఁడు తెలవాఱుసరికి సర్వ
  గృహములు లలరారవలయు నెంతేనిశోభ, తోరణంబుల సుమమాల్యతోరణముల 8

గుమగుమలనాడు పూవ్రులే గుచ్ఛవలయు, రంగురంగులపంచవర్ణములముగ్గు
  లలరవలయును మార్గంబులందు మార్గ, కొలఁది పనిచేయ భరతాజ్ఞఁ దెలిపె ప్రీతి 9

రాజదార లమాత్యులు రక్షకభటులు, లవల సైన్యమువారలు నవల విప్రు
  లవల రాజులం మఱి ముఖ్యులైనవారు, వారివారిభార్యలు చనవలయు ననియు 10

ఆతఁ డేర్పాటు చేసె, నట్లన్నియుఁ గడు, సక్రమంబుగ శుభముగా జరిగిపోయె,
  దృష్టియు జయంత విజయమంత్రివరు లవల, నన్య లిరువురు మంత్రులు నతిముదమున 11

తనరి సిద్ధార్థుఁ డర్థసాధకుఁడు మఱియు, శోకుఁగున్ మంత్రపాలుండు సుగుణఖని సు
  మంత్రుఁ డౌనమండుగురు మంత్రు లెక్కి మదపు, టేనుఁగుల హేమభూషల నెసఁగువాని 12

చనిరి వారిల వెనుకఁ బ్రశస్తులైన, యితరు లేఁగిరి విలసిల్ల హేమకక్ష్య
  లతులగజములఁ గరిణిగణాళిపైని, నింకఁ గొందఱు ఖ్యాతంబు లెంతయు నగు 13

గుఱ్ఱములఁ బూన్చి మిక్కిలి కొమరుమిగులు, రథములందుఁ జనిరి మహారథులు వారు,
  యష్టిశక్తి ప్రాసాదికమైనయాయు ధములు వాస్త్రఁబులం బూని యతిశయిల్లి, 14

ధ్వజపతాకల వహియించి తనరి మహిత, వారువంబులపై వీరవారము చనె
  వేలకొలఁది పదాతులు వీరవణులు, రాఁగఁ దెమ కిండగా నవు డేఁగి రంత 15

దశరథస్త్రీజనంబు లందఱును బల్లకీల నేఁగిరి వారిలోఁ జాల ముందు
  మొదటఁ గౌసల్య పల్లకి కదలెఁ బిదప, ఆసుమిత్రది కదలెను నవల కైక 16

అవల మిగిలినవా రంద రందలముల, నెక్కఁ గదలె సర్వం బవి యింపుగఁ జనె
  భరతుఁ డున్న నందిగ్రామవరముఁ జేరఁ, బ్రజసమస్త మయోధ్యయే వచ్చె నటకు 17

హయఖురంబుల చప్పుగు లరదములవి, నేమిరవములు శంఖాద్యనేకవాద్య
  రవము లెల్లెడ వ్యాపించె భువియె కదలెఁ, జన నయోధ్య నందిగ్రామమున కిటులను 18

విప్రముఖ్యులు మఱియును ద్విజకులములను ముఖ్యులున్ జట్టునుండంగ మోదకములు
  మాల్యములు దాల్చి చేతుల మంత్రివరులు, ప్రక్కనుండఁగ భరతుండు భక్తియుతుఁడు. 19

శంఖభేరీనినాదముల్ చదల నంట, వందిమాగధస్తోత్రముల్ పడఁ జెవులను
  రామపాదుకాయుగము శిరంబునందుఁ, దాల్చి యుత్యుత్తముండును ధర్మవిదుఁడు 20

శుక్లమాల్యోపశోభితసుందరంబగు, పాండురచ్ఛత్రమును బట్టి స్వర్ణభూ
షితంబు రాజార్హమున్ సుశోభితంబునైన, వాలయుక్తము వ్యజనంబుఁ బట్టి చేత 21
సంతతోపవాసకృశుండు సంతతంబు, చీరకృష్ణాజినాంబరధారి దీనుఁ
డార్యముఖ్యులు తనవెంట నరుగుదేరఁ జనియె భ్రాతను శ్రీరాముఁ గనఁగ నెదురు 22
కలుగకున్న శ్రీరామునాగమనచిహ్నములు హనూమంతుఁ గనుఁగొని పలికె భరతుఁ
"డో మహాత్మ! పాడంబుగా నుండనుగద, చిత్తచాంచల్య మది కపిశ్రేష్ఠ! నీవు 23
పలుకలేదుగదా దాన వైరిహంత, ఆర్యరాముండు కానరాఁడయ్యె నింక
వానరులు కామరూపులు వారికెల్లఁ, దెలియఁ జెప్పుము రాఁడేమి ధీవినుతుఁడు?" 24
అన్న హనుమంతుఁ డిట్లనె నా భరతుని, సత్యవిక్రముఁ గనుఁగొని "సౌమ్యహృదయ!
ముని భరద్వాజునాశ్రమంబునఁ బదీయ, వరముకతమున వృక్షముల్ ఫలసుమముల 25
తేనెసోనలు కురియంగఁ గేలియాడు, సంతసంబున మధుపముల్ సరసనాద
ములను వాసవుఁడును రామమూర్తి కొసఁగె, వరము మూఁడుయోజనములవఱకుఁ జెట్లు 26
సర్వఫలపుష్పమధుచయస్రావములుగ, నతిథి రామునితో పాటు విశ్రుతవాన
రాతిశయసైన్యమంతకు నా మహర్షి విందుచేసెను ప్రవిమలానంద మొసఁగ 27
విందుగుడిచి మహర్షిది నొంది సుఖము, కపులు రొదచేయుచుండుట యిపుడు నాకు
వినఁబడుచున్నదదె వచ్చి పేరు గోమ, తీనదిని దాఁటగంగురు గెలియు నదిగొ 28
అధిక మైనరజోవర్ష మది కనఁబడు, వాలుకీనదినిం దాఁటి వానరులిటు
వచ్చుచుండుట తోఁచును బహువిధరమ, ణీయ మాసాలవనమున నెగడువారు 29
చూడుచూడు మదే వచ్చు సుందరంబు, పుష్పకవిమానరాజము పూర్ణచంద్ర
సన్నిభము బ్రహ్మమానససంభవమ్ము, రావణు సబాంధవంబుగా రణమునందు 30
చంపి రాముండు పొందెఁ బుష్పకము తరుణ, భానుసంకాశ మా రామవాహనంబు
ధనదునిది మనోజవయుతవినుత మదిగొ, అందె రాముఁడు సీతతో ననుజతోడ 31
మహితసుగ్రీవుతోడను మాన్యుఁడావి, భీషణునితోడఁ గూర్చుండి వేగ వచ్చు
చున్నవాఁ డదె శబ్దించుచున్న దదె విమానము కనుఁడు వినుఁడు 'రామ!' యనంగ 32
రాముఁడో రాముఁడో మనరాముఁ డదిగొ, అను కోలాహలము చేయ నతిశయముగ
స్త్రీలు బాలురు వృద్ధులు శ్రీరఘువరు, మిగులఁ గీర్తించుచున్ ముట్టె గగనము నది 33
రథములన్ గుంజరంబుల రమ్యవాజి, చయము దిగుచు నంజలులఁ బ్రశంసఁ బట్టి
చంద్రునిం జూచినటు రామచంద్రుని గని, రావిమానంబులోఁ జూచి యాతఁడంబె 34
భరతుఁడును రామచంద్రునిచరణములకు, మ్రొక్కుచున్ సంతసంబున ముందు కరిగె
సఖిముఖుండయి రాముని కన్నమాట, నిప్పుకొని వచ్చె నని కొల్చె నెమ్మి భక్తి 35

బ్రహ్మమానసస్పృష్టి పుష్పకవిమాన, రాజమున నొప్పె నంతయు రామచంద్రుఁ
డంబుజోపమమహితదీర్ఘాక్షుఁ డమర, సురపతివిధాన నానందమందగితల 36

మేరుపర్వతశిఖరవిస్తారశోభి, తార్క్ష్యునకు వందనం బిడుగట్లు భరతుఁ
డావిమానాగ్రగతుఁడయి పావనుఁడయి,యున్న రాముని భరతుఁడు సన్నుతించె 37

అంత రామునియాజ్ఞచే హంసయుక్త, మమితవేగమహోన్నత మద్వితీయ
మద్భుతవిమాన మవనికి నరుగుదెంచె, వెంటనే రామచంద్రుండు ప్రతిమీఱ 38

భరతుఁ గౌఁగిటఁ గొనుచుఁ బుష్పకముఖంబు, నందుఁ గూర్చుండఁబెట్టుకొన్నంత రామ
సన్నిధిం గని భరతుండు సంతసమున, మరల సాష్టాంగ మొఱఁగె రామప్రభునకు 39

తనఁబడియెఁ దమ్ముఁ డని చిరకాలమునకు, భరతు నంకంబునం జేర్చి పరమహర్ష
భరితుఁడైనసౌమిత్రి ముద్భరితుఁ డగుచు, మ్రొక్క భరతుండు నతని సమ్మోదమునను 40

కౌఁగిటం జేర్చుకొని భక్తికలితుఁ డగుచుఁ, దల్లికి సమాన మిన్నయాతల్లి సీత
'యమ్మ! భరతుండు వందన మాచరించు,'' ననుచు మ్రొక్కె మహానంద మంద నాపెం 41

పిదప భరతుండు సుగ్రీవవిభుని మఱియు, జాంబవంతు నంగదుని బ్రసన్నముఖుల
ద్వివిదమైందుల నీలుని వీరు ఋషభు, నలసుషేణులఁ గౌఁగిటి నెలమిఁ జేర్చి 42

తదుపరి గవాక్షు గంధమాదనుని పనసు, శరభుఁ గౌఁగిట జేర్చెను భరతుఁడు కడుఁ
గామరూపులు వానరుల్ కాన వారు మానవాకృతులను నుంట మానసీయ 43

భరతుక్షేమము నడిగిరి, భరతుఁ డంత, వానరర్షభు, సుగ్రీవుఁ బట్టి తనదు
కౌఁగిట నితాంత తేజుఁడు తన్మ్రితలమున, ననుపమానధార్మికుఁడయి యలరువాఁగు 44

పలికె "సుగ్రీవ! మును సోదరులము నల్వు, రము మఱిప్పుడో యైదుగురము నిజంబు
కలుషుకొన నిన్ను సౌహార్దకలితుఁ డెవఁడో, వాఁడెకద సోదరుం డన వరసఖుఁ డన 45

అపకృతి యొనర్చుసోదరుం డైనఁగాని, అరియె యౌ నపకృతిచేయు టతనిగుణము"
పిదప భరతుండు కని యావిభీషణు నిటు, పలికె 'నీసహాయమహాశుభంబుకలిమి 46

ఇంతదుష్కరకార్యమే ఎంతగ నతి, సులభమయ్యె మహాత్మ!'' యంచును స్తుతించె
చేరి శత్రుఘ్నుఁ డప్పుడు శ్రీరఘువరు, చరణములకును మ్రొక్కెను పరమభక్తి 47

అట్లె సౌమిత్రిపాదంబులందు మ్రొక్కి, సీతచరణంబులకు మ్రొక్కెఁ జిన్నితమ్ముఁ
జిన్ని మఱఁదిని సోదరుల్ సీత మిగుల, నాదరించిరి క్షేమంబు నడిగిరి కృప 48

చేరి రాముండు శోకకర్శిత విషణ్ణ, యైనకౌసల్యమాతృపాదారవింద
ములకు భక్తిని మ్రొక్కెను తొలఁగిపోవ, మానసంబునఁ గలవంత మాత కంత 49

మ్రొక్కుచు సుమిత్ర కాపయి మ్రొక్కెఁ గడుయ, కెక్కనికిఁ గైక కెంతయు సంతసమునఁ
పిదప రాముఁగు కులగురువిజ్ఞుఁడు మహా, నీయపురోహితుండును నిర్మలుండు 50

అగువసిష్ఠమహర్షికి నధికభక్తి, మ్రొక్కెఁ బిమ్మటఁ బురజనుల్ మ్రొక్కి రామ
చంద్రునికి భక్తి మీఱంగ "స్వాగతంబు, బాహువిక్రమసంపన్న! వరద రామ! 51

ప్రజకుఁ గౌసల్య కానందవర్ధనుఁడవు, పరమపావనరామాఖ్య! స్వాగతంబు
నీ" కని కరాంజలిపుటంబు లేకముగను, వేనవేలు విచ్చనిపద్మవిసరములటు 52

కనఁబడంజేయ నానందకలితుఁ డయ్యె, రామచంద్రుండు తద్భక్తిరాగములకు
నింతలోఁ బదుకాద్వయి నంతసమునఁ, దెచ్చి భరతుండు స్వయముగా మెచ్చఁ బ్రజలు 53

ధర్మవిదుఁడు నత్యంతము ధన్యచిత్తుఁ, డగుచుఁ దొడిగెను నన్నపాదాబ్జములకు
నయి కృతాంజలి పిమ్మట నతఁడు పలికె, వినయభయభక్తిభరితుఁడై విశదముగను 54

"నీవు వనవాసమున కేఁగ నీమహాజ్ఞ, నీమహారాజ్యరక్షణ నేఁటిదాఁక
జేసితిని నేను నిదిగో యిచ్చితిని నీకుఁ, బరమసంతోషమున రాజ్యభరముఁ గొనుము 55

పరమధన్యతఁ గాంచె నాభవము రామ! సఫల మయ్యె మనోరథచయము రామ!
తిరిగి వచ్చి యయోధ్యకు నిరుపమాన, రాజవై యుంటఁ గంటి సర్వంబు నీదె 56

మునుపుకంటెఁ గోష్ఠాగారమును మఱియును, గోశమును సైన్యముఁ బురంబు గొమరుమిగిలెఁ
బెరిగి పదిరెట్లు సర్వసంవృద్ధి జరగె, నీచలువ నీకటాక్షము నెగడుకతన" 57

అని వచించి ధన్యాత్మత నలరుభరతు, సుగుణపుంజంబులం గని శుద్ధహృదయ
మగ్రజునిభక్తిఁ గనుఁగొని హర్షబాష్ప, చయము విడిచిరి కపులు రాక్షస వరులును 58

పరమహర్షంబుతో నంత భరతుని దన, తొడపయిం జేర్చుకొని భరతుని మహాశ్ర
మంబునుం జేరె నావిమానంబు నందె, రాముఁ డామిత్రులున్ సైన్యరాజి తోడ 59

భరతునాశ్రమసాన్నిధ్యపరిసరమున, దిగి విమానము రాముండు దిగ నితరులు
"ఓవిమానమ! నాయాజ్ఞ నీవు చనుము, మనఁ గుబేరునివాహనమా! తదాజ్ఞ 60

అన విమానము నుత్తరాశను జనియెను, దొల్లి సేవించినకుబేరుఁ దాఁ జేర
రామునాజ్ఞను గని దానిరాక కలరి, ధనదుఁ డానంద మందె రాముని స్తుతించి 61

కులమునకున్ బురోహితుఁడు గొప్పమహర్షి వసిష్ఠుఁ డాఁటఁ ద
న్విలసితపాదపద్మములఁ బ్రీతిని రాముఁడు మ్రొక్కి పిమ్మటన్
నిలిపి మహాసనంబునను నిస్తులభక్తిని గూరుచుండెఁ దా
నలఘుబృహస్పతిప్రథితుఁ గాయమరేంద్రుఁ డెసంగునట్లుగన్ 62

౧౩౧

శిరమునను మోపి యంజలి శీఘ్రముగను, కైకసుతుఁ డైనభరతుండు కడు వినయము
భయము భక్తియుం దోపంగఁ బలికె మరల, రఘువరేణ్యునకున్ నిజభ్రాత కలరి 1

'రామ! కైకేయికోర్కెఁ దీర్పంగ నీవు, మున్ను రాజ్యంబు నా కిచ్చి యున్నవాఁడ
విపుడు నా నీ యథాస్థితి నిచ్చువాఁడ, నకు నద్భక్తి నేలు సుశ్లోక! నీవె 2

బహుబలీయస మహావృషభంబు తాను, మోయఁగలిగినబరువును మోయలేని
లేఁగదూడపయిం బెట్ట నేగతిఁ దగు? నట్టి రాజ్యభారము నెత్తిఁ బెట్టఁదగునె? 3

కడు సమర్థుఁడ వగునీవు కడునశక్తిఁ, దనగు నాకు మహావేగమునను వచ్చు
జలధి సేతువుఁ ద్రెంచి విచ్చలవిడిగను, పాఱు నాఁపంగఁ దరమే ప్రవాహములను 4

గడ్డిగాదముచేతఁ గల్గవె యనేక, విధము లయి ఛిద్రముల్ ధరావిభునిరాజ్య
మందు నివంటివానికి నగును గప్ప,నది యసాధ్యము నావంటియర్భకునికి 5

ఖరగతి సమానమా యశ్వగతికి రామ! కాకి యెగురునె కలహంసగతిని నెందు!
నిన్నుఁ బోలంగఁజాల నే నెన్నఁటికిని, నీవలెను రాజ్య మేలఁగా నావశమొకో! 6

పెరటిలో మొక్క నాఁటుట వృథ మగుచు, నది పెరిగి సుమఫలముల నతిశయముగ
నిచ్చుచున్ బెక్కుశాఖల నెంతయేని, విస్తరింపఁగనే కాని వృథగఁ గాదు 7

పుత్రకామేష్టి చేసి సత్పుత్త్రి నిన్నుఁ, గాంచె దశరథుఁ డందుకై కడుసమర్థ
వంతుఁడవు రాజ్యమేలి యాప్రజలఁ బ్రోతు, వనియె కద నీ వేలంగవగును గనుక 8

చుట్టలను భృత్యులను మమ్ముఁ బరమకృపను, నీవు పట్టాభిషిక్తుఁడవై వెలుంగ
మహితమధ్యాహ్నమార్తాండుమాడ్కి సకల, జగము కనుఁగొనఁ మిక్కిలి సంతసమున. 9

ఒకవంక మంగళవాద్యనిస్వనము లెసఁగ, నాట్య మొనరించునారుల నలువుమీఱు
గజ్జెయుల నూపురంబుల కడుశుభరవ, మెసఁగ మృదుమధురంబులై యెంతయేని 10

వందిమాగధగీతశబ్దంబు లొప్ప, మేలుకొను రామచంద్ర! మమ్మేలుకొనుము
తనరు మాచంద్రతారకధరణితలమ హార్కముగ రాజవై యయోధ్యాపురమున" 11

అని భరతుఁ డన్న 'నట్టులే యగును వత్స!', యన్న వెంటనె గ్రహియించె నాసనంబు
భరతుఁడును గూరుచుండె ముత్పరతె నంతఁ, బిలువనంపె శత్రుఘ్నుఁడు ప్రియ మెసంగ 12

పరమనిపుణుల క్షురకర్మ జరపుటందు, శ్మశ్రువర్ధకులన్ మహాసౌఖ్యకరుల
మఱియు శీఘ్రక్రియాదక్షమాన్యులఁ జను, దెంచి వారు రాఘవులకు వంచితగతి 13

మంగళక్రియ నెఱపి యేఁగంగఁ బిదప భరతుఁడును లక్ష్మణుండును వరకపీంద్రుఁ
డైనసుగ్రీవుఁడున్ రాక్షసాధిపతివి, భీషణుండును స్నాతులై వెలసిరి కడు 14

సుందరవిశోధితశిరోజబృందములను, స్నాతుఁడై రామచంద్రుండు సకలశుభవి
    లేపనంబుల మాల్యావళిన్ సుహార్ఘ వస్త్రముల దాల్చి కూర్చుండ బరమకాంతి 15
విస్ఫురితుఁడగు శ్రీరామవిభునకు మఱి మహితలక్ష్మీప్రకాశలక్ష్మణునకు రఘు
    కులవివర్ధన భరతునకును సమస్త, భూషల గూర్చెను శత్రుఘ్నపుణ్యమూర్తి 16
దశరథస్త్రీలు సంతోషతత్పరలయి సీత గావరించి స్నానము శీఘ్రముగను
    సర్వమంగళాభరణప్రశస్తిఁ జేసి తీర్చిదిద్దిరి శ్రీరమాదేవి గాఁగ 17
పుత్త్రలాలసకౌసల్య పొంగిపోయి, తానె స్వయముగ నందఱు వానరసతు
    లను నలంకృతలం జేసి కని ముదంబు అపుడు శత్రుఘ్ను నానతి నంచితముగ 18
సారథి సుమంత్రుఁ డుత్తమస్యందనమును, మహితసర్వాంగశోభితమాన్యమును మ
    హార్క మండలసంకాశ మైనదాని, సిద్ధ మొనరించి తెచ్చి నిల్పెను ముదమున 19
రామచంద్రుఁడు సత్యపరాక్రముండు, నతులబాహుయుతుండు తా నారథంబు
    నెక్కి కూర్చుండె, సుగ్రీవుఁ డక్కపిపతి, అంగదుండును హనుమంతుఁ డలరి మిగుల 20
స్నాతులై మహేంద్రసమప్రశస్తకాంతి, దివ్యవస్త్రములం దాల్చి దీప్తములగు
    కుండలంబులు దాల్చి యెక్కుచు రథంబు, నరిగి రంతట రాముతోఁ బురికిఁ బ్రీతి 21
సకలభూషణసంపన్నలై కరంబు శుభమనోహరకుండలస్ఫూర్తితోడఁ
    బురముఁ జూడంగి నుత్సాహమును గనుచును, సీతతో నేగి రానందసీమ పురికి 22
దశరథునిమంత్రివర్యు లుత్తములు కూడి, శ్రీపురోహితుఁ డామును జేయఁదగిన
    యర్థవంతక్రియాదులయావిషయము, పలికికొంచు నయోధ్యకు లలి వెడలిరి 23
విబుధమంత్రియశోకుండు విజయుఁడును మ మంత్రుఁ డంత నాలోచించి మహిపుఁడైన
    రాముని కయోధ్యకున్ శుభప్రమదవృద్ధి, మఱియును సమృద్ధి కలగఁ నామార్గములనా 24
మదూలఁ దెలపోసి యామహామహుు వసిష్ఠుఁ, జేరి ప్రార్థించి రిట్లు 'వసిష్ఠదేవ!
    విజయవంతుఁడగు మహనీయవిభుఁడగు రాముఁ, డతనిపట్టాభిషేకంబు నాచరింప, 25
అఖిలమంగళద్రవ్యంబు లలరి కూర్పఁ, గను సమర్థుడ వీవ చక్కఁగ సమస్త
    నాగ్య!సమకూర్పు" మని యేఁగి రమలరామ, దర్శనార్థము పురి వీడి తత్క్షణంబు 26
అనఘుఁ డుగ్రుఁడు హరియుక్తమైనరథము, నెక్కి చనునట్లు రాముండు నెక్కి రథము
    పురి మయోధ్యకుఁ జనియె శ్రీభరతుఁడు రథ, రశ్ముల గ్రహించె, శత్రుఘ్నరమ్యుఁడు గొనె 27
ఛత్త్రమును, వ్యజనంబు లక్ష్మణుఁ డ పట్టి, రాముశిరమున వీచుచు రమణ నిలిచె,
    రాక్షసేంద్రవిభీషణాగ్రణిఁ డంత, శ్వేతవాలవ్యజనమును జేతఁబట్టి 28
కే ఘోరట ర ఘ ర్కిఁ బ్రీతి వీచుచుండెఁ, జంద్రసంకాశ మగి, యాకసంబునందు
    ఋషులు మునులు గుంపులై యెల్లరును మ, రుతులును గూడి ప్రతి వియత్తలమున, 29

రామసంస్తుతి గావించుచు రవమున దివ్య, మగుచు విమానము భువి కేగ రా వారి
    కంతి శత్రుంజయం బనునాఖ్య గల్గి పట్టపు టేనుంగుపై వరము నెక్కి 30
ప్లవగరాజు సుగ్రీవుండు బహుళకాంతి, యుగింబ దొలంగ నవనాగ వలెను వేల
    కొలందిని సంఖ్యను వలరంగఁ గూర్చి మీఱ నెక్కి వానరు లందఱు నెంతయేని 31
కామరూపులు గాన విఖ్యాతమనుజ, రూపములఁ గాంచి మించి శ్రమాంగములను
    ననుగుణం బైన హేమల నలరఁ దాల్చి, చని రయోధ్యకు మిక్కిలి సంతసమున 32
శంఖశబ్దప్రణాదముల్ సొరుమీఱ దుందుభిధ్వను లెల్లెడఁ దుములముగను
    పురుషపుంగవరాముండు భూరిహర్మ్య, మాలినీయుతం బయోధ్యకు మహితుఁ డరిగె 33
సపరివారముగా రామచంద్రుఁ డిట్లు, వచ్చుటం జూచి యెదురేగి పరిరథముల
    నతిరథుం డైనరాము జయుద్ధనులను, గలిసికొనిరి విప్రులును మంత్రులును బ్రీతి 34
తపస్వి రఘునందనుండు నుతియ్యఁగఁ గను, గొనఁగ సోదరసహితుఁడై చను నతనిని
    గలసి పురికేగుదెంచి రీగతిని రాము, నకు నెదురుగో లొసంగిన ప్రకటమతులు 35
సచివులున్ విప్రవర్యులు సకలపౌర, జనులతో వచ్చురాముండు సద్వ్రతుల
    తారకారాజసహితచంద్రము నుసట్లు, ఉండె మిగుల దేజంబు మూర్యముల్ మొందుగఁ గొని. 36
వాదిములు చేయువారు నవంతిగితులఁ, దాళములు వేయువారు సుందరములైన
    స్వస్తికంబులు కరములఁ బరగ మధుర, నాదము లొనర్చునాగు నానృములగుచు 37
మంగళద్రవ్యయుతలయి మగువలగమి, కనక సుందరాంకితలను గయికొని కపిల
    బురుషు లేగఁగ నావులు మఱియుఁ గన్య, కలును విప్రులు ప్రముఖులు కలిసి చనఁగ 38
వివిధమోదకహస్తులై విప్రముఖులు, రామునకు ముందు చనిరి, విరాజమాన
    రామసుగ్రీవమైత్రి సురమ్యమైన, యాంజనేయప్రభావంబు వానరపులు 39
చూపినపరాక్రమము రక్కసులబలంబు, కడువిభీషణవినుతసాంగత్యలబ్ధి
    వన్నియును మంత్రులకుఁ జెప్పె నారఘుపతి, విస్మయముతోడ విని పొంగ వివిధజనులు 40
స్వీయవృత్తాంత మీరీతిఁ జెప్పుచుఁ బురి, వానరావృతుఁడై చొచ్చె మాననీయు
    రామనృపతి హృష్టంబయి రమ్యభంగిఁ బుష్టమయి యుండ సర్వమాపురజనంబు 41
గృహగృహంబున ధ్వజతతి యెత్తగ నెస, గంగ నత్యంతశోభ నెగడఁగ రాముఁ
    డరిగె నిక్ష్వాకు వంశజు లందఱు వసి, యింప పొంపున గన్నపితృగృహమునకు 42
తనరుసౌందర్యభరితసౌధంబుఁ జొచ్చి, మాతృదేవత కౌసల్యమాన్యకును సు
    మిత్రకును గైకకున్ మ్రొక్కి మిగుల భక్తి, ధర్మనిరతుని భరతుని దరికిఁ బిల్చి 43
మధుర మర్థోపహితమును మాన్యము నగు, పలుకు పలికెను "నాదగుభవనము కడు
    శ్రేష్ఠ ముద్యానవనయుతశ్రీకరంబు, వజ్రవైడూర్యముక్తావిభాసురంబు, 44

విడిదిగ నొసంగు సుగ్రీవవిభుని" కన్న భరతుఁ డానందమునఁ దనకరమునందుఁ
గరము సుగ్రీవహితునిది కయికొని చని, చూపె శ్రీరామభవనంబు సుందరంబు 45
కాంచి శత్రుఘ్నునూచన క్షణములోన రత్నతైలదీపంబుల రమ్యములగు
పటపుదుప్పటులం గొని పరుగిడి కడు, సర్వమేర్పాట్లు పరిజనుల్ సలిపిరి త్వర 46
రామసౌధంబుఁ జేరి సర్వప్రశమతి, నున్న సుగ్రీవు గనఁగొని సన్నుతముగ
భరతుఁ డనియెను "దూతలఁ బంపు మార్య!, మహితరామాభిషేకసంరంభమునకు" 47
అన్నయంతన సుగ్రీవుఁ డాదరమునఁ, బిలిచి నల్వురు వానరప్రవరుల దరి
కిచ్చి నవరత్నఖచితంబు లెంతయు నగు, స్వర్ణకలశంబులన్ బల్కె వారి కిట్లు 48
"తెల్లవాఱెడుసరికి మీ రెల్లరుఁ జని, నాల్గువార్ధులజలముల నాల్గుఘటము
లందుఁ గొనితెచ్చి శౌచంబు పొందుపొసఁగ, నెదురుచూడుఁడు నాయాజ్ఞ కిం" దనంగ 49
వారిణోపము లైనయవ్వానరవరు, లెవ్వరన్న మహాఋక్షనృపతి జాంబ
వంతుఁడున్ హనుమంతుండు పయిని వేగ, దర్శి ఋషభుండు వారును దక్షిణంబు 50
గరుడగమనంబుతోడను గగనమునకు, నెగిరిచని చని కొనితెచ్చి రగణితబలు
లైదువందలనదులవి రంబుధిఁ గలి, సినతలంబులనుండి ప్రసిద్ధజలము 51
మఱియు సుగ్రీవునాజ్ఞను మఱి నలువురు, చని పవిత్రజలంబులఁ గొని మఱి చను
దెంచిరి సువర్ణకలశంబు లంచితముగ, నిండఁగ సుషేణుఁ డన్కపి నిరుపముండు 52
పూర్వవార్ధిజలంబును బొందుగఁ గొని, వచ్చె, ఋషభుండు వే తొక్కవానరుండు
రక్తచందనవిటపవిరాజమాన, దక్షిణసముద్రజలము నుతంబుగఁ గొని 53
వచ్చెఁ గాంచనఘటమున, వానివలెనె, గవయుఁ డేఁగి పశ్చిమవార్ధిఁ బవిమలంబగు
జలముఁ గొనివచ్చె సుందరస్వర్ణకలశ, మందు శీతలమయి యది యనుపమముగ 54
వాయుగరుడవేగంబున వఱలువాఁడు, సర్వసద్గుణనిలయుండు సకలధర్మ
విదుఁడు నలుఁ డుత్తరాంబుధిన్ విలయుజలము, రత్నకలశంబునన్ దెచ్చె రయ మెసంగ 55
వానరశ్రేష్ఠు లీగతిఁ బట్టి తెచ్చి, నట్టివారాశిజలముల నన్నిటిఁ గొని
సచివసహితుఁడు శత్రుఘ్నసౌమ్యమూర్తి గురుపురోహితవృద్ధులయుతుఁడు నంచు 56
పరమపూజ్యులు వృద్ధులౌ బ్రాహ్మణులను, గూడి సంతోషమున లోకగురు వరమహ
నీయుఁడగు వసిష్ఠమౌని యనేకరత్న, పీఠమునఁ గూరుచుండంగఁ బెట్టె నపుడు 57
జానకీసంయుతున్ రామచంద్రుఁ బ్రీతి నంతట వసిష్ఠవామదేవాఖ్యులు ముని
లతి జాబాలికాశ్యపు లద్వితీయుఁ, డైనకాత్యాయనుండును సుయజ్ఞమౌని 58
విజయుఁ డీ మునులు పవిత్రములును సుప్రసన్నజలంబుల శుభసువార్త
మొందు నెనమండ్రుపమంత్రులు నామహేంద్రు, నట్టు లభిషేక మొనరించి రద్భుతముగ 59

గుమగుమసువాసనలఁ గడుఁ గొట్టు జలము, పిదప ఋత్విక్కులున్ మహావిప్రజనులు
కన్యకలు మంత్రులున్ యోధగణము లంత, జరపి రభిషేకకృత్యమ్ము సరభసముగ 60

దివ్యసౌవర్ణమధిరసంబుఁ దెచ్చి లోక, పాలకులు నిల్చి నభమున బహుళదేవ
తలు చరింపఁగఁ బ్రక్కను దాశరథికి, జరపి రభిషేకకృత్యమ్ము సరభసముగ 61

పాండురంబును గడుశుభభాసురంబు, ఛత్రమును బట్టె శత్రుఘ్నసౌమ్యమూర్తి
వానరేశసుగ్రీవుండు వాలయుతము, వ్యజనమును బట్టెఁ దెల్లనై యలరుదాని 62

చంద్రసంకాశ మింకొక్కచామరమును, రాక్షసేంద్రవిభీషణప్రథితుఁడు గొనెఁ
గరమునందు వీవంగ రాఘవునకుఁ దన, భక్తిఁ దెలుపంగ సంతోషపరవశతను 63

వాసవుని ప్రేరణంబున వాయుదేవుఁ, డొసఁగె శ్రీరామునికిని మహోత్తమమగు
కాంచనీశతపుష్కరకమ్రసుమాల, తళతళల నీని వెలుఁగొంద సలలితముగ 64

సర్వరత్నసమేతము చారుమణివి, భూషితంబు ముక్తాహారము నొసంగె
శక్రచోదితవాయువు సంతసమున, రామచంద్రుని కానందధామునకిని 65

దేవగంధర్వు లాతనిదివ్యశౌర్య, మంచితంబుగఁ బాడి రాయప్సరసలు
నాట్యమాడిరి రాముఁ డానందమునను, నర్హుఁ డభిషేకమున కెంతయైన ననుచు 66

రాముఁ డభిషిక్తుఁ డైనంత రమ్యసర్వ, సస్యములు పండె బహుళవృక్షముల నిండ
ఫలము లెసలారె పుష్పముల్ తులయు లేని, చక్కనిసువాసనల నొప్పె మిక్కుటముగ 67

నూఱువేలశ్వములను ధేనువుల నన్నె, నూఱువృషభంబులన్ బ్రీతియూఱ నొసఁగె
విప్రులకు రాముఁ డప్పుడు ప్రీతి నొసఁగె, ముప్పదగుకోట్లనిష్కముల్ భూసురులకు 68

వివిధరత్నాభరణరాశి విప్రుల కిడె, మరల మరలను రాముండు మాన్యు లగుట
అర్కరశ్మిప్రతీకాశమయి సువర్ణ, నిర్మితంబయి మణిమయనిరుపమమయి 69

అలరుబంగారుహారంబు నారఘూత్త, ముం డొసంగెను సుగ్రీవముఖ్యునకును
చిత్రితంబయి వైడూర్యచిత్రమణుల, వజ్రరత్నవిభూషితభాసురముల 70

అంగదంబుల నిచ్చెఁ దా నంగదునకు, రామచంద్రుండు పిమ్మట రమణి సీత
కిచ్చె శశిరశ్మిసమకాంతి నెసఁగుప్రథిత, మణిఖచిత మైనముత్యాలమాలఁ బ్రీతి 71

దివ్యవస్త్రద్వయంబు సుదీర్ణమంగ, ళాభరణముల మారుతి కవనిజాత
సీత యొసఁగి కంఠమ్మునఁ జెలువుగాంచు, హారమును దీసి కని కపివారము నట 72

మరల మరలను దనదగుమగనివంకఁ, జూడ శ్రీరాముఁ డింగితజ్ఞుండు కాన
"నెవఁడు నీకు మహానంద మెంతయు సమ, కూర్చెనో యేమహాత్ముండు కొమరుమిగులు 73

బుద్ధివిక్రమపౌరుషాభ్యుదితసర్వ, గుణగణాతిశయంబునఁ గోమలి! యత
నికి నొసంగు" మనంగ జానకి యసి, తేక్షణ యొసంగె మారుతికే ప్రియముగ 74

వానరోత్తముఁ డౌ హనూమానుఁ డపుడు కరము శోభిల్లెఁ జంద్రాంశుగణసమాన
కాంతిమంతము హారంబుకతన శ్వేత, జలదసంయుతపర్వతసన్నిభుఁ డయి 75

ద్వివిదమైందులకున్ మహావీరులైన, నీలునకు వారివారికి నిస్తులముగఁ
దగినబహుమతు లెన్నియో మిగుల నొసఁగె, రామచంద్రుండు సంతోషధాముఁ డగుచు 76

సర్వవానరవృద్ధులు సర్వవాన, రాధిపతులు సువత్రభూపాదికమున
నధికతృప్తిని గాంచిరి పృథివిపతిని, శాంతహృదయపూర్వకపూజ లంది యందు 77

అవిభీషణసుగ్రీవు లామహితుఁడు, జాంబవంతుండు హనుమయు సర్వవాన
రప్రసిద్ధులు మహితగౌరవము పుష్కలముగ రత్నాదులం గొని సముచితగతి 78

రామునకు మ్రొక్కి యాతనిభ్రాతలకును, తల్లులకుఁ బూజ్యులకు మ్రొక్కి తరలి చనిరి
తమతమనివాసములకు సంతసము తోడ విడువలేక విడువలేక విశ్వవిభుని 79

శ్రీకరం బగురామాభిషేకమహముఁ, జూడఁగంటిని ధన్యత గొప్పదొ యని
యేఁగె సుగ్రీవుఁ డందఱు నేఁగుదేరఁ, జేరె సుఖముగఁ గిష్కింధ శీఘ్రగతిని. 80

అంచితంబయి కులధన మైనసకల, మహితలంకాధిపత్యంబు మాన్యముగను
సంక్రమింపఁగ శ్రీరామచంద్రుకృపను, జక్క నేలె విభీషణచక్రవర్తి 81

అరులను జయించి హితుల సమాదరించి, మహితయశమున రాజ్యంబు మాన్యుఁ డేలె
రామచంద్రుం డుదారుఁడై సౌమనస్య, మింపు సొంపార సంతోష మెసఁగ మెసఁగ 82

ధర్మవత్సలధర్మజ్ఞధారుణీశుఁ, డైనరాముండు లక్ష్మణు నరసి పలికె
నాదరంబున వాత్సల్య మతిశయముగ, మృదుమధురవాక్యజాలసమేతముగను 83

"తమ్ముఁడ లక్ష్మణా! సకలధర్మవిదుండవు నీవు ప్రీతిఁ బూ
ర్వమ్ము మహీశు లెల్లరు పరాక్రమ మొప్పఁగ నేలినట్లు నా
సమ్ముఖమందు నుండి కని సర్వవిధంబుల నాసమానతన్
నెమ్మని యౌవరాజ్యమున నిల్చి వహింపుము రాజ్యభారమున్" 84

అని యత్యంతము వత్సలత్వమున రామాధీశుఁ డెంతెంత చె
ప్పిన నంగీకృతి నీయఁడయ్యెఁ గరమున్ విజ్ఞుండు సౌమిత్రి సే
వన తాఁ గోరి రఘూద్వహుండు భరతున్ వాత్సల్య మేపారఁ జే
సెను బ్రీతిన్ యువరాజుగా నతఁడు వాసిన్ దోడుగా నన్నిటన్ 85

పౌండరీకాశ్వమేధాదిబహుమఖములు, వాజపేయంబు లెన్నియో వరుసఁ జేసెఁ
బెక్కుమారులు రాముండు ప్రీతి నంద, భూసురులు నవ్యయజ్ఞముల్ వాసిఁ జేసె 86

దశసహస్రవర్షంబులు ధరణి నేలె, దాశరథి చేసె నశ్వమేధములు శతము
భూరిదక్షిణ లొసఁగెను భూసురులకు, యజ్ఞములచేత సంతృప్తి నంద వారు 87

రాముఁ డాజానుబాహుండు భీమబలుఁడు, బహుపరాక్రమయుతుఁడయి భ్రాత లక్ష్మ
ణానుచరుఁ డయి పాలించె నవని నెల్ల, భూప్రజారంజకుం డయి పొలుపుగను 88

జ్ఞాతిబాంధవసంప్రీతి సంఘటించి, జ్ఞాతిబంధవసహితుఁడై సర్వయజ్ఞ
వితతి నొనరించి సంతృప్తి నెల్లవిరియ, నెల్లయెడలను శ్రీరాముఁ డేలె భూమి 89

రాముఁ డేలుచునుండఁగ రాజ్యరమను, నెవ్వఁడు నకాలమృత్యువు నించుక కనఁ
డాంధ్రు సౌభాగ్యవతులయి యలరుచుండు, రంతియే కాని యన్యము నరయ రెవరు 90

వ్యాళభయమును మఱియును వ్యాధిభయము, చోరభయము ననర్థముల్ చొప్పడువను
భయము కల్గ దెవ్వారికిఁ బ్రజలకు సుఖ, శుభములే కాని కల్గ వశుభము లెందు 91

బ్రతికియుండఁగ వృద్ధులు బాలురు చని, పోవు టన్నది లేదు పెంపును గనంగ
దినదినంబును వంశముల్ కనుచు నుండు, రమితమ్ముదమును వృక్షు, లత్యంతముగను 92

ధర్మపరులయి జనులు సంతసము నొందఁ, బ్రీతిమీఱఁ బరస్పర ప్రియతఁ గలిగి
యుందురే కాని వైరంబు నంద రెవరు, రామునెమ్మనము గనుచు సర్వజనులు, 93

పూర్ణ మగునాయుష్యంబును బొంది యుంద, అధికపుత్త్రసంతానంబు నంది యుందు
రెంతమాత్రము రోగంబు నెంతమాత్ర, మెట్టిశోకముఁ గనక మహీతలమున 94

రాజ్య మేలుచు నుండఁగ రాముఁడు ప్రజ, రామ శ్రీరామ రఘురామ రమ్యకథలె
చెప్పుకొనుచును రామునే యెప్పుడు స్మరి, యించుకొనుచుండ భక్తి సమంచితులయి 95

రామమయముగ జగము విరాజిలెఁ గడుఁ, గొమ్మలున్ రెమ్మలున్ వృద్ధి గొనుచునుండఁ
మొదలు పెంపొంద వృక్షముల్ ముదము మీఱ, నిత్యపుష్పఫలాదుల నిగడుచుండె 96

ఘనములు కాలవర్షముల్ మిగులఁ గురియ, వాయువులు వీవఁగా సుఖస్పర్శ గొనఁగ
లోభవర్జితులయి విప్రులును మఱియును, క్షత్త్రియులు వైశ్యులున్ శూద్రజను లెసంగ 97

రమణ సంతుష్టి స్వీయకర్మములఁ గనుచు, స్వకులవిధ్యుక్తకర్మలఁ బరగుచుండ్రు
రాముఁ డేలుచు నుండఁగ రాజ్యరమను, ధర్మరతులును మిగుల సత్యవ్రతులును 98

ఎల్లప్రజలును సుగుణంబు లెసఁగువారె, యెల్లప్రజలును ధర్మాత్ములే కనంగ,
రాముఁ డీగతి సోదరప్రహితుఁ డగుచు, శ్రీమహితుఁ డౌచు రాజ్యసుశ్రీ వహించి 99

పదునొకండు సహస్రముల్ వర్షము లిల, నేలె, శ్రీరామరాజ్యంబు పృథ్విపయిని
సుమహితాదర్శకరమయి శుభకరమయి, సామ్యమే లేనిదయ్యె ముజ్జగములందు 100

ధన్యము యశస్య మాయుష్యదాయకంబు, రాజవిజయావహంబు నార్షంబు మఱియు
నాదికావ్యము వాల్మీకి యమికృతంబు, బులుసు వేంకటేశ్వరు లిట్లు తెలుఁగుచేసె 101

దీనిఁ బఠియించువారును మాననీయతి, వినెడివారును సర్వాఘవితతినుండి
పొందఁగంద్రు విముక్తి, సత్పుత్త్రకాంక్ష, లందఁగంద్రు సుపుత్త్రుల హర్షి మెసఁగ 102

ధనము నాశించువానికి ధనము కలుగు శ్రద్ధ విన్న రామాభిషేచనమహోత్స
వంబు కలశుట్టముల్, శత్రువరుఁడు విన్న, శత్రుల జయించి చెందు రాజ్య సమృద్ధి 103

స్త్రీలు దీనిని గడుశ్రద్ధ జేరి విన్న, రామలక్ష్మణభరతలవిరాజమాన
సుతుల శత్రుఘ్నసము లగుసుతుల దీర్ఘ, జీవితులఁ గాంచఁగంద్రు విశేషముగను 104

ప్రేమ మొసఁగెడిశ్రేష్ఠరామాయణ మిది, చదివినన్ విన్న దీర్ఘాయుష్యంబు కలుగు,
సర్వకార్యసంసిద్ధి యుక్రమమున లభి, యించు శ్రీరామవిజయంబునే చదివిన 105

అర్షకృతియు వాల్మీకిమహర్షికృతము బులుసు వేంకటేశ్వరకవి తెలుఁగుసేఁత
శ్రద్ధగలిగి జితక్రోధసముచితమతి, చదువ విన్న నాపద్వార్ధిచయము దాఁటు 106

ఎవ్వఁడైనఁ, బ్రవాసంబు నివ్వటిల్ల, ఖిన్నుఁడై యుండి చదివిన విన్న దీని
తొలఁగిపోవుఁ బ్రవాసంబు కలిమిఁ బొంది, బంధుజనసమాగమలబ్ధిఁ బడయు నతఁడు 107

ఎట్టికోరిక కలిగిన నట్టికోర్కె, ఏవరంబును గోరిన నావరంబు
ఎన్నివరములు కోరిన నన్నిటి రఘు, రాముఁ డిచ్చును సందేహ మేమి లేదు 108

మహితపావనరమ్యరామాయణంబు, సురలునైతము వినఁగోరి శుద్ధహృదుల
విని మహానందసాగరవీచికలను, నోలలాడుచు నుందురు లీలగాఁగ 109

మంచిపనులకు విఘ్నములే పొంచియుండి, యింటఁ గావించునట్టివా రేవినాయ
కులును శాంతించియుందురు కలుగనీయ, కెట్టివిఘ్నమ్ములు ననర్థ మింటియందు 110

రాజు విన్నను విజయవిరాజితుఁ డగు, దేశమును జేరు విని పరదేశి సుఖిత
అయి ఋతుస్నాత లతివలు నలరి విన్న, నుత్తమోత్తమపుత్త్రుల నుర్విఁ గంద్రు 111

ఈ పురాతనైతిహ్యంబు నెంతయు భయ, భక్తి విన్నఁ బూజించినఁ బాపవితతి
పాయు నత్యంత మగును దీర్ఘాయు విలను, తృప్తియౌఁడు ప్రొక్క భూసురఘనునివలన 112

పుణ్యరామాయణంబు సంపూర్ణముగను, ఎన్నఁ జదివిన నైశ్వర్యవిభవ మబ్బు
సంశయము లేదు సత్పుత్త్రజనన మగును, నరులకుఁ బవిత్రమగుట నీసురుచిరకృతి 113

ఆదిదేవుండు మఱియు నారాయణుండు, హరి మహాబాహువును విష్ణు వతిసనాత
నుండు ప్రభువును నైనరాముండు దీనిఁ, జదువ సంప్రీతుఁ డయి యిచ్చు ముదము సిరులు 114

భక్తిని రామకావ్యమును భవ్యముగాఁ జదువన్ వినంగ నా
సక్తిఁ గుటుంబవృద్ధి యగు సర్వమునౌ ధనధాన్యవృద్ధియా
రక్తి మహార్థయుక్తశుభరమ్యకృతిన్ బఠియింప విన్నచో
ముక్తి యభీప్సితార్థచయమున్ లభియించు నసంశయంబుగన్ 115

ఆరోగ్యంబు మహాయువుంబు యశ మత్యంతంబు సౌభాగ్యవి
స్తారంబున్ శుభమున్ సుబుద్ధియును నోజస్సంపదన్ గూర్చు నీ
శ్రీరామాయణకావ్యరత్నము ప్రశంసిన్ విన్న నేమంబుగన్
శ్రీరాజిల్లఁ బఠించినన్ నిరతమున్ వృద్ధిం గనంగోరుచున్ 116

ఈపురావృత్త మాఖ్యాన మెల్లభద్ర, చయము నిచ్చునుగాన సంశయము లేక
చదువవలెను నితాంతవిశ్వాసమునను, విష్ణుబలము విస్తృతియగు విశ్వమందు 117

విన్నఁ జదివిన దీనిని విషయలబ్ధిఁ, గన్న సర్వదేవతలును గడు ముదమునఁ
గామితార్థంబు లీయఁగాఁ గంద్రు మిగులఁ, దృప్తిఁ గాంతురు పితరులు దీనివలన 118

ఈమహాసంహితన్ మహాఋషికృతమును, రామభక్తిని లిఖయించి రమ్యముగను
వరులు స్వర్గంబుఁ గందురు వరకవు లిది, వ్రాసి శాశ్వతముక్తిని బడయఁగంద్రు 119

సలలితంబగునాంధ్రభాషను నితాంత, మృదుమధురభంగి భాషాంతరీకరించె
రామవాల్మీకిమునుల ప్రేరణముచేత, బులుసు వేంకటేశ్వరులు నింపులు గులుకఁగ 120

శ్రీరామాయణదివ్యకావ్యఘనవార్ధిన్ దీరమున్ జేరఁగా
నీరీతిన్ గరుణించియున్న సురలన్ దిక్పాలకశ్రేణి నే
నారాధింతును మ్రొక్కి విఘ్నపతి కయ్యాచంద్రతారార్కమున్
శ్రీరమ్యంబుగ నిల్వఁగాక కృతి ధాత్రిన్ రామసంప్రీతిగన్ 121

ఆర్షంబు వాల్మీకియమివరేణ్యకృతంబు ఆదికావ్యయశంబు నందినదియు
ఇర్వదినాల్గువే లెన్నంగ శ్లోకముల్, కలది సంహిత యన విలయునదియు
రామాయణ మనంగ రమణీయనామంబుఁ, గన్నది షట్కాండ లున్న దందు
యుద్ధకాండం బిది యొప్పును మూటము, ప్పదియొకటవసర్గ ప్రథితమయ్యె
రామపట్టాభిషేకవిరాజమాన, సర్గ యన దీనితోడను సర్వరామ
కథ సమాప్త ముత్తరకాండ కలుప రిందు, నది యవాల్మీకి మునియును నంద్రు బుధులు 122

రావణవధయై సీతా, దేవీసంయుతుఁడు నగుచు దేవేంద్రుఁ డుమా
దేవీవిభుసంస్తుతుఁడగు, యావిభు శ్రీరాముఁ బరమపురుషుఁ దలంతున్ 123

ఆనందంబున నాట్యమాడదను రామా! నీకటాక్షంబునన్
గానంగంటిని పారమున్ భవదమోఘప్రస్ఫుటాఖ్యానమో
దానూనాబ్ధిని స్వామి! యెంతదయయో యశ్రాంతిమున్ ప్రీతితో
ఈనాలేఖిని నామొదన్ నిలిచి నీవే కవ్రైరనా వహా! 124

౨౫ — ... ... యో ... ... త్రి ... ం
బై ...వ్యంబుగువచ్చిలత్వ ... నాశ్చ్యర్యమా ... కాదు నీ
...రో ... త్తిత భ...రతిం ... కొద్దృష్టిన్ ప్రశంసుము ... గా
... ... ము ... యమ్, వ్య ... ... నము కదా! 125

తెన్నఁ ... ... లిద ... ... యింబు ... ... న్
జ ... ... సూ ... నాధ ... ... గా ... కే
... భ ... ... బయి ... వ్వు ... ... నసి ... ...
క ... విశా ... నంబు త్వరిగా ... ... కరణంబు ... మువిన్ 126

... ... సతి ... ...
... ... సిద్ధపఱచి ... మవా ... ... వృష్టిబుట్టు నా
స్వామికిటాతీ ... ం కని ప్ర ... స్తము ... నిని ... లి యాత్మ ... సం
తేమము ... ... జనును శ్రీఘ్రముగా ... ను లంచితంబుగన్ 127

... రా ప్రథుచంద్ర ... ... కంబు ...
న్నాం ... ... భాగ్య ... భాగ్యాన్విత
శ్రీరమ్యంబును జానకవదనసు ... ... చంచరీ ... ము శ్రీ
... రా ... ... నిరంతరంబును శుభశ్రీలన్ ప్రవా దంమతికి 128

శ్రీవాల్మీకి రామాయణము ... ... సమాప్తము

శ్రీ



శుద్ధ పత్రము

పుట	పంక్తి	ఉండవలసినది	పుట	పంక్తి	ఉండవలసినది	పు	పం	ఉండవలసినది
1	[illegible]	[illegible]	[illegible]	1	[illegible]	110		[illegible]
8	[illegible]	[illegible]		0	[illegible]		[illegible]	[illegible]
6	7	[illegible]	[illegible]	[illegible]	[illegible]	111	[illegible]	[illegible]
7	24	[illegible]	[illegible]	[illegible]	[illegible]	11		[illegible]
8	1	[illegible]	[illegible]	7	[illegible]	[illegible]	[illegible]	
	17	[illegible]		[illegible]	[illegible]	[illegible]		[illegible]
10	8	[illegible]	[illegible]	11	[illegible]	[illegible]	[illegible]	[illegible]
11	20	[illegible]	60	25	పరమ	[illegible]	14	[illegible]
[illegible]	4	[illegible]	6	17	[illegible]	[illegible]	[illegible]	[illegible]
13	[illegible]	[illegible]		[illegible]	[illegible]	11	2	[illegible]
14	6	[illegible]	[illegible]	1	[illegible]	1	[illegible]	[illegible]
16	1	[illegible]		[illegible]	[illegible]	[illegible]	23	[illegible]
	6	మాత్రమే		[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
22	4	[illegible]		30	[illegible]	140	1	[illegible]
24	4	[illegible]	70	[illegible]	[illegible]		14	[illegible]
	9	[illegible]		[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
[illegible]	9	[illegible]	[illegible]	14	[illegible]	146	3	[illegible]
	[illegible]	[illegible]		[illegible]	[illegible]		[illegible]	[illegible]
[illegible]	17	[illegible]	[illegible]	6	[illegible]	[illegible]	14	[illegible]
31	23	[illegible]		0	[illegible]	[illegible]	6	[illegible]
[illegible]	[illegible]	[illegible]	7	[illegible]	[illegible]	[illegible]	[illegible] 30	[illegible]
	[illegible]	[illegible]	79	10	[illegible]	[illegible]	[illegible]	[illegible]
	13	[illegible]	0	1	[illegible]	[illegible]	[illegible]	[illegible]
	1	[illegible]	[illegible]	1	[illegible]	[illegible]	17	[illegible]
	[illegible]	[illegible]		[illegible]	[illegible]			[illegible]
	[illegible]	[illegible]	[illegible]	18	[illegible]		[illegible]	[illegible]
[illegible]	[illegible]	[illegible]		[illegible]	[illegible]	157	[illegible]	[illegible]
40	[illegible]	[illegible]	8	11	[illegible]		[illegible]	[illegible]
[illegible]	[illegible]	[illegible]	[illegible]	19	[illegible]	[illegible]	[illegible]	[illegible]
[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]		14	[illegible]
[illegible]	[illegible]	[illegible]	[illegible]	13	[illegible]	[illegible]	1	[illegible]
	[illegible]	[illegible]		[illegible]	[illegible]	160	[illegible]	[illegible]
[illegible]	[illegible]	[illegible]	100	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
	[illegible]		10	[illegible]	[illegible]	[illegible]	19	[illegible]
	[illegible]	[illegible]	106	[illegible]	[illegible]	171	3	[illegible]
51	[illegible]	[illegible]	[illegible]	3	[illegible]	[illegible]		[illegible]
[illegible]	6	[illegible]		1	[illegible]	[illegible]	22	[illegible]
[illegible]	10	[illegible]	[illegible]	[illegible]	[illegible]			

188	19	దుంభంబ్బుంబు
		కిటముల లోన
184	23	శరవర మేది
187	11	ధౌత
188	8	యొంలయు
	17	పరమరామ
195	7	కుంభం
196	7	గుద్దమది
197	౨	వందిరి
	20	క్రుద్ధుడై
198	1౨	దేవాంతకుండు
200	16	శృకవు గురితి
203	15	వరమ
210	4	రఘుపతి
212	11	అకలా
	18	జేసె
214	11	వెదబ్రవుత్తుంబు
	14	మెంతెంటటి
	15	వెడ్డలా
221	21	నిఃకి
222	29	క్రొంచ
228	25	అయన
229	7	యొనఁగుదాని
	22	బ్గ
	23	యొస్గను
230	20	యూపార్యహుంతిన్
231	14	మహాద్రమున్
235	28	కొక్కుడుంతి
236	9	ఘోరభంగి
	19	ఇంద్రజిత్తును
237	4	బొదకట్టం
	7	హర్షి
	30	శరవతంపత
238	7	గాధ
	25	మవం౧
	29	ప్రమత్తు
239	11	రాగ
	18	యుండె
	30	రయమెవంగి
240	4	కరణి
		పిధత
		చ్యుత
243	2౧	సుఖమన్న
		ప్రతిష్ఠత
		అర్ధవృద్ధియు

౯		సుఖవృద్ధ
244	12	వ్యతంత్రతా
	22	వధర్మము పగూడఁ
		దతిరిబద్ధి
	24	వధర్మ
24౨	8	యుంచరట్లు
	16	వేఁడికే
246	1	పల్లికుఁ
	7	శకవమ్ము
249	21	మాయావదుండు
250	1	శతశరమ్ముల
	17	వృకఘాతముల్
	21	బహువిధాయు
251	18	తొనఁగుల
259	23	శిలంబుపై
260	30	ాడ్వఁజే౦
263	19	ామ
264	28	రావణి
26౧	4	పైచె
	22	క్రోంబు
266	16	చక్కి
267	9	దా విధివఁబు
274	1౧	రామవధృతం
27౨	18	ర కులు
276	14	అగ్ని
279	28	యాజ్ఞి
	29	విరూపాక్షుఁడువచె
282	2	దుస్స్వరము
284	3	నిర్వోప
285	25	బుధరాజు
288	27	బంధుక
289	29	తుంచె
291	27	మద్దాము
294	30	బధితుఁ
298	6	యుగు
	30	తియము సందిఁగ
299	16	మీఱ
300	11	రిపుధనుష్టు
303	9	యొక్కపైపు పకుచు
304	1	పవ్వెదికి నేఁగి
		సంయమి
	14	యమునఁడు
	18	వస్త్రవస్త్ర
306	7	హేమ
	30	కతివి

307	17	సౌంధర్య
308	28	తన
309	11	మునలంబులన్
313	4	మొనంగుచు
	9	అరివషూదవ
315	4	వలనెవె
316	2౧	ౘాపం వి
	26	శబ్దమౌవటుల్
317	3	వింతదమక
౯	10	వైధవ్య
318	21	కాంతి
319	4	లయఁగౌరి
	25	ల్గిపదివి
321	2౧	గతుల
323	30	వాక్యముల
32౧	15	పాంఽరి
328	4	వెంతే
330	14	మహార్ఘ
331	24	మగు
33౨	2	వార్ధి
	10	వాయ
333	8	శత్రువున్న
334	1	దయ్యెవె
	7	సుహృద్బలమ
335	2౧	క్రోంఽఁకె
336	13	నీవు నారాయ
		ణుండవు
337	17	నిఖిలమందు
	14	వైర్య
341	3	తొడ
344	2	త్వర౧
347	14	నదుమ
		౹నఁబడి
348	27	అదిగో చిత్రకూట
		మవుడు
349	15	మూవి
350	16	నౌదల ధరి
354	3	యతిమోధ్య
	10	విరాదుండు
		వెడలివచ్చె
355	29	మెవరించ
		బయలాదేఱ
358	1	పాండురచ్ఛత్రమును
		నర్జితూష
360	10	ఎంచ